ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

మంగళవారము, ఆగస్టు **18, 2009**

**13** వ శా. స. II స. వాల్యూం -- III నంబరు -- 5

శక సంవత్సరము – **1931,** శ్రావణం – **27**

**TUESDAY, THE 18th AUGUST, 2009**

13 L.A. II S. VOL-- III No. - 5

*27 - Sravan, 1931 - S.E.*

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు – **500 004.**

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | ః | శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి |
| ఉప సభాపతి | : | శ్రీ నాదెండ్ల మనోహర్ |
| కార్యదర్శి | ః | శ్రీ ఎస్. రాజ సదారాం |
| ప్రత్యేక కార్యదర్శి | ః | శ్రీ కె. గోపాలకృష్ణయ్య |
| సంయుక్త కార్యదర్శులు | ః | శ్రీ డి.శివరావు |
| ఉప కార్యదర్శులు | ః | శ్రీ డి. నర్సింహులు<br>శ్రీ పి. సత్యనారాయణ<br>శ్రీ కె. సుభాష్ చంద్రబోసు<br>శ్రీ ఎ. రామిరెడ్డి |
| సహాయ కార్యదర్శులు | ః | శ్రీ ఎస్. జయరాం<br>శ్రీ కె. సత్యనారాయణరావు<br>శ్రీ మహ్మద్ జహీరుద్దీన్<br>శ్రీమతి ఎ. సత్య సాయిలక్ష్మి<br>శ్రీ జి. వెంకట కృష్ణ<br>శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు<br>శ్రీమతి వి. ప్రభ<br>శ్రీమతి వై. వెంకట రమణమ్మ |
| చీఫ్ రిపోర్టర్ | ః | శ్రీమతి టి. సుశీల |

------------

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

## అధికార నివేదిక

( పదమూడవ శాసనసభ : )
(రెండవ సమావేశము : పదిహేడవరోజు)

**మంగళవారము, ఆగస్టు 18, 2009**

సభ ఉ. గం. **8.30** లకు ప్రారంభమైనది
( గౌ. సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు )

----------

విషయ సూచిక

1. సభా కార్యక్రమము

    (వాయిదా తీర్మానముల గురించి)

2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

3. నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు – వ్రాతపూర్వక సమాధానములు(అనుబంధము -1)

4. స్వల్ప వ్యవధి ప్రశ్నలు

5. జీరో అవర్

6. ప్రత్యేక ప్రస్తావన

7. అర్జీల సమర్పణ

8. లఘు చర్చ

    రాష్ట్రంలో నెలకొన్న కరువు పరిస్థితితో పాటు విద్యుచ్ఛక్తి సరఫరా గురించి

    (కొనసాగింపు)

....

## సభా కార్యక్రమము

## వాయిదా తీర్మానముల గురించి

MR. SPEAKER: First, let me read out the notices given for Adjournment Motions.

1) **An Adjournment Motion given notice of by Sri Sri B.Durga Prasada Rao Garu and others regarding "the need to enhance the Mess charges and reimbursement of fees to college students"**
2) **An Adjournment Motion given notice of by Smt.Vanga Geetha Garu and others regarding "the proposed Cooperative Agriculture farming ."**
3) **An Adjournment Motion given notice of by Sri E. Rajender Garu and others regarding "the need to take permanent measures to prevent traffic jam and stagnation of rain water in Hyderabad city."**
4) **An Adjournment Motion given notice of by Sri G. Mallesh Garu and others regarding "the need to discuss on the problems likely to arise due to open caste Mining by Singareni Management in telangana region."**
5) **An Adjournment Motion given notice of by Sri G.Kishan Reddy Garu and others regarding " the problems of traffic jam and submersion of Houses and various other problems in Hyderabad city due to rains on 17.8.2000)."**

All the above Adjournment Motions have been disallowed**.** Now, let us go to Question Hour.

**(At this juncture, Telugu Desam Party Members stood up from their benches and started pleading with the Chair to allow the Adjournment Motion given by them)**

శ్రీ ఎమ్.నర్సింహులు(తుంగతుర్తి)ః సార్, హాస్టల్ విద్యార్థులకు పప్పు భోజనం దొరకడం లేదు......

శ్రీ జి.కిషన్ రెడ్డి(ఈనాడు పేపర్ టాబ్లాయిడ్ చూపిస్తూ)(అంబర్‌పేట)ః సార్, శాసనసభా వ్యవహారాల మంత్రి రోశయ్య గారు ట్రాఫిక్‌లో చిక్కుకుపోయారు......

శ్రీ ఈటెల రాజేందర్(హుజూరాబాద్)ః సార్, మన హైదరాబాదు నగరంలో వీఐపీలకు కూడా ట్రాఫిక్ జాం తప్పడం లేదు.....

(ఈ దశలో తెలుగుదేశం పార్టీ సభ్యులు "విద్యార్థులకు కుదించిన ఆహారం......." "కళాశాల విద్యార్థులకు మెస్‌ఛార్జీలు పెంచాలి........" "కళాశాల విద్యార్థులకు ఫీజుల రీయింబర్స్‌మెంట్ చేయాలి....." "వెక్కిరిస్తున్న కోడిగుడ్డు........" "అల్పాహారం లేదు గుగ్గిళ్లే దిక్కు......" అని రాసి వున్న ప్లకార్డులను ప్రదర్శించారు )

శ్రీ ఎమ్.నర్సింహులుః సార్, పెరిగిన ధరలకు అనుగుణంగా హాస్టల్ విద్యార్థుల మెస్ ఛార్జీలను పెంచాలి. దీనిపై ప్రభుత్వం స్పందించాలి.........

(తెలుగుదేశం పార్టీ సభ్యులు "పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ ఛార్జీలను పెంచాలి........" "మెస్ ఛార్జీలపై చర్చ జరగాలి........" అంటూ గట్టిగా నినాదాలు చేశారు. )

శ్రీ ఎమ్.నర్సింహులు ః సార్, రాష్ట్రంలో ఐదు లక్షల మంది హాస్టల్ విద్యార్థులున్నారు. 5,400 హాస్టళ్లకు భవనాలు లేవు..... హాస్టల్ విద్యార్థులకు పెరిగిన ధరలతో సరియైన భోజనం కూడా దొరకడం లేదు. బియ్యం రు. 40కి కిలో అయ్యింది. కందిపప్పు రు. వందకు కిలో అయ్యింది. ఇంకా పది రూపాయలు పెరుగుతుందంటున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో కూడా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుంది. పేదప్రజల కోసమైనా రోశయ్య గారు స్పందించాలి. ...... ఈ ప్రభుత్వం కాంట్రాక్టర్ల కొమ్ముకాస్తూ పేదప్రజలను పట్టించుకోవడం లేదు.....

(ఈ దశలో తెలుగుదేశం పార్టీ సభ్యులు" మెస్‌ఛార్జీలను పెంచాలి.......... " "మెస్ ఛార్జీలను పెంచాలి....." అంటూ గట్టిగా నినాదాలు చేయసాగారు .....)

మిస్టర్ స్పీకర్ః వన్ మినిట్....... మీరంతా సీనియర్ సభ్యులు. మెస్‌ఛార్జీల పెంపు గురించి క్వశ్చన్‌రూపంలో వచ్చినప్పుడు మనం డిస్కస్ చేసుకున్నాము. అంతేకాదు. డిమాండ్స్‌లో మొట్టమొదటి డిమాండ్‌గా లిస్ట్ అయివున్న సోషల్ వెల్ఫేర్ డిమాండ్స్ చర్చకు వచ్చినప్పుడు కూడా మీరు మాట్లాడొచ్చు.

శ్రీజి.ముద్దుకృష్ణమ నాయుడు(నగరి)ః డిమాండ్స్ డిస్కషన్‌కు రావు సార్.......

మిస్టర్ స్పీకర్ః ఈ విధంగా అడ్జర్న్‌మెంట్ మోషన్ నోటీసులిచ్చి వాటిని డిస్కస్ చేయాలని పట్టుపడుతూ హౌస్ టైంను ఊరికే వేస్ట్ చేసుకోవడం మంచి పద్ధతి కాదు. ఇప్పటికే క్వశ్చన్ రూపంలో దీనిపై డిస్కషన్ జరిగింది. ఇంకా డిమాండ్స్‌పై చర్చ జరిగినప్పుడు మీరు డిస్కస్ చేయవచ్చు. మనం రూల్స్ అండ్ రెగులేషన్స్ పాటించాల్సిన అవసరం ఖచ్చితంగా ఉంది. దయచేసి మీ సీట్లలో కూర్చోండి.

( మెస్ ఛార్జీలను పెంచాలని గట్టిగా నినాదాలు చేస్తూ తెలుగుదేశం సభ్యులు కొంతమంది పోడియం వద్దకు వెళ్లబోయారు. )

MR.SPEAKER: The House is adjourned for Ten minutes.

(The House then adjourned for Ten minutes at 8,39 A.M.)

(After break, the House re-assembled at 9.02 a.m. with the Hon'ble Speaker in the Chair.)

MR. SPEAKER : Question No. 151(488-J), Minister for Medical Education.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు –వాగ్రూప సమాధానములు

## ప్రభుత్వ, ప్రయివేటు వైద్య కళాశాలల్లో బోధనా సిబ్బంది

ప్రశ్న నెం.151(488-J)

సర్వశ్రీ జి. జైపాల్ యాదవ్(కల్వకుర్తి), బి. దుర్గాప్రసాదరావు(గూడూరు), ఎం . లింగారెడ్డి (ప్రొద్దుటూరు)– గౌరవనీయులైన వైద్య విద్యాశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) రాష్ట్రంలో ప్రభుత్వ, ప్రైవేటు యాజమాన్యాల క్రింద ఎన్ని వైద్య కళాశాలలున్నాయి? అక్కడ ఎన్ని సీట్లు వున్నాయి, పోస్టు గ్రాడ్యుయేషన్ సీట్లు ఎన్ని వున్నాయి?

ఆ) సదరు సీట్లు రాష్ట్ర అవసరాలకు సరిపడినంతగా వున్నాయా?

ఇ) సదరు కళాశాలలకు కనీస సదుపాయాలను, అర్హత గల ఉపాధ్యాయ సిబ్బందిని సమకూర్చడమైందా?

ఈ) లేనట్లయితే, ఈ విషయంలో తీసుకుంటున్న చర్యలేమిటి?

**వైద్య విద్యాశాఖ మంత్రి (శ్రీ పి. సుదర్శన్ రెడ్డి ):**

అ) రాష్ట్రంలో 1800 సీట్ల ప్రవేశ సామర్థ్యంతో 13 ప్రభుత్వ వైద్య కళాశాలలు, 2600 సీట్ల ప్రవేశ సామర్థ్యంతో 20 ప్రైవేటు వైద్య కళాశాలలున్నాయి.
మొత్తం 1439 పోస్టు గ్రాడ్యుయేషన్ సీట్లున్నాయి. వాటిలో ప్రభుత్వ సీట్లు 791, ప్రైవేటు సీట్లు 648 వున్నాయి.

ఆ) లేదండీ

ఇ) సదరు కళాశాలలకు కనీస అవసరాలను సమకూర్చడమయినది. ప్రభుత్వ, ప్రైవేటు వైద్య కళాశాలలలో అర్హత కలిగిన బోధనా సిబ్బంది వివరాలను సభా సమక్షంలో ఉంచడమైంది.

ఈ)ప్రస్తుతమున్న ప్రభుత్వ వైద్య కళాశాలల్లో పోస్టు గ్రాడ్యుయేషన్ సీట్లను పెంచడానికి ప్రభుత్వం ప్రాసెస్ చేస్తున్నది.

ప్రశ్న నెం . 488–జె (సి) అనుబంధ ప్రశ్నకు సభా సమక్షంలో ఉంచే వివరణ

బోధనా సిబ్బంది కేడర్ సంఖ్య, ఖాళీల స్థితిని చూపే వివరాలు :

ప్రభుత్వ వైద్య కళాశాలలు:

| వరుస సంఖ్య | కేటగిరి | మంజూరైన సిబ్బంది | పూర్తయినవి | ఖాళీగా వున్నవి |
|---|---|---|---|---|
| 1. | ప్రొఫెసర్లు | 697 | 587 | 110 |
| 2. | అసోసియేట్ ప్రొఫెసర్లు | 554 | 482 | 72 |
| 3. | అసిస్టెంటు ప్రొఫెసర్లు | 1956 | 1703 | 253 |
| 4. | ట్యూటర్లు | 102 | 74 | 28 |

ప్రైవేటు వైద్య కళాశాలలు :

| వరుస సంఖ్య | కేటగిరి | ఎంసిఐ నియమాల ప్రకారం | లభ్యమైనవి | ఖాళీగా వున్నవి |
|---|---|---|---|---|
| 1. | ప్రొఫెసర్లు | 420 | 416 | 4 |
| 2. | అసోసియేట్ ప్రొఫెసర్లు | 667 | 660 | 7 |
| 3. | అసిస్టెంటు ప్రొఫెసర్లు | 1074 | 1074 | – |
| 4. | ట్యూటర్లు/రిజిస్ట్రార్ సీనియర్ రెసిడెంటు | 1362 | 1400 | – |

శ్రీ జి. జైపాల్ యాదవ్ : అధ్యక్షా, మంత్రిగారు అస్పష్టమైన సమాధానం ఇవ్వడం జరిగింది. మొదటి ప్రశ్న క్రింద మెడికల్ మరియు డెంటల్ కాలేజీలు ప్రభుత్వ మరియు ప్రైవేటు యాజమాన్యాల క్రింద ఎన్ని వైద్య

కళాశాలలు వున్నాయని అడిగితే ప్రభుత్వపరంగా మెడికల్ కాలేజీలు 11, డెంటల్ కాలేజీలు 3, అదే విధంగా ప్రైవేటు యాజమాన్యం క్రింద 18మెడికల్, 17 డెంటల్ కాలేజీలున్నాయని, మైనారిటీ మెడికల్ కాలేజీలు 2, ఆర్మీ డెంటల్ కాలేజీ -1 వుండగా మొత్తం సీట్లు 4150 వున్నాయని మంత్రిగారు చెప్పడం జరిగింది. అదే విధంగా 1439 పోస్ట్ గ్రాడ్యుయేషన్ సీట్లలో 791 గవర్నమెంటుపరంగా, 648 ప్రైవేటుపరంగా సీట్లు వున్నాయని చెప్పారు. రాష్ట్ర అవసరాలకు సరిపడినంతగా వున్నాయా? అని మేము ప్రశ్న వేయడం జరిగింది. రాష్ట్రంలో మెడికల్ సీట్ల సంఖ్య రాష్ట్ర అవసరాలకు సరిపడినంతగా లేదనే విషయం మనందరికీ తెలిసిందే. రాష్ట్రంలో ఈరోజు ఎంసెట్‌లో పాసైన విద్యార్థులకు సరిపడ సీట్లు లేక ఇతర రాష్ట్రాలకు వెళ్లి అక్కడ వైద్య విద్యను అభ్యసించాలంటే ముఖ్యంగా పేద విద్యార్థులకు చాలా కష్టంగా వుంది. ఆర్థికస్తోమత లేని విద్యార్థులకు ఈ వైద్య విద్య ఒక అందని ద్రాక్షపండుగా మారింది. ప్రభుత్వం వైద్య సీట్లను పెంచడానికి గత ఆరు సంవత్సరాల నుంచి ఎలాంటి చర్యలు తీసుకోకపోగా నిర్లక్ష్యం చేస్తున్నందు వల్ల రాష్ట్రంలో డాక్టర్ల సంఖ్య తగ్గిపోయి, ఏ హాస్పిటల్‌లో కూడా డాక్టర్స్ సరిగా లేక రోగులు బాధపడుతున్న విషయం మీద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకొస్తున్నాను. ప్రైవేటు వైద్య, దంత కళాశాలల యాజమాన్యం కోటా 30 శాతం నుంచి 40 శాతానికి పెంచడానికి ప్రభుత్వం ప్రయత్నించింది. అదనంగా 200 సీట్లను యాజమాన్య కోటా క్రింద తీసుకరావడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తే దాన్ని హైకోర్టు కూడా తప్పుపట్టింది. సరిపడ సీట్లు లభ్యంగా లేనందువల్ల ఈరోజు యాజమాన్య కోటా క్రింద రూ. 4 లక్షలు ఫీజు క్రింద వసూలు చేయవలసి వుండగా రూ . 40 లక్షల నుంచి రూ. 70 లక్షల వరకు వాళ్లు వసూలు చేస్తున్న విషయాన్ని మీద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకొస్తున్నాను. కళాశాలల్లో మౌలిక సదుపాయాల విషయం గురించి అడిగినపుడు – అసలు వ్యాధులతో వచ్చే రోగులను పరిశీలించే విధానంపై కళాశాలల్లో విద్యార్థులకు అసోసియేట్ ప్రొఫెసర్లు ప్రత్యేక తరగతులను నిర్వహించడం లేదు. వైద్య కళాశాలల్లో ఖాళీగా వున్న అసోసియేట్ ప్రొఫెసర్స్ పోస్టులను సీనియారిటీ జాబితా ఆధారంగా భర్తీ చేయడం లేదనే విషయాన్ని మీద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకొస్తున్నాను. ప్రైవేటు కాలేజీల యాజమాన్యాలపై ప్రభుత్వానికి ఎక్కడా ఎటువంటి నియంత్రణ లేదు, గాలికి వదలేశారు. అందువల్ల ప్రైవేటు మెడికల్ కాలేజీల వాళ్ల తమ ఇష్టానుసారంగా, ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు, దాని వల్ల రాష్ట్రంలో పేద విద్యార్థులు వైద్య విద్యను అభ్యసించడం చాలా కష్టంగా వుంది. డొనేషన్స్ కట్టడానికి కూడా చాలా ఇబ్బందిగా వుంది. వైద్య శాఖకు ఒక సంచాలకుడు వున్నారు. పరిపాలనాపరమైన వనరులతో వైద్య కళాశాలలను ఆధునికం చేసే పద్ధతిని ప్రవేశపెట్టి, ప్రైవేటు వైద్య కళాశాలలపై నియంత్రణ తీసుకోవాలి. రాష్ట్రంలో వైద్య, డెంటల్ సీట్లను అవసరానికి సరిపడేంతగా పెంచాలి. అదే విధంగా పేద విద్యార్థులకు సంబంధించి బడ్జెటు కేటాయింపులు పెంచాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఉ.9.10

శ్రీ ఎమ్. లింగారెడ్డిఃఅధ్యక్షా, మొట్టమొదట సభలో మాట్లాడడానికి అనుమతించినందుకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. నా తోటి సభ్యులకు, మా నాయకుడు చంద్రబాబునాయుడుగారికి, నా నియోజక వర్గ ప్రజలకు నా నమస్కారాలు.

మానవ వనరుల అభివృద్ధిలో విద్య, వైద్యం ప్రధానమైన అంశాలు . వైద్య రంగంలో వైద్యకళాశాలల పనితీరును బట్టి అక్కడున్న అర్హులైన బోధనా సిబ్బందిని, మౌలిక సదుపాయాలను బట్టి అక్కడ విద్య నేర్చుకునే డాక్టర్సు ప్రమాణాలుంటాయి. వారు బయటకు వచ్చి ప్రయివేటు, ప్రభుత్వ ఆసుపత్రులలో పేదప్రజలకు అన్ని రకాల ప్రజలకు వైద్య సదుపాయాలు, సేవలు అందించవలసి ఉంటుంది. అటువంటి వైద్య విద్యాసంస్థల్లో

కళాశాలల్లో క్వాలిఫైడ్ టీచర్స్‌లేక చాలా ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుంది. మొత్తం ఎన్ని పోస్టులు ఖాళీగా ఉన్నాయని అడిగాము. దానికి సరైన సమాదానం ఇవ్వాలి. క్వాలిఫైడ్ టీచింగ్ స్టాఫ్ లేక పోస్టులు ఖాళీగా ఉన్నాయి. మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా వారు కాని, రాష్ట్ర ప్రభుత్వం కాని ఎక్కడైనా ప్రభుత్వ, ప్రయివేటు కళాశాలలను తనిఖీ చేసి వాటి యొక్క గుర్తింపు రద్దు చేసిన సంధర్భాలున్నాయా? వాటిలో అరకొర సౌకర్యాలుంటే సీట్లు సంఖ్య తగ్గించారా? సీట్లు తగ్గిస్తే అక్కడున్న లోపాలను సరిచేయగానే మరల సీట్లు పెంచడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందా? బోధనాసిబ్బంది ప్రయివేటు ఆసుపత్రులకు వెళ్లడం జరుగుతుంది. వారికి నాన్ ప్రాక్టీసింగ్ అలవెన్సు ఇచ్చారా? డైరెక్టర్ ఆఫ్ హెల్త్‌లో పనిచేసే సిబ్బందికి ఎమర్జెన్సీ అలవెన్సు ఇస్తున్నారా? అదే విధంగా బోధనా సిబ్బందికి ఇస్తున్నారా?

పి.జి. కోర్సులలో పాస్ పర్సెంటేజ్ తక్కువ ఉందని తెలుస్తుంది. నూటికి నూరు శాతం ఫెయిల్ చేయడమో, ఫెయిల్ కావడమో జరుగుతుంది. పి.జి. కోర్సులలో ఉత్తీర్ణత శాతం పెంచడానికి చర్యలు తీసుకుంటున్నారా? మేనేజ్‌మెంట్ కోటాను 30 శాతం పెంచడానికి ప్రభుత్వం జి.ఒ. నెం .144 ఇస్తే దానిని హైకోర్టులో కొట్టివేసిన మాట వాస్తవమేనా? నేపాల్, చైనా, రష్యాలలో మన విద్యార్థులు చదువుతున్నారా? వారి వివరాలేమిటి? ఆసుపత్రులలో టెక్నీషియన్సు, స్కానింగ్‌కు సంబంధించిన వారు లేరు. హెచ్ఐవి కిట్స్ లేవు. హెపటైటిస్ –బికి మందు లేదు. కుక్క కాటుకు, పాము కాటుకు మందులు లేవు. ఆసుపత్రులన్నీ అస్థిపంజరాలయ్యాయి. బోధనా సిబ్బంది ఆసుపత్రులలో వైద్య సౌకర్యాలన్నీ కల్పించాలి.

శ్రీ బి. దుర్గా ప్రసాదరావు : అధ్యక్షా, ఈ రోజు మంత్రిగారు చెప్పిన సమాధానంలో ప్రభుత్వపరంగా డెంటల్ కాలేజీలు చాలా తక్కువ సంఖ్యలో ఉన్నాయి. ప్రయివేటు పరంగా డెంటల్ కాలేజీలు ఎక్కువ ఉన్నాయి. ప్రభుత్వం పేద విద్యార్థులు చదువుకోవడానికి వసతి కల్పించే విధంగా సీట్లు పెంచే ఆలోచన ఉందా? ప్రయివేటు కాలేజీలలో ఫీజులు లక్షల రూపాయలవుతాయి. ప్రభుత్వ కాలేజీలలో రు.15 వేల లోపు మాత్రమే ఉంటుంది. గత పదిహేను సంవత్సరాల నుండి మార్పులేమి కనిపించడం లేదు. ప్రభుత్వ కళాశాలల్లో సీట్లు పెంచే ఆలోచన ఉందా? ఎన్ని వైద్య కళాశాలలున్నాయో మంత్రిగారు వివరాలు ఇవ్వలేదు.

ఎస్.వి. యూనివర్సిటీలో డెంటల్ కాలేజీ, పి.జి. డెంటల్ కాలేజి పెట్టే ఆలోచన ప్రభుత్వానికి ఉందా? ఇప్పుడున్న మెడికల్ కాలేజీలలో వారికున్న బాగోగులు, ఇబ్బందులు తెలుసుకోవడానికి ఒక ప్రత్యేక అధికారిని నియమించే పరిస్థితులున్నాయా? ఆ పరిస్థితి ప్రభుత్వ కళాశాలల్లో లేదని తెలుస్తుంది. ఇప్పుడు ప్రభుత్వం ఇచ్చిన సమాధానంలో ప్రొఫెసర్స్‌పోస్టులు చాలా ఖాళీగా ఉన్నాయి. గత ఐదు సంవత్సరాల నుండి ఖాళీలున్నట్టు తెలుస్తుంది. వాటిని ఎప్పుడు భర్తీ చేస్తారు? లిస్ట్ ఆఫ్ కాలేజీలు, ప్రొఫెసర్సు లిస్టు ఇస్తారా? డెంటల్ కాలేజీలు ఎక్కడ ఉన్నాయో తెలపాలి. తిరుపతి డెంటల్ కాలేజీ, పి. జి. డెంటల్ కాలేజి ఏర్పాటు చేస్తే ఎటువంటి ఇబ్బంది లేదు. అక్కడ ఇప్పటి వరకు డెంటల్ కాలేజీ లేకపోవడం చాలా శోచనీయం . వాటిని ఎప్పటిలోగా ఏర్పాటు చేస్తారో తెలపాలని కోరుతున్నాను.

శ్రీ టి. హరీష్‌రావుః అధ్యక్షా, ఇది చాలా ఇంపార్టెంట్. డీటెయిల్సులోకి పోను. స్ట్రెయిట్‌గా మూడు ప్రశ్నలు వేస్తాను. వాటికి సమాధానాలు మంత్రిగారిని చెప్పమనండి.

ముఖ్యమంత్రిగారి ప్రాంతమైన రాయలసీమ ప్రాంతంలోని నాలుగు జిల్లాల్లో నాలుగు మెడికల్ కాలేజీలున్న మాట వాస్తవమేనా? తెలంగాణాలోని పది జిల్లాల్లో ఇప్పటి వరకు ఏడు జిల్లాల్లో గవర్నమెంట్ కాలేజీలు లేనిమాట వాస్తవమేనా? అయినచో తెలంగాణా ప్రాంతానికి జరిగిన అన్యాయాన్ని ఏ విధంగా ఎప్పటిలోగా సవరిస్తారు?

కడప జిల్లాలో, ఆదిలాబాద్‌లో రిమ్స్ మెడికల్ కాలేజీలు ఏకకాలంలో ప్రారంభించారు. ఇప్పటి వరకు కడపలోని రిమ్స్ కాలేజి మీద ఎన్ని డబ్బులు ఖర్చు పెట్టారు? ఆదిలాబాద్‌లోని రిమ్స్ కాలేజి మీద ఎన్ని డబ్బులు ఖర్చు పెట్టారు? ఆ వ్యత్యాసానికి గల కారణాలేమిటి?

ఈ మధ్యకాలంలో రాష్ట్ర ప్రభుత్వం జె.ఎన్.టి.యు.ని మూడు భాగాలుగా విభజించి మూడు ప్రాంతాలు చేశారు. అదేవిధంగా ఎన్.టి.ఆర్ హెల్త్ యూనివర్సిటీ విజయవాడ ప్రాంతంలో ఉండడం వల్ల తెలంగాణా ప్రాంతం వాళ్లు అడ్మిషన్సు విషయంలో విజయవాడ వెళ్లడానికి చాలా ఇబ్బంది అవుతుంది. కాబట్టి హెల్త్ యూనివర్సిటీని మూడు భాగాలుగా విభజించి హైదరాబాదులో, ఆంధ్రలో, రాయలసీమలో పెట్టాలని కోరుతున్నాను. మంత్రిగారు సూటిగా సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

SRI AKBARUDDIN OWAISI(Chandrayanagutta): Sir, the first question I would like to ask the Hon'ble Minister is that can he please tell this House that

What is the amount that is being spent on making one Doctor? It is very important.

What is the bed strength for one student?

What is the total expenditure incurred on one Medical College?

These are very necessary. I also would like to know

What are the total fees that are collected from the students? What is the fees per student collected in the Government Colleges and also in the Private Colleges?

We have Government Colleges and also Private Colleges. In Private Colleges, we have two sets of colleges—(1). Minority Institutions and (2). Non-minority institutions. In non-minority institutions, there are 3 categories viz., A.B. and C. In minority institutions, there are only two categories, A and B. A Category and B. Category in Non-minority institutions is the EAMCET CATEGORY—the seats are allotted by the competent authority. In Minority Institutions, there is only one category i.e., A. and the seats are allotted on EAMCET BASIS.

A category Students are eligible for fees reimbursement. A and B are all meritorious students in non-minority colleges. For example, if I write the EAMCET examination , if I am a meritorious student, I can get a seat in non-minority institution in A or B category. If I get an admission in B category, the fee structure in B category is Rs2 lakhs. In minority institution, it is Rs.55,000/-. What I do is I forfeit my seat in B category in non-minority institution because I don't get fee-reimbursement and the fee is higher i.e., Rs.2 lakhs.. If I forfeit my seat in non-minority institution and if I go in minority institution, I pay only Rs 55,000/- and my fee will also be reimbursed by the Government. So, this disparity needs to be rectified. In all the private colleges, let us have only two categories A and B. so that the meritorious student may not loose his seat.

ఉ 9.20

శ్రీమతి వంగా గీత విశ్వనాథ్ (పిఠాపురం): సర్, మీ ద్వారా మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. ప్రైవేటు మెడికల్ కాలేజీలలో, డెంటల్ కాలేజీలలో ఇన్‌స్పెక్షన్‌కు వచ్చిన సమయంలో తప్ప బోధనా సిబ్బంది గానీ, ఇతర సౌకర్యాలు గానీ రెగ్యులర్ బేసిస్‌లో వుండడం లేదు. ఈ విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా? వస్తే ఏమి చర్యలు తీసుకుంటున్నారు? రెండవది కాకినాడలోని రంగరాయ మెడికల్ కాలేజీ చాలా ఓల్డ్ కాలేజీ మరియు చాలా ప్రెస్టేజియస్ కాలేజి. దానిలో సుమారు 1100 మంది ఎంబిబియస్ గానీ, పి.జి గానీ అలాగే హౌస్ సర్జన్స్ వున్నారు. కానీ అక్కడి స్టాఫ్ చూసినట్లయితే ప్రొఫెసర్స్ గానీ, అసోసియేట్ ప్రొఫెసర్స్ గానీ, అసిస్టెంట్ ప్రొఫెసర్స్ గానీ సుమారు 57 ఖాళీలు వున్నాయి. అవి ఎప్పటిలోగా భర్తీ చేస్తారు? రెండు జిల్లాలకు సరిపడే గవర్నమెంటు జనరల్ హాస్పిటల్ ఈ మెడికల్ కాలేజీకి అటాచ్ అయ్యి వుంది. దానిలో యంఆర్ఐ అంటే సిటీ స్కాన్ ఏర్పాటు మాత్రం లేదు. ఇది ఏర్పాటు చేయాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ బి. గురునాథ రెడ్డి (అనంతపురం-అర్బన్): అధ్యక్షా, మొట్టమొదటిసారిగా ఈ సమావేశంలో మాట్లాడే అవకాశం కల్పించినందుకు మీకు, మా నియోజకవర్గ ప్రజలకు, ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. అనంతపురంలో మెడికల్ కాలేజీ ఏర్పాటు చేసి 3 సంవత్సరములయింది. ఆ కాలేజీలో ఇప్పటికీ సిబ్బంది అరకొరగా వుంది. అలాగే 500 బెడ్స్ పెంచే ఆలోచన కూడా హాస్పిటల్‌కి కావలసిన అవసరం వుంది. అనంతపురం మెడికల్ కాలేజీలో తగినంత మంది సిబ్బంది లేనందున విద్యార్థులు, రోగులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. అదే విధంగా దూర ప్రాంతాలకు వెళ్లి వైద్యం చేయించుకోవలసిన పరిస్థితి, కరువు ప్రాంతం కాబట్టి ఈ ప్రాంతానికి వైద్య సిబ్బంది తగినంతమంది లేనందున చాలా ఇబ్బందులు పడుతున్నారు. మెడికల్ కాలేజీ వుండి కూడా సరైనటువంటి వైద్య సిబ్బంది లేరు. చాలా మంది ఖాళీగా వున్నారు. దాదాపు 70 ప్రొఫెసర్స్ పోస్టులు ఖాళీగా వున్నాయి. వాటిని వెంటనే భర్తీ చేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుకుంటూ అక్కడి నుంచి ట్రాన్స్‌ఫర్ చేసే వాళ్లకు ఆల్టర్‌నేటివ్ లేకుండా ట్రాన్స్‌ఫర్ చేయడం వలన ఇబ్బంది కలుగుతుంది. అలాగే డిప్యుటేషన్ చేయకుండా ఆపవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుకుంటున్నాను. వైద్య కళాశాలలో డయాలసిస్ యూనిట్ లేనందున చాలా ఇబ్బందిగా వుంది. ఒక్క డయాలసిస్ యూనిట్‌ను ఏర్పాటు చేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుకుంటున్నాను. అనంతపురం చాలా కరువు ప్రాంతముతో కూడినటువంటి జిల్లా కాబట్టి అక్కడి నుండి రోగులకు బెంగుళూరు వెళ్లాలన్నా 200 కిలో మీటర్లు, ఇక్కడ హైదరాబాదుకు రావాలన్నా 300 కిలోమీటర్లు వుండి విపరీతమైనటువంటి అసౌకర్యాలకు గురవుతున్నారు. కాబట్టి దయచేసి మెడికల్ కాలేజీని అన్ని విధాలుగా అభివృద్ధి చేసే విధంగా ఏర్పాటు చేయవలసిందిగా కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జి. కిషన్ రెడ్డి : అధ్యక్షా, అన్ని మెడికల్ కాలేజీలలో ఒక స్టూడెంట్‌కి 5 బెడ్స్ వుండాలి. రాష్ట్రంలో ప్రైవేటు కాలేజీలలో 1: 5 నిష్పత్తి పాటిస్తున్నారా? లేని కళాశాలలు ఏమి వున్నాయి? దాని పైన ఏమి చర్యలు తీసుకున్నారు? రెండవదేమంటే ప్రతి మెడికల్ కాలేజీలో 8 నాన్-క్లినికల్ డిపార్టుమెంట్స్ వుండాలి. అందులో అన్ని డిపార్టుమెంట్స్‌లో వుండే ప్రొఫెసర్స్, అసోసియేట్ ప్రొఫెసర్స్ గానీ, అసిస్టెంట్ ప్రొఫెసర్స్ గానీ ఎంసిఐ రూల్స్ ప్రకారం వున్నారా? రిటైరైన ప్రొఫెసర్స్ యొక్క వయోపరిమితి 68 సంవత్సరములకు పెంచాలని చాలా రోజుల నుండీ అడుగుతున్నారు. అది పెంచే ప్రతిపాదన ఏమైనా వుందా? ఒకే అకడమిక్ స్టాఫ్ 2,3 కాలేజీలలో పనిచేస్తున్నట్లు చూపిస్తున్నారు. అది పద్ధతా, కాదా అది చూడాలి. ఈ రోజు ఫీవర్ హాస్పిటల్‌లో పి.జి. ట్రాపికల్ మెడిసన్‌ను ప్రారంభించడానికి అవకాశం వున్నటువంటి బిల్డింగ్, మెషినరీ అంతా వచ్చింది కాబట్టి ఆ వైరాలజీని ప్రారంభించి ట్రాపికల్ మెడిసన్‌ను ప్రారంభిస్తారా?

డా.ఎన్. జయప్రకాష్ నారాయణ్ (కూకట్‌పల్లి): అధ్యక్షా, ఒకే ఒక్క కీలకమైన ప్రశ్న మంత్రిగారికి, ఒక కీలకమైన అంశం సభ దృష్టికి మీ ద్వారా తీసుకురావాలని అనుకుంటున్నాను. 20 సంవత్సరముల క్రితం సుప్రీం కోర్టు ఒక తీర్పు ఇచ్చింది. దేశం మొత్తాన్ని ఒకే యూనిట్‌గా పరిగణించి అండర్ గ్రాడ్యుయేట్స్ 15 శాతం స్థానాలను వివిధ రాష్ట్రాల నుండి వచ్చే వారికి కేటాయించాలి. అలాగే మన రాష్ట్రానికి మిగతా రాష్ట్రాలలో వుంటుంది. పిజి లెవల్‌లో 15 శాతం. మన రాష్ట్రంలో ప్రత్యేకంగా ఈ సిక్స్ పాయింట్ ఫార్ములా కారణంగా దేశం మొత్తంలో అమలుచేయని ఏకైక రాష్ట్రం ఇది. దీని వలన నష్టపోతుంది ఈ ఆంధ్ర ప్రదేశ్‌లో ఈ ఎంసెట్‌కు వెళుతున్నటువంటి విద్యార్థినీ, విద్యార్థులు. దేశం మొత్తంలో గనుక పోటీలో మన పిల్లలకు అవకాశముంటే నేను ఖచ్చితంగా చెబుతున్నాను. అక్కడకు వచ్చే 4,5 వేల సీట్లలో కనీసం సగం సీట్లు ఈ రాష్ట్ర విద్యార్థులకు వస్తాయి. చిన్న, చిన్న సాంకేతిక కారణాల వల్ల ఉదాహరణకు బిసి విద్యార్థులకు సీట్లు కేటాయించడం ఎలా అంటే ఈ 15 శాతంలో, మళ్లీ దానికి 3,4 శాతం చొప్పున సెటిల్ చేసుకోవచ్చు, వేరే పరిష్కారం చేసుకోవచ్చు. చిన్న చిన్న సాంకేతిక కారణాల వలన 20 సంవత్సరాలుగా ఈ రాష్ట్రం కనీసం 70,80 వేల వైద్య విద్యార్థుల సీట్లను దేశంలో కోల్పోయింది. ఇప్పటికైనా దయచేసి ఈ సుప్రీం కోర్టు తీర్పును అనుసరించి ఆ సమస్యను పరిష్కరించి దేశం మొత్తంలో అవకాశం కలిగించే ప్రతిపాదన వున్నదా?

డా. యన్. జనార్ధన రెడ్డి (నాగర్‌కర్నూల్): అధ్యక్షా, మీ ద్వారా గౌరవ మంత్రివర్యులకు నేను విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ రాష్ట్రంలో ఏరియా హాస్పిటల్స్ వున్నాయి. అక్కడి స్పెషలిస్ట్‌లు, పీడియాట్రిస్ట్‌లు గానీ, జనరల్ మెడిసన్స్ గానీ, అర్థోపెడిక్స్ గానీ ఈ విధంగా ఎన్నో పోస్టులు మొత్తం ఆ ఏరియా హాస్పిటల్‌లో వేకెన్సీలు వున్నాయి. స్పెషలిస్ట్‌ల పోస్టులు ఒక్కటి కూడా ఫిలప్ చేయలేదు. అందుకోసం మనం పోస్టు గ్రాడ్యుయేట్స్ సీట్లు పెంచవలసిన ఆవశ్యకత ఈ రాష్ట్రంలో ఎంతైనా వుంది. దయచేసి దీనిమీద దృష్టి సారించి పోస్టు గ్రాడ్యుయేట్స్ సీట్లు పెంచే ప్రయత్నం ఈ ప్రభుత్వం చేస్తుందా అని చెప్పి నేను వారిని కోరుతున్నాను. రెండవదేమంటే ఇక్కడ చూడండి. ప్రొఫెసర్స్ 110 ఖాళీ, 72 అసోసియేట్ ప్రొఫెసర్స్, 253 అసిస్టెంట్ ప్రొఫెసర్స్, ట్యూటర్స్ 102. ఒక్క కాలేజీలోనే చాలా మంది ట్యూటర్స్ వుంటారు, 102 వుండవు, చాలా ఎక్కువగా వుంటాయి. అది వెరిఫై చేయమని మంత్రిగారిని కోరుతున్నాను. ఇంకొకటి ఈ అసిస్టెంట్ ప్రొఫెసర్స్ ఒక ఫ్యాకల్టీ కాకుండా న్యూరో సర్జరీ వుంది, కార్డియాలజీ వుంది, కార్డియాక్ సర్జరీ వుంది. దీనిలో అంతా కూడా వేరే ఫ్యాకల్టీ వాళ్లు, అక్కడ అసిస్టెంట్ ప్రొఫెసర్స్ కాని వాళ్లు వున్నారు. అట్లా కాకుండా అక్కడ సేమ్ ప్రొఫెసర్స్‌తో ఫ్యాకల్టీని నింపితే మంచి విద్య వస్తుంది కాబట్టి దానికి ప్రయత్నం చేస్తున్నారా అనేది నేను కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : 50,60 ప్రశ్నలకు పైన అయినాయి, that is enough. డిమాండ్స్‌లో మాట్లాడండి.

శ్రీ పి. సుదర్శన్‌రెడ్డి : అధ్యక్షా, ఆంధ్ర ప్రదేశ్‌లో గవర్నమెంటు మెడికల్ కాలేజీలు 13 వున్నాయి. దానిలో సీట్లు 1800 వున్నాయి. అదే విధంగా ప్రైవేటు కాలేజీలు 20 వున్నాయి. 2600 సీట్లు వున్నాయి. పెద్దలు జనార్ధన రెడ్డి గారు అడిగారు. గతం నుండి పోస్టు గ్రాడ్యుయేట్స్ మన దగ్గర వున్నాయి. 1439 వున్నాయి, ఇవి గవర్నమెంటులో వున్నాయి. ప్రైవేటులో 791 సీట్లు వున్నాయి. ప్రైవేటులో మొత్తం ఈ సీట్లు 648 వున్నాయి. డెంటల్ కాలేజీలలో గవర్నమెంటులో మూడు మెడికల్ కాలేజీలు వున్నాయి. మొత్తం సీట్లు 180 వున్నాయి. ప్రైవేటులో కూడా 18 కాలేజీలు వున్నాయి. 1600 సీట్లు వున్నాయి. ఈ విధంగా డెంటల్

కాలేజీలు వున్నాయి. మైనారిటీలో కూడా రెండు కాలేజీలు వున్నాయి. బెడ్స్ రేషియో అడిగారు. ఇది 1:5 వస్తుంది.

ఉ.9.30

అక్బరుద్దీన్ ఒవైసీ గారు ఒక డాక్టర్‌కి ఎంత ఎక్స్‌పెండీచర్ అవుతుంది అని అన్నారు. ప్రతి డాక్టర్‌కి గ్రాడ్యుయేషన్ పూర్తి చేయడానికి అరవై అయిదు లక్షల రూపాయలు అవుతుంది. అసదుద్దీన్ ఒవైసీ గారు జ్ఞాపకం వస్తున్నారు. పెద్దవాడు కాబట్టి. రాజశేఖర రెడ్డి గారు ముఖ్యమంత్రి అయిన తరువాత అదిలాబాద్ జిల్లాలో రిమ్స్‌ని స్థాపించారు. అదే విధంగా కడప, ప్రకాశం, శ్రీకాకుళం జిల్లాలలో కూడా ఒకొక్క చోటా 450 సీట్లతో రిమ్స్‌ని పెట్టడం జరిగింది. అవన్నీ ఫంక్షనింగ్‌లో ఉన్నాయి. చిన్న చిన్న సమస్యలున్నాయి. మన ముఖ్యమంత్రి గారు కూడా ఆదేశాలిచ్చారు. అసెంబ్లీ సమావేశాలు ముగిసిన తరువాత రెండవ వారంలో ఈ కాలేజీలను సందర్శించి ప్రజలకు ఏమేమి కావాలో, అక్కడ ఏవేవి ఉపయోగపడడంలోదో గమనించి ఇమ్మీడియేట్‌గా రెక్టిఫై చేస్తాము. మాకు డబ్బులు కూడా ఇచ్చారు. డాక్టర్ల కొరత కూడా ఉంది.

(తెలుగుదేశం పార్టీకి చెందిన శ్రీ మండవ వెంకటేశ్వరరావు చే అంతరాయం)

వెంకటేశ్వరరావు గారూ, నిజామాబాద్‌లో కూడా ఒక కాలేజీని ఇవ్వడం జరిగింది. నిజామాబాద్‌లో కూడా కాలేజీని శాంక్షన్ చేశారు. అది కూడా తప్పనిసరిగా స్టార్ట్ చేస్తాము. డాక్టర్ల నియామకానికి సంబంధించి కొన్ని నిబంధనలున్నాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ నిబంధనల మేరకు 1500 మంది జనాభాకు ఒక డాక్టర్ ఉండాలనే నిబంధన ఉంది. అదే విధంగా ఇండియాలో 1700 మంది జనాభాకు ఒక డాక్టర్ ఉండాలనే నిబంధన, మన ఆంధ్రప్రదేశ్‌లో 1377 జనాభాకు ఒక డాక్టర్ ఉండాలి. అంతకంటే తక్కువగా మన దగ్గర ఉన్నారు. పోస్ట్ గ్రాడ్యుయేషన్ కోర్సులలోని టీచింగ్‌కి సంబంధించి మనకు ఇబ్బంది ఉంది. దానిని ఈ ప్రభుత్వం గమనించింది. రాజశేఖర రెడ్డి గారు రెండవ సారి ముఖ్యమంత్రి అయిన తరువాత 395 పి.జి. సీట్ల నిమిత్తం సెంట్రల్ గవర్నమెంట్‌కి ప్రపోజల్స్ పంపించడం జరిగింది. దానికి రెండు వందల అరవై అయిదు కోట్ల రూపాయలతో ప్రతిపాదనలు పంపించడం జరిగింది. అదే విధంగా 12 సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్‌కు ప్రతిపాదనలు పంపించడం జరిగింది. టీచింగ్ హాస్పిటల్స్‌లో ప్రొఫెసర్స్ లేరనే విషయం వాస్తవం. గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం వల్ల ....

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే అంతరాయం)

అన్నింటికీ సమాధానాలు చెబుతాను. టీచింగ్‌లో మామూలుగా అయిదు సంవత్సరాలు పనిచేసిన తరువాత వారికి అసిస్టెంట్ ప్రొఫెసర్ ఇస్తారు. మరో నాలుగేళ్ల తరువాత ప్రొఫెసర్ ఇస్తారు. టీచింగ్‌ని దృష్టిలో పెట్టుకొని ఇవన్నీ చేయడం జరుగుతుంది. డాక్టర్లకు జీతాలు బాగా ఇవ్వాలనే ఉద్దేశ్యంతో ఉన్నాము. మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా వాళ్ల గైడ్‌లైన్స్ ప్రకారం మనం జీతాలు ఇస్తున్నాము. ఇంకా సభ్యులు అడిగిన ప్రశ్నలకు తప్పనిసరిగా రైటింగ్‌లో జవాబు ఇస్తాను.

MR. SPEAKER: Question No. 262 …………

(ప్రతిపక్ష పార్టీ సభ్యులచే అంతరాయం)

నేను మాట్లాడడానికి అనుమతిస్తే ఇదే సమస్య. అనుమతించకపోతే, అనుమతించలేదని అంటారు. జయపాల్ యాదవ్ గారు కూర్చోండి.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, ప్రతి ఒక్కరికీ ఆసక్తి ఉన్న ప్రశ్న ఇది. సబ్జెక్ట్ కూడా. ఈ ప్రశ్నోత్తరాల సమయంలో ఈ ప్రశ్న పై అందరికీ న్యాయం జరుగుతుందని నేను అనుకోవడం లేదు. తమ అనుమతితో సుమారుగా ఇరవై ప్రశ్నలు వేయడం జరిగింది. వాటన్నిటికీ మంత్రి గారు....

(తెలుగుదేశం పార్టీకి చెందిన శ్రీ జి. జయపాల్ యాదవ్‌చే అంతరాయం)

సార్, 15 -20 ఉపప్రశ్నలకు ఏకకాలంలో జవాబు చెప్పడం కొద్దిమందికి సాధ్యం అవుతుంది తప్ప మా లాంటి వాళ్లకు సాధ్యం కాదు. నేను ఒక సజెషన్ ఇస్తున్నాను. తమరు అనుమతిస్తే, ఒక రోజున వారూ, అధికారులు కూర్చొని, థరోగా డిస్కస్ చేసి, వారి సలహాలను తీసుకోడానికి మాకు ఏ విధమైన అభ్యంతరం లేదు. ఈ అయిదారు సంవత్సరాలుగా చేసిన కృషిని అందరూ అర్థం చేసుకోవాలని, ఇంకా అదనంగా ఏదైనా చేయవలసింది ఉంటే చెప్పాలని సభ్యులను కోరుతున్నాను. దానికి కూడా మాకు ఏ విధమైన అభ్యంతరం లేదు. విద్య, వైద్యం చాలా ప్రధాన్యత కలిగినవి. ఆ ప్రిన్సిపల్‌ని తూచా తప్పకుండా అమలుచేస్తున్నాము. ఒక స్టూడెంట్‌ని మెడికల్ స్టూడెంట్‌గా తయారుచేయడానికి ఎంత ఖర్చు అవుతుందని సభ్యులు అడిగారు. దాదాపు ముప్పై లక్షల రూపాయలు అవుతుంది.

మిస్టర్ స్పీకర్ : అరవై అయిదు లక్షల రూపాయలు.

శ్రీ కె.రోశయ్య : 15 మంది ప్రశ్నలకు ఏక కాలంలో జవాబు చెప్పే సత్తా నాకు లేదు. ఫ్యూచర్‌లో డాక్టర్స్ అంతంత మాత్రంగా ఉంటారనే ఉద్దేశ్యంతో అకడమిక్ లైన్‌ని స్ట్రెంగ్తెన్ చేయడం కోసం యు.జి.సి స్కేల్స్ ఇచ్చిన ప్రభుత్వం ఇది. దయాకర్ రావు గారు ఇప్పుడు ఇక్కడ లేరు. వారిని పిలిపించి అడగమనండి. వరంగల్‌లో ఒక మంచి సర్జన్ రిటైర్డ్ అయితే, ఆయనను మళ్లీ కాంట్రాక్ట్ బేసిస్ మీద తీసుకుందామని వారి ద్వారానే నెగోషియేషన్స్ జరిపి తీసుకున్నాము. వారు ఒక నెల పనిచేసి వెళ్లిపోయారు. మౌలికసమస్యలను అర్థం చేసుకోవాలి. మీరు తప్పు చేశారా, మేము తప్పు చేశామా అన్నది కాదు. ఈ ప్రభుత్వం అయిదు సంవత్సరాలలో మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్‌మెంట్‌కి సంబంధించి కొన్ని వేల మంది డాక్టర్లను రిక్రూట్ చేయడం జరిగింది. అయినా కొరత ఉంది. ఏరియా హాస్పిటల్స్‌లో, ప్రైమరీ హెల్త్ సెంటర్స్‌లో డాక్టర్ల కొరత ఉంది. తమరు అనుమతిస్తే, ఎక్రాస్ ది టేబుల్ కూర్చొని వారు, అధికారులతో చర్చించవచ్చు. సలహాలను తీసుకుంటాము. గత నాలుగైదు సంవత్సరాలలో ఇప్పటివరకూ నాలుగు మెడికల్ కాలేజీలు రన్ అవుతున్నాయి. ఇంకా రెండు కాలేజీలు గవర్నమెంట్ సెక్టార్‌లో ఫంక్షన్ అవ్వవలసిన అవసరం ఉంది. ఏ విధంగా మేము ప్రయత్నిస్తున్నామో చెప్పడానికి ఇది ఉదాహరణ అని మనవిచేస్తున్నాను. ఇంతవరూ 30 శాతం ఉన్న పి.జి సీట్లను యాభై శాతానికి పెంచాము. ఏజెన్సీ ఏరియాలకు డాక్టర్లు వెళ్లకపోతే , అక్కడికి వెళ్లిన వారికి రెండేళ్లలో ఎలిజిబిలిటీ వచ్చే విధంగా చర్య తీసుకున్నాము. ఈ విధంగా ఇంకా ఏవైనా సలహాలు ఉంటే తీసుకోడానికి ప్రభుత్వానికి అభ్యంతరం లేదు.

ఉ.9.40

## జంటనగరాలలో పార్కులు, ఆటస్థలాలు

ఆంధ్రప్రదేశ్ శాసనసభ
2వ సమావేశం

152

ప్రశ్న నెం. (262)

సర్వశ్రీ
అక్బరుద్దీన్ ఓవైసి,
ముంతాజ్ అహ్మద్ ఖాన్,
మహ్మద్ ముక్తదా ఖాన్,
సయ్యద్ అహ్మద్ పాషా ఖాద్రి,
మహ్మద్ మొజాం ఖాన్,
అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల,
మహ్మద్ విరాసత్ రసూల్ ఖాన్,
ఎం.ఎల్.ఏ.లు,

గౌరవనీయులైన మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

ఎ) హైదరాబాదు, సికింద్రాబాదు జంట నగరాలలోని పార్కులు, ఆట స్థలాల విస్తీర్ణంతోపాటు అవి ఎన్ని వున్నాయి ;

బి) పాత నగరంలో ఉన్నవి ఎన్ని ; వాటి విస్తీర్ణం ఎంత ;

సి) పాత నగరం, తదితర ప్రాంతాలలో గత మూడు సంవత్సరాల కాలంలో పార్కులు, ఆటస్థలాల అభివృద్ధి కోసం ఇప్పటివరకు ఖర్చు చేసిన మొత్తం కేటాయింపులతో ఎంత ;

డి) గత ఐదు సవంత్సరాలలో నగరంలో సాధారణంగా, పాత నగరంలో ముఖ్యంగా ఆట స్థలాల కోసం సరఫరా చేసిన క్రీడా సామాగ్రి వివరాలు ఏమిటి ?

మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి)

**సమాధానం**

ఎ) హైదరాబాదు, సికింద్రాబాదు జంట నగరాలలో 390.84 ఎకరాల విస్తీర్ణంతో 680 పార్కులు ఉన్నాయి.

హైదరాబాదు, సికింద్రాబాదు జంట నగరాలలో 88.78 ఎకరాల విస్తీర్ణంతో 489 ఆట స్థలాలు ఉన్నాయి.

బి) పాత నగరంలో 34 పార్కులు ఉన్నాయి. వాటి విస్తీర్ణం 23.80 ఎకరాలు.

పాత నగరంలో 210 ఆట స్థలాలు ఉన్నాయి. వాటి విస్తీర్ణం 32.99 ఎకరాలు.

సి) హైదరాబాదు, సికింద్రాబాదు జంటనగరాలలోను, పాత నగరంలోను పార్కులు, ఆట స్థలాల అభివృద్ధిపై గత మూడు సంవత్సరాలలో ఖర్చయిన వివరాలు మొత్తం ఈ క్రింది విధంగా ఉన్నాయి.

( రూ. లక్షలలో )

| అంశం | 2006-07 | 2007-08 | 2008-09 |
|---|---|---|---|
| జంటనగరాలలో | 151.54 | 226.26 | 264.66 |
| పాత నగరంలో | 58.91 | 63.35 | 66.16 |

డి) ఆట స్థలాల కోసం సరఫరా చేసిన క్రీడా సామాగ్రిపై ఖర్చు చేసిన వివరాల మొత్తం ఈ క్రింది విధంగా ఉన్నాయి.

( రూ. లక్షలలో )

| సంవత్సరం | పట్టణంలో సాధారణంగా | పాత నగరంలో |
|---|---|---|
| 2004-05 | 43.32 | 19.30 |
| 2005-06 | 40.36 | 22.16 |
| 2006-07 | 26.21 | 14.22 |
| 2007-08 | 13.64 | 7.38 |
| 2008-09 | 33.01 | 14.27 |

(పై సమాధానం గౌరవనీయులైన మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగారి ఆమోదం పొందింది.)

మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి (ఎఫ్.2) శాఖ,
యు.ఓ.నోటు నెం. 12239/ఎఫ్.2/2009-2, తేది: 17.08.2009.

SRI AKBARUDDIN OWAISI: Hon'ble Speaker Sir, firstly I don't agree with the answer given by the Hon'ble Minister stating that there are 680 parks in twin cities of Hyderabad and Secunderabad. The reason is that these are the figures before GHMC came into existence. These are the parks which were existing in the limits of the then Municipal Corporation of Hyderabad. I will not blame the Hon'ble Minister. But, when a reply is given, it should be right and proper, otherwise, it amounts go misguiding this House. If we see the Rule Book, it is very clearly mentioned in that. The Minister should give a right and specific reply to the questions. When the reply is not right, how can I have supplementary questions?

Secondly, I would like to know from the Hon'ble Minister as to how many open spaces have been identified after GHMC came into existence and out of those identified how many open spaces are under the control of the GHMC. From these how many spaces are allocated for parks and how many are for play-grounds.

In 2007-08 I was reading a paper. In that the Commissioner of GHMC mentioned that 2700 open spaces were available in GHMC area. Again in 2008 the same Commissioner has given a statement saying that 2309 open spaces are available. I would like to know which is the right one and what is the open space available.

If we see the reply given by the Hon'ble Minister and if we see the Budget allocation for purchase of sports material, it is reducing. If we see the Budget of GHMC, the total Budget is Rs. 3159.00 crores including JNNURM and from other sources. The Revenue Expenditure, in that the Capital Expenditure, land and land improvements, parks and play grounds, the Budget allocated is Rs. 3.00 crores. If I am wrong I may be corrected. Here, in the Budget it is R. 3.00 crores and the reply given by the Hon'ble Minister says Rs. 33.01 lakhs. Play Grounds are different. Parks are different. But in these both are given together. I would like to know what is the actual amount. I have got these figures from the Website of GHMC. Which is right? How much they are spending on Play Grounds and How much on Parks and how much towards Development?

I would also like to know what is the total staff which is responsible for maintenance of parks and play-grounds. Out of Rs. 3.00 crores what is the amount which is being spent on Maintenance. What are the steps being taken by the Government to protect the play-grounds and parks in GHMC area. Are there any proposals to develop open spaces as parks and play-grounds in Old City?

I would like to have details on all these aspects from the Hon'ble Minister.

శ్రీ ఆనం రామనారాయణరెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులు మొదటి ప్రశ్నగా జంట నగరాలలోని పార్కులు, ఆట స్థలాల గురించి అడిగారు. హైదరాబాదు, సికిందరాబాదు జంట నగరాలు గతంలో మున్సిపల్ కార్పోరేషన్ ఆఫ్ హైదరాబాద్‌గా గతంలో ఉంది. హైదరాబాదు మున్సిపల్ కార్పోరేషన్‌తోబాటు చుట్టుపక్కల మున్సిపాలిటీలను కలిపి జీహెచ్ఎంసీ ఏరియాగా ఏర్పాటుచేయడం జరిగింది. జంట నగరాల విషయానికి వచ్చినపుడు దాదాపు 680 పార్కులున్నాయని నేను గౌరవసభ్యులకు నా సమాధానంలో స్పష్టంగా చెప్పడం జరిగింది. ఎంసీహెచ్ పరిధిలోని 680 పార్కులకు అదనంగా నగరానికి చుట్టుపక్కల మున్సిపాలిటీలలోని 53 పార్కులు కలిపి జీహెచ్ఎంసీ పరిధిలో మొత్తం 734 పార్కులున్నాయి. అలాగే ఆట స్థలాలకు సంబంధించి 201 ఆట స్థలాలున్నాయని చెప్పాను. అలాగే పాత నగరంలో ఉన్నటువంటి ఆటస్థలాల గురించి కూడా చెప్పడం జరిగింది. మొత్తంమీద జీహెచ్ఎంసీలో 609 ఆట స్థలాలున్నాయి. ఆట స్థలాలకు నిధుల కేటాయింపు గురించి గౌరవసభ్యులు అడిగారు. గడచిన అయిదు సంవత్సరాలలో కేటాయించిన నిధులను నా సమాధానంలో చెప్పడం జరిగింది. 2004-05 సంవత్సరంలో 43.32 లక్షల రూపాయలు కోచింగ్ క్యాంప్స్‌కు ఇచ్చాం. ఈ

కోచింగ్ క్యాంప్స్‌ను సమ్మర్ హాలిడేస్ వచ్చిన తరువాత ఆ రెండు మాసాలలో నిర్వహించే కోచింగ్ సెంటర్ల నిర్వహణకు అవసరమైన నిధులు మాత్రమే చెప్పడం జరిగింది. ఆ నిధులతో కోచింగ్ క్యాంప్‌లకు కావలసిన మెటీరియల్ కొనుగోలుచేసి క్యాంప్స్ నిర్వహించడం జరుగుతుంది. 2004-05 సంవత్సరంలో 43.32 లక్షలు, 2005-06లో 40.36 లక్షలు, 2006-07లో 26.21 లక్షలు, 2007-08లో 13.64 లక్షలు, 2008-09లో 33.01 లక్షలకు పెంచడం జరిగిందని చెప్పడం జరిగింది.

ఉ.9.50

సమ్మర్ కోచింగ్ క్యాంపులలో వాడే మెటీరియల్‌కు సంబంధించి గౌరవ సభ్యులు అడిగిన దాని మీద వారికి చెప్పడం జరిగింది. స్టాఫ్‌కి సంబంధించి అడిగారు. పార్కుల్లో రెగ్యులర్ స్టాఫ్ 456 మంది పనిచేస్తున్నారు. అవుట్ సోర్సింగ్‌లో 682 మంది పనిచేస్తున్నారు. ప్లే గ్రౌండ్‌కి సంబంధించినంత వరకు 142 మంది పనిచేస్తున్నారు. మొత్తం మీద 1280 మంది ఈ పార్కుల్లో గానీ ప్లే ఫీల్డులో గానీ అవుట్ సోర్సింగ్, రెగ్యులర్ ఎంప్లాయిస్ క్రింద ఉన్నారని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను. పార్కుల కొరకు బడ్జెట్‌ని 2009-10 సంవత్సరానికి సంబంధించి రు.69.62 కోట్లు కేటాయించడం జరిగింది. ప్లే గ్రౌండ్లకి సంబంధించి రు.8 కోట్లు ఖర్చు చేయడానికి 2009-10 బడ్జెట్‌లో దీనికి నిధులను ఏర్పాటు చేయడం జరిగిందని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

MR.SPEAKER : I think he has elaborately answered.

SRI AKBARUDDIN OWAISI: Speaker Sir, through you, the most important thing, I would like to ask is about the number of Parks and Play Grounds in Twin Cities of Hyderabad and Secunderabad with their extent;

MR.SPEAKER: He had already explained that.

SRI AKBARUDDIN OWAISI: The Hon'ble Minister in his reply had given the list of only those Parks which are listed in GHMC. But in Hyderabad City, we have many Parks which are being maintained by the Horticulture Department as also by HUDA apart from those maintained by GHMC. In this connection, I would like to have a break up of all the Parks and Play grounds, but for the questions I have asked proper reply has not been given. When a question is asked and to that question if proper reply is not forthcoming, then how do I ask the supplementary question?

శ్రీ ఆనం రామనారాయణరెడ్డి : అధ్యక్షా, జిహెచ్ఎంసి పరిధిలో ఉన్న పార్కుల యొక్క బ్రేకప్ గురించి గౌరవ సభ్యులు అడిగారు. జిహెచ్ఎంసి ద్వారా మెయిన్‌టెయిన్ చేసే పార్కులు ఓల్డు సిటీలో 34 ఉన్నాయి. ఓల్డు సిటీ కాకుండా ఎంసిహెచ్ ఏరియాలో 646 ఉన్నాయి. సరౌండింగ్ సర్కిళ్లలో 21 ఉన్నాయి. జిహెచ్ఎంసి పరిధిలో మొత్తం మీద 701 పార్కులను చేయడం జరుగుతున్నది. హెచ్ఎండిఏ పరిధిలో ఓల్డు సిటీలో 2, ఎంసిహెచ్ పరిధిలో 2, సరౌండింగ్ సర్కిళ్లలో 24 ఉన్నాయి. మొత్తం మీద జిహెచ్ఎంసి పరిధిలో హెచ్ఎండిఏ ద్వారా చేసేవి 28 ఉన్నాయి. బిపిపిఏలో ఎంసిహెచ్ పరిధిలో 4 ఉన్నాయి. మొత్తం మీద 4 దీని క్రింద ఉన్నాయి. కులీ కుతుబ్‌షా అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ క్రింద ఓల్డు సిటీలో 1 పార్కు ఉంది. మొత్తం మీద కులీ కుతుబ్‌షా క్రింద 1 ఉంది. ఇవన్నీ కలిపితే మొత్తం 734 పార్కులను జిహెచ్ఎంసి పరిధిలో ఈ 4 విభాగాల్లో చేయడం జరుగుతున్నది.

MR.SPEAKER: Yes, we will now go to next question.

SRI AKBARUDDIN OWAISI: I just need some clarifications. If not clarifications, give me an opportunity to say what my demands are in this regard.

MR.SPEAKER: Tell me your demands.

SRI AKBARUDDIN OWAISI: Sir, through you, I would like to bring to the kind notice of the Hon'ble Minister that most of the parks and play grounds have been encroached upon. I would like to give an example and before giving example I would like to read the Judgment of Supreme Court which says that:

"Not to take up any construction on the encroached lands allocated for Parks and Play Grounds as per Master Plan and also not to permit any construction in these areas."

I would also like to remind that a G.O. was issued in this regard in 2002. In 2003 the High Court has given clear instructions citing the same quotation which the Supreme Court had given "not to have any construction" . In this connection, I want to say that we had a very famous Public Gardens where we have our Council Building. Construction is taken up and walkers are not allowed to go inside because of security reasons. Then, where do people go for a walk? I would also like to say that the same situation is prevailing even in Indira Park. There is a proposal for construction by GHMC in Indira Park for sitting arrangements of the Corporators, M.Ps. and MLAs. How can we construct ? We have a very small area and that too we are losing. Where do people go for a walk?

Thirdly, through you, I would like to ask the Hon'ble Minister about the Jubille Hills. The Jubilee Hills Society have Parks in their possession. I would like to know whether the Jubilee Hills Parks are under the control of GHMC or not? This Jubilee Hills Coorative Society is selling the park lands. Same is the situation in MLA colony. In this connection, I would not like to name anybody sir. The Park land was allotted to one of the Legislators to construct the House. This is how we are losing Park lands. The Commissioner for GHMC has identified 2209 Acres of land. The total Acres of this identification was 1700 Acres of land. Why the Government is not taking possession of that land? Why Parks are not being maintained?

The Hon'ble Minister in his reply has mentioned about Old city. The Old City has got summer coaching camps. Old city comes in South zone. The Coaching Camps were only two – one is for Foot ball at Quli Qutub Shah and the other one is at Manjumiya Ka Tabela for Volly ball. Why were not the other sports conducted in old city? At least Kabaddi, Cricket and Swimming pool Coaching classes can be conducted in old city. I would like to show the booklet given by GHMC Summer Coaching camps. Where are the coaching classes conducted in old city? Nothing. In Amberpet, Swimming pool is taken up for construction. In Indira Park, Laxmi nagar, Chandulal baradhari, Khairtabad, Lalapet and Moghalpura, construction of swimming pools were taken up. The Hon'ble Minister for Home will also agree that In Chevella Constituency and Rajendranagar the Hon'ble Chief Minister has inaugurated the Sports complexes. In my constituency at Babanagar, for Sports complex Rs. 2 Crores were sanctioned, but still nothing has been done. Why is this step motherly treatment for old city ?

Lastly, I would like to come on record that there is lot of corruption in purchase of sports equipment. Why do we not have a zone wise purchase for sports equipment? Rs. 3 Crores worth of sports materials have been purchased. But where is that material? I have the details about what material was given to each M.L.A/M.P. I have reliably learnt that Secunderabad M.P. has got the highest share. The second highest

share was gone to Mr. Mukesh Sahab's area. Then, what about the Hyderabad M.P. and city Legislators? We have Parks and Play Ground but they are not being maintained properly. I have a List with me. Out of 2000 open places, 98 places were encroached upon by constructing religious structures. Why the Municipal Authorities were not keeping an eye on these constructions? Why are they allowing Temples, Mosques and Churches and religious structures to come on the Parks and Play Grounds? Why are they not stopping them? The same thing is happening again, at "Chiran Palace". Now by naming 'Kasu Brahmananda Reddy Park', an Idol has been installed at the Entrance itself. Tomorrow this idol will be converted into a big temple. The same thing is happening . I am not against any religious structure. But what all I want to say is that on these parks no Mosque, no Churche or no Temple should come up. Why is the Government not maintaining and keeping a watch on these?

MR.SPEAKER: That's enough.

ఉ.10.00

MR. SPEAKER : Whether the material comes from GHMC or State Government?

MR. AKBARUDDIN OWAISI : From GHMC Sir.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి : అధ్యక్షా, మెటరీయల్ జీహెచ్ఎంసీ నుంచే సార్. ఎందుకంటే, సమ్మర్ కోచింగ్ క్యాంప్స్‌కి జీహెచ్ఎంసీ ద్వారా పర్చేజ్ చేసి అన్ని కోచింగ్ సెంటర్స్‌కి ఇవ్వడం జరుగుతుంది. అధ్యక్షా, గౌరవ సభ్యులు ఎన్ని పార్క్స్ వున్నాయనే దాని మీద అడిగారు, అది కూడా చెప్పాను. అలాగే, మిగిలినటువంటి డిపార్టుమెంట్స్‌లో ఎక్కడెక్కడ ప్లే గ్రౌండ్స్ ఇవన్నీ వున్నాయని అడిగారు. అలాగే, వీటిని ప్రొటెక్ట్ చేయడానికి కూడా ఏమేమున్నాయని అడిగారు. అధ్యక్షా, ఇవాళ మన హైదరాబాదుకి సంబంధించి దాదాపు మొత్తం open places reserved for parks వచ్చి, 2,202 స్థలాలను ఐడెంటిఫై చేసి ప్రభుత్వ స్థలాలుగా, జీహెచ్ఎంసీ స్థలాలుగా గుర్తించడం జరిగింది. అందులో 1727 ఎకరాల భూమిని ప్రొటెక్ట్ చేసుకోవడం కూడా జరిగింది. దీనికి సంబంధించినంతవరకు ఇప్పటివరకు 1136 స్థలాలకు కాంపౌండ్ వాల్స్‌ను నిర్మాణం చేయడం జరిగింది. అందులో 914 కాంపౌండ్ వాల్స్ పూర్తయ్యాయి, మిగిలినవి వివిధ దశలలో పూర్తి కాబడుతున్నవి. కేవలం ఈ స్థలాలను భద్రపరుచుకోవడానికి, ప్రొటెక్ట్ చేసుకోవడానికే 98 కోట్ల రూపాయలు జీహెచ్ఎంసీ నుంచి నిధులు విడుదల చేసి ఖర్చు చేయడం జరిగింది. ఇంత ప్రధానమైనటువంటి ఈ భూములను రక్షించడంలో పెద్ద ఎత్తున నిధులను ఖర్చు చేయడం జరుగుతున్నది. దీనికి సంబంధించినంతవరకు ఇప్పటికే మీకు తెలియజేసాను. 680 పార్కులను, నర్సరీలను వివిధ రకాలుగా డెవలప్ చేయడం జరిగింది. మిగిలినటువంటి ఓపెన్ ప్లేసెస్ అన్నింటినీ ప్రొటెక్ట్ చేయడానికి కాంపౌండ్ వాల్స్ నిర్మాణం చేయడానికి 341 మిగిలినటువంటి స్థలాల్లో కాంపౌండ్ వాల్స్ నిర్మాణానికి మేం చర్యలు తీసుకుంటున్నాము. ఆ విధంగా మొత్తం మీద, 2,202 స్థలాలను తప్పనిసరిగా జీహెచ్ఎంసీ పరిధిలో నిధులను వెచ్చించి, కాంపౌండ్ వాల్స్ నిర్మాణం చేసి ప్రొటెక్ట్ చేయడం కూడా జరుగుతుంది. అధ్యక్షా, ఈ పార్కులు, అలాగే ఇతర వాటికి సంబంధించి జీఐఎస్ సర్వే కూడా మేము ఇప్పటికే చేయడం ప్రారంభించాము. ఇప్పటికే 1576 స్థలాలపైన మ్యాపింగ్ కూడా పూర్తిచేయడం జరిగింది. మిగతా వాటిపైన కూడా త్వరలోనే పూర్తి చేయడానికి అన్ని విధాలా చర్యలు తీసుకుంటామని తమ ద్వారా తెలియజేస్తున్నాను.

అలాగే, ఇవాళ ఈ యొక్క మెటీరియల్ కొనుగోలు గురించి, జీహెచ్ఎంసీ కౌన్సిల్ హాల్ గురించి కూడా చెప్పారు. జీహెచ్ఎంసీ కౌన్సిల్ హాల్ ఎక్కడా పార్కుల్లో కట్టడం లేదు. ఇది ఒక గార్బేజ్ ట్రాన్స్‌ఫర్ స్టేషన్

వుండింది. ఆ గార్బేజ్ ట్రాన్స్‌ఫర్ స్టేషన్‌ను మార్పు చేసి, ఇవాళ జీహెచ్ఎంసీలో number of divisions పెరిగాయి, Corporators పెరుగుతున్నారు. ఎన్నికలైతే, ఈ కౌన్సిల్ హాల్ పెద్దదిగా వుండాలి కాబట్టి, కొత్త భవన నిర్మాణానికి నిధులు కేటాయించి, పనులు మొదలుపెట్టి చేస్తున్నాము. అలాగే, గౌరవ సభ్యులు చాలా విషయాల మీద, ఈ purchase of material గురించి కాని, అలాగే distribution of material కూడా కొన్ని ప్రాంతాలకు ఎక్కువిచ్చారు, కొన్ని ప్రాంతాలకు తక్కువిచ్చారు, disparity వుందనే విషయం గౌరవ సభ్యులు చెప్పడం జరిగింది. దానిపట్ల కూడా ప్రత్యేకమైన దృష్టి సారించడం జరుగుతుంది. ఆ విధంగా కాకుండా ఎక్కడెక్కడైతే ఈ కోచింగ్ సెంటర్స్‌ను పెడుతున్నామో, ఎక్కడెక్కడైతే ఏ డిసిప్లెయిన్‌కు సంబంధించిన గేమ్స్ అక్కడ మనం తీసుకుంటున్నామో, దానికి అవసరమైన మెటీరియల్‌ను అవసరమైన మేరకు తప్పకుండా ఇచ్చే ప్రయత్నం చేస్తాము. అలాగే, బహుశా రాబోయే వారంలోనే గత ప్రశ్న జరిగినప్పుడు, సభ్యులు సమావేశం కావాలని అడిగారు. మా అధికారులకు ఇప్పటికే ఆదేశాలిచ్చాం, గౌరవ సభ్యులకు కూడా తెలియజేసాం. ఈ నెల 25, 26 తారీకుల్లో ఒక రోజు కన్వీనియెంట్‌గా చూసుకుని, వారితోనే సమావేశం ఏర్పాటుచేస్తున్నాం. మిగిలినటువంటి..

(INTERRUPTION FROM SRI AKBARUDDIN OWAISI)

MR. SPEAKER : Mr. Akabaruddin.. He is going to have a meeting with you on 25th .

MR. AKBARUDDIN OWAISI : Sir, there is a big land available in the old city. The Government can construct a park there. (Without mike)

శ్రీ ఆనం రామనారాయణరెడ్డి : సార్, ఒక్క నిమిషం సార్.. ఒక్క విషయం సార్. ఇదే సప్లిమెంటరీ నాలుగు రోజుల ముందు వచ్చినటువంటి ఒక ప్రశ్నలో మెయిన్ క్వశ్చన్‌కి అనుబంధంగా గౌరవ సభ్యులు అడగడం జరిగింది. వారు అక్కడ ఆ రోజు స్థలాన్ని నేనే ప్రొటెక్ట్ చేసి, ఎంక్రోచ్ కాకుండా కాపాడానని అన్నారు. నాకు ఆ ప్లేస్ వివరాలు ఇస్తే, అది జీహెచ్ఎంసీలో వుందా, రెవిన్యూలో వుందా తెలుసుకుని, జీహెచ్ఎంసీలో గాని వుంటే, వెంటనే అక్కడ స్టేడియం వీలైతే స్టేడియం, లేదా పార్కు డెవలప్ చేయడానికి అవకాశం వుంటే పార్కు, వెంటనే చేయడానికి ఏర్పాటు చేస్తాను. ఒకవేళ రెవిన్యూలో వుంటే రెవిన్యూ అధికారులతో మాట్లాడి, రెవిన్యూ మినిస్టరు గారితో సంప్రదించి జీహెచ్ఎంసీకి ఆ ల్యాండ్ తీసుకున్న తరువాత మాత్రమే నాకు చేయడానికి అవకాశముంటుంది. ఆ ప్లేస్ వివరాలు ఇవ్వవలసిందిగా గౌరవ సభ్యులను తమ ద్వారా కోరుతున్నాను.

MR. SPEAKER : Now, Q.No. 153(562), Minister for Medical Education.

## అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి స్థాయి పెంపుదల

ప్రశ్న నెం. 153(562)

శ్రీ ఎస్. శైలజానాథ్ (సింగనమల)– గౌరవనీయులైన ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) అనంతపురంలోని ప్రభుత్వ ఆసుపత్రిని 500 పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేయవలసిన అవసరం వుందన్న విషయం వాస్తవమేనా;

ఆ) అనేక ప్రతిపాదనలు పంపినప్పటికీ, దానికి మంజూరు నివ్వలేదన్న విషయం వాస్తవమేనా ;

ఇ) అయితే, దానిని ఎప్పటిలోగా అప్‌గ్రేడ్ చేయడమవుతుంది?

**ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి గారి తరపున వైద్య విద్యాశాఖ మంత్రి (శ్రీ పి. సుదర్శన్ రెడ్డి):**

అ) అవునండీ.

ఆ) , ఇ)

350 నుంచి 500 పడకలకు ఆసుపత్రిని అప్‌గ్రేడ్ చేస్తూ, 11.5.2007 తేదీ గల ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ (ఇ 1) శాఖ, ఎం.ఎస్.నెం. 151 జీ.ఓ.లో మంజూరు నివ్వడమయింది. అప్‌గ్రేడ్ చేసిన కారణంగా, 649 అదనపు పదవులను మంజూరు చేసే ప్రతిపాదన పరిశీలించడం జరుగుతున్నది.

డా. ఎస్. శైలజానాథ్ : అధ్యక్షా, అనంతపురం మెడికల్ కళాశాల అనంతపురం జిల్లా ప్రజల యొక్క పోరాటాల ఫలితమది. 2 సంవత్సరాల క్రితం ఏదైతే మెడికల్ కళాశాలకు అవసరమయ్యిందో, ఆ స్థాయికి ఆ ఆసుపత్రిని పెంచుతూ, 350 పడకల నుంచి 500 పడకల వరకు ఉత్తర్వులు జారీ చేసారు. దాదాపు 2 సంవత్సరాలు కావస్తోంది. ఇప్పటికీ కూడా కాలేజీల్లో అనేక లోటుపాట్లు వున్నాయి. వాటన్నింటికంటే ముందు ఆ కాలేజీ బ్రతికి బట్ట కట్టాలంటే, అక్కడ ఏదైతే కాలేజ్ యొక్క డిమాండు మేరకు, ఎంసిఐ డిమాండు మేరకు 500 పడకలుగా మార్పు చెందాలో, దానికి సంబంధించిన నిధులను, అట్లాగే పోస్టులను మంజూరు చెయ్యమని కోరుతున్నాము. డబ్బులు కూడా పెద్దగా ఏం ఖర్చు కావు. 7 కోట్ల 50 లక్షల 56 వేల 703 రూపాయలు ఖర్చు అవుతుంది. అట్లాగే 649 పోస్టులు వస్తాయి. తద్వారా ఆ కళాశాలలో వైద్య విద్య మెరుగుపడుతుంది. అంతేగాక కరువు జిల్లా అయిన మా జిల్లాలో వైద్య సౌకర్యం కూడా పెరుగుతుంది. అంతేగాక ఈ రోజున ఇప్పటికిప్పుడు శాంక్షన్ అయిన పోస్టులలో 70 పోస్టులు.. అవి ప్రొఫెసర్లు కావచ్చు, అసోసియేట్ ప్రొఫెసర్లు కావచ్చు, అసిస్టెంట్‌లు, ఇతరులు కావచ్చు. 70 పోస్టులు ఖాళీ వున్నాయి. వాస్తవానికి అప్‌గ్రేడేషన్‌లో అదనంగా మరొక 82 పోస్టులు రావాలి. మొత్తం ఇప్పటికి 152 పోస్టులు దాదాపు అక్కడ రావాల్సిన పరిస్థితిని గుర్తు చేస్తున్నాను. దీనికంతటికీ ఒకేఒక్క పరిష్కారం. ప్రభుత్వం గట్టిగా ఆలోచించాలి. దీనికోసం ప్రభుత్వం వైపు నుంచి లాస్ట్

టర్మ్‌లో చేసిన అన్ని ప్రయత్నాలు నాకు గుర్తున్నాయి. డాక్టర్లు ఉద్యోగాలకు రాకపోతే, జీతాలు పెద్ద ఎత్తున పెంచిన సంగతి నాకు గుర్తుంది. యూజీసీ స్కేలుస్ పెట్టి, అన్ని పార్టీలతో మీటింగ్ పెట్టి గౌరవనీయులు రోశయ్య గారు ఆ సమస్యను పరిష్కరించారు. అంతేకాదు, ఆ రోజున ప్రైవేట్ ప్రాక్టీసుకు కూడా బ్యాన్ లిఫ్ట్ చేసాము. అయినప్పటికీ కూడా గౌరవ ముఖ్యమంత్రి గారు సెమీ అటానమస్‌గా మార్చే విధంగా ఒక ప్రతిపాదన తెచ్చారు. ఈ రెండు రోజుల పరిస్థితి తరువాత, అనుభవంతో గమనించిన తరువాత ఏ ఒక్కరూ కూడా దానికోసం రాలేదు. బహుశా సెమీ అటానమస్‌పైన అత్యధిక మొత్తాలతో జీతాలు వస్తే, ముందుకు వచ్చే అవకాశం వుంటుందేమోనని నేను భావిస్తున్నాను. కాబట్టి, వీలైనంత త్వరగా ఆ కళాశాల భవిష్యత్తుకోసం, అక్కడి విద్యార్థుల భవిష్యత్తు కోసం అదనపు సౌకర్యం అనగా 500 పడకల ఆసుపత్రికి కావాల్సిన అన్ని హంగులను, దానికి సంబంధించిన నిధులను వెంటనే విడుదల చేయాలని కోరుతున్నాను. ఇంకొక్క మాట అధ్యక్షా. మొన్న జరిగిన హాస్పిటల్ డెవలప్‌మెంట్ కమిటీ మీటింగ్‌లో నేనూ, అనంతపూర్ ఎమ్మెల్యే గారు, మా మంత్రి రఘువీరారెడ్డి గారు పాల్గొన్నాము. దాంట్లో కూడా ప్రధానంగా వచ్చిన ప్రతిపాదనలు గాని, ప్రధానంగా వచ్చిన సమస్యాపూర్వక మార్గాలు గాని 500 పడకల ఆసుపత్రిగా వెంటనే నిధులు మంజూరు చేయమని కోరుతున్నాను.

ఉ.10.10

శ్రీ పి.సుదర్శన్ రెడ్డి : అధ్యక్షా, 2000 సంవత్సరంలో అనంతపురంలో మెడికల్ కాలేజీ కావాలన్న ఉద్దేశంతో ఆ రోజు కాలేజి పెట్టడం జరిగింది. 2006 వరకు ఎంసీఏ గుర్తింపు కూడా రాలేదు. డా.వై.ఎస్.రాజశేఖర రెడ్డిగారు ముఖ్యమంత్రైన తరువాత ఆ ప్రతిపాదనలు పంపించి ఎంసీఏ గుర్తింపు తీసుకురావడం జరిగింది. అదేవిధంగా, ఈ ఆసుపత్రికి పోస్టులు 649 కావాలి, లేట్టైంది వాస్తవమే, ఆ రోజు ఎలక్షన్ కోడ్‌ను దృష్టిలో పెట్టుకొని వాస్తవానికి ఒక నాలుగు నెలలు ఆలస్యమైంది. దానిని ఈరోజు నాతో కూడా రఘువీరా రెడ్డిగారు, శైలజానాద్‌గారుగాని చాలాసార్లు ఆ ఆసుపత్రికి రావాలి, అనంతపురం రావాలని కోరిన తరువాత నేను సంబంధిత అధికారులతో మాట్లాడిన తరువాత 500 బెడ్స్‌కి సబంధించిన ఏదైతే ఆర్థిక శాఖలో ఫైనాన్షియల్లీ ప్రాబ్లమ్స్ ఉండి, పెండింగ్‌లో ఉన్న దానిని కూడా క్లియర్ చేయడం జరిగింది. అది క్లియరైన తరువాత క్యాబినెట్ ఆమోదానికి పంపించవలసివస్తుంది. తప్పనిసరిగా క్యాబినెట్ ఆమోదానికి పంపిన తరువాత, మూడు నాలుగు నెలల లోపల ఆ పోస్టులను ఫిలప్ చేసి, ఇంకొకటి అక్కడ ఏదైతే విద్యార్థులు చదువుతున్నారో, ఆ విద్యార్థులకు తప్పనిసరిగా మంచి చదువును అందించాలన్న ఉద్దేశంతో ప్రిన్సిపాల్‌గారికి ఎక్కడైన డాక్టర్స్ ఉన్నట్లయితే, మీరు ఫిలప్ చేసుకోండి, మన విద్యార్థులకు మంచి టీచింగ్ ఇవ్వమని చెప్పడం జరిగింది. అంతేకాకుండా, ప్రైవేటు కళాశాలలో, మెడికల్ కళాశాలలో ఏవిధముగానైతే బయటనుండి ఒక సబ్జెక్టు టీచ్ చేసి వెళ్లతారో ఆ విధంగా కూడా చేయమని చెప్పడం జరుగుతావుంది. వీటన్నింటికీ కేవలం మాకు ఎక్కడా సంబంధం లేకుండా, అక్కడి ప్రిన్సిపాల్‌కే అపాయింట్ చేసుకునేవిధంగా ఆర్డర్స్ ఇచ్చాము.

MR.SPEAKER: Mr. Keshav wants to send some advice. Keshav garu, please send it to me, I will send to the Minister.

డా. ఎస్.శైలజానాద్: ఈ ప్రపోజల్‌ని తమరి ద్వారా మంత్రిగారికి పంపిస్తున్నాను.

**తాండూరులో ఇ.ఎస్.ఐ. ఆసుపత్రి**

ప్రశ్న నెం.154 (656)

శ్రీ పి.మహేందర్ రెడ్డి (తాండూరు)- గౌరవనీయులైన సహకార, కార్మిక, ఉపాధికల్పన, ఫ్యాక్టరీలు, బాయిలర్ల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ) తాండూరు ప్రాంతంలోని గనుల కార్మికులు, క్వారీ కూలీలకు వైద్య సదుపాయాలు కల్పించడం కోసం ఇఎస్ఐ ఆసుపత్రిని నిర్మించే ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వం వద్ద ఉందా?

ఆ) అయితే, కావలసిన నిధుల పరిమాణం ఎంత? ఎప్పటిలోగా దీనిని మంజూరు చేస్తారు?

ఇ) ఇప్పటివరకు ఆ ప్రాంతానికి ఇఎస్ఐ ఆసుపత్రిని మంజూరు చేయకపోవడానికి గల కారణాలేమిటి? ఈ విషయంలో తీసుకుంటున్న చర్యలేమిటి?

**సహకార, కార్మిక, ఉపాధికల్పన, ఫ్యాక్టరీలు, బాయిలర్ల శాఖ మంత్రి (శ్రీ రాంరెడ్డి వెంకట్‌రెడ్డి)**:

అ) లేదండీ.

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఇ) కార్మిక రాజ్య బీమా కార్పోరేషన్ నిబంధనల ప్రకారం ఇఎస్ఐ ఆసుపత్రి కోసం 50,000 బీమా చేసిన వ్యక్తి

కుటుంబ యూనిట్లు కావలసి ఉంటుంది. డిస్పెన్సరీ కోసం 3000 ఐపి కుటుంబ యూనిట్లు కాలసి ఉంటుంది. అంతకులోపు ఉన్నట్లయితే ప్యానల్ క్లినిక్‌లు మాత్రమే ఏర్పాటు చేయడమవుతుంది. 584 మంది బీమా చేసిన వ్యక్తులు మాత్రమే ఉన్నందున తాండూరులో 01.03.2005 తేదీ నుండి ఒక

ప్యానల్ క్లినిక్‌ను ఏర్పాటు చేయడమయింది.

శ్రీ పి. మహేందర్ రెడ్డి ః అధ్యక్షా, తాండూరులో ఇఎస్ఐ ఆసుపత్రి గురించి గతంలో ముఖ్యమంత్రిగారు కూడా హామీ ఇవ్వడం జరిగింది. అక్కడ 25 వేల మంది కార్మికులున్నారు. మూడు, నాలుగు సిమెంట్ ఫ్యాక్టరీలు కూడా ఉన్నాయి. ఆంధ్రరాష్ట్రంలోనే షాబాద్ స్టోన్ అంటే అందరికీ తెలుసు. కార్మికులకు చాలా ఇబ్బందవుతున్నది. ఇఎస్ఐ ఆసుపత్రి అక్కడ అవసరమున్నది. అయితే మంత్రిగారు అక్కడ వీల్లేదని చెబుతున్నారు. మరి తమరి ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను, రూ.50 వేల బీమా కట్టిన వాళ్లు 584 మందే ఉన్నారు, 3 వేల మంది కావాలని చెబుతున్నారు. ఆ డిపార్ట్‌మెంట్ ద్వారా కార్మికులకు ఎదైనా మీరు చెప్పినారా అని తమరి ద్వారా అడుగుతున్నాను. ఒక వేళ అది కంప్లీట్ చేయాలని చెప్పి ఎదైతే 3 వేల మంది కట్టాలని మంత్రిగారు చెబుతున్నారో, మేం నెల రోజుల్లో కట్టించే ఏర్పాట్లు చేస్తాం. ఈ సభకు మంత్రిగారు హామీ ఇవ్వాలని తమరి ద్వారా కోరుతున్నాను.

శ్రీ రాంరెడ్డి వెంకట్‌రెడ్డి ః అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు హామీ ఇచ్చారని గౌరవ సభ్యులు చెబుతున్నారు. మీరు ఒక రిప్రజెంటేషన్ ఇవ్వండి (శ్రీ మహేందర్ రెడ్డిగారిని ఉద్దేశించి), దానికి సంబంధించిన అధికారులతో సర్వే చేపించి ఇచ్చే ప్రయత్నం తప్పకుండా చేస్తాం.

శ్రీ పి. మహేందర్ రెడ్డి : అధ్యక్షా, మేము ఒక్క నెల రోజుల్లోనే మంత్రిగారు చెప్పింది కంప్లీట్ చేస్తాం, మంత్రిగారు ఈ సభకు హామీ ఇవ్వాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్: సభకు మంత్రిగారు హామీ ఇచ్చారండీ.

శ్రీ రాంరెడ్డి వెంకట్‌రెడ్డి : అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు వచ్చినప్పుడు హామీ ఇచ్చారని గౌరవ సభ్యులు చెప్పారు. నిబంధనల ప్రకారంగా గైడ్‌లైన్స్ ఉంటే, తప్పకుండా దానికి సబంధించిన అధికారుల ద్వారా సర్వే చేపించి, తప్పకుండా ఇచ్చే ప్రయత్నం చేస్తాం.

## తూర్పు గోదావరి జిల్లాలోని సాగో రైతులకు నష్ట పరిహారం

ప్రశ్న నెం. 155 (240)

శ్రీ టి.నరసింహం(జగ్గంపేట) – గౌరవనీయులైన వ్యవసాయ, ఉద్యానవన శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేసారా:

అ) తూరు గోదావరి జిల్లాలో ముఖ్యంగా జగ్గంపేటలో వర్షపాతం లేకపోవడం వల్ల సగ్గుబియ్యం పంట తీవ్రంగా దెబ్బతిన్న విషయం వాస్తవమేనా?

ఆ) అయితే, తూర్పు గోదావరి జిల్లాలోని సగ్గుబియ్యం రైతులకు నష్టపరిహారాన్ని విస్తరింపుచేసేందుకు ప్రభుత్వం వద్ద ఏదైనా ప్రతిపాదన ఉందా?

ఇ) సగ్గుబియ్యం పంట రైతులకు సరఫరా చేయడం కోసం తమిళనాడు నుండి నాణ్యమైన విత్తనాలను కొనుగోలు చేయడానికి ప్రభుత్వం వద్ద ఏదైనా ప్రతిపాదన ఉందా?

**వ్యవసాయ, ఉద్యానవన శాఖ మంత్రి (శ్రీ ఎన్.రఘువీరా రెడ్డి):**

అ) లేదండీ.

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఇ) లేదండీ.

శ్రీ టి.నరసింహం : అధ్యక్షా, మా తూర్పుగోదావరి జిల్లాలో మెట్ట ప్రాంతమైనటువంటి చాలా ప్రాంతాలలో ఇట్టి సాగో పంటను వేయడం జరుగుతున్నది. దాదాపుగా 50 వేల ఎకరాలకుపైగా ఈ సాగో పంటను వేయడం జరుగుతోంది. కాని గత కొన్ని నెలలుగా వర్షాభావం వల్ల ఏదైతే రైతులు సీడ్ తయారు చేసుకొని, ఆ సీడ్‌ను పంటగా వేసుకునే సమయానికి, ఆ సీడ్ సరిగ్గా మొలకెత్తకపోవడం వలన, ఆ పంట విస్తీర్ణం చాలా శాతం తగ్గడం, దాని వల్ల రైతులు చాలా నష్టపోవడం జరిగింది. అలాగే, ఈ సీడ్ అన్నది, ఇక్కడ తయారవకపోవడం వల్ల మన రైతులు ప్రక్క రాష్ట్రమైన కేరళ నుంచి దిగుమతి చేసుకొని పండించుకునే అవకాశం కల్పించుకున్నారు. దీనికిగాను రైతుకి ఒక ఎకరానికి రూ.2 వేల నుంచి రూ.2,500 వరకు, ఈ సీడ్ రవాణా ఇతరత్రా ఖర్చుల క్రింద ఖర్చవడం జరుగుతున్నది. మరి ముఖ్యంగా రైతుకి ఈ యొక్క పంట వల్ల ఖర్చు పెరిగింది తప్ప, ఆదాయం ఎక్కువగా రాని పరిస్థితి కనిపిస్తుంది. ఈ యొక్క సాగో పంటను సైంటిఫిక్‌గా టోపియాక్ అని పిలుస్తారు. మరి ముఖ్యంగా ఈ యొక్క సంవత్సరంలో ఈ మొక్కలు సరిగ్గా తయారవకపోవడం వల్ల ఆ దుంపకర్రలమ్మి ఆ రైతులు సక్రమంగా పంట పండించుకునే అవకాశం రాలేదు. ఈ సీడు ఖర్చుకి ఒక ఎకరానికి దాదాపు రూ.700 ఖర్చవుతుంది. దాదాపుగా ఒక మూడు నాలుగు నెలలు పండించుకునే పంట, మరి ముఖ్యంగా 6 నెలల్లో ఈ పంట చేతికొస్తుంది. అలాగే, ఈ పంట సక్రమంగా వస్తే, రైతుకి ఎకరానికి రూ.5 వేల నుండి రూ.7 వేల వరకు ఆదాయం ఉంటుంది. ఈ పంట మూలంగా దాదాపుగా మా జిల్లాలో వంద సాగో ఫ్యాక్టరీలు నడుస్తున్నాయి.

మిస్టర్ స్పీకర్ : మీ ప్రశ్న ఏమిటి?

శ్రీ టి.నరసింహం : ప్రశ్న అడుగుతున్నాను అధ్యక్షా, ఎదైతే కేరళ నుంచి సీడ్ దిగుమతి చేసుకొని 50 వేల ఎకరాలకు వేసుకుంటున్నారో, ఆ పరిస్థితి వల్ల మొన్న గత సంవత్సరం వారు సరిగ్గా సీడ్ తెచ్చుకొని వేసుకోలేకపోవడం వల్ల దాదాపుగా ఈ సాగో ఫ్యాక్టరీలన్నీ మూతపడే పరిస్థితి వస్తున్నది. ముఖ్యంగా తమరి ద్వారా నేను మంత్రిగారిని కోరేది, ఈరోజు ఈ యొక్క సాగో పంట వల్ల నష్టపోతున్న రైతులు, ఈ పంట నష్టమనేది మనం చాలా పంటలకు ఇస్తున్నాం, వరికిగాని, బనానగాని, చెరుకుగాని చాల పంటలకు ఇస్తున్నాం. గతంతో పోల్చుకుంటే 50 పర్సెంట్ పైన ఈ యొక్క పంట నష్టపరిహారాన్ని, గతంలో కంటే డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డిగారు 50 శాతం ఎన్‌హాన్స్ చేసి ఈరోజు పంట నష్టపరిహారమివ్వడం జరుగుతోంది. ఏదైనా ప్రకృతి వైపరిత్యాల వల్ల పంట నష్టపోయిన రైతులకు, వరిగాని ఇతర పంటలు అలాగే ఈ యొక్క సాగో పంటను కూడా తప్పనిసరిగా ప్రభుత్వం దృష్టిలో పెట్టుకొని, ఎవరైతే నష్టపోయారో, ఆ నష్టపోయిన రైతులకి నష్టపరిహారం ఇచ్చే విషయంలో ఇవ్వాలి, ఇవ్వమని కోరడం జరుగుతుంది. అలాగే, ఎదైతే సీడ్ రైతులు ఇక్కడ తయారవకపోవడం వల్ల ప్రక్క రాష్ట్రల నుండి తెచ్చుకుంటున్నారో, దానిని సబ్సిడీ రూపంలో కూడా రైతులను ఆదుకోవాలని కోరుతున్నాను.

ఉ. 10.20

అలాగే రవాణా ఖర్చుల కోసం డబ్బును ప్రక్క రాష్ట్రాల నుంచి తెచ్చుకుని ఏ విధంగా నడుపుతున్నారో, రవాణా చార్జీలలో ప్రభుత్వ పరంగా కూడా సహాయం చేయాలని రైతులను కోరడం జరుగుతుంది. మరీ ముఖ్యంగా ఏవైతే ప్రకృతి వైపరీత్యాల వల్ల పంటలు నష్టపోతున్నారో దాన్ని కూడా ఇన్సూరెన్స్ స్కీమ్ వర్తించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. మా జిల్లాలో సాగో విత్తనాలకు సంబంధించి టెస్టింగ్ ఇన్‌స్టిట్యూట్ పెద్దాపురంలో ఒకటి ఉన్నది. మెట్ట ప్రాంతాలైన పదమూడు మండలాలలో సాగో పంటకు సంబంధించిన సీడ్ టెస్టింగ్ ఇన్‌స్టిట్యూట్‌ను ఇతర ప్రాంతాలకు బదిలీ చేస్తారని తెలిసింది. పదమూడు మండలాలలో దాదాపు యాభై వేల ఎకరాలకు సంబంధిచిన సాగో పంటను ఎవరైతే పండిస్తున్నారో, ఆ రైతులకు వీలుగా ఉండే విధంగా మా తూర్పు గోదావరి జిల్లా పెద్దాపురంలోనే ఈ సీడ్ టెస్టింగ్ ఇన్‌స్టిట్యూట్‌ను ఉంచాలని మీ ద్వారా సంబంధిత మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి:- అధ్యక్షా, కర్రపెండలం అనేది తూర్పు గోదావరి జిల్లా పెద్దాపురం, జగ్గంపేటలోనే ఎక్కువగా ప్రొడ్యూస్ చేస్తారు. దీనికి సంబంధించి మూడు విషయాలు అడిగారు.

ఒకటి గత సంవత్సరం నుంచీ మనకు అవసరమున్న క్వాలిటీ సీడ్ లేకపోవడం వల్ల కేరళ రాష్ట్రం నుంచి తెచ్చుకుంటున్నాం, అందుచేత మనం దానికోసం ఎక్కువ ధర పెట్టవలసి వస్తోంది. కాబట్టి, దానికేదైనా కొంత సబ్సిడీని ఇవ్వవలసిందిగా తమ ద్వారా కోరుతున్నాను. సత్తిబాబు గారు అక్కడ ఇన్‌చార్జ్‌గా వున్నారు. He is having every right to intervene. మొన్న జరిగిన డి.ఆర్.సి మీటింగులో అతను దాని గురించి క్షుణ్ణంగా చర్చించారు కాబట్టి he is trying to help me. So, you cannot find fault with him. దీని గురించి నేను అధికారులకు వర్క్ అవుట్ చేయవలసిందిగా చెప్పాను. అందుకోసం దాదాపు కోటి రూపాయల వరకు అవసరం వస్తుంది. Definitely, we will examine.

రెండవది సభ్యులు ఇన్సూరెన్స్ గురించి అడగడం జరిగింది, అది కూడా Mandal as a unit దాంట్లో ఇన్సూరెన్స్ కవర్ చేసే విధంగా we will take steps.

మూడవది రీసర్చ్ స్టేషన్ గురించి అడిగారు. There is a bit conflict between the Agriculture University and the Horticulture University. We are trying to sort it out.

## పింక్ రేషన్ కార్డులను మార్చుట

ప్రశ్న నెం.156 ( 295 )

Sri N. Seshareddy(Anaparthy) - Will the Minister for Food, Civil Supplies, Legal Metrology b& Consumer Affairs be pleased to state :

a. Whether it is a fact that the orders issued for converting existing pink cards into white cards whose income is Rs. 60,000/- has been held in abeyance due to the Election Notification;
b. If so, the time by which the said orders will come into force; and
c. Whether it is a fact that ration is not being supplied on the new ration cards issued prior to the elections; if so, the time by which ration will be provided to them?

**MINISTER FOR FOOD AND CIVIL SUPPLIES ( SRI JUPALLI KRISHNA RAO ) :**

a. Yes Sir.
b. Integrated physical verification exercise in the field is going to be taken up from the month of August, 2009. Families those who are eligible and not yet possess ration cards, will be issued ration cards including conversion of pink cards to white cards, after completion of the survey.
c. No Sir.
Essential commodities are being supplied to all the ration cardholders.

శ్రీ ఎన్ శేషారెడ్డిః- తెల్ల రేషన్ కార్డుల గురించి మనకందరికీ తెలుసు. గత ప్రభుత్వంలో తెల్ల రేషన్ కార్డు ఎలిజిబిలిటీ ఉన్న వారు ఎవరైనా కావాలనుకుంటే ఒక ఎమ్మెల్యేనో లేక పార్టీ నాయకులనో పట్టుకుని పైరవీ చేసుకుంటేనే వచ్చిన విషయం మీకు తెలుసు. ఆ విధంగా కూడా అందరికీ వచ్చేవి కావు. కేవలం కొంత మందికి మాత్రమే వచ్చిన విషయం మనకందరికీ తెలుసు. కాని కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి తెల్ల రేషన్ కార్డు ఇవ్వాలనే ఉద్దేశ్యంతో కార్డు ఇవ్వడం జరిగింది. అంతే కాకుండా రాజశేఖర్ రెడ్డి గారు జి.ఓ.నం . 60, 70 ల ద్వారా అరవై వేల రూపాయలలోపు ఆదాయం ఉన్న వారందరికీ రేషన్ కార్డు ఇవ్వాలని ప్రయత్నం చేయడం జరిగింది. ఆ విధంగా రాష్ట్రంలో అర్హులైన చాలా మందికి తెల్ల రేషన్ కార్డులు రావడం జరిగింది. కాని చివర్లో డి.పి.ఎల్ సెంటర్లకు అగ్రిమెంట్ పూర్తి కావడం మూలంగా కొంత మందికి పింక్ కార్డులను వైట్ కార్డులుగా కన్వర్ట్ చేయడం జరగలేదు. ఈ మధ్యలో మళ్లీ అగ్రిమెంటును రివైజ్ చేయడం గాని లేదంటే నా సలహా ప్రకారం డి.పి.ఎల్ సెంటర్లకు అగ్రిమెంటు ఇవ్వడం కాకుండా ప్రభుత్వమే స్వచ్ఛందంగా డి.పి.ఎల్ సెంటర్లను ప్రారంభించి, ప్రతి జిల్లాలో డి.పి.ఎల్ సెంటర్సు పెట్టి, వాటి ద్వారా వెంటనే పింక్ కార్డులను తెల్ల కార్డులుగా మార్చమని కోరుతున్నాను.

రెండవది, ఎక్కడైతే తెల్ల రేషన్ కార్డు దారులుగా అనర్హులున్నారో వారికి కార్డు క్యాన్సిల్ చేయడమే కాకుండా వెంటనే దాన్ని పింక్ కార్డుగా మార్చవలసిన బాధ్యత ప్రభుత్వంపైన ఉన్నది. అదే విధంగా ఒక ప్రాంతం నుంచి ఇంకొక ప్రాంతానికి వలస వచ్చే వారికి చాలా ఇబ్బంది అవుతోంది. డి.పి.ఎల్ సెంటర్లన్నీ సవ్యంగా పని

చేసినట్లైతే ముందున్న కార్డు క్యాన్సిల్ చేయించుకొని కొత్త ప్రాంతంలో కార్డు లభించే అవకాశం ఉంటుంది కనుక వెంటనే డి.పి.ఎల్ సెంటర్లను ప్రారంభించాలని కోరుతున్నాను.

శ్రీ జూపల్లి కృష్ణారావు:- అధ్యక్షా, రేషన్ కార్డులకు సంబంధించి ఎలక్షన్ కోడ్ వల్ల కొన్ని కార్డులను పంపిణీ చేయలేక పోయాము. రేషన్ కార్డులకు సంబంధించి సబ్సిక్వెంట్‌గా రీ - డూప్లికేషన్ ప్రాసెస్ నడుస్తున్నది. రాష్ట్రంలో టోటల్‌గా రెండు కోట్ల మూడు లక్షల తెల్ల రేషన్ కార్డులున్నాయి. తెల్ల రేషన్ కార్డులకు సంబంధించి రీ డూప్లికేషన్ ప్రాసెస్ ఈ నెలలోనే మొదలు పెడుతున్నాం.

సెంట్రలైజ్డ్ సిస్టమ్ ద్వారా గతంలో జరిగిన ఐరిస్ విధానం వలన డి.పి.ఎల్ సెంటర్ల ద్వారా ఏవయితే పొరపాట్లు జరిగాయో వాటిని రెక్టిఫై చేస్తూ రీ డూప్లికేషన్‌లో తెల్ల కార్డులను ఏరి వేస్తున్నారనే ఆలోచనలో సభ్యులు ఉన్నారు కాని అది నిజం కాదు. కార్డులు లేని వాస్తవంగా ఎలిజిబిలిటీ ఉన్న వారికి కూడా వారికి కార్డులు ఇచ్చే ప్రయత్నం చేస్తున్నాం. ఆన్‌లైన్‌లో టోటల్ ఐరిస్ మరియు పేరు రీ డూప్లికేషన్ అనే రెండు టెక్నాలజీస్‌ను ఉపయోగించి ఎక్కడా పొరపాటు జరగకుండా అందరికీ కార్డులు ఇచ్చే ఏర్పాటు చేస్తున్నాం.

అట్లాగే బోగస్ కార్డులు అనే మాట వాడుతున్నారు. వాస్తవంగా డూప్లికేట్, ట్రిప్లికేట్, ఫిక్టీసియస్, నాన్ ఎగ్జిస్టింగ్ ఫ్యామిలీస్ ఉన్నారో అటువంటి వారి పేరు మీద కార్డులు ఉన్నాయి. అటువంటి వాటిని ఎలిమినేట్ చేస్తూ ఎలిజిబిలిటీ ఉన్న వారికందరికీ తెల్ల కార్డులిచ్చి, రేషన్ సరఫరా చేసే ప్రయత్నం చేస్తున్నాం. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈనాడు పెద్ద సంఖ్యలో తెల్ల కార్డులను ఇవ్వడానికి రాజశేఖర్ రెడ్డి గారి ఉద్దేశ్యం రాష్ట్రంలో శాచ్యురేషన్ అంటే ఎలిజిబిలిటీ ఉన్న ఏ ఒక్కరిని వదిలిపెట్టకుండా వాళ్లందరికి ఇచ్చే ఏర్పాట్లు చేస్తున్నాం .

అధ్యక్షా, సభ్యులు మైగ్రేషన్ అన్న దానికి సంబంధించి తమ అనుమానాన్ని వ్యక్తం చేయడం జరిగింది. పర్మినెంట్ మైగ్రేషన్ తప్ప ఫ్రీక్వెంట్‌గా వలస వెళ్లి మళ్లీ తిరిగి వచ్చే వారికి కూడా తిరిగి కార్డులు ఇచ్చే ఏర్పాట్లు చేయడం జరుగుతున్నది. అనర్హులుగా ఎవ్వరినీ కూడా తీసివేసే పరిస్థితి లేదు. ఈ ప్రభుత్వం ముఖ్యోద్దేశ్యం, లక్ష్యం ఏమిటంటే పేదరికంలో ఉన్నటువంటి జనాభా మొత్తానికి తెల్లకార్డులు ఇచ్చి ఇవ్వాళ నాలుగు వేల కోట్ల రూపాయలు సబ్సిడీ ద్వారా నిత్యావసర వస్తువులన్ని కూడా సరఫరా చేసే కార్యక్రమం చేస్తున్నాం . ఏ సభ్యుడికీ ఈ విషయంలో ఎటువంటి అనుమానం ఉండాల్సిన అవసరం లేదు. ఎలిజిబిలిటీ ఉన్న వారందరికీ తెల్ల కార్డులు ఇచ్చే ఏర్పాట్లను మేము చేస్తున్నాం.

## గిరిజన విద్యార్థులకు ప్రత్యేక కళాశాల హాస్టళ్లు

ప్రశ్న నెం .157(609)

శ్రీ జి. నగేష్ (బోథ్), శ్రీమతి సుమన్ రాథోడ్ (ఖానాపూరం)– గౌరవనీయులైన గిరిజన సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) కళాశాలలోని గిరిజన విద్యార్థుల కోసం ప్రత్యేక కాలేజి హాస్టళ్లను మంజూరు చేసే ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వం వద్ద ఉందా?

ఆ) అయితే, ఆ వివరాలేమిటి?

ఇ) ఆదిలాబాదులోని ఏకీకృత గిరిజనాభివృద్ధి సంస్థ ద్వారా ప్రభుత్వానికి అందిన ప్రతిపాదనలు ఎన్ని? వాటిలో ఆమోదం పొందినవి ఎన్ని?

**గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సమాధానం (శ్రీ పి. బాలరాజు):**

అ) అవునండీ

ఆ) 2008-09 సంవత్సరాలలో షెడ్యూల్డు తెగల కోసం 50 కాలేజి హాస్టళ్లను మంజూరు చేయడమయింది. ఇపుడు అదనంగా 126 హాస్టళ్లను మంజూరు చేయడానికి పరిశీలించడం జరుగుతున్నది.

ఇ ) 2008 సంవత్సరంలో, కళాశాలకు వెళ్లే షెడ్యూల్డు తెగల విద్యార్థులకు బాలికల కోసం మంచిర్యాల, బాలికల కోసం నిర్మల్, బాలుర కోసం ఉట్నూరు, బాలబాలికల కోసం ఆసిఫాబాదు మున్నగువాటిలో

5 హాస్టళ్లను మంజూరు చేయవలసిందిగా ఉట్నూరు, ఐ.టి.డి.ఏ. ప్రాజెక్టు అధికారి ప్రతిపాదించారు.

వీటిలో, ఇంతవరకు 4 హాస్టళ్లను మంజూరు చేయడమయింది.

ఉ.10.30

(అంతరాయం)

శ్రీ జి.కిషన్ రెడ్డి : ప్రొటెస్ట్ చేసే హక్కు మాకు వుంది సార్,

మిస్టర్ స్పీకర్: ప్లీజ్ కూర్చొండి. ప్రొటెస్ట్ రూల్స్‌లోనే లేదు. హక్కు గురించి మాట్లాడొద్దు. Protest is only a way of expression. మనకు హక్కు అనేది రూల్స్‌లోనే లేదు. Please sit down. మీరు ప్రశ్న వేసినప్పుడు, ప్రభుత్వం ఇచ్చిన సమాధానం మీ ప్రశ్న అయినప్పుడు, I am allowing. మీరు ప్రతి ప్రశ్నకు ప్రొటెస్ట్ అంటే, హౌస్‌లో ఇంక ప్రొటెస్ట్ జరుగుతుంది. Please sit down. నగేష్‌గారు,

శ్రీ జి. నగేష్: అధ్యక్షా, రాష్ట్రంలో 126 ...........

(ప్రతిపక్షపార్టీ సభ్యులచే ప్రొటెస్ట్ చేయడం మంచి సాంప్రదాయం సార్ అంటు నినాదాలు)

మిస్టర్ స్పీకర్: అన్ని మంచి సాంప్రదాయాల్ని మనం కంటిన్యూ చేద్దాం. అలాగే చెడు సాంప్రదాయాల్ని మనం కట్ చేద్దాం. ప్లీజ్ నగేష్‌గారు కంటిన్యూ చేయండి.

శ్రీ జి.నగేష్: అధ్యక్షా, రాష్ట్రంలో కళాశాలల్లో చదువుతున్నటువంటి గిరిజన విద్యార్థుల కోసం 126 కళాశాలను 2008-09 విద్యా సంవత్సరంలోనే కళాశాలల్లో హాస్టళ్లను ప్రారంభిస్తామని చెప్పి ప్రభుత్వం చెప్పింది. కానీ,

గత విద్యా సంవత్సరంలో ప్రారంభించబడలేదు. నేను మీద్వారా గౌరవ మంత్రిగారిని అడుగుతున్నాను. కనీసం ఈ విద్యా సంవత్సరంలోనైనా మీరేదైతే 126 కళాశాలలను ప్రారంభిస్తామనేసి చెబుతున్నారో, వాటిని ఈ సంవత్సరమైనా ప్రారంభించమని నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అదేగాకుండా ఈ 126 కళాశాలలను ఏవైతే ప్రారంభించడం జరుగుతుందని ప్రభుత్వం చెబుతుందో, మరి వివిధ జిల్లాల నుంచి వచ్చినటువంటి ప్రపోజల్స్‌ను చూస్తుంటే, చాలా ఆశ్చర్యమేస్తుంది. మా జిల్లా నుంచి కేవలం నాలుగు మాత్రమే ప్రపోజల్స్ వచ్చాయి. రాష్ట్రంలోనే గిరిజనులు ఎక్కువగా నివసిస్తున్నటువంటి జిల్లాల్లో మూడవ స్థానం మా జిల్లా. అదే విధంగా ఏజెన్సీ ప్రాంతం కూడా ఎక్కువగా వున్నటువంటి జిల్లా మాది. నేను అడుగుతున్నాను. ఏజెన్సీ మండలాల్లో చాలా ప్రభుత్వ కళాశాలలు వున్నాయి. అలాగే ప్రైవేట్ కళాశాలలు కూడా అక్కడ వున్నాయి. అందులో చదువుతున్నటువంటి గిరిజన విద్యార్థులు ప్రైవేట్‌గా వాళ్లు అద్దెకు ఇళ్లు తీసుకుని, రూముల్లో వుంటూ విద్యను అభ్యసించడం కష్టం, అదే విధంగా ఖర్చులు భరించలేక మధ్యలోనే చదువు మానేసే పరిస్థితులు వారికి వున్నాయి కాబట్టి ప్రభుత్వానికి పెద్దగా ఇందులో ఎక్కువగా ఖర్చు కాదు. ఎందుకంటే, మెస్ చార్జీలు ఏవైతే వున్నాయో, ఆ మెస్ చార్జీలు కూడా వాళ్లకు వచ్చే పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్స్ నుంచి మీరు డిడక్షన్ చేస్తారు కాబట్టి ప్రభుత్వం కేవలం ఒక హౌస్ ఆఫీసర్ ను, అదే మాదిరిగా వాచ్‌మెన్, కామాటి, కుక్స్‌ను మాత్రమే మీరు చేయడమే గాకుండా, అకామడేషన్ కొరకు రెంట్‌ను మీరు ఏర్పాటు చేస్తున్నారు కాబట్టి ఎక్కువ డబ్బు కూడా దీంట్లో ఖర్చు కాదు. అందుకోసమే నేను ఈ సందర్భంగా మీ ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నదేమిటంటే, జిల్లాల నుంచి, అంటే మా జిల్లా నుండే గాకుండా రాష్ట్రంలోని వేరే ఇతర జిల్లాల నుండి ఎక్కడెక్కడైతే ఎక్కువగా డిమాండ్ వుందో, ఎక్కువగా దాదాపు మూడు వందల నుండి నాలుగు వందలమంది దాకా విద్యార్థులు ఈరోజున రోజూ కళాశాలలకు వారి ఇండ్ల నుండి వస్తూ విద్యను అభ్యసిస్తున్నటువంటి మండలాల నుండి మీరు మరల ప్రతిపాదనలు తీసుకురావల్సిందిగా నేను కోరుతూ, ప్రధానంగా మా ఆదిలాబాద్ జిల్లాలో వున్న ఏజెన్సీ మండలాలైనటువంటి బోథ్, ఇచ్చోడ, గుడిహాత్నూర్, జైనూర్, ముథోల్, ఇంద్రవెల్లి, కెరమెరి, ఈ మండలాల్లో ఈ సంవత్సరమే కాలేజి హాస్టళ్లను ఏర్పాటు చేయాలని చెబుతూ, ఏదైతే ప్రభుత్వ పరిశీలనలో వున్నటువంటి 126 హాస్టళ్లేగాకుండా, క్రొత్తగా మరికొన్నింటికి ప్రతిపాదనలను తెప్పించి వాటిని కూడా ఈ విద్యా సంవత్సరమే ఏర్పాటుకు కృషిచేసి వాటిని ప్రారంభించవలసిందిగా నేను మీద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ పి. బాలరాజు: అధ్యక్షా, ఈ పరిస్థితులన్నీ గమనించే గౌరవ ముఖ్యమంత్రి గారు ఎప్పుడు లేని విధంగా రాష్ట్రంలో ఎక్కడైతే గిరిజన విద్యార్థులున్నారో, వారికి ఒక మంచి విద్యను అందించాలనేటటువంటి ఒక లక్ష్యంతో గత సంవత్సరం పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్స్‌కు సంబంధించినటువంటి 50 హాస్టళ్లను మంజూరు చేయడం జరిగింది. అందులో నాలుగు హాస్టళ్లు ఆదిలాబాద్ జిల్లాలోని గిరిజన ప్రాంతాల్లో వున్నటువంటి విషయాన్ని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇచ్చి, ఈ విద్యారంగానికి గిరిజన సంక్షేమ శాఖకు కేటాయించిన నిధుల్లో సుమారు 69 శాతం నిధుల్ని గిరిజన విద్యార్థులకు సంబంధించిన విద్యకోసం ఖర్చుపెట్టడం కొరకు ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఐ.టి.డి.ఏ. అధికారులు జిల్లాకు సంబంధించి ఐదు హాస్టళ్ల ఏర్పాటు కొరకు ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపిస్తే, వాటిలో నాల్గింటిని మంజూరు చేసి, ఒక హాస్టల్‌ను మాత్రం తక్కువ విద్యార్థులు వుండడం వలన ఆసిఫాబాద్‌లో హాస్టల్‌ను ఇంకా ఏర్పాటు చేయలేకపోయాం. ఆ ఆసిఫాబాద్ హాస్టల్‌ను కూడా, ఇప్పటికే ప్రభుత్వ పరిశీలనలో వున్నటువంటి 126 హాస్టళ్లలో ఒక ప్రతిపాదన క్రింద ఆసిఫాబాద్ హాస్టల్ ను కూడా తీసుకుని, త్వరలోనే మంజూరు చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

## బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన

ప్రశ్న నెం.158(219)

శ్రీ డి. సుధీర్ రెడ్డి (లాల్‌బహదూర్‌నగర్)– గౌరవనీయులైన సహకార, కార్మిక, ఉపాధికల్పన, ఫ్యాక్టరీలు, బాయిలర్ల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) రాష్ట్రంలో బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించే ఆవశ్యకతపై అవగాహనను కల్పించే కార్యక్రమాలపై భారీ మొత్తాలను ప్రభుత్వం ఖర్చు చేస్తున్న విషయం వాస్తవమేనా;

ఆ) అయితే, ఇప్పటి వరకు సాధించిన విజయాల ఫలితాలు ఏమిటి;

ఇ) బాల కార్మిక వ్యవస్థను, బాలికలు బానిసల్లా పనిచేసే విధానాన్ని పూర్తిగా నిర్మూలించడానికి ప్రభుత్వం తదుపరి తీసుకోవాలని ప్రతిపాదించిన చర్యలు ఏమిటి?

**సహకార, కార్మిక, ఉపాధికల్పన, ఫ్యాక్టరీలు, బాయిలర్ల శాఖ మంత్రి గారి సమాధానం (శ్రీ రాంరెడ్డి వెంకట రెడ్డి):**

అ) అవునండి,

ఆ) పాఠశాలకు వెళ్లని పిల్లలకు సంబంధించి రాజీవ్ విద్యా మిషన్ (సర్వ శిక్ష అభియాన్) నిర్వహించిన తాజా సర్వే ప్రకారం, 2001 జనాభా లెక్కలను బట్టి అప్పట్లో ఉన్న 13,63,339 నుండి 2008-09లో 2,64,186 వరకు బాల కార్మిక సంఘటనలు తగ్గాయి.

ఇ) బాల కార్మిక వ్యవస్థ నివారణ, నిర్మూలనకు రాష్ట్ర కార్యాచరణ ప్రణాళికను ప్రారంభించడమయినది. ఇది బాల కార్మిక వ్యవస్థ నివారణ, నిర్మూలనకు కార్యక్రమాలను అమలు చేయడంలో వివిధ ప్రభుత్వ శాఖలు/ఏజెన్సీలలో సహకారం, సమన్వయికరణలపై దృష్టి సారిస్తుంది. i) హానికరమైన వృత్తులలో బాల కార్మిక వ్యవస్థను పూర్తిగా నిర్మూలించి 2010-11 నాటికి ప్రాసెస్‌లు చేయడం. ii) ప్రాథమిక విద్యను సార్వత్రికం చేయడంతో పాటు హానికరం కాని ఇతర వృత్తులలో బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడం. iii) నైపుణ్యాన్ని అభివృద్ధిపర్చడం ద్వారా బాల కార్మిక వ్యవస్థ నుండి రక్షింపబడినవారికి, ఆర్థిక మద్దతు కార్యక్రమాల ద్వారా బాల కార్మికుల కుటుంబాలకు పునరావాసం కల్పించడాన్ని ఈ కార్యచరణ ప్రణాళిక ఉద్దేశిస్తున్నది.

(సభలో ప్రతిపక్షపార్టీకి చెందిన శాసన సభ్యురాలు, శ్రీమతి కె. సీత దయాకర్ రెడ్డి గారు ఒకసారి మాట్లాడడానికి అవకాశం ఇవ్వండని, స్పీకర్ గారు మావైపు కూడా చూడండని కోరగా)

మిస్టర్ స్పీకర్: పేరు వుంటే చూస్తానమ్మ, మీ పేరు లేదు ఇక్కడ.

శ్రీ డి. సుధీర్ రెడ్డి: అధ్యక్షా, నేడు అందరిని కలవరపరిచే విషయం బాల కార్మిక వ్యవస్థ. పద్నాల్గు ఏళ్ల వయస్సులోపు వున్న బాల కార్మికులు అనేక మంది ఈరోజు చిన్న, చిన్న హోటళ్లల్లో, పంక్చర్ షాపుల్లో మరియు చెత్త కుండీల్లో చెత్త కాగితాలు ఏరుకుంటూ, ఇంకా అనేక సంస్థల్లో పనిచేస్తున్నారు. అలాగే, అత్యంత ప్రమాదకరమైన పనులను బాణాసంచా తయారీలో కూడా బాల కార్మికులు పనిచేస్తున్నారు. దీనికి, బాల కార్మికులను

పనిలో పెట్టుకోకూడదన్న చట్టమేదైతే వుందో, చైల్డ్ లేబర్ రెగ్యులేషన్ యాక్ట్, 1986 క్రింద, దీన్నిమరింత పటిష్టప రచి, మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమిటి? తెలియజేయవల సిందిగా మీద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను. అలాగే, రాష్ట్రంలో బాల కార్మికులుగా పనిచేస్తున్నటు వంటి పద్నాల్గు వేల మందిని గతంలో అధికారులు గుర్తించి, వారిని ట్రాన్సిట్ హోమ్‌లకు తరలించి, ట్రాన్సిట్ హోమ్‌లల్లో అలాగే రెసిడెన్షియల్ బిడ్జ్ స్కూల్స్‌లో వుంచడం జరిగింది. రెసిడెన్షియల్ బిడ్జ్ స్కూల్స్‌లో వుంచిన విద్యార్థులకు దాదాపు ఎంతమందికి ఈరోజున ఈ ప్రభుత్వం ద్వారా విద్యావసతులు కల్పిస్తుందన్న సంగతిని కూడా తెలియజేయాలని నేను గౌరవ మంత్రిగారిని మీద్వారా కోరుతున్నాను. అలాగే, ఇందులో చాలా మంది అమ్మాయిలు కూడా వున్నారు. ప్రస్తుతం అమ్మాయిలను, అబ్బాయిలను కలిపి ఒకే స్కూల్‌లో వుంచడం జరుగు తోంది. వారిలో కూడా మొత్తం ఎంతమందికి ప్రభుత్వంద్వారా ఈరోజున చదువుచెబుతున్న విషయాన్ని కూడా తెలియజేయాలని మంత్రి గారిని కోరుతున్నాను. అలాగే, ఈ బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు తల్లి దండ్రులను, పిల్లలను ఒకే దగ్గర కూర్చోబెట్టి, వారికి దీనియొక్క పర్యావసనాలను చెప్పి, అలాగే రాబోయే రోజుల్లో చదువు యొక్క ఆవశ్యకతను, దాని యొక్క ఇంపార్టెన్స్‌ను బాల కార్మికులకు మరియు వారి తల్లిదండ్రులకు తెలియజేసినట్లైతే, దాని యొక్క ప్రాముఖ్యత వారికి తెలిసి, రాబోయే రోజుల్లో బాల కార్మికులను పెట్టుకునేటటు వంటి అవకాశాలు తగ్గిపోతాయి. అలాగే, ఈరోజు రాష్ట్రంలో ప్రతి ఒక్కరి దగ్గర ఈ రకమైన బాల కార్మికులు పని చేస్తున్నారు. చట్టసభల్లో వున్నటువంటి మనుషుల ఇండ్ల దగ్గర బాల కార్మికులు పనిచేస్తునారు. ఐ.ఏ.యస్., ఐ.పి.యస్. ఆఫీసర్ల ఇండ్లవద్ద బాల కార్మికులు పనిచేస్తునారు, చివరకు జడ్జీల ఇండ్ల దగ్గర కూడా ఈ యొక్క బాల కార్మికులు పనిచేస్తున్నారు. దీనికి జరిమానగా ప్రభుత్వం, ఎక్కడైనా ఇండ్లలోగానీ, సంస్థల్లో గానీ బాల కార్మి కులు వున్నట్టు పట్టుబడితే ఇరవై వేల రూపాయల ఫైన్‌ను ప్రస్తుతం ప్రభుత్వం విధిస్తోంది. అలాగాకుండా, ప్రభుత్వం ఇరవై వేల రూపాయల జరిమానాకు బదులుగా కనీసం రెండు లక్షల రూపాయలనైనా ఆ విషయంలో ప్రభుత్వం జరిమానా వేసినట్లైతే, రాబోయే రోజుల్లో దేశ భవిష్యత్‌కు ఆశాకిరణాలైన ఈ బాల కార్మికులు రక్షించబ డతారు. ఇప్పుడు తెలియజేసినటువంటి విషయాలకు సమాధానం తెలియజే యాల్సిందిగా మీద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్: మినిస్టర్ గారు,

ఉ.10.40

శ్రీఆర్.వెంకటరెడ్డి: అధ్యక్షా, మీకు తెలియంది కాదు ఈ రాష్ట్రంలో రాజశేఖరరెడ్డిగారు ముఖ్యమంత్రిగా అయిన మరుక్షణమే ఈ బడిబాట కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఆ ప్రాంతాలలో వున్న ఎండిఒలు, ఎంఇఒలు, హెడ్ మాష్టర్సుకు ఆదేశాలు ఇచ్చి బాల కార్మికులు 5 సంవత్సరాల నుంచి 14 సంవత్సరాల వయస్సు లోపు వాళ్ల అందరిని కూడా బడిబాట కార్యక్రమంలో చేర్పించడం జరిగింది. అదే విధంగా గౌరవ సభ్యులు అడిగినట్లుగా 89,820 ఇన్‌స్పెక్షన్సు అయినాయి. అదే విధంగా number of children identified - 49,575 అయినారు. Number of prosecutions pending - 30.12.2000 నాటికి 12,012 మంది వున్నారు. Number of prosecutions filed during the period 5,157 మంది వున్నారు. అదే విధంగా compensation collected as per the directions of the Hon'ble Supreme Court - 55,36,743 జమ చేయడం జరిగింది.

MR.SPEAKER: Question No.159(508) is postponed at the request of the Member.

## కాకినాడ సముద్ర తీరంలో డీజిల్ మాఫియా

ప్రశ్న నెం .160 (62)

శ్రీ బండారు సత్యానందరావు (కొత్తపేట)- గౌరవనీయులైన ఆహార, పౌర సరఫరాలు, లీగల్ మెట్రాలజీ, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) కాకినాడ తీరప్రాంతంలో డీజిల్ మాఫియా కార్యకలాపాలు పెరుగుతున్న విషయం, దొంగిలించిన డీజిల్‌ను సముద్రపు పైపు లైన్ల ద్వారా ఇతర ప్రదేశాలకు మళ్లిస్తున్న విషయం కూడా వాస్తవమేనా;

ఆ) అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

**ఆహార, పౌర సరఫరాలు, లీగల్ మెట్రాలజీ, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి (శ్రీ జూపల్లి కృష్ణారావు)**

అ) లేదండి

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ బండారు సత్యానందరావు: అధ్యక్షా, కాకినాడ తీరప్రాంతంలో డీజిల్ మాఫియా కార్యకలాపాలు గురించి మంత్రిగారిని అడిగితే లేదండి అన్నారు. ఇది వాస్తవం కాదు. కాకినాడ తీరప్రాంతంలో సముద్రగర్భంలో రిలియన్సు, ఓఎన్‌జిసి, గుజరాత్ స్టేట్ పెట్రోలియం కార్పొరేషన్, సంస్థల ఆధ్వర్యంలో సముద్రగర్భంలో పైపులైన్ల ద్వారా చమురును ఇతర ప్రాంతాలకు సప్లయి చేస్తున్నారు. వాటినుంచి డీజిల్ చమురు కూడా డీజిల్ మాఫియా చోరీ చేస్తున్నారు. కాకినాడకు విదేశీ నౌకలు కూడా చాలా ఎక్కువగా వస్తువుంటాయి. నౌకల నుంచి కూడా డీజిల్ చోరీ జరుగుతావుంది. గతంలో హెచ్‌పిసిఎల్ పైపులైను వైజాగ్ నుంచి హైద్రాబాదుకు 700 కిలోమీటర్లు వుంటే దానికి కూడా డ్రిల్లింగ్ చేసి రంధ్రాలు పెట్టి డీజిల్ని కొల్లగొట్టడం జరిగింది. ఇవి అన్ని కూడా పత్రికల్లో వార్తలు వచ్చాయి. ఈ మాఫియా ఏవిధంగా వుంది అంటే రియల్‌ఎస్టేట్ మాఫియా, లిక్కర్ మాఫియా లాగా ప్రజల శాంతిభద్రతలకు భంగంగా తయారు అవుతున్నాయి. వీటిని అరికట్టడం కోసం కష్టమ్స్, హోం, సివిల్ సప్లయి కలిసి ఈ డీజిల్ మాఫియా కార్యకలాపాలు అరికట్టడానికి కఠినమైన చర్యలు తీసుకోవలసిన అవసరం వుంది. సముద్ర తీరప్రాంతంలో ఈ కార్యకలాపాలు అరికట్టడానికి ఒక మెరైన్ బోటును కూడా గతంలో ఏర్పాటు చేశారు. దానికి సిబ్బంది నియామకం లేదు. ఒక బోటు వల్ల కూడా ఈ కార్యకలాపాలు అరికట్టలేకపోతున్నారు. రెండవ మెరైన్ బోటును ఏర్పాటు చేస్తే కొంత కంట్రోల్ చేయడానికి అవకాశం వుంటుందని మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను. కాకినాడ తీరప్రాంతంలో నౌకలు రావడం జరుగుతోంది. ఈ చోరీ కార్యకలాపాలవల్ల ఆ ప్రాంతానికి చెడ్డపేరు వస్తుంది. వ్యాపారం కూడా తగ్గిపోతుంది. దీని మీద ప్రభుత్వ పరంగా సమన్వయంతోటి వీటిని అరికట్టడానికి చర్యలు తీసుకోవాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ జూపల్లి కృష్ణారావు: అధ్యక్షా, ఈ ప్రాంతంలో డీజిల్ మాఫియా అనేది సముద్ర పైపులైన్ల నుంచి డీజిల్ దొంగిలిస్తున్నారు అన్నారు. సముద్ర పైపులైన్ల ద్వారా దొంగిలించేటటువంటి క్వొశ్చన్ లేదు. అందుకే బేసిక్‌గా ప్రయివేటు కంపెనీస్ అనేది, it will not arise. సముద్ర పైపు లైన్‌కు రంధ్రాలు పెట్టి తీసుకోవడం even to lay a 1-2 Km. pipeline costs hundreds of crores of rupees. That does not arise.

So far, it had not happened. 2007-08లో సర్ఫేస్‌పైన కొన్ని ఇన్‌స్టాన్‌సెస్ వున్నాయి. 21 కేసులు బుక్ చేయడం జరిగింది. టోటల్‌గా డీజిల్, పెట్రోల్, వెహికల్సు, ఫైబర్‌బోట్సు కూడా సీజ్ చేయడం జరిగింది. ఈ డిఫరెంటు కేసెస్ కోర్టులో నడుస్తున్నాయి. ఈ డీజిల్ కంపెనీలు వైజాగ్ నుంచి హైద్రాబాదు దాకా ఏ క్వాంటిటి పంపు చేస్తున్నారో, they have received the same quantity in Hyderabad. ఈ మధ్య కాలంలో ఈ కేసెస్ తప్ప ఇంకా ఫర్దర్‌గా కేసెస్ కాలేదు. దీనికి రెగ్యులర్‌గా కష్టమ్స్ వాళ్లు సివిల్ సప్లయి వాళ్లు combinedly, they are putting all their efforts. ఇటువంటి ఇన్సిడెంట్సు ఫర్దర్‌గా రిపీట్ కాలేదు. We will exercise all the precautions. We will take all the precautions.

## నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు – వ్రాతపూర్వక సమాధానములు(అనుబంధము –1)

## స్వల్ప వ్యవధి ప్రశ్నలు

### రైతులు, మిల్లుయజమానుల మధ్య కుదిరిన ఒప్పందపు ధర అమలు

**స్వల్ప వ్యవధి ప్రశ్న నెం.160-A (484-F)**

M.Maheedhar Reddy(Kandukur), G.Ravi Kumar (Addanki)- Will the Minister for Marketing be pleased to state:

a) whether it is a fact that the agreement price between the farmers of SUBABUL and EUCALYPTUS and the Mill Owners is not being implemented in Prakasam District;

b) if so, the action taken by the Government for implementation of the agreement price?

**MINISTER FOR MARKETING (SRI DAMODAR RAJA NARSIMHA):**

a) No Sir, The agreement rate of Rs.1600/- per MT for Subabul and Rs.1750/- for Eucalyptus and Casuarina are being implemented.
b) Does not arise.

` శ్రీ ఎం .మహీధర్ రెడ్డి: అధ్యక్షా, మంత్రిగారి సమాధానం కేవలం పూర్తి స్థాయిలో సమాచారం లేదని అనుకుంటాను. ఇది లక్షలాది ఎకరాలలో ప్రధానమైన వాణిజ్య పంటగా వర్షాభావ పరిస్థితుల్లో వున్న నేలలో రైతాంగం పండిస్తున్నారు. సుమారు 15 లక్షల ఎకరాల్లో ఈ రాష్ట్రంలో పంట విస్తీర్ణంలో జరుగుతోంది. దీనికి సంబంధించి అగస్టు, 2008 సంవత్సరంలో ముఖ్యమంత్రిగారి సమక్షంలో ఒక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ధరలు అమలుపర్చడం లేదు, సకాలంలో రైతులకు పేమెంటు జరగడంలేదు అనే విషయంలో

2007లో అసంవత్సరంలో అప్పటి మార్కెటింగ్ శాఖ మంత్రివర్యులు ప్రకాశం జిల్లా శాసన సభ్యులతోటి రైతులతో కల్సి ఒక సమావేశం నిర్వహించారు. ఆ రోజు 1600 రూపాయలు రైతులకు ఇస్తామని మిల్లర్లు ఒప్పుకోవడం జరిగింది. అయితే మిల్లర్లు ఒప్పందాన్ని తుంగలోతొక్కి ప్రభుత్వం ఏర్పాటు చేసిన మార్కెటింగ్ కమిటిల ద్వారా ఈ యొక్క పరిశీలన జరపకుండా మధ్యదళారిలను పెంచిపోషిస్తున్నారు. ఈ రోజు సుబాబుల్ మార్కెటింగ్ కమిటి ఆధ్వర్యంలో నడుస్తున్న నోటిఫైడ్ డంపింగ్ యార్డ్సు ద్వారా కాకుండా ప్రయివేటు దళారీల ద్వారా ఏర్పాటు చేసుకున్న డంపింగ్ యార్డ్సులో కొనుగోలుచేస్తున్న మాట వాస్తవం కాదా అని అడుగుతున్నాను. 1600 రూపాయల నుంచి 1750 రూపాయల వరకు రేటు ఇస్తున్నారని మంత్రిగారు చెప్పారు. అలాగే జరుగుతుంటే 2008 సంవత్సరంలో ముఖ్యమంత్రిగారి సమీక్షా సమావేశం ఎందుకు ఏర్పాటు చేసి స్వయంగా గౌరవ ముఖ్యమంత్రిగారు మిల్లర్లు అందరికి ఇటు అధికారులకు, వారు ఆదేశాలు జారీ చేయడం జరిగింది. సరుకు చేరిన ఒక్క రోజులోనే మార్కెటింగ్ కమిటిల ద్వారా పేమెంటు జరగాలని నిర్ణయించడం జరిగింది. ఈ రోజు వరకు రైతులకు పేమెంటు ఇవ్వకుండా రాష్ట్రంలో 13 కోట్ల రూపాయలు, ముఖ్యంగా ప్రకాశం జిల్లాలో 6 కోట్ల 20 లక్షల రూపాయలు గత 3,4 నెలల నుంచి బకాయిలు వున్న మాట వాస్తవం కాదా అని మీ ద్వారా అడుగుతున్నాను. ఈ పేపర్ మిల్సు నోటిఫైడ్ ఏరియాస్‌లో వే(బ్రిడ్జెస్ పెట్టాలని వుంది. ఇది ఈ రోజు నోటిఫైడ్ వే బ్రిడ్జీస్ దగ్గర పెట్టకుండా ప్రయివేటు వ్యక్తులు ఏర్పాటు చేసుకున్న దగ్గర కూడా ల్యాండ్ కన్‌వర్షన్ రూల్సుని అధిగమించి వ్యవసాయ ఆధారితమైన భూములో వాటిని పెట్టి కమర్షియల్‌గా కన్‌వర్షన్ దగ్గర పెట్టి అక్కడ కొనుగోలు చేస్తూ రైతులను ఇబ్బంది పెడుతున్న మాట వాస్తవం కాదా ఇది మీ దృష్టికి రాలేదా? ఈ రోజు రైతులకు 800 రూపాయలు అందుతున్నాయి మిగతా 800 రూపాయలు, మార్కెటింగ్ కమిటిల్లో విదాయక లోపాలవల్ల లోపభూయిష్టమైన కార్యక్రమాలవల్ల వారు ఇచ్చే పేమెంటు స్లిప్పు లు రైతులకు కాదు, దళారీలకు పేమెంటు స్లిప్పులు ఇప్పిస్తూ 1600 రూపాయలు ఇచ్చినట్లుగా కాగితాల మీద చూపిస్తున్న మాట వాస్తవం కాదా అని అడుగుతున్నాను.

ఉ.10.50

అధ్యక్షా,ఏదైతే 2007వ సంవత్సరంలో మిల్లుల ప్రతినిధులకు, రైతులకు అధికారుల సమక్షంలో ఒక అగ్రిమెంట్ జరిగిందో దాంట్లో ఒప్పుకున్న ప్రకారం ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి ఈ రేట్ ఎనౌన్స్‌మెంట్ జరుగాలి. అయితే ఇప్పటికి రేట్ ఎనౌన్స్‌మెంట్ కాకుండా 8 నెలల సమయం గడిచిపోయింది. ఇప్పటికి కూడా మిల్లులు ముందుకు వచ్చి ఈ రేట్లు పెంచి, వారు ఆ రోజు ఏదైతే ఒప్పందాలు ఒప్పుకున్నారో దానిని వారు అమలుపర్చడానికి సిద్ధంగా లేని మాట కూడా వాస్తవమేనా? రైతాంగం కోసం మీరు ఏ రకమైన చర్యలు తీసుకోబోతున్నారు? ఈ రివాల్వింగ్ ఫండ్ అనేది గతంలో మనం మార్కెట్ కమిటీలకు 1999వ సంవత్సరం నుంచి 2000 వ సంవత్సరం దాక ఇచ్చాం. తర్వాత ఇన్‌కంట్యాక్స్ వారి యొక్క విధానాల వల్ల దానిని విత్‌డ్రా చేయడం జరిగింది. ఇప్పుడు రివాల్వింగ్ ఫండ్ ఇచ్చి మార్కెట్ కమిటీల ద్వారా కొనుగోలు చేయించి, అదేరకంగా బ్యాంక్ గ్యారంటీని మిల్లుల ద్వారా ప్రతి మార్కెట్ కమిటీ పరిధిలో కోటి రూపాయలకు తక్కువ కాకుండా లేక రివాల్వింగ్ ఫండ్‌కు మ్యాచింగ్ క్రింద ఇప్పించి మీరు కొనుగోలు చేయించి, రైతులకు ముఖ్యమంత్రి గారి ఆదేశాల ప్రకారం ఆన్‌లైన్ పేమెంట్ జరిపిస్తారా అనేది దయచేసి మీ ద్వారా చెప్పమని కోరుతున్నాను.

శ్రీ జి. రవి కుమార్: అధ్యక్షా,ప్రకాశం జిల్లాలో దాదాపు 5 లక్షల ఎకరాల సాగు భూమి వుంటే దాంట్లో కేవలం లక్షన్నర ఎకరాల పైన ఈ సుబాబుల్ రైతులు సాగు చేస్తున్నారు. దాదాపు నాగార్జున సాగర్ చివరి

భూములలో నీళ్లు అందని పరిస్థితులలో దాదాపు 7, 8 సంవత్సరాల నుంచి ఈ భూములలో సాగు చేయడానికి రైతులు అలవాటు పడివున్నారు. ఎం.ఒ.యు. ప్రకారం గత రెండు సంవత్సరాల క్రితం దాదాపు రు.1600 లు జామాయిలుకు, సుబాబుల్‌కు రు.1550 లు ఇవ్వడానికి ఒప్పందం జరిగింది. ఈ రోజు మార్కెట్‌లో చూస్తే 600 రూపాయల నుంచి 700 రూపాయలకు మాత్రమే ఈ మిల్లర్స్ కొనుగోలు చేస్తున్నారు. ఈ రైతులందరూ దళారుల వైపు ఆకర్షితులు అవుతున్నారు. ఎందుకంటే మార్కెట్ యార్డ్‌కు వచ్చిన సరుకును దాదాపు రోజుల కొద్ది ఫ్యాక్టరీలోనే నిలబెట్టడం వల్ల అక్కడ కొనుగోలు చేయకపోవడం వల్ల, నీళ్లంతా బయటకు వెళ్లి దళారులకు అతి తక్కువ రేటు మీద దాదాపు 600 రూపాయల నుంచి 700 రూపాయలకు అమ్ముకొని రైతులు నష్టపోతున్నారు. అదేవిధంగా ఈ సంవత్సరం ఈ పరిస్థితుల వలన దాదాపు 50 వేల ఎకరాలలో సాగు చేసిన పంటను కూడా తొలగించుట జరిగింది. తక్షణమే మీ ద్వారా మంత్రి గారు ఈ విధమైన కార్యక్రమాలు చేపట్టాలి. నోటిఫైడ్ డంపింగ్ యార్డ్స్, నోటిఫైడ్ వే బ్రిడ్జిలు ఇక్కడ తీసుకొని రావలెను. అట్లానే మార్కెట్ యార్డ్ పర్మిట్లు లేకుండా ఈ సరుకును సరఫరా చేయకూడదు. అట్లానే గతంలో లీడ్ పార్క్ రిన్యూవల్ చేయకుండా ఈ పంటను కొనుగోలు_చేసే వాళ్లు. అదేవిధంగా ఈ పంటను లీడ్ పార్క్ రిన్యూవల్ చేయకుండా కొనుగోలు చేయాలి. వీటిని అన్నింటిని కూడా ఎప్పటికప్పుడు గమనించేందుకు విజిలెన్స్ కమిటీ ఏర్పాటు చేసి, రైతులకు ఏ విధమైన నష్టం లేకుండా చేయాలి. అదేవిధంగా 5,6 నెలల నుంచి పెండింగ్‌లో వున్న బకాయిలను తక్షణమే చెల్లించే విధానం తీసుకొని రావాలి. ఈ పంటను 5,6 జిల్లాల్లో పండిస్తున్నారు. ఒక్కొక్క జిల్లాలో ఒక్కొక్క రకమైన పద్ధతిలో జరుగుతున్నది. ఈ 5,6 జిల్లాల్లో ఒకే రకమైన పద్ధతి తీసుకొని వచ్చి, ఈ రైతులను కాపాడాలని మీ ద్వారా మంత్రి గారికి తెలియజేస్తున్నాను.

శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు(మైలవరం)ః అధ్యక్షా, మంత్రి బొత్స సత్యనారాయణ గారి సమక్షంలో 2007వ సంవత్సరంలో ఈ అగ్రిమెంట్ జరిగింది. టన్ను సుబాబుల్‌కు 1600 రూపాయలు ఇస్తామని, జామాయిల్, సరుగుడుకు కూడా 1750 రూపాయలు ఇస్తామని అంటున్నారు. వాస్తవంగా గ్రామాలలో టన్నుకు 800 రూపాయలు కూడా రావడం లేదు. ఈ పేపర్ పరిశ్రమలు అన్ని కూడా సిండికేట్‌గా ఏర్పడి, మధ్య దళారీ వ్యవస్థలో మిడిల్‌మెన్‌ను ఏర్పాటు చేసుకొని సన్న కర్ర, చిన్న కర్ర అని చెప్పి వేసి, రైతు తెచ్చిన కర్రను ప్రక్కన పారవేస్తున్నారు. మధ్య దళారులు తెస్తున్న కర్రను కొనుక్కుంటున్నారు. దీని వల్ల రైతాంగం చాలా ఇబ్బంది పడుతున్నారు. పాత అగ్రిమెంట్ కూడా అయిపోయింది. కాబట్టి మీరు ఎప్పుడు కొత్త అగ్రిమెంట్‌ను ఏర్పాటు చేస్తున్నారు? పేపర్ పరిశ్రమలు అన్ని కూడా సిండికేట్‌గా ఏర్పడి దళారీ వ్యవస్థను ప్రోత్సహిస్తున్నారు. కాబట్టి దీనిని బ్రేక్ చేయడానికి ఏమి చేస్తున్నారు? అదేవిధంగా డంపింగ్ యార్డ్స్ గ్రామాలలో వున్న వేబ్రిడ్జ్‌ను నోటిఫైడ్ చేస్తారా? మార్కెట్ యార్డ్స్ అన్నింటిని కూడా రెగ్యులేట్ చేస్తారా? గత సంవత్సరం ఆగస్టులో ముఖ్యమంత్రి గారి సమక్షంలో అయిదు రోజులలో ఆన్‌లైన్ పేమెంట్ ఇస్తామని పేపర్ పరిశ్రమ వారు ఒప్పుకోవడం జరిగింది. ఒప్పుకున్న పేపర్ పరిశ్రమ కేవలం దయచేసి అధ్యక్షా, 9 పేపర్ పరిశ్రమలలో 15 లక్షల మంది రైతులు 12 జిల్లాలలో వున్నారు. మీ జిల్లాలో కూడా నాగార్జున సాగర్ జలాల క్రింద చివరి భూములకు నీళ్లు రాక, గతి లేక మేము సుబాబులు వేసుకుంటున్నాము. మా ఇళ్లకు వచ్చి మాకు విత్తనాలు ఇచ్చి, మమ్ముల్ని ప్రోత్సహించి, మాకు బ్యాండ్లు ఇచ్చి ఈ రోజు మాకు రేటు ఇవ్వకుండా, దళారీ వ్యవస్థలో ఈ రోజు దోపిడీ చేస్తున్నారు. కాబట్టి మంత్రి గారిని మీ కొత్త అగ్రిమెంట్‌లో ప్రజాప్రతినిధులను, పేపర్ పరిశ్రమను, రైతు సంఘాలను ఎప్పుడు కూర్చోపెడతారు? ఎప్పుడు మీటింగ్‌ను ఏర్పాటు చేస్తారు? ఏ విధంగా రేటు ఇస్తారు? మార్కెట్ యార్డులో రివ్వాలింగ్ ఫండ్‌ను ఏర్పాటు చేస్తారా? గతంలో తెలుగు దేశం పార్టీ ప్రభుత్వంలో మేము రివ్వాలింగ్ ఫండ్ ఇచ్చాము. కోటి రూపాయలు యార్డుకు ఇచ్చాము. మీరు ఈ

రోజు రివ్వాలింగ్ ఫండ్ ఇవ్వనందుకే ఈ అనర్ధాలు వచ్చాయి. దీని మీద మంత్రి గారిని స్పష్టంగా, సూటిగా మీటింగ్ ఏర్పాటు చేయవలసిందిగా కోరుతున్నాను. ముఖ్యమంత్రి గారి మాటకే విలువ లేకపోతే ఈ రాష్ట్రంలో ఎవరికి చెప్పుకోవాలి? రెండు సంవత్సరాల నుంచి ఉద్యమాలు చేస్తున్నాము.

శ్రీ సి. దామోదర రాజనర్సింహ : అధ్యక్షా, గతంలో గౌరవ సభ్యులు తెలియజేసినట్లు ముఖ్యమంత్రి గారి సమక్షంలో మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ మధ్య కాలంలో మళ్లీ తేదిః 04.08.2009 లో ఒక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. గౌరవ సభ్యులు మహీధర్ రెడ్డి గారు, రవి కుమార్ గారు, దేవినేని ఉమామహేశ్వర రావు గారు ఆ సమావేశానికి హాజరు కావడం జరిగింది. మంత్రి పార్థసారథి గారు,శ్రీనివాస రెడ్డి గారు వీళ్లందరూ ఆ సమావేశానికి హాజరు కావడం జరిగింది. ప్రధానంగా సుబాబుల్ గురించి 4, 5 అంశాలు ఆనాడు చర్చకు వచ్చాయి. మేనేజ్‌మెంట్ వుండే జాయింట్ కలెక్టర్లు జిల్లాకు సంబంధించి ఇల్లీగల్ డంపింగ్ యార్డ్స్ ఒకటి, రెండవది రివ్వాలింగ్ ఫండ్, మూడవది బ్యాంకు గ్యారంటీ పెంచాలి. ఈ మధ్య దళారీ వ్యవస్థను తొలగించాలి. ప్రతి యొక్క ఏఎంసీ లను పటిష్టపరచడానికి వేబ్రిడ్జిలను ఏర్పాటు చేయాలని, ఈ అంశాలన్నింటిని కూడా పరిశీలించాము. ఆ రోజు మీటింగ్ అసంపూర్తిగా వుంటే వచ్చే వారం మళ్లీ మీటింగ్ ఏర్పాటు చేసి వచ్చే రెండు సంవత్సరాలకు రేటు ఫిక్స్ చేసే విధంగా మిగతా విజిలెన్స్ స్క్వాడ్స్ ఏర్పాటు చేయడం ఇవన్నీ కూడా చర్యలు తీసుకొనబోతున్నామని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

MR.SPEAKER: A meeting is going to be arranged in a week's time. Anything do you want to add?

శ్రీ ఎం. మహీధర్ రెడ్డి : అధ్యక్షా, గతంలోనే గౌరవ ముఖ్యమంత్రి గారి సమక్షంలోనే ఈ మీటింగ్ జరిగింది. ఈ మిల్లర్స్‌లో ఈ ఐటిసి పెద్దన్న పాత్ర పోషిస్తూ, వీరు చేస్తున్న కార్యక్రమం చైనా నుంచి కూడా ఏదైతే పల్ప్ ఈ రోజు ఫ్రీగా వస్తుందని చైనా నుంచి కొనుగోలుకు అలవాటుపడి ఈ రోజు రైతుకు అన్యాయం చేసే కార్యక్రమమా? ఐటిసి కి ఈ రోజు కొత్త కాదు. మేము ఇది మంత్రి గారి దృష్టికి కూడా తీసుకొని పోయివున్నాము. ఐటిసి వాళ్లు పొగాకులో కూడా రైతాంగం యొక్క వెన్ను విరిచారు. ఈ రాష్ట్రంలో రైతులను ప్రోత్సహించింది వారు. మళ్లీ కర్ణాటక రాష్ట్రంలో ఈ రైతాంగాన్ని దెబ్బకొట్టేందుకు విస్తీర్ణాన్ని పెంచేది కూడా వారే. అదేరకంగా ఈ రోజు ప్రకాశం జిల్లాలో రైతులకు మొక్కలు వాళ్లే ఇచ్చారు.

మిస్టర్ స్పీకర్ః మహీధర్ రెడ్డి గారు ఒక వారంలో మీటింగ్ వుంటుంది.

శ్రీ ఎం. మహీధర్ రెడ్డి : అధ్యక్షా, మేము అడిగేది పేపర్ మిల్స్ వారు మీటింగ్ పెట్టినా, మంత్రి గారు మీటింగ్ పెట్టినా కేవలం ముగ్గురు మిల్లర్స్ మాత్రమే వచ్చారు. మిగతా మిల్లర్స్ ఎవరూ కూడా రెస్పాండ్ కాలేదు. గతంలో గౌరవ ముఖ్యమంత్రి గారు పెట్టినా కూడా ముగ్గురు మిల్లర్ల ప్రతినిధులే వచ్చారు. దయచేసి ఈ దఫా మీటింగ్ అయినా కూడా మిల్లర్ల ప్రతినిధులు కాకుండా మిల్లర్ ఓనర్స్ మొత్తాన్ని పిలిపించి మీరు సమావేశాలను ఏర్పాటు చేయగలుగుతారా? దయచేసి అది చెప్పమని అడుగుతున్నాను.

శ్రీ సి.దామోదర రాజనర్సింహ : అధ్యక్షా, రైతు సంఘాలను, గౌరవ శాసన సభ్యులను, మేనేజ్‌మెంట్ వాళ్లందరిని కూడా పిలిపించి ఒక చర్చ చేస్తాం.

## జవహర్ నగర్ డంపింగ్ యార్డును తరలించుట

స్వల్పవ్యవధిప్రశ్న నెం.160-B(487 – ఎస్)

శ్రీ జి. కిషన్ రెడ్డి (అంబర్‌పేట)– గౌరవనీయులైన మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) జవహార్‌నగర్‌లోని చెత్త డంపింగ్ యార్డు నుండి వెలువడుతున్న కాలుష్యం, దుర్వాసన కారణంగా ఆర్మీ డెంటల్ కాలేజీతో పాటు చుట్టు పక్కల ఉన్న గ్రామాలలోని ప్రజలు ఇబ్బందులను ఎదుర్కొంటున్న విషయం వాస్తవమేన?

ఆ) అయితే, ప్రభుత్వం తీసుకోవలసిన చర్య లేమిటి?

ఇ) డంపింగ్ యార్డును తరలించడానికి ప్రభుత్వం యోచిస్తున్నదా?

ఈ) అయితే, ఆ వివరాలేమిటి?

**మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి ) :**

అ) లేదండీ.

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఇ) లేదండీ.

ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ జి. కిషన్ రెడ్డిః అధ్యక్షా, మంత్రి గారి సమాధానం విన్న తర్వాత మేము అడగడానికి కూడా ఏమి లేదు. శాసన సభ సమావేశాలు అయిపోయిన తర్వాత ఇక్కడ నుంచి 40 నిమిషాలలో వెళ్లవచ్చు. మాతో పాటు రమ్మని చెప్పండి. ఏ రకంగా అక్కడ ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఏ రకంగా అక్కడ వాటర్ కలుషితం అవుతున్నది అనేది వారు చూడవచ్చు హైదరాబాదు నగరంలో ప్రతి రోజు 3,500 టన్నుల చెత్త తయారు అవుతున్నది. 2020 వాటికి మాస్కో ప్లాన్ ప్రకారం రోజుకు 12,000 టన్నుల చెత్త చేరుకునేటటువంటి పరిస్థితి హైదరాబాదు నగరంలో వున్నది. ఈ రోజు యూజ్ అండ్ త్రో వస్తువులకు పట్టణ ప్రాంతాలలో ప్రజలు అలవాట్లు మారిపోయినవి. ఈ రోజు వాటర్ నుంచి మొదలు పెడితే ఏది తీసుకున్న చెత్త యూజ్ అండ్ త్రోలో విపరీతంగా ఈ గార్బేజ్‌పెరుగుతున్నది. అనుకున్న దానికంటే ఎక్కువ రెట్లు పెరుగుతున్నది. ఈ రోజు జవహర్‌నగర్‌లోని ప్రాంతం అయినటువంటి కీసర, శామీర్ పేట, ఘట్‌కేసర్ మండలములోని బాలాజీ నగర్ గాని, చెన్నపూర్ గాని, హరిదాస్ పురం గాని, వంపుగూడెం గాని, దమ్మాజీ గూడెం గాని, బండ్ల గూడ గాని, తిమ్మాయిపల్లి గాని, చీరాల తదితర 42 గ్రామాలలో ఈ రోజు గాలి, గ్రౌండ్ వాటర్ కలుషితం అయిపోతున్నది.

ఉ.11.00

డంపింగ్ యార్డ్‌కు నాలుగు, ఐదు కి.మీ పరిధిలో నివసిస్తున్న ప్రజలు దుర్గంధాన్ని భరించలేక, నరకాన్ని అనుభవిస్తున్నారు. డంపింగ్ యార్డ్‌కు చేరువలో ఆర్మీ డెంటల్ కాలేజి ఉంది. బిట్స్ సంస్థకు సంబంధించి ఒక యూనిట్ డంపింగ్ యార్డ్‌కు అతి సమీపంలో ఉండటం వల్ల, అక్కడి విద్యార్థులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. దుర్గంధాన్ని భరించలేక అక్కడి విద్యార్థులు ఆందోళన కూడా చేశారు. డంపింగ్ యార్డ్స్ నివాస ప్రాంతాలకు, రక్షణ సంస్థలకు, విద్యా సంస్థలకు, ఎయిర్‌పోర్ట్సుకు తదితర సున్నితమైన

ప్రాంతాలకు కనీసం 60 కి.మీ దూరంలో ఉండాలని కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖ నిబంధనల్లో ఉంది. నగరానికి 60 కి.మీ దూరంలో డంపింగ్ యార్డ్స్ ఉండాలని హుడా ఇచ్చిన ప్లాన్‌లో సూచించారు. ఏయిర్‌ఫోర్స్ అకాడమికి సంబంధించిన ట్రెయినింగ్ సెంటర్ ఒకటి డంపింగ్ యార్డ్ దగ్గరలో ఉంది. చేరువలో డంపింగ్ యార్డ్ ఉన్నందున, ఎయిర్‌ఫోర్స్ అకాడమీ రన్ వే మీదకు పక్షులు రావడంవల్ల, ట్రెయినింగ్ ఇచ్చేందుకు ఇబ్బందిగా ఉంది. నగరం నుండి వివిధ ప్రాంతాలకు చెత్తను తీసుకువెళ్లి డంప్ చేసే విషయంలో, ప్రభుత్వం తీసుకున్న యాక్షన్ ప్లాన్ గురించి చెప్పవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను. జవహర్‌నగర్ డంపింగ్ యార్డ్‌ను ఎప్పుడు షిఫ్ట్ చేస్తున్నారనే విషయం, డంపింగ్ యార్డ్స్‌కు సంబంధించి కార్యాచరణ ప్రణాళిక వివరాలు మంత్రిగారు తెలుపవలసిందిగా కోరుతున్నాను. భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని, హైదరాబాదు నగరంలో, రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీల్లో, రాష్ట్రంలోని అన్ని గ్రామ పంచాయితీల్లో, రాష్ట్రంలోని అన్ని కార్పొరేషన్‌లలో డంపింగ్ యార్డ్స్‌కు వందలాది ఎకరాల భూమిని సేకరించి పెట్టుకోవలసిన అవసరం ఉంది. జవహర్ నగర్‌కు సంబంధించిన డంపింగ్ యార్డ్‌ను ఎప్పుడు షిఫ్ట్ చేస్తారో చెప్పవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

డా. ఎన్. జయప్రకాష్ నారాయణ్(కూకట్‌పల్లి) : అధ్యక్షా, జంట నగరాల్లో సాలిడ్ వేస్ట్ డిస్పోజల్ చాలా అధ్వాన్నంగా ఉన్న మాట వాస్తవం. గౌరవ సభ్యులు కిషన్ రెడ్డి గారు చెప్పినట్లుగా, 3500 టన్నుల సాలిడ్ వేస్ట్‌ను చాలా అశాస్త్రీయంగా డీల్ చేస్తున్నారు. ఈ కారణంగానే ప్రభుత్వం ఇటీవల కాంపిటేటివ్ బిడ్డింగ్ పెట్టి, సాలిడ్ వేస్ట్ డిస్పోజల్ కోసం ఏర్పాట్లు చేశారని మంత్రిగారు అన్నారు. కాని, సాధారణ ఎన్నికలు, మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలు అనే వివిధ కారణాల వల్ల నగరాన్ని పట్టించుకోకుండా, మరింత అధ్వాన్నంగా చేస్తున్నారు. పథకాలు చేపట్టి చాలా కాలం అయినప్పటికీ, వాటి అమలుకు ఇంత కాలం తాత్సారం ఎందుకు చేస్తున్నారు? పథకాలను నిర్దిష్టంగా ఎప్పుడు అమలు చేస్తారో చెప్పవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి (మేడ్చల్): అధ్యక్షా, జవహర్ నగర్ నా నియోజక వర్గంలో ఉంది. అక్కడ పరిస్థితి నిజంగా చాలా ఘోరమైనది. డంపింగ్ యార్డ్ అంటే వేస్ట్‌ను కింద గోయిలాగా తవ్వి డంప్ చేయాలి కాని, పెద్ద కొండ మీదకు తీసుకువెళ్లి అక్కడ చెత్త వేసి, మంట పెట్టడం వల్ల చుట్టు ప్రక్కల ప్రాంతాలకు పొగ చుట్టుకుంటోంది. ఈ విషయాన్ని గౌరవ ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. డంపింగ్ యార్డ్‌కు 100 ఎకరాల స్థలాన్ని కేటాయించారు. జవహర్ నగర్ డంపింగ్ యార్డ్‌ను షిఫ్ట్ చేయవలసిన అవసరం ఉంది. డంపింగ్ యార్డ్‌కు కేటాయించిన స్థలంలో పెద్ద గుంట తవ్వి, అందులోని నీరు భూమిలోకి ఇంకకుండా, సైంటిఫిక్‌గా లేయర్స్ ఏర్పరచి, లారీలలో తీసుకువెళ్లిన చెత్తను నేరుగా అందులో వేయకుండా, లేటెస్ట్ టెక్నాలజీ ప్రకారం మొత్తం చెత్తను కంప్రెస్ చేసి, సాలిడ్ పీసెస్‌లా కన్వర్ట్ చేసి చెత్తను డంపింగ్ యార్డ్‌లో డంప్ చేస్తే బాగుంటుందని తమరి ద్వారా ముఖ్యమంత్రిగారికి, ప్రభుత్వానికి తెలియచేస్తున్నాను. నాకు సభలో మాట్లాడటానికి అవకాశాన్ని కల్పించినందుకు, తమరికి ధన్యవాదాలు.

శ్రీ డి. సుధీర్ రెడ్డి : అధ్యక్షా, హైదరాబాదు మహానగరంలో రోజుకు దాదాపు 3,500 మెట్రిక్ టన్నుల చెత్తను డంప్ చేస్తున్నాం. గతంలో 1988 సంవత్సరం నుండి, 2005 సంవత్సరం వరకు జంటనగరాల చెత్తను ఆటోనగర్ డంపింగ్ యార్డ్‌లో డంప్ చేసేవారు. గతంలో 2,500 మెట్రిక్ టన్నుల చెత్తను డంప్ చేయగా, ప్రస్తుతం చెత్త 3,500 మెట్రిక్ టన్నులకు పెరిగింది. గతంలో అధికారంలో ఉన్న ముఖ్యమంత్రులు కాని, ప్రతిపక్ష నాయకులు కాని, ఎవరూ కూడా డంపింగ్ యార్డ్స్‌ను సందర్శించిన పాపాన పోలేదు. కాని, 2003

సంవత్సరంలో ఇప్పుడున్న మన ప్రియతమ ముఖ్యమంత్రి గారు, అప్పటి అపోజీషన్ లీడర్‌గా ఉండి, స్వయంగా వెళ్లి డంపింగ్ యార్డ్‌ను క్షుణ్ణంగా పరీక్షించి, అక్కడి స్థితి గతులను పరిశీలించి, పరిసర ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజల ఇబ్బందులను చూసి, వారు అధికారంలోకి వచ్చిన వెంటనే డంపింగ్ యార్డ్‌ను షిఫ్ట్ చేయడం జరిగింది. ఫతుల్లాగూడా డంపింగ్ యార్డ్‌ను కూడా పదిహేను రోజుల క్రితం, సిటీకి 30 కి.మీ దూరంలో ఉన్న జవహర్ నగర్‌కు షిఫ్ట్ చేయడం జరిగింది. డంపింగ్ యార్డ్స్ సిటీకి దూరంగా ఉండాలని నేను ప్రభుత్వానికి సూచన చేస్తున్నాను. నగరానికి నాలుగు దిక్కులా అంటే, తూర్పు,పడమర, ఉత్తర, దక్షిణాలలో కూడా డంపింగ్ యార్డ్స్ ఉండాలి. నగరంలోని ఓల్డ్ సిటీ నుండి చెత్తను జవహర్ నగర్‌కు తీసుకువెళ్లాలంటే, మొత్తం సిటీని క్రాస్ చేసుకుంటూ తీసుకుని వెళ్లాలి. దీనివల్ల నగరం మొత్తం దుర్గంధం అవుతుంది. కాబట్టి, నగరానికి నాలుగు దిక్కులా కూడా డంపింగ్ యార్డులు ఉండాలి. డంపింగ్ యార్డ్‌లు ఏర్పాటు చేసేటప్పుడు, కింద హైడెన్సిటీ ఫైబర్ షీట్ వేస్తే, వర్షం వచ్చినప్పుడు, ఆ నీరు భూగర్భంలోకి ఇంకకుండా ఉండటం వల్ల భూగర్భ జలాలు కాలుష్యం కావు. అలాగే, మృత కళేబరాల యొక్క మాంసాన్ని, ఎముకలను వేరు చేసి, వాటిని కాల్చేసే సిస్టమ్‌ను డంపింగ్ యార్డ్స్‌లో పెట్టాలి. ఆధునిక టెక్నాలజీ ప్రకారం డంపింగ్ యార్డ్‌లు నగరానికి దూరంగా ఉంటే, నగరంలో కాలుష్యాన్ని అరికట్టగలుగుతాం. డంపింగ్ యార్డ్‌ల చుట్టూ 30 మీటర్ల బఫర్ జోన్ ఉండి, మొత్తం చెట్లను నాటితే, లోపల ఏమి జరుగుతుందో ప్రజలకు తెలియదు. తద్వారా నగరంలో కాలుష్యాన్ని అరికట్టగలుగుతామని తమరి ద్వారా మంత్రిగారికి సూచన చేస్తున్నాను.

శ్రీ ఆనం రామ నారాయణ రెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులు కిషన్ రెడ్డి గారు, జయప్రకాష్ నారాయణ్ గారు, లక్ష్మా రెడ్డి గారు, సుధీర్ రెడ్డి గారు కూడా జవహర్‌నగర్ డంపింగ్ యార్డ్ గురించి, కొన్ని సూచనలు చేస్తూ, కొన్ని సమాధానాలు చెప్పమని అడగడం జరిగింది. జవహర్ నగర్‌లో డంపింగ్ యార్డ్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. హైదరాబాదు నగరంలోని ఆటో నగర్‌లో 40 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న డంపింగ్ యార్డ్‌ను 2004 సంవత్సరంలో మూసివేయడం జరిగింది. అలాగే ఫతుల్లా గూడాలో 45.04 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న డంపింగ్ యార్డ్‌ను 2009 సంవత్సరం, జూలై నెలలో మూసి వేయడం జరిగింది. గంధంగూడాలో 27 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న డంపింగ్ యార్డ్‌ను 2002 సంవత్సరంలో మూసి వేయడం జరిగింది. పంపీగూడాలో 20 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న డంపింగ్ యార్డ్‌ను 2007 సంవత్సరంలో మూసి వేయడం జరిగింది. ఈ విధంగా డంపింగ్ యార్డ్స్ అన్నింటినీ మూసివేసిన తర్వాత, 173 సర్వే నెం . గల భూమిలో, 339 ఎకరాల విస్తీర్ణంలో జవహర్ నగర్ విలేజ్‌లో, 2001 సంవత్సరం నుండి డంపింగ్ యార్డ్‌ను ప్రారంభించడం జరిగింది. ఆ రోజు నుండి, కాప్రా, ఆల్వాల్, మల్కాజిగిరి మున్సిపాలిటీకి సంబంధించి, కంటోన్మెంట్ బోర్డుకు సంబంధించిన చెత్త మొత్తాన్ని అందులో డంప్ చేయడం ప్రారంభించారు. గౌరవ సభ్యులకు ఒక ప్రధానమైన అంశాన్ని తమరి ద్వారా తెలియచేస్తున్నాను. 2005 సంవత్సరంలో, మొత్తం సంవత్సరానికి 11,68,000 టన్నుల గార్బేజిని షిఫ్ట్ చేయడం జరిగింది. 2006 సంవత్సరంలో, మొత్తం సంవత్సరానికి 12,41,000 టన్నులకు గార్బేజి పెరిగింది. 2007 సంవత్సరంలో, మొత్తం సంవత్సరానికి 13,14,000 టన్నులకు గార్బేజి పెరిగింది. 2008 సంవత్సరంలో, మొత్తం సంవత్సరానికి 13,87,000 టన్నులకు గార్బేజి పెరిగింది. ప్రస్తుత సంవత్సరంలో జూలై మాసాంతానికి, 7,98,000 టన్నుల గార్బేజిని జవహర్ నగర్ డంప్‌యార్డ్ ద్వారా డిస్పోజ్ చేసే కార్యక్రమం జరుగుతోంది. అంటే, గడచిన ఐదు సంవత్సరాలలో, జి.హెచ్.ఎమ్.సి పరిధిలో 59,08,000 టన్నుల చెత్తను కలెక్ట్ చేసి, జవహర్ నగర్ డంపింగ్ యార్డ్‌కు చేరవేయడం జరిగింది. నగరంలో ఎదురవుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని జవహర్ నగర్ డంపింగ్ యార్డును ఇతర ప్రాంతానికి తీసుకు వెళ్లడం జరుగుతోంది.

అయితే మరొక విషయం కూడా సభ్యులు గమనించవలసిన అవసరం ఉంది. 2008 జనాభా 61.18 లక్షలైతే 3800 టన్నుల చెత్త రోజుకు వస్తోంది. 2011 నాటికి 5,554 టన్నులు వస్తుంది. 2036 కు కాలిక్యులేట్ చేస్తే హైదరాబాదు నగర జనాభా 2 కోట్ల 39 లక్షల 55 వేల మంది ఉంటారని, రోజుకు 21 లక్షల 7 వేల 700 టన్నుల చెత్త రోజూ తీసివేయాల్సిన అవసరం ఉంటుందని అంచనా. కేవలం ఈ చెత్తను ఏ 60 కిలోమీటర్లో 100 కిలోమీటర్లో తీసుకువెళ్ళి వేయడం వల్ల ప్రయోజనం లేదని ప్రభుత్వం గుర్తించింది. అందుకనే పెద్దలు జయప్రకాష్‌నారాయణ గారు చెప్పినట్లు దీనికొక సైంటిఫిక్ సిస్టం ఉండాలి. సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ ప్రక్రియ కింద ప్రపంచ దేశాలలో గాని, భారతదేశంలో అనేక మహా నగరాలలో గాని చేపట్టిన ఒక ప్రత్యేకమైన కార్యక్రమాన్ని గుర్తించి దానిని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడానికి జెఎన్‌ఎన్‌యుఆర్‌ఎం స్కీము కింద ఒక ప్రాజెక్టును తీసుకోవడం జరిగింది. ఇటీవలనే దాని బిడ్ ప్రాసెస్ కూడా పూర్తి అయింది. మెసర్స్ రాకీ ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్స్ లిమిటెడ్ అనే వారితో 21 ఫిబ్రవరి, 2009 న అగ్రిమెంట్ అయ్యి, వారికి అప్పగించడం జరిగింది. వివిధ స్థాయిల్లో ఆ ప్రాజెక్టును అమలు పరచడానికి వారికి అనుమతులిచ్చాం. ఈవేళ థర్డ్ పార్టీ ఇంజనీర్‌ను అపాయింట్ చేయడానికి హైదరాబాద్ కార్పొరేషన్ వాళ్లు టెండర్లును పిలవడం జరిగింది. అది ప్రాసెస్‌లో ఉంది. త్వరలోనే మెసర్స్ రాంకీ ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్స్ లిమిటెడ్ వారు ఈ ప్రాజెక్టును తీసుకుంటే డోర్ టు డోర్ కలెక్షన్ సెంటర్సు నుంచి సేఫ్ డిస్పోజల్ వరకూ, అలాగే దానిలో వచ్చే ఎనర్జీ ప్రొడ్యూస్ చేసేదానికి గాని, అలాగే దానిని ఫెర్టిలైజర్స్ కింద నేచురల్ మెన్యూర్సుగా కన్వర్టు చేయడానికి ప్రాజెక్టు ఉంది. ఆ విధంగా చేయడానికి ఈ రోజు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటూ వుంది. ఆ విధంగా తీసుకునే పరిస్థితులలో భవిష్యత్తులో ఈ సాలిడ్ వేస్టు మేనేజ్‌మెంటు దానిని అరికట్ట వచ్చు. కనుక ప్రజలకు పారిశుధ్యాన్ని, మంచి వాతావరణాన్ని అందించడానికి బాగుంటుందని ప్రభుత్వం ఈ రోజు అనేక చర్యలు తీసుకుంటోంది అధ్యక్షా.

శ్రీ జి. కిషన్ రెడ్డి : అధ్యక్షా, మంత్రి గారు వారిచ్చిన జవాబు తప్పని వారే అంగీకరించారు. ఈ రోజు 13 స్టేట్ నేషనల్ హైవేస్ హైదరాబాదుకు వస్తున్నాయి. ఆ 13 స్టేట్ నేషనల్ హైవేస్‌లో కూడా ల్యాండ్ ఎలాట్‌మెంటు చేయాలి. ఎస్ఇజడ్‌లు వంటి వాటి కంటే ఇది ప్రయారిటీ. ఇది తప్పదు.

అధ్యక్షా, ఇంకొక సూచన. రాష్ట్రంలోని అన్ని మునిసిపాలిటీలలో ఒక సమగ్రమైన కార్యాచరణ ప్రణాళికను రూపొందించి, చిన్న మునిసిపాలిటీలలో 50 ఎకరాలు, పెద్ద మునిసిపాలిటీలలో 100 ఎకరాలు భవిష్యత్తు తరాల కోసం డంపింగ్ యార్డుల కొరకు ప్లేసెస్‌ను ఎలాట్ చేయడం కోసం ఏమైనా కార్యక్రమం రూపొందిస్తున్నారా?

అధ్యక్షా, ఈ రోజు అనాథ శవాలను కాల్చడానికి కూడా స్థలాలు లేవు. ఈ విషయం కూడా దృష్టిలో పెట్టుకోవాలి. అలాగే, యుసేజ్ పెరుగుతున్న దృష్ట్యా సిటీలో ఉన్న డంపింగ్ సెంటర్స్‌లో– చెత్త కుండీలను రోజుకు రెండు సార్లు మినిమం ఎత్తాల్సిన అవసరం ఉంది. తెల్లవారు జామున ఎత్తితే సాయంత్రానికి విపరీతంగా చెత్తతో కూరుకుపోతున్నాయి. అందువల్ల రోజూ రెండు సార్లు లిఫ్ట్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి : అధ్యక్షా, జవహర్‌నగర్ గురించి అడుగుతూ రాష్ట్రం అంతటి గురించి అడిగేరు గౌరవ సభ్యులు. తర్వాత వారు మాట్లాడుతూ వారు చెప్పింది నేను ఒప్పుకున్నానన్నారు. నేను స్పెసిఫిక్‌గా చెప్పాను, జవహర్ నగర్ డంపింగ్ యార్డును మార్చే ఉద్దేశం ఉందా అని అడిగితే, మాకు ఆ ఆలోచన లేదు, ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు అన్నాను నేను. దాన్ని సైంటిఫిక్‌గా ఏ విధంగా చేయాలో అనే దాని మీద అన్ని చర్యలు తీసుకుంటున్నామని, తర్వాత జరిగిన పరిణామాల గురించి, ప్రభుత్వం తీసుకున్న చర్యల గురించి చెప్పాను అధ్యక్షా. అలాగే ఆ ప్రాంతాలలో త్రాగునీటి సమస్య ఏర్పడుతుందని గౌరవ సభ్యులు చెప్పారు. త్రాగు నీటి ఇబ్బందులు లేకుండా చేయడానికి ఇప్పటికే 21 సెంటర్సును ఫిక్సు చేసి, ఆ ప్రాంతాలలో అహ్మద్‌గూడా, జవహర్‌నగర్, హరిదాస్‌పల్లి, చేర్యాల్ ప్రాంతాలన్నింటిలో కూడా ట్యాంకర్సు ద్వారా మంచినీటిని సరఫరా చేస్తున్నారు. అలాగే మంచినీటి సప్లయ్ స్కీము కొరకు రూ.2 కోట్ల 3 లక్షలుతో మంజూరు ఇచ్చాము. హైదరాబాదు మెట్రో వాటర్ వర్క్స్ వారిని ఆ ప్రాజెక్టును తీసుకోమని ఆదేశాలిచ్చాము. టెండర్సు జారీ చేయడంలో వారు సంసిద్ధతను వ్యక్తం చేసి, పనులు చేయడం జరుగుతోంది అధ్యక్షా.

రాష్ట్రంలో డంపింగ్ యార్డ్సు గురించి గౌరవ సభ్యులు అడిగేరు. 9వ క్వశ్చను ఈ రోజు పోస్టుపోన్ అయింది. ఆ ఆన్సరులో ఉంది. మన రాష్ట్రానికి అర్బన్ ఏరియాస్‌లో ఉన్న మునిసిపాలిటీలలో ఈ సాలిడ్ వేస్టు మేనేజ్‌మెంటు ప్రక్రియ చేయడానికి దాదాపు రూ.345 కోట్లు ఈ 12వ ఫైనాన్స్ కమిషన్‌లో పెట్టడం జరిగింది. ఈ రోజు భారతదేశంలో అన్ని రాష్ట్రాలలో 12వ ఫైనాన్స్ కమిషన్‌లో ఇచ్చిన దానిని 50 శాతం మాత్రమే శానిటేషన్‌కు ఖర్చు చేసి, మిగిలింది ఇతర కార్యక్రమాలకు ఖర్చు చేస్తున్నారు. ఒక్క ఆంధ్రప్రదేశ్‌లో మాత్రమే ఈ 12వ ఫైనాన్స్ కమిషన్ కింద వచ్చిన నిధుల్ని నూటికి నూరు శాతం శానిటేషన్ కిందనే ఖర్చు పెట్టాలన్న నిబంధనను ఖచ్చితంగా అమలు చేస్తున్నాము. అలాగే డంపింగ్ యార్డ్సు విషయంలో మునిసిపాలిటీలు గాని, కార్పొరేషన్సు గాని అవసరమైతే భూమి కొనుగోలు కొరకు కూడా ఈ 12వ ఫైనాన్సు కమిషన్ నిధుల్ని వాడుకోవచ్చునని ఆదేశాలు వారికి ఇవ్వడం జరిగింది.

అలాగే ఎక్కువగా వుండే విధంగా – డంపింగ్ యార్డ్సు నాలుగు చోట్ల ఉంటే బాగుంటుందనే సూచన ఉంది. దీనికి సంబంధించి ఈవేళ ఈ డంపింగ్ యార్డ్సు కొరకు రంగారెడ్డి జిల్లా, ఆదిభట్ల గ్రామంలో 188 ఎకరాలు, సర్వే నెం.255లో అడగటం జరిగింది అధ్యక్షా. అలాగే నల్గొండ జిల్లా మల్కాపూర్‌లో 723 ఎకరాలు, సర్వే నెం. 617; కుత్బుల్లాపూర్ మండల్ దిండిగల్‌లో 100 ఎకరాలు, సర్వే నెం. 684; అలాగే 80 ఎకరాలు మెదక్ జిల్లాలో కావాలని సంగారెడ్డి, కొండాపూర్, పటాన్‌చెరు ప్రాంతాలలో మార్కెట్ వాల్యూకైనా తీసుకోవాలని మెదక్ జిల్లా కలెక్టరుకు చెప్పడం జరిగింది. ఈ 4 ప్రాంతాలలో సెంటర్సు పెట్టినట్లయితే ఒక చోట కాన్‌సెంట్రేషన్ లేకుండా ఉంటుందని, ట్రాన్స్‌పోర్టేషను కూడా సులభంగా వుంటుందని దీనిని టేకప్ చేస్తున్నాము. త్వరలోనే వీట న్నిటికీ కూడా ఒక కార్యరూపం తీసుకువచ్చి, మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడానికి ప్రభుత్వం అన్ని విధాలా చర్యలు తీసుకుంటుందని మనవి చేస్తున్నాను.

## జీరో అవర్

శ్రీ ఎం. శ్రీధర కృష్ణారెడ్డి (నెల్లూరు): అధ్యక్షా, నెల్లూరు నగరంలో ట్రాఫిక్ సమస్య రోజు రోజుకు పెరిగిపోతూ వుంది. ముఖ్యంగా నెల్లూరు నగరంలో రైల్వే లైన్, సర్వేపల్లి కాలువ పట్టణం నడి మధ్య పోతున్నందు వల్ల అటూ ఇటూ కనెక్షన్సు బ్రిడ్జెస్ రైల్వే లైను కింద అండర్ బ్రిడ్జెస్‌గా ఉన్నాయి. టౌనులో ఎక్కడా ఓవర్ బ్రిడ్జి

లేనందు వల్ల వర్షాలు వచ్చినపుడు ట్రాఫిక్ నిలిచిపోతోంది. అదే విధంగా సర్వేపల్లి కాలువ మీద కట్టినవి చాలా ఏళ్ల క్రితం కట్టిన పాత బ్రిడ్జీలు. వాటిని వెడల్పు చేయకపోవడం వల్ల ఆ బ్రిడ్జీల వద్ద, పిడబ్ల్యుడి ఆఫీసు వద్ద, బస్సు స్టాండు వద్ద ప్రతిరోజూ ట్రాఫిక్ ఆగిపోతోంది. హైవేకి నెల్లూరు నగరంలో మైపాడు రోడ్డు, నర్కూర్ రోడ్డు, ఉత్కూర్ రోడ్డు కనెక్షన్సు ఉన్నాయి. ఆ రోడ్లు ప్లానులో ఉన్నాయి గాని వాటి ఫార్మేషను జరగలేదు. ఆ రోడ్లు ఫార్మ్ అయితే ఈ రోడ్ల నుంచి వచ్చే వారంతా హైవేకి వెడతారు. అదే విధంగా అయ్యప్ప గుడి నుంచి వెంకటేశ్వర పురం వరకూ జిఎన్‌టి రోడ్డు వుంది. ఆ జిఎన్‌టి రోడ్డును మాస్టర్ ప్లాను ప్రకారం వెడల్పు చేస్తే నెల్లూరు టౌనులో చాలా వరకూ ట్రాఫిక్ సమస్యను పరిష్కరించినట్లవుతుంది. అదే విధంగా నెల్లూరు సెంటర్లో హైవే నుంచి మినీ బైపాస్‌కి ఫ్లైఓవర్ కనెక్షను ఒకటి ఏర్పాటు చేస్తే చాలా ట్రాఫిక్ సమస్యలు తగ్గుతాయి అధ్యక్షా.

శ్రీమతి గల్లా అరుణ కుమారి : అధ్యక్షా, సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను, త్వరలోనే పరిశీలన చేయడం జరుగుతుంది.

ఉ.11.20

శ్రీ కావేటి సమ్మయ్య (సిరిపూర్): అధ్యక్షా, సిర్‌పూర్ నియోజకవర్గంలో ప్రాణహిత-చేవెళ్ల పనులను ప్రారంభించారు. భూములు కోల్పోయిన వారికి భూములు, డబ్బులు ఇవ్వలేదు. రైతులు కాంట్రాక్టర్ దగ్గరకు వెళ్లి పనులు అడ్డుకొంటే, కాంట్రాక్టర్ వారిపైన అట్రాసిటీస్ కేసు పెట్టి బెదిరించడం జరుగుతోంది. భూమి కోల్పోయిన వారికి భూమిని వెంటనే ఇచ్చి, వారు పనులు ప్రారంభించుకొంటే బాగుంటుందని గౌరవ మంత్రి గార్ని కోరడం జరుగుతోంది.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : ఈ విషయం నోట్ చేసుకొన్నాను. చర్యలు తీసుకోబడతాయి. సమాధానం పంపిస్తాను.

جناب ممتاز احمد خاں: جناب اسپیکر صاحب! کل شہر حیدرآباد میں صرف ایک گھنٹہ کی بارش میں پرانا شہر کے تمام علاقے پانی میں ڈوب گئے، خصوصاً میرے علاقے میں تالاب کٹہ، رین بازار، گنگا نگر، علی نگر، رنگیلی کھڑکی، دبیر پورہ، وارڈ 19 میں بلال نگر، نواب صاحب کنٹہ، کالا پتھر، ہاشم آباد، الجبیل کالونی، چندرائن گٹہ حلقہ میں محمد نگر، اکبر نگر، حبیب نگر، بابا نگر، ریاست نگر، فتح شاہ نگر، ان سارے علاقوں میں، اور اسی طرح نامپلی علاقہ میں فرسٹ لانسر، ملے پلی، وجے نگر کالونی، افضل ساگر، اسی طرح ملک پیٹ میں شاہ کالونی، کالا پتھر، کالا ڈیرہ، اعظم پورہ گراونڈ، اکبر باغ، کاروان میں ڈیفنس کالونی، لنگر ہاؤز، نظام کالونی، ان سارے علاقوں میں صرف ایک گھنٹے کی بارش میں ساری کالونیاں بارش میں ڈوب گئیں، جس کی وجہ سے غریبوں کا ہزاروں روپے کا نقصان ہوا، ان کا سارا اناج پانی میں بھیگ گیا، اور ان کے سارے برتن پانی میں بہہ گئے۔ اس مرتبہ ڈی سلٹنگ نہ ہونے کی وجہ سے یہ مشکل پیش آئی۔ پچھلے سال اس سے زیادہ بارش ہوئی تھی لیکن اس وقت ڈی سلٹنگ صحیح ہونے کی وجہ سے یہ مسئلہ پیش نہیں آیا تھا۔ اس مرتبہ اسپیشل آفسر سے مسلسل نمائندگی کرنے کے باوجود بھی ڈی سلٹنگ کی جو رقم منظور کی گئی، پچھلے سال کے مقابلہ صرف بچاس فیصد ہی رقم منظور ہوئی۔ اس پچاس فیصد میں بھی ڈی سلٹنگ صحیح طریقہ سے نہ ہونے کی وجہ سے صرف ایک گھنٹے کی بارش میں سارا شہر تباہ ہو گیا، اور سارے شہر میں water stagnation ہوا۔ تو میری آپ کے ذریعہ ہمارے منسٹر، منسپل ایڈمنسٹریشن سے اور ہمارے چیف منسٹر صاحب سے گذارش ہے کہ دوبارہ نالوں میں ڈی سلٹنگ کروائی جائے۔ شکریہ۔

శ్రీ ఆనం రామనారాయణరెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులు ప్రస్తావించిన అంశాన్ని నోట్ చేసుకొన్నాను. హైదరాబాద్‌లో నిన్న 124 మి.మీ.ల వర్షం పడడంతో కొన్ని ప్రాంతాలు జలమయమయ్యాయి. నష్టం జరిగింది. నాలాల పూడికలు తీయించాలని సభ్యులు ప్రస్తావించారు. ఇప్పటికే ఆ ప్రయత్నంలో జి.హెచ్.ఎమ్.సి. అధికారులు ఉన్నారు. మిగిలిన పనులు కూడా పూర్తి చేయించి, భవిష్యత్తులో ఇటువంటి ఇబ్బందికర పరిస్థితులు రాకుండా ఉండేవిధంగా ప్రభుత్వం ఆలోచన చేస్తోంది. వివరాలన్నీ కూడా గౌరవ సభ్యుడికి తెలియజేస్తాను.

శ్రీ వి. యాదగిరిరావు (మునుగోడు): అధ్యక్షా, నల్గొండ జిల్లాలోని నారాయణపురం మండలం, రాచకొండ గ్రామంలో దాదాపు 415 ఎకరాల సీలింగ్‌లో వదిలి పెట్టిన భూమి అన్యాక్రాంతమైంది. కొంత మంది వ్యక్తులు బినామీ పాస్ బుక్స్ సంపాదించి దాదాపు రూ.20 లక్షలకు ఎకరం చొప్పున అమ్మేశారు. ఆ భూమి హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డుకి 20 కి.మీ.ల దూరంలో ఉండడం వల్ల, ఆ భూమి కోట్ల రూపాయల ఆస్థిగా మారింది. సీలింగ్‌లో వదిలిపెట్టబడిన భూమిగా రికార్డుల్లో ఉంది. ఆ భూమిని ఎవరికీ కేటాయించ లేదు. ఆ భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకొంటే ఎన్నో ప్రభుత్వ కార్యక్రమాలకు ఈ భూమి అనుకూలంగా ఉంటుందని తెలియజేస్తున్నాను.

శ్రీ ఆనం రామనారాయణరెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకొన్నాను. సంబంధిత మంత్రి గార్కి తెలియజేసి వారికి సమాచారం అందిస్తాను.

శ్రీ జి. కిషన్‌రెడ్డి : అధ్యక్షా, హైదరాబాద్‌లో వర్షపు నీటి కాలువలు ఏవైతే ఉన్నాయో వాటి పూడికలను సమ్మర్ యాక్షన్ ప్లాన్‌లో తీయాల్సిన అవసరం ఉంది. కానీ మునిసిపల్ కార్పోరేషన్ ఈ సంవత్సరం ఈ పూడికలను తీయలేదు. మ్యాన్‌హోల్స్ దగ్గర కొద్దిగా సిల్ట్ తీసారే తప్ప, ఒక మ్యాన్‌హోల్‌కి మరో మ్యాన్‌హోల్‌కి మధ్య ఉండే పైప్ లైన్‌లో సిల్ట్ తీయలేదు. ఆ టెక్నాలజీ లేదు. హైదరాబాద్‌లో ఈ స్టార్మ్ వాటర్ పైప్స్ అన్నీ పూడుకు పోయాయి. నిన్న కురిసిన చిన్నపాటి వర్షానికే రెండు, మూడు గంటలపాటు ట్రాఫిక్ జామ్ కావడం జరిగింది. ఇద్దరు మంత్రులు, సభ్యులు శ్రీ రాజేందర్ గారు గంటలతరబడి ట్రాఫిక్‌లో చిక్కుకుపోయారు. నిన్న ఒక్కరోజుకే 30 ఫీడర్స్‌లో కరెంట్ ఆగిపోయింది. ఇద్దరు గల్లంతయ్యారు. గతంలో, నా నియోజకవర్గంలో ఒక బ్యాంక్ ఉద్యోగిని మ్యాన్‌హోల్‌లో పడి, కొట్టుకుపోయి చనిపోయిన సంఘటనను గుర్తు చేస్తున్నాను. నిన్న కురిసిన వర్షంలో వాహనాలు కూడా నీట మునిగి తేలియాడుతున్నాయి. ఈ రోజు హైదరాబాద్‌లోని నాలాలు ఆక్రమణలకు గురౌతున్నాయి. ఈ విషయాన్ని అనేక పర్యాయాలు జి.హెచ్.ఎమ్.సి. కమీషనర్ గారి దృష్టికి తీసుకు వెళ్లాను. నాలాల్లోని పూడిక తీయకపోతే వాటర్ ఫ్లో ఉండదు. కాబట్టి, తప్పక సిల్ట్ తీయాలి. సిల్ట్ తీయడంలో ఈ సంవత్సరం జి.హెచ్.ఎమ్.సి. పూర్తిగా విఫలమైంది. దీని వల్ల రానున్న రోజుల్లో చాలా ప్రమాదం ఏర్పడుతుంది. 9 సెంటీమీటర్ల వర్షానికే ఇటువంటి పరిస్థితులు ఉన్నాయి. భారీ వర్షం కురిస్తే హైదరాబాద్ పరిస్థితి ఏమిటన్న విషయాన్ని ప్రభుత్వం సీరియస్‌గా ఆలోచించాలని కోరుతున్నాను.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి : అధ్యక్షా, కిషన్‌రెడ్డి గారు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకొన్నాను. తప్పకుండా అన్ని వివరాలు వారికి తెలియజేస్తాను.

శ్రీ జూలకంటి రంగారెడ్డి: అధ్యక్షా, రాష్ట్ర వ్యాప్తంగా 46 వేల మంది గ్రామ సేవకులు రెవెన్యూ వ్యవస్థలో క్రింది స్థాయి ఉద్యోగులుగా పనిచేస్తున్నారు. వీరికి రూ.1700లు మాత్రమే జీతంగా ఇస్తున్నారు. డి.ఏ.

కలుపుకొని రూ.2300లు ఇస్తున్నారు. గత డిసెంబరు నుండి 2009 ఫిబ్రవరి వరకు, 46 రోజులపాటు వారు సమ్మె చేయడం జరిగింది. ఆ సమయంలో రెవెన్యూ మంత్రి గారి ఆధ్వర్యంలో ఒక ఒప్పందం జరిగింది. నేటికీ ఆ ఒప్పందం అమలు కాలేదు. సి.సి.ఎల్.ఏ. గారితో సంప్రతించి, ఆర్థికపరమైన అంశాలను పరిశీలన చేస్తామని వారు అన్నారు. వాటిని ఇంతవరకు పరిష్కరించలేదు. సమ్మెకాలానికి వేతనం ఇస్తామని చెప్పి ఇంత వరకు ఇవ్వలేదు. శ్రీకాకుళం, విశాఖపట్టణం జిల్లాల్లో అర్హులైన గ్రామ సేవకులకు వి.ఆర్.ఓ. గా ప్రమోషన్ కల్పిస్తామని చెప్పారు. అలాగే, మెడికల్ ఇన్‌వ్యాలిడేషన్ స్కీమ్‌ని గ్రామసేవకులకు వర్తింప చేస్తామని అన్నారు. సమ్మె సందర్భంగా గౌరవ రెవెన్యూ శాఖ మంత్రి గారి ఆధ్వర్యంలో ఒప్పందం చేసుకొన్నారు. ఆ ఒప్పందం ఏదీ అమలు కాలేదు. గ్రామ సేవకులు ముఖ్యమంత్రి గార్ని, రెవెన్యూ శాఖ మంత్రి గార్ని కలవడం జరిగింది. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా చూస్తే, ఈనాడు వీరికి ఇస్తున్న వేతనం చాలా తక్కువగా ఉంది. గ్రామస్థాయిలో ఇటు ప్రభుత్వానికి, అటు ప్రజలకు వీరు వారధులుగా ఉన్నారు. ఈ 46వేల గ్రామ సేవకుల సమస్యలను తీర్చాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ ఆనం రామనారాయణరెడ్డి : గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకొన్నాను. సంబంధిత మంత్రి గార్కి తెలియజేసి, ఆ సమాచారాన్ని వారికి పంపించే ఏర్పాట్లు చేస్తాను.

శ్రీ ఎన్. జయప్రకాష్‌నారాయణ్: అధ్యక్షా, 73వ రాజ్యాంగ సవరణ ప్రకారం వచ్చిన 243 అధికరణ ప్రకారం, ప్రతి ఐదు సంవత్సరాలకు రాష్ట్రా ఆర్థిక సంఘాన్ని (State Finance Commission) ఏర్పాటు చేయాలి. మొదటి ఆర్థిక సంఘాన్ని జూన్ 1994వ సంవత్సరంలో ఏర్పాటు చేశారు. రెండవ ఆర్థిక సంఘాన్ని 1998వ సంవత్సరం డిసెంబర్‌లో ఏర్పాటు చేశారు. మూడవ ఆర్థిక సంఘాన్ని 2003వ సంవత్సరంలో ఏర్పాటు చేశారు. నేటి వరకు నాల్గవ ఆర్థిక సంఘాన్ని ఏర్పాటు చేయలేదు. ఇది రాజ్యాంగ ఉల్లంఘన ఔతుంది. మన రాష్ట్రంలో ఆర్థిక సంఘాన్ని చాలా బేఖాతర్ చేస్తున్నారు.

**ఉ.11.30**

**కనీస ప్రమాణాలు లేకుండా , ఏ నైపుణ్యం లేకుండా, ఎక్కడో సర్పంచ్‌గా పని చేశారు, ఎక్కడో చిన్న మునిసిపాలిటీ ఛైర్మన్‌గా వున్నారు, ఎక్కడో పార్టీకి గ్రామ స్థాయిలో ఒక వర్కరు, ఎక్కడా ఏ నైపుణ్యం లేకుండా తమకు తెలిసిన మనిషి అని చెప్పి చేస్తున్నారు. ఇది రాజ్యాంగానికి అపచారం. ఏ రాష్ట్రంలో కూడా ఇంత నగుబాటు కాలేదు.**

**ఇవాళ జాతీయ ఆర్థిక సంఘం, రాష్ట్ర ఆర్థిక సంఘం ఒకరి డేటాను మరొకరు తీసుకుని , జాతీయ స్థాయిలో కూడా ఆర్థిక సంఘంలో మీరు ఈ స్థానిక ప్రభుత్వ నిధుల కోసమని చెప్పి రాష్ట్రపతి వారికి ఆదేశాలు యిస్తున్నారు. ట్రాన్స్‌ఫర్ రెఫరెన్సులో. మీకు ఒక రంగరాజన్ గారో, లేకపోతే మన రాష్ట్రానికి చెందిన డి.పి.ఆర్. విఠల్ గారో, లేకపోతే కీర్తిశేషులు బ్రహ్మానంద రెడ్డి గారో లేకపోతే కె.సి.పంత్ గారో, ఇలాంటి చాలా నైపుణ్యం వున్న వాళ్లు ఆర్థిక సంఘాలలో ఒకప్పుడు వుండేవారు. ఇప్పుడు రాష్ట్రంలో ఆర్థిక ప్రమాణాలు లేకుండా వున్నారు.**

ముఖ్యమంత్రి గారిని, పంచాయత్‌రాజ్ శాఖ, మునిసిపల్ శాఖ మంత్రి గారిని చాలా ప్రత్యేకంగా కోరుతున్నాను. ఒకటి ఆర్థిక సంఘాన్ని దయచేసి వెంటనే నియమించండి. రెండవది ఈ రంగంలో సామర్థ్యం వున్న నిపుణులను , ఆర్థిక వేత్తలను నియమించండి. నగుబాటు చేయ బోకండి. **14** వ ఆర్థిక సంఘాన్ని కనీసం యిప్పుడు మీరు ఏర్పాటు చేసిన నాల్గవ ఆర్థిక సంఘం , రాష్ట్ర ఆర్థిక సంఘం అనుబంధంగా వున్నట్లైతే సమస్యలు పరిష్కారం అవుతాయి. కొంత మేరకు అయినా ఆర్థిక వ్యయం లేకుండా తగ్గుతుంది.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పినటువంటి విషయాన్ని నోట్ చేసుకున్నాము. తప్పకుండా ఆ సమాచారాన్ని వారికి అందించే ఏర్పాటు చేస్తాం .

శ్రీ కె. సుధాకర్(మడకశిర) : అధ్యక్షా, అనంతపురం జిల్లా మడకశిర నియోజక వర్గానికి సంబంధించి హంద్రీనీవా పనులు చాలా త్వరితగతిన జరుగుతున్నాయి. ఆ హంద్రీనీవా కాల్వ పనులకుగాను భూములు కేటాయించిన రైతులకు ఈ నాటి వరకూ కూడా నష్టపరిహారం యివ్వబడటం లేదు. ఇప్పుడు రాష్ట్రంలో నెలకొన్న కరువు మడకశిర నియోజక వర్గంలో కూడా అధికంగా వుంది. కాబట్టి ఈ పరిస్థితులను దృష్టిలో వుంచుకుని యిక్కడ రైతులకు త్వరితగతిన నష్ట పరిహారం అందించవలసిందిగా మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

అదే విధంగా ఎప్పుడూ ఊహించని విధంగా మడకశిర నియోజక వర్గంలో హంద్రీనీవా కాలువ ద్వారా **321** చెరువులకు సాగు నీరును యిచ్చే మహత్తర కార్యక్రమం డా. వై.ఎస్. రాజశే ఖర రెడ్డి గారి ద్వారా జరిగింది. అందువల్ల మా నియోజక వర్గం ప్రజల తరపున , రైతాంగం తర పునా రాజశేఖర రెడ్డి గారికి, మంత్రివర్యులు రఘువీరా రెడ్డి గారికి ఈ సందర్భంగా నేను కృతజ్ఞ తలు తెలియజేసుకుంటున్నాను. ఇంతటి అత్యంత ముఖ్యమైన , రైతాంగానికి సంబంధించి ప్రజా ప్రాచుర్యం కలిగిన అంశాన్ని గురించి యిక్కడ నేను ప్రస్తావించేందుకు నాకు అవకాశం యిచ్చి నందుకు మీకు, మరియు సభలో వున్న గౌరవ సభ్యులందరికీ కూడా నా ధన్యవాదాలు తెలియజే సుకుంటున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, గౌరవ సభ్యులు ప్రస్తావించిన అంశాన్ని పరిశీలింపజేసి , సమాధానం పంపిస్తాము.

శ్రీ కె. లక్ష్మా రెడ్డి : అధ్యక్షా, సమ సమాజము, సమానత్త్వము రావాలనిచెప్పి చాలా సంవత్సరాల నుంచి, అంటే స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచీ అన్ని పార్టీల వారు పోరాడుతున్న మాట వాస్తవం . నేను ఆడ కూర్చోలేదు గాని అక్కడ ( టిడిపి సభ్యుల వైపు చూపుతూ) కూడా

ఒక 10 సంవత్సరాలు బయట వాళ్లతో వున్నాను. సమ సమాజము సమాన విద్యతోనే సాధ్యము అనేది , ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవనీయులు డా. రాజశేఖర రెడ్డి గారు గుర్తించారు.

సమాన విద్య ఎప్పుడు వస్తుంది అంటే, డబ్బున్న వాడు ప్రైవేటు స్కూల్‌లో చదువుతున్నాడు. లేని వాడు ప్రభుత్వ స్కూలులో చదువుతున్నాడు. నా కొడుకేమో పబ్లిక్ స్కూలు లోను, నా తమ్ముడి కొడుకేమో ఊరిలో ప్రభుత్వ స్కూలులో చదువుతున్నారు. అంటే, ఆ విధంగా చదివితే సమానత్వం వస్తుందా లేదా? మేం యిద్దరం ఒకటి గనుక అది తర్వాతగాని, ప్రక్క తని కొడుకు ఊరిలో గవర్నమెంటు స్కూలులో చదువుతున్నాడు. వాడేమో గుడిసెల నుంచి బయటకు వెళ్లలేడు. నాకొడుకేమో లండన్ దాకా పోతున్నాడు. ఈ విధంగా జరిగితే సమ సమాజం రావడం కష్టం అవుతుంది. అయితే, యిప్పుడు నాకు ఒకటి గుర్తుకు వచ్చింది. సమ సమాజం రావడానికి మన ముఖ్యమంత్రి గారు చదువులకు రీ ఎంబర్స్‌మెంట్ యిస్తున్నారు. ఇంటర్మీడియట్, డిగ్రీ, పోస్టు గ్రాడ్యుయేట్స్‌కు అందరికీ యిస్తున్నారు. కాని పాపం ఒకటవ తరగతి నుంచి 10 వ తరగతి వరకూ చదువుకునే పిల్లలకు యివ్వడం లేదు. మరి వారి గతేమిటి అధ్యక్షా? అసలు ఆ చదువే చదువుకు ఫౌండేషన్ అధ్యక్షా!

ఎలక్షన్సు ముందు కాలేజీలు పెడతానని చెప్పాను అధ్యక్షా! ఎన్నిక కాక ముందే గుండు కొట్టించుకుని రెండు కాలేజీలు పెట్టాను అధ్యక్షా! ఇంటర్మీడియట్ చదివించాలంటే కార్పొరేట్ కాలేజీలకు వెళ్లాలి. అయితే, గవర్నమెంటు స్కూల్సులో చదివిన పిల్లలకు ఎబిసిడిలు రావడం లేదు అధ్యక్షా! అరే, మీకు ఎబిసిడిలు ఎందుకు రావడం లేదు అంటే, వారు మేం తెలుగు మీడియం అంటున్నారు. అయితే, మరి అ ఆ లు అయినా రాయమంటే అవి కూడా రాయడం లేదు. అలాంటి వారికి మేం కార్పొరేట్ విద్య ఎలా యివ్వాలి అధ్యక్షా? కనుక గౌరవ ముఖ్యమంత్రి గారికి నేను చెబుతున్నాను, వారిని నేను అడుగుతున్నాను, ఈ రీఎంబర్స్‌మెంట్ అనేది ఇంటర్మీడియట్ తదితర పై చదువులకే కాకుండా, ఒకటవ తరగతి నుంచి 10 వ తరగతి వరకూ యివ్వమని. గవర్నమెంటు స్కూల్సులో కాదు, ఏ ప్రైవేటు స్కూల్సులోనైనా గాని, ఏడనైనా సరే, ఏ స్కూల్సులో చదివినా మేం ఫీజ్ రీఎంబర్స్‌మెంట్ చేస్తామని అంటే అప్పుడు సమానత్వం వస్తుంది అధ్యక్షా. కాబట్టి ఈ విషయాన్ని నేను గౌరవ ముఖ్యమంత్రి గారికి మీ ద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన దానిని మేము నోట్ చేసుకున్నాము. సంబంధిత మంత్రి గారికి తెలియజేసి వారికి సమాచారాన్ని పంపడం జరుగుతుంది.

శ్రీ ఎ. మోహన్ (మానకొండూరు): అధ్యక్షా, కరీంనగర్ జిల్లాలో, ఇతర జిల్లాలలో కూడా యిప్పుడు టీచర్సుకు సంబంధించి కౌన్సిలింగ్ జరుగుతున్నది. ముఖ్యంగా మానకొండ నియోజక

వర్గంలో ఉర్దూ మీడియం పాఠశాలలు వున్నాయి. ఇప్పుడు జరుగుతున్న కౌన్సిలింగ్ ద్వారా ఈ ఉర్దూ మీడియం పాఠశాలలలో పనిచేసే ఉపాధ్యాయులు బదిలీలపై బయటకు వెడుతున్నారు. ఈ విద్యా సంవత్సరంలో అక్కడ ఉర్దూ మీడియంలో చదువుతున్న విద్యార్థులకు ఈ అకడమిక్ ఇయర్ దెబ్బతినకుండా, ఈ పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులకు జరుగుతున్న కౌన్సిలింగ్‌లో సడలింపు యిచ్చి ఆ పాఠశాలలో వారు పని చేసే విధంగా అవకాశం కల్పించాలని కోరుతున్నాను. అలాగే , ఒక వేళ అక్కడ పనిచేసే వారికి కౌన్సిలింగ్ ద్వారా బదిలీ జరిగినట్లైతే, విద్యార్థులకు యిబ్బందులు కలుగ కుండా ప్రత్యేకంగా ఉర్దూ మీడియం పాఠశాలలలో ఉపాధ్యాయుల కొరత లేకుండా డెప్యుటేషన్ ద్వారా ఉపాధ్యాయులను నియమించే అవకాశాన్ని కల్పించవలసిందిగా తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ మహమ్మద్ అహమ్మదుల్లా సయ్యద్ : అధ్యక్షా, సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. వారికి సమాధానం పంపిస్తాను.

శ్రీ మంచిరెడ్డి కిషన్ రెడ్డి(ఇబ్రహీంపట్నం) : అధ్యక్షా, నా నియోజక వర్గంలో మైనర్ ఇరిగేషన్‌కు సంబంధించిన, లిఫ్ట్ ఇరిగేషన్‌కు సబంధించిన ప్రశ్న అధ్యక్షా యిది. **2003** వ సంవత్సరంలో ప్రభుత్వంలో ప్రారంభించబడిన ప్రాసెస్ యిది. గౌరవ ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి గారు వచ్చిన తర్వాత ఈ ప్రాజెక్టు శాంక్షన్ చేయబడింది. చీఫ్ ఇంజనీర్ గారి ద్వారా **2005** అక్టోబరులో దీనికి క్లియరెన్సు కూడా రావడం జరిగింది. అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ కావడం, జీవో రావడం తేది. **13-10-2005** న జరిగింది. తేది. **15-10-2005** న సి.ఎమ్. గారి ఆధ్వర్యంలో ఫౌండేషన్ కూడా వేయడం జరిగింది. రూ. **47** కోట్లు శాంక్షన్ చేయడం జరిగింది. కాని యింత వరకూ ఆ పని మొదలు కాలేదు. అందుకు కారణం ఏమిటో తెలియడం లేదు. ఈ విషయమై రైతులందరూ చాలా ఆవేదనతో వున్నారు. ఇది ఎప్పటిలోగా పూర్తి అవుతుందని వారు ఎదురు చూస్తున్నారు. ఈ విషయమై **3** సార్లు టెండర్సు కూడా పిలిచారు. అయినప్పటికీ యిది రూపు దాల్చలేదు. అందుకు కారణాలేమిటి అని మీ ద్వారా నేను ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. ఈ విషయంలో గౌరవ ముఖ్యమంత్రి గారు పెద్ద షో వేసి దీని గురించి రైతాంగానికి చూపించి వారిని ఉత్సాహపరిచారు. రూ. **47** కోట్లు శాంక్షన్ చేశారు. అయినప్పటికీ యిది యింతవరకూ రూపుదాల్చలేదు. మరి ఈ లిఫ్ట్ ఇరిగేషన్‌ని ఎవరైనా , ఎక్కడైనా లిఫ్ట్ చేశారా? ఎక్కడైనా హైజాక్ చేశారా అన్న విషయాలు మాకు తెలియడం లేదు. కాబట్టి ఈ విషయమై ప్రభుత్వం స్పందించి తగు విధంగా సమాధానం చెప్పాల్సిందిగా మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీమతి వి. సునీతా లక్ష్మా రెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకోవడం జరిగింది. తగు సమాధానం పంపించడం జరుగుతుంది.

శ్రీ జోగు రమణ (అదిలాబాద్): అధ్యక్షా, మొట్టమొదటి సారిగా ఈ సభలో మాట్లాడటా నికి అవకాశం యిచ్చిన స్పీకరు గారికి నా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఆదిలాబాద్ నియో జక వర్గ ప్రజలందరికీ కూడా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, నేను అడిగే ప్రశ్న భారీ నీటి పారుదల శాఖా మంత్రి గారికి సంబంధించినది. ఆదిలాబాద్ నియోజవర్గంలో లోయర్ పెన్‌గంగ ప్రాజెక్టు. ఇది మహరాష్ట్ర మరియు మన రాష్ట్రానికి సంబంధించిన ఉమ్మడి ప్రాజెక్టు. ఈ ప్రాజెక్టు నిర్మాణం జరిగితే ఆదిలాబాదు నియోజక వర్గంలో వున్నటువంటి రైతులకు **40** వేల ఎకరాలకు నీరు అందుతుంది. ఎన్నో సంవత్సరాల నుండి పెండింగులో వున్న సమస్య యిది. రైతులంతా ఎంతో ఆశతో ఎదురు చూస్తున్నారు.

పల్లెబాట సందర్భంలో ముఖ్యమంత్రి గారు ఆదిలాబాదు నియోజక వర్గం వచ్చినప్పుడు ఈ విషయమై వారికి చెప్పడం జరిగింది. గతంలో వున్నటువంటి ముఖ్యమంత్రి గారు చంద్రబాబు నాయుడు గారు ఈ సమస్యను విస్మరించారు. **5** సంవత్సరాలు గడచినప్పటికీ ఈ ప్రాజెక్టు ప్రారంభం కాలేదు. అయితే, మీరు తప్పకుండా ఈ ప్రాజెక్టు పనులు ప్రారంభించి ఈ సమస్యను పరిష్కరించి రైతులను ఆదుకుంటారని ఆశిస్తున్నాము.

ఉ.11.40

మంత్రిగారిని మీద్వారా అడుగుతున్నాను. 5 సంవత్సరాలు పూర్తికావస్తున్నది. మహారాష్ట్ర ప్రభుత్వం సర్వే పూర్తిచేసి సబ్‌మర్జ్ అవుతున్న రైతుల భూములకు నష్టపరిహారం చెల్లిస్తున్నారు. ఇది ఉమ్మడి ప్రాజెక్ట్ అయినప్పటికీ మన రాష్ట్రంలో ఇంకా పనులే మొదలుకాలేదు. ఈ ప్రాజెక్ట్ పనులు ఎప్పుడు ప్రారంభిస్తారో చెప్పాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: గౌరవసభ్యులు చెప్పిన అంశాలను పరిగణనలోకి తీసుకుని సమాచారాన్ని పంపిస్తాము.

శ్రీ ఎస్. సత్యనారాయణ(రామగుండం): అధ్యక్షా, రామగుండం నియోజకవర్గం పరిధిలో సింగరేణి కాలరీస్ సంస్థ పనిచేస్తోంది. 1989లో ఓ.సి.పి.-4 ప్రాజెక్ట్ కొరకు మేడిపల్లి, లింగాపురం మరియు రామగుండంలలో దాదాపు వెయ్యి ఎకరాల భూమి తీసుకున్నారు. 1991లో ఎకరానికి రూ.12 వేలు చొప్పున అవార్డ్ పాస్‌చేశారు. సెక్షన్స్ 18 మరియు 21ల ప్రకారం 1991లో సెషన్స్ కోర్టుకు అప్పీల్ చేయటం జరిగింది. ఆ సెషన్స్ కోర్ట్ ఎకర్నాకి రూ.40 వేలు కాంపెన్‌సేషన్ ఇవ్వాలని 2003లో తీర్పు చెప్పటం జరిగింది. సింగరేణి కాలరీస్ కంపెనీ హైకోర్ట్‌కు అప్పీల్‌కు వెళ్లటం జరిగింది. రూ.55 వేలు కాంపెన్‌సేషన్ ఇవ్వాలని, పెంచి ఇవ్వాలని, హైకోర్ట్ 2004లో తీర్పు ఇవ్వటం జరిగింది. కాని దురదృష్టకరం ఏమంటే సింగరేణి కాలరీస్ కంపెనీ దీనిని సుప్రీంకోర్ట్‌లో

అప్పీలుకు తీసుకెళ్లటం జరిగింది. ఒక అప్పీలువరకు బాగానే ఉంటుంది. కాని, సింగరేణి కాలరీస్ కంపెని రెండవ అప్పీలు పేరుతో రైతులను సుప్రీంకోర్టువరకు తీసుకెళ్లి ఇబ్బంది పెట్టటం జరుగుతోంది. దీంట్లో 700 కుటుంబాలు ఇన్‌వాల్వ్ అయి ఉన్నాయి. 200 కుటుంబాల పెద్దలు ఇప్పటికే చనిపోయారు. అక్కడ, ఆ గ్రామంలో ఉన్న టాడీ టాపర్స్‌యొక్క తాటిచెట్లు సుమారు 1500 వరకు పోయాయి. వాటికి కాంపెన్‌సేషన్ ఇచ్చారుగాని వీరికి ఎటువంటి ఎంప్లాయ్‌మెంట్ రాలేదు. అదేవిధంగా వడ్లవారికి, కమ్మరివారికి కూడా ఎటువంటి ఎంప్లాయ్‌మెంట్ రాలేదు. నేను యాజమాన్యాన్ని అడిగాను. వారు సుప్రీంకోర్ట్ బయట, లోకాయుక్తద్వారా సెటిల్‌మెంట్ చేసుకుంటామని చెప్పారు. అక్కడ ఉన్న గ్రామస్తులకు కూడా చెప్పటం జరిగింది. వారు ఒప్పుకున్నారు. అయినప్పటికీ దీనిని ఇంకా ఆలస్యం చేయటం జరుగుతోంది. నేను మీద్వారా ముఖ్యమంత్రిగారిని కోరుకుంటున్నాను. వారికి త్వరగా న్యాయంచేయాలని ముఖ్యమంత్రిగారిని నేను కోరుకుంటున్నాను.

శ్రీ ఆనం రామనారాయణరెడ్డి: గౌరవసభ్యులు చెప్పిన విషయాన్ని నోట్‌చేసుకున్నాను. తప్పనిసరిగా సమాచారాన్ని అందచేస్తాము.

## ప్రత్యేక ప్రస్తావన

శ్రీ ఎ. మహేశ్వరరెడ్డి(నిర్మల్): ఇది ఎస్.ఆర్.ఎస్.పి. ప్రాజెక్ట్‌క్రింద ముంపుకు గురైన గ్రామాల సమస్య. నిర్మల్ నియోజకవర్గంలో 24 గ్రామాలు ఈ ప్రాజెక్ట్‌క్రింద ముంపుకు గురయ్యాయి. పండిట్ జవహర్‌లాల్ నెహ్రూగారు ఈ ప్రాజెక్ట్‌కు శంఖుస్థాపన చేశారు. ఆరోజుల్లో నీరు మా నియోజకవర్గానికి వస్తుందనే సంతోషంలో వారి భూములను, ఉన్న ఊర్లను శాక్రిఫైస్‌చేసి; భూములను వదిలేసి, గ్రామాలను వదిలేసి అడవులలోకి వెళ్లి క్రొత్తగా గ్రామం నిర్మించుకున్నాము. ఆనాడు ఎకరానికి కేవలం రూ.450 నుండి రూ.500 వరకు కాంపెన్‌సేషన్ ఇవ్వటం జరిగింది. వారి సర్వస్యం కోల్పోయారు. ఏ నీరు కోసమైతే వారు సర్వస్యం కోల్పోయారో, ఏ గ్రామాలను వదిలేసి వారు క్రొత్తగా గ్రామాలను నిర్మించుకున్నారో ఆ క్రొత్త గ్రామాల్లో వారికి త్రాగటానికి నీరు దొరికే అవకాశం కూడా లేకుండాపోయింది. ఈరోజుకు వారికి త్రాగటానికి నీరు రావటంలేదు, ఈరోజుకు వారు అవస్థలు పడుతున్నారు. సెక్షన్ 18 ప్రకారం ఎవరైతే హైకోర్ట్‌కు వెళ్లి అప్పీలు చేసుకున్నారో వారికి కాంపెన్‌సేషన్ వచ్చింది. ఎవరికైతే సెక్షన్ 18 తెలియక కాంపెన్‌సేషన్ కోసం అప్పీలు చేసుకోలేకపోయారో వారికి కాంపెన్‌సేషన్ పే చేయలేదు. 1981లో హైకోర్ట్ పర్మిట్ చేసినప్పుడు కొంతమందికి కొన్ని అవార్డ్సు వచ్చాయి. అవార్డ్సు వచ్చిన వారికి మాత్రమే కాంపెన్‌సేషన్ వచ్చింది. ఇంకా అవార్డ్సు రాని రైతులు గ్రామాల్లో చాలామంది ఉన్నారు. వారికి న్యాయం జరగటంలేదు. అటువంటివారందరికీ న్యాయం చేయాలి. అటువంటి రైతులందరినీ కాపాడవలసిన అవసరం ఉన్నది. అవార్డ్సు తీసుకోని రైతులను కనీసం లోక్‌అదాలత్‌ద్వారా అయినా ఆదుకొని కాంపెన్‌సేషన్

చెల్లించాలని కోరుతున్నాను. ఆయా కుటుంబాలకు ఉద్యోగాలు కూడా ఇస్తామని చెప్పారు. ఈరోజువరకు కనీసం 1% మందికి కూడా ఉద్యోగాలు ఇవ్వలేదు. వారందరికీ న్యాయంచేయాలని కోరుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: ఈ అంశంపై ప్రధానంగా నిన్ననే షార్ట్ నోటీస్ క్వశ్చన్ వచ్చినప్పుడు సమాధానం పంపించటం జరిగింది. దానికి అనుబంధంగా ఇంకా రెండు, మూడు అంశాలను ప్రస్తావించారు. వాటికి కూడా సమాధానం పంపిస్తాను.

## అర్జీల సమర్పణ

శ్రీమతి వంగా గీత విశ్వనాథ్ (పిఠాపురం): అధ్యక్షా, ఇది పంచాయితీ వార్డ్ మెంబర్స్‌కు సంబంధించిన సమస్య. రాష్ట్రంలో 2 లక్షల 17 వేలమంది పంచాయితీ వార్డ్ సభ్యులు ఉన్నారు. వారికి కనీస గౌరవంగాని, ప్రాధాన్యతగాని లేదు. నామినేట్ చేయబడిన అనేకమంది సభ్యులకు ఉన్న ప్రాధాన్యత ప్రజలద్వారా ఎన్నికకాబడిన ఈ వార్డ్ మెంబర్స్‌కు లేదు. వారు పెద్దయెత్తున ఆందోళనలు చేయటం జరుగులతోంది. గతంలో వారు రోజులపాటు నిరాహారదీక్ష చేశారు. వారు సమర్పించిన పిటిషన్‌ను తమకు సమర్పిస్తున్నాను.

(ఈ సందర్భంగా గౌరవ సభ్యురాలు పిటిషన్‌ను సమర్పించారు.)

శ్రీ ఎస్. వెంకట వీరయ్య(సత్తుపల్లి): అధ్యక్షా, 2005 సంవత్సరంలో ఖమ్మం జిల్లా సత్తుపల్లిలో ఓపెన్ కాస్ట్ మైన్‌ను ఏర్పాటుచేయటం జరిగింది. అక్కడ ఉన్న కార్మికులకు క్వార్టర్స్ ఏర్పాటుచేయాలని, వైద్యశాల ఏర్పాటుచేయాలని, పాఠశాల ఏర్పాటుచేయాలని కోరుతూ వారి సమస్యలపై ఒక పిటిషన్‌ను సమర్పించటం జరిగింది. ఆ పిటిషన్‌ను తమకు పంపిస్తున్నాను.

(ఈ సందర్భంగా గౌరవసభ్యులు పిటిషన్‌ను సమర్పించారు.)

శ్రీ కె. దయాకరరెడ్డి(మక్తల్): అధ్యక్షా, మక్తల్ నియోజకవర్గంలోని ఇళ్ల లబ్దిదారులకు సంబంధించిన ఇష్యూ ఇది. ప్రభుత్వం ఎంతో ప్రెస్టీజియస్‌గా తీసుకుని కట్టిన జరిగిన అవకతవకలు అన్నీ ఇన్నీ కావు. లబ్దిదారుల పేరుమీద దళారీలు మొత్తం బిల్స్ ఎత్తుకున్నారు. దీనిని పిటిషన్ రూపంలో మీ దృష్టికి తీసుకువస్తున్నాను.

(ఈ సందర్భంగా గౌరవసభ్యులు పిటిషన్‌ను సమర్పించారు.)

MS. CHRISTINE LAZERUS: Sir, I have received many many petitions in connection with the recruitment of posts under BC 'C' Category. In the last notification released in the year 2007, three posts were notified under this category. But, it is very disappointing to say now that in the recent notification of 2009, there is no post notified under this category. I request the Hon'ble Minister for BC Welfare to take necessary steps in this regard.

(At that juncture, Hon'ble Member submitted her Petition)

శ్రీ జి. జైపాల్‌యాదవ్: అధ్యక్షా, మా నియోజకవర్గం ప్రజలు మీ పేరుమీద రెండు పిటిషన్‌లు ఇచ్చారు. 1) గిరిజన తండాలలో మౌలిక సదుపాయలు కల్పించాలని 2) కల్వకుర్తినుండి రఘుపతిరోడ్డు, బి.టి. రోడ్డుకు సంబంధించిన పిటిషన్ మరొకటి.

(ఈ సందర్భంగా గౌరవసభ్యులు పిటిషన్‌ను సమర్పించారు.)

డా. ఎన్. జనార్దనరెడ్డి: అధ్యక్షా, నేను గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. మనం మొన్ననే ఆగస్ట్ 15 జరుపుకున్నాము. అదేరోజున మహబూబ్‌నగర్ జిల్లా నా నాగర్‌కర్నూల్ నియోజకవర్గానికి చెందిన ఐదుగిఉరు కళాకారుల జనంపాట మూగబోయింది. జానపదంలో ఒక్క వెలుగు వెలుగుతున్న ఐదుగురు కళాకారులు రోడ్డు ప్రమాదంలో దుర్మరణం పొందారు. వీరందరూ 15 అగస్ట్ 2009 రోజు మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమంలో పాల్గొని తిరిగివస్తుండగా రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. మృతి చెందినవారు

1) మంతటి కృష్ణవర్మ (33), మంతటి గ్రామం, నాగర్‌కర్నూల్ మండలం

2) జ్యోతి (18), గగ్గలపల్లి గ్రామ, నాగర్‌కర్నూలు మండలం

3) నాగమణి, గొరిటి గ్రామం, తిమ్మాజీపేట మండలం

4) పరశురాములు (25), గుడ్లనర్వ గ్రామం, బిజినేపల్లి మండలం

5) కురుమూర్తి, ముప్టిపల్లి గ్రామం, పెద్దకొత్తపల్లి మండలం

అదేవిధంగా గాయపడినవారిలో శ్రావణ్‌కుమార్, విజయకాంత్, రాజు, నాగరాజుగౌడ్, చెన్నకేశవులు ఉన్నారు. వీరందరూ మా నియోజకవర్గానికి చెందిన ప్రజాకవి గోరిటి వెంకన్నను స్ఫూర్తిగా తీసుకుని జానపద కళలకు అంకితమయ్యారు. వీరందరూ నిరుపేద కుటుంబాలకు చెందిన కళాకారులు. ముఖ్యమంత్రిగారూ, ప్రమాదం జరిగిన వెంటనే వీరు మొట్టమొదట అచ్చంపేట హాస్పటల్‌కు వెళ్లారు. అక్కడనుండి ఉస్మానియా హాస్పటల్‌కు రిఫర్‌చేశారు. ఇక్కడి డాక్టర్స్‌తో నేను మాట్లాడాను. వెంటనే హాస్పటల్‌కు వెళ్లాను. వారు రక్తస్రావంవల్లనే చనిపోయారు.

**ఉ.11.50**

అక్కడ (ఉస్మానియా ఆసుపత్రిలో) ఒకవేళ వాళ్లు సరిగా ట్రీట్‌మెంట్ ఇచ్చివుంటే వీరిలో కొంతమంది బ్రతికేవారు. ఒక్క కురుమూర్తి మాత్రం స్పాట్‌లో చనిపోయారు. మిగిలిన నలుగురికి సరియైన ఫస్టెయిడ్ అక్కడే అందించివుంటే వాళ్లుచనిపోయివుండేవారు కాదు. అదేవిధంగా సమయానికి అంబులెన్స్ దొరకకపోవడం వల్ల వాళ్లను జీపులో తీసుకొచ్చారు. వాళ్లు ఆర్‌టీసీ బస్సులో ప్రయాణిస్తున్నప్పుడు జరిగిన ప్రమాదంలో మరణించారు. వాళ్లు గవర్నమెంట్ కార్యక్రమాన్ని అటెండ్ చేసుకొని తిరిగివస్తూ జరిగిన ప్రమాదంలో చనిపోయారు. అందుకని ప్రభుత్వం వాళ్ల కుటుంబాలకు సంతాపాన్ని, సానుభూతిని

తెలియజేయడమే కాకుండా  చనిపోయిన వారి కుటుంబాలకు  రు.  ఐదు లక్షల చొప్పున, గాయపడిన వారి కుటుంబాలకు రు. లక్ష చొప్పున  ఆర్థిక సహాయం అందించాలని  నేను ముఖ్యమంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్( శ్రీ పొన్నాల లక్ష్మయ్య గారినుద్దేశించి)ః  మినిస్టర్ గారూ,  నోట్ చేసుకొని  సమాధానం పంపండి.

శ్రీ పొన్నాల లక్ష్మయ్యః నోట్ చేసుకున్నాను సర్.  సమాధానం పంపిస్తాను.

MR.SPEAKER: Tea break for Ten minutes.

(The House then adjourned for tea break at 11.52 A.M.)

(After Tea break, the House re-assembled at 12.12 p.m. with the Hon'ble Speaker in the Chair.)

## లఘు చర్చ

## రాష్ట్రంలో నెలకొన్న కరువు పరిస్థితితో పాటు విద్యుచ్ఛక్తి సరఫరా గురించి

(కొనసాగింపు)

డాక్టర్ యస్. శైలజానాథ్ (సింగనమల): అధ్యక్షా, ఒక ఇరవై నిముషాలపాటు మాట్లాడుతాను. ఈరోజు కరవు గురించి మాట్లాడుతున్నాం . శాసనసభలో కరవుపై చర్చ 12 వ తారీఖున మొదలైంది. ఆరోజు ఇచ్చిన లెక్కల ప్రకారం ఈ రాష్ట్రంలో అత్యల్ప వర్షపాతం 573 మండలాలలో వుంది. తక్కువ వర్షపాతం 455 మండలాలలో వుంది. సాధారణ లేక కొద్ది ఎక్కువ వర్షపాతం వంద మండలాలలో వుంది. ఇక్కడ ఒక విషయాన్ని నేను స్పష్ట ం చేయదలుచుకున్నాను. ఈ రాష్ట్రంలో వర్షం రాకడ, పోకడ చాలాసార్లు uncertain గానే వుంటోంది. ఏదేమైనప్పటికీ కూడా 12వ తారీఖున ఆరోజు ఒక 8 జిల్లాలలో అనావృష్టి వాతావరణం వుండింది. వేసిన పంటలు కూడా ఎండిపోయిన పరిస్థితిని మనం చూశాం . భూగర్భ జలాలు తక్కువై పంటలు ఎండిపోయిన పరిస్థితులు మనకు గుర్తున్నాయి. ఒక నేచురల్ కెలామిటీ వచ్చినపుడు దాని పట్ల ప్రభుత్వం ఎలా స్పందిస్తుందనే దాన్ని బట్టి ఒక గీటురాయిగా పరిపాలన వుంటుంది. అధ్యక్షా, 2000-01 లో ఈ రాష్ట్రంలో కరవు వుంది. 2009లో అదనులో వర్షాలు పడక విత్తనాలు పడినా లేక పడిన విత్తనాలు ఎండిపోయిన పరిస్థితి వుంది. మనకు ఒక రిపోర్టు కూడా వుంది. ఆనాటికి ఈనాటికి పెద్ద తేడా వున్న విషయాన్ని గుర్తు చేస్తున్నాను. రాష్ట్రం మొత్తం గురించి మాట్లాడడానికి సమయం లేదు కాబట్టి మా జిల్లాకు పరిమితమై మాట్లాడతాను. ఎందుకంటే మా జిల్లా గురించి మాట్లాడడమంటే ఈ భారతదేశంలో వున్న కరవు చరిత్ర మీద మాట్లాడడమేనన్నది నా ఉద్దేశ్యం . అనంతపురం జిల్లాను ప్రక్కన పెట్టి ఈ దేశంలో ఏ కరవు చరిత్ర రాయలేదన్నది నిర్వివాదాంశం . ఆరోజు మా జిల్లాలో అనేక స్వచ్ఛంద సంస్థలు, రాజకీయ పార్టీలు అందరమూ కూడా ' కరవు పరామర్శ యాత్రలు' చేశాం . ఆ రిపోర్టులు కూడా వున్నాయి, కావాలంటే పంపిస్తాను. చేయడానికి పని లేక కదిరి ప్రాంతంలో ప్రజలు వలసపోయిన చరిత్ర తెలుసు . కూడేరు ఆ పైన ప్రాంతాల నుండి బొంబాయికి వలసపోయిన చరిత్ర వుంది. చివరికి దిక్కూదివానం లేక బొంబాయి, బెంగుళూర్లలో చనిపోయిన చరిత్ర రికార్డు చేయబడింది. అంతేకాదు, ఆరోజు తాగే నీళ్ల గురించి మాట్లాడే వారే లేరు. గంజికేంద్రాలలో బార్లుతీరినా గంజి దొరకక ప్రాణాలు పోగొట్టుకుంటుంటే మాట్లాడించే వాళ్లు లేరు, పరామర్శించే దిక్కే లేదు. పేరుకు పనికి ఆహార పథకం వున్నప్పటికీ దాని గురించి తెలిసిన నాథుడు ఒక్కడూ లేడు, కాంట్రాక్టర్లు మరియు ఆరోజు అధికారంలో వున్న పార్టీ కార్యకర్తలు తప్ప . మిషన్లతో పని చేయించి పైన మన్ను చల్లించి కూలీ డబ్బులను తీసుకున్నది చరిత్రలో లిఖించబడింది. ఒక్క అనంతపురం జిల్లాలోనే 21 వేల పైచిలుకు కరెంటు కనెక్షన్లను నిర్దాక్షిణ్యంగా పీకేసిన చరిత్ర ఆరోజు వుంది. ఆరోజు పరామర్శించడానికి వచ్చిన కలకత్తాకు చెందిన విలేఖరి అతిథీరాయ్ ఏమన్నదంటే .....

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

అధ్యక్షా, ఈరోజు వర్షాభావ పరిస్థితి వుందని, ప్రతికూల వాతావరణం నెలకొని వుందని సాక్షాత్తు ముఖ్యమంత్రిగారే ఈ గౌరవ సభలో ఒక పత్రాన్ని ప్రవేశపెట్టిన విషయాన్ని గుర్తు చేస్తున్నాను. ఈరోజు

గ్రామాలకు వెళదాం, ఆరోజు లాగా నేడు గౌరవ రాజశేఖర్‌రెడ్డిగారి నాయకత్వంలో వున్న రైతు ప్రభుత్వం కరెంటు కనెక్షన్లను పీకిందా లేక కరెంటు కనెక్షన్లు మరింత పెరిగాయా అన్నది తెలుసుకుందాం . మా జిల్లాలో దాదాపు 1,52,023 కనెక్షన్లు వున్నాయి. రైతాంగంపై కేసులేమీ లేవు. ఆరోజుల్లో దాదాపు 1500 పై చిలుకు కేసులున్నాయి. ఈరోజు వినిమయ గ్రోత్ – ఎన్ని యూనిట్లు ఖర్చు అవుతున్నాయన్నది చూస్తే 1155.52 మిలియన్ల యూనిట్లు ఒక్క అనంతపురం జిల్లాలోనే ఖర్చవుతోంది. వాళ్లకు ఒక విషయాన్ని గుర్తు చేస్తున్నాను. కరవు అంటే అకస్మాత్తుగా ఊడిపడే అంశమో లేక పది, పదిహేను సంవత్సరాలకు ఒకసారి అలా ఊడిపడితే దాన్ని ఎదుర్కొంటామన్నది కాదు. 750 యంయం కంటె తక్కువ వర్షపాతం వున్న ప్రాంతాన్ని దుర్భిక్ష ప్రాంతంగా నిర్ధారించబడితే, ఆవిధంగా నిరంతరమూ కరవులో వున్న వాళ్లం సార్ మేము. వర్షాలు ఇతర ప్రాంతాలలో పడినా మా ప్రాంతంలో పడక దుర్భిక్ష పరిస్థితులను ఎదుర్కొన్న విషయం గుర్తున్న వాళ్లం . పనులు లేక అల్లాడిన కాలమెక్కడ? నేటి పరిస్థితులెక్కడ? పనులు లేక ఒరిస్సా, బొంబాయి, కలకత్తా లేక ఇంకొక ప్రాంతానికో ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని పోయిన రోజులెక్కడ? నేడు రాష్ట్రంలో వున్న పరిస్థితులెక్కడ? మాకు పనులు ఇవ్వరా, మేము జాబ్ కార్డ్ హోల్డర్స్ కాదా? మాకు పని ఇవ్వండని ప్రజలు గద్దించి అడిగే అవకాశం వున్న రాజశేఖర్‌రెడ్డిగారి ప్రభుత్వం ఎక్కడ? చెప్పవలసిందిగా కోరుతున్నాను.

(ఈ దశలో తెలుగుదేశం పార్టీ సభ్యులు శ్రీ కె. దయాకర్‌రెడ్డి మైకు లేకుండా మాట్లాడుతూ – రాష్ట్రంలో ఎక్కడా వలసలు లేవా? అని అడిగారు)

బహుశా మీరు పంపిస్తే పోతారేమో దయాకర్‌రెడ్డిగారూ ! వినడానికి ఓపిక వుండాలి సార్. ధైర్యంగా చెప్పుకుంటున్నాం నేడు. కరవు ప్రాంతాల వారిని పరామర్శిస్తున్నపుడు రాజకీయ దురుద్దేశ్యాలు లేని వ్యక్తులు, సంస్థల అభిప్రాయాలు చెబుతున్నాం . ఈరోజు ఉపాధి హామీ పథక ంద్వారా గానీ, రాజశేఖర్‌రెడ్డిగారి ప్రభుత్వం కొనసాగిస్తున్న అనేక సంక్షేమ పథకాల ద్వారా గానీ కరవును సమర్థవంతంగా, ధీటుగా ఎదుర్కొంటున్న విషయాన్ని నేను ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను.

అధ్యక్షా, ఈరోజు పశువుల గురించి మాట్లాడుతున్నారు. బహుశా వాళ్లు లెక్కలు మరచిపోయినట్లున్నారు. ఊరకే గాలికి మాట్లాడితే గతించిన కాలం గుర్తుండదేమోనని అనుకుంటున్నారు వాళ్లు . 1999 వ సంవత్సరంలో అనంతపురం జిల్లాలో వైట్ క్యాటిల్ 6,70,460 ఉంటే ఈరోజు 8,54,256 ఉంది. ఆలోచించాలి, బాధలకు గురైన క్రమంలో, రైతులకు భారమైన క్రమంలో జీవులను అమ్ముకున్న పరిస్థితులను గమనిస్తున్నాం, వెనక్కిపోలేదే ! మీలాగా కరవు లేదని చెప్పలేదే . ఆత్మహత్యలు లేవని చెప్పలేదే ! అన్నింటినీ ఒప్పుకుంటున్నాం . వాటిని సరిదిద్దే కార్యక్రమం చేపట్టాం . నిన్న మాట్లాడారు, పొద్దున మాట్లాడారు, ఇవన్నీ చేయడానికి మీకు డబ్బులు చాలుతాయా? అని అడిగారు. డబ్బుల సంగతి మీకెందుకయ్యా? ఎంత డబ్బులు అవసరమైతే అంత, ఎంత ఖర్చయితే అంత భరించడానికి డాక్టర్ రాజశేఖర్ రెడ్డిగారి నాయకత్వంలో పని చేస్తున్న ప్రభుత్వం సిద్ధంగా వుంది. కరవు వల్ల అటు ప్రజలకుగానీ, ఇటు రైతాంగానికి ఎటువంటి ఇబ్బంది రాదు.

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

ఇలా అరిస్తే నేను మాట్లాడను సార్, ఆ టైము ఎక్స్‌ట్రా ఇవ్వాలి. ఈరోజు రాష్ట్ర వ్యాప్తంగా మాట్లాడుతున్నాం . రైతుకు మా ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహం, భద్రత, రైతుల జీవితాలకు మేము ఇచ్చే భరోసా ఎలాంటిదో మనకందరికీ తెలుసు . మీరు ఇన్సూరెన్స్ గురించి మాట్లాడుతారా? అయ్యా, మీరు ఇన్స్యూరెన్స్‌కు ఎంత

ఇచ్చారు ఆరోజు ? మొత్తం అంతా కలిస్తే మీరు రూ. 70091.25 లక్షలు ఇస్తే, మేము రూ. 196101.30 లక్షలు ఇస్తున్నాం . మీరు 19.62 లక్షల మందికిస్తే, మేము 24.53 లక్షల మందికి ఇస్తున్నాం . మాకూ, మీకు పోలికెక్కడ? ఇన్‌పుట్ సబ్సిడీ గురించి మీరు మాట్లాడుతారా?

మ. 12.20

వారు ఇన్‌పుట్ సబ్సిడీ గురించి మాట్లాడతారా? ఇన్‌పుట్ సబ్సిడీ రు.27,527 లక్షలు మీరిస్తే, రు.67,240 లక్షలు మేము ఇచ్చాము. టేల్యాండ్ మెకనైజేషన్‌కు మీరు ఇచ్చింది కేవలం రు.6 కోట్లు, మేము ఇచ్చింది రు.132కోట్లు అని చెప్పదలచుకున్నాను. 2003-04లో 39.74 లక్షల మెట్రిక్‌టన్నుల ఎరువులు మీరు పంపిణీ చేస్తే, మేము 61.1707 మెట్రిక్ టన్నులు సప్లై చేస్తున్నాము. వారి హయాంలో పండించిన పంట 135 లక్షల మెట్రిక్ టన్నులైతే , మా హయాంలో 204 లక్షల మెట్రిక్ టన్నులు పంట పండిచామని గుర్తు పెట్టుకోవాలి.

మా జిల్లా గురించి ప్రేమ ఒలకబోస్తారా? అనంతపురం జిల్లాకు మీరేమి చేశారు? అనంతపురం జిల్లా కోసం కరువు రైతులను బాగుచేయడం కోసం , వారిని ఆదుకోవడం కోసం నిరంతరం ఆలోచించింది కాంగెసు పార్టీ మాత్రమే. నీటి వనరులు కాని, ప్రాజెక్టులు కాని, కాలువలు కాని వచ్చాయంటే మా నాయకుడు రాజశేఖర్ రెడ్డిగారి హయాంలోనే అని చెప్పక తప్పదు. మీరు చెప్పిన బచావత్ తీర్మానంలో రీఅలకేషన్ చేసిన తరువాత ముందుగా ఆలోచించి జిల్లా ప్రజానీకానికి 5లక్షల పై చిలుకు ఎకరాలకు నీరు ఇస్తామని వాగ్దానం చేసిన ఘనత మాది. చాలా మాట్లాడాలని కోరిక ఉంది. కాని మా స్పీకర్‌గారు పర్మిషన్ ఇవ్వడం లేదు. ఒకాయన మాట్లాడుతూ వరుణ దేవుడిని పిలవమని అన్నారు. మా నాయకుడు గెలుపు ఓటములకు నాదే బాధ్యత అని ప్రకటించారు. మా నాయకుడు చెప్పే మాటలను రాష్ట్ర ప్రజలు నమ్ముతున్నారు. మీ కళ్లు, చెవులు, స్పర్శ భూమికి క్షామాన్ని కలిగిస్తాయి. మా రాజశేఖర్ రెడ్డిగారి స్పర్శ ఈ భూమికి పచ్చదనాన్ని కలిగిస్తుంది. మాట్లాడడం అంటే హేళన చేయడం కాదు. ప్రజల విశ్వాసాన్ని పొందాలి. మీరొకటి గుర్తు పెట్టుకోండి. మీరందరూ దేవతా వస్త్రాలు కట్టుకుని ఉన్నారు. అందులో నుండి మీ నిజ భౌతిక రూపం, రాజకీయ దాహం, మీయొక్క కాంక్ష అన్నీ కళ్లకు కనపడుతున్నాయి. దేవతా వస్త్రాలలో నగ్నభౌతిక రాజకీయ రూపాలు, రాజకీయ ఆకాంక్షలు, రాష్ట్రరైతాంగానికి చేసిన మోసం ప్రజలందరూ గుర్తు పెట్టుకున్నారు.

అధ్యక్షా, రాష్ట్ర ప్రజానీకానికి విజ్ఞప్తి చేస్తున్నాను. రాష్ట్ర ప్రజలందరూ ధైర్యంగా ఉండండి. రాష్ట్ర కాంగెసు పార్టీ నాయకుడు వై.ఎస్. రాజశేఖర్ రెడ్డిగారి నాయకత్వంలో రాష్ట్ర ప్రజల ప్రతి ఒక్కరి ఆకాంక్షలు, ప్రతి ఒక్కరి జీవితాలు బాగుపడతాయని తెలియచేస్తున్నాను. కరువు కాలంలో పాదయాత్రలు చేసిన వాడు మా నాయకుడు. రైతాంగం కోసం జీవితాన్ని అర్పించిన మా రాజశేఖర్ రెడ్డిగారి నాయకత్వంలో మీ భవిష్యత్తుకు, బరోసా ఉంటుందని తెలియ చేస్తున్నాను. ఏ ఒక్కరూ అధైర్యపడకూడదు. కేంద్రం నుండి రాష్ట్రం నుండి తగినంత సాయం అందుతుందని తెలియ చేస్తున్నాను. ఆ విధంగా రాజశేఖర్ రెడ్డిగారి నాయకత్వంలో కాంగెసు పార్టీ పని చేస్తుందని తెలియ చేస్తున్నాను.

MR. SPEAKER : If you are talking and they do the same thing...... ! మీరు మాట్లాడినప్పుడు వారు డిస్టర్బ్ చేసి, వారు మాట్లాడినప్పుడు మీరు డిస్టర్బ్ చేస్తే ఎలా? You should have some restraint. Please sit down. Dayakar Reddy garu please sit down. It is not a good practice.

డా.ఎస్. శైలజానాథ్: ఈ రోజు ట్రాన్స్‌పోర్టు విషయంలో ప్రభుత్వం 15 లీటర్లు చొప్పున ఇస్తుంది. దానిని 30 లీటర్లు పెంచాము. ఎండిపోతున్న పంటలకు ప్రత్యామ్నాయంలో వాటర్ రీసోర్సెస్ కలుగచేయాలని కోరుతున్నాము. సింగనమల చెరువులో నీళ్లు రావాలి. చేపలు చనిపోతున్నాయి.

(టిడిపి సభ్యుల నుండి అంతరాయం)

అరవ వద్దని చెప్పండి. అనంతపూర్ జిల్లాను బాగు చేయడానికి ఐటిలాంటి ఇండస్ట్రీస్‌ను మా ప్రాంతానికి ఇవ్వాలని కోరుకుంటున్నాను. అన్ని జిల్లాల్లో ఆర్ఐడిఎఫ్ కింద గ్రాంట్సు ఉంటాయి. శానిటేషన్ కింద గ్రాంట్సు ఉంటాయి. దయచేసి ఆ డబ్బులను మళ్లించాలని కోరుకుంటున్నాను.

(అంతరాయం)

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు(కుప్పం): అధ్యక్షా, ఇది చాలా ముఖ్యమైన సబ్జెక్ట్. మనందరం ఈ రోజు అసెంబ్లీలో కరువుపైన, విద్యుత్ సరఫరా మీద షార్ట్ డిస్కషన్ చేస్తున్నాము. రాష్ట్ర ప్రజానీకం మొత్తం ఎదురు చూస్తున్నారు. వారి సమస్యలు చర్చిస్తామని,చర్చించిన తరువాత ప్రభుత్వం సానుకూలంగా స్పందించి కొన్ని నిర్ణయాలు తీసుకుంటుందని రాష్ట్ర రైతాంగం అంతా ఎదురు చూస్తున్నారు. మొట్టమొదటగా ముఖ్యమంత్రిగారికి, గవర్నమెంట్‌కు మేము పూర్తిగా సహకరిస్తాము. ఒక ప్రధాన ప్రతిపక్షంగా ఈ కరువును ఎదుర్కోవడానికి సూచనలు ఇస్తూనే అవసరమయితే కేంద్రంపై ఒత్తిడి తెచ్చి ఎక్కువ నిధులు తేవడానికి పూర్తిగా సహకరిస్తామని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ రోజు రాష్ట్ర ప్రజలు ఇబ్బందులలో ఉన్నారు. ముఖ్యమంత్రిగారు చెప్పారు. పేపర్‌లో వచ్చాయి. మేము కూడా పదే పదే చెబుతున్నాము. గడచిన 50 సంవత్సరాలలో ఇంత పెద్ద కరువు ఎప్పుడూ రాలేదు. పరిస్థితి చాలా భయంకరంగా ఉంది............

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి: అనంతపురం గురించి విప్ గారు మాట్లాడుతుంటే మాట్లాడనివ్వడం లేదు. అనంతపురం జిల్లా గురించి చెప్పినపుడు వారు వినలేదు.

(కాంగెసు సభ్యుల నుండి అంతరాయం)

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: మాకేమి అబ్జక్షన్ లేదు. వాళ్లేమైనా చెప్పాలంటే చెప్పమనండి. నేను చెప్పిన దానిలో అవాస్తవాలుంటే కరెక్ట్ చేసుకుంటాను. ఇది చాలా ఇంపార్టెంటని ముందుగానే చెప్పాను. వాళ్లకు మైకు ఇవ్వండి.

MR. SPEAKER : We are on a very important subject. Nagender garu, please sit down.
మ 12.30

( అంతరాయం )

MR. SPEAKER : Please sit down. Vivekananda Reddy garu, you are a senior member. You should be a guide to the junior members. Please sit down. అందుకని నేను కోరింది both sides, you have got ample lung power. There is no doubt about it; but don't use it wrongly. ఇప్పుడు ఇట్లా

చేసుకుంటూ పోతే ఇంపార్టెంట్ సబ్జెక్ట్ ఇది, drought is a very important subject. అందుకనే ఒకరు మాట్లాడే టప్పుడు మీరు డిస్టర్బ్ చేస్తే same thing will come from that side also. If you throw a tennis ball to the wall, it will come back to you. Don't do that. I request the Leader of the Opposition to speak now. I request you all to be in constraint. We have to conclude to-day. I think, the Chief Minister wants to intervene. Please be restrained. Yes. Leader of the Opposition.

శ్రీ యన్. చంద్రబాబు నాయుడు : అందుకనే ఈ సబ్జెక్ట్ మనం చూసినప్పుడు చాలా ప్రాముఖ్యత వుంది కాబట్టి నేను ఇక్కడ రాజకీయాలు మాట్లాడడం లేదు, సమస్యల పైన మాట్లాడుతున్నాను. రాజకీయాలు మాట్లాడడానికి చాలా సందర్భాలు వున్నాయి. ఎప్పుడూ కూడా మీరు ఏ విధంగా మాట్లాడాలో మీరు మాట్లాడ తారు, మేము ఏ విధంగా మాట్లాడాలో మేము మాట్లాడదాము. కరువును కూడా రాజకీయం చేసి కరువు పైన ఆశలు పెట్టుకున్న ప్రజానీకం పైన చన్నీళ్లు చల్లే పరిస్థితి రాకూడదు. దయచేసి సహకరించవలసిందిగా అధికార పక్షాన్ని కోరుతున్నాను.

గవర్నమెంటు ఇచ్చిన నోట్ ప్రకారమే 11 జిల్లాలలో 20 నుండి మైనస్ 51 వరకు వర్షపాతం నమోదు అయింది. 10 జిల్లాలలో అయితే మైనస్ 60 నుండి 99 శాతం రిపోర్టు అయింది. మొత్తం 1022 మండలా లలో భయంకరంగా కరువు వుండే పరిస్థితి వచ్చింది. ఇంకొక పక్కన ఇవన్నీ కూడా చూసినప్పుడు మన రాష్ట్రంలో అన్ని జిల్లాలలో కూడా ఈ కరువు వుందని ఈ ప్రభుత్వం నోట్ ఇచ్చింది. రెండు, మూడు రోజుల నుండి కొద్దిగా వర్షాలుపడ్డాయి. 8,9 జిల్లాలలో కొద్దిగా ఊరట వచ్చింది. అయితే ఈ రోజు వాతావరణం అను కూలించి మనకు వర్షాలు పడ్డాయి. తెలుగుదేశం పార్టీ తరపున ఈ అసెంబ్లీలో ప్రజలందరికీ కూడా వర్షం పడి నందుకు అభినందనలు తెలియజేసుకుంటూ చాలా సంతోషం వ్యక్తం చేస్తున్నాను. మొన్న చూస్తే చాలా భయంకరమైన పరిస్థితి వుంది. ఆ రోజు త్రాగేదానికి నీళ్లు లేవు. రైతులకు దిక్కుతోచని పరిస్థితి వుంది, చాలా బాధల్లో వున్నారు. ఈ వర్షాల వల్ల కొంత ఊరట వచ్చింది. ఇది మనమందరమూ కూడా ఆహ్వానించదగ్గ పరి ణామం. దీనిని మనమందరమూ ఈ సభ ద్వారా స్వాగతం చేయాలి. మళ్లీ ఒకసారి భగవంతుడిని ప్రార్థిస్తు న్నాము. ఇంకా రెయిన్స్ పూర్తిగా పడలేదు. అన్ని జిల్లాలలో రెయిన్స్ పడి ఈ కరువు కొంతవరకు నివారణ చేయగలిగితే అది చాలా సంతోషంగా వుంటుంది. ఆ విధంగా కూడా భగవంతుడిని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తూ అన్ని జిల్లాలలో వర్షాలు పడాలని కూడా కోరుకుంటున్నాను.

( అంతరాయం )

అధ్యక్షా, నాకేమీ బాధ లేదు. వాళ్లెవరైనా మాట్లాడాలని అంటే నేను మాట్లాడిన దానిపైన అబ్జెక్షన్ వుంటే వాళ్లను లేవమనండి, వాళ్లకు మైకు ఇవ్వండి, వాళ్లను మాట్లాడనివ్వండి, తరువాత నేను మాట్లాడతాను, నాకేమీ అబ్జెక్షన్ లేదు. నేనేమీ తొందరపడలేదు. వాళ్లేమి మాట్లాడతారో, ముఖ్యమంత్రి గారు ఏం మాట్లాడిస్తారో మాట్లా డమనండి, నాకేమీ అబ్జెక్షన్ లేదు. అయితే ఇక్కడకు వచ్చినప్పుడు నిన్న వర్షం పడిన తరువాత కూడా 1.6.2009 నుండి 17.8.2009 అంటే నిన్నటి వరకు వర్షపాతం చూస్తే ఇప్పుడు కూడా మైనస్ 53 శాతం వుంది. అందులో కూడా నల్గొండలో 75 శాతం వుంది, ఖమ్మంలో 60 శాతం, వరంగల్‌లో 70 శాతం, కరీంనగర్ 58 శాతం, ఆదిలాబాద్ 56 శాతం, నిజామాబాద్ 55 శాతం, మెదక్ 53 శాతం, హైదరాబాద్‌లో నిన్న కూడా పడిన తరువాత కూడా లెక్కవేసి చూస్తే 70 శాతం, 50 శాతం రంగారెడ్డి.

( అంతరాయం )

అధ్యక్షా, ఇది నా లెక్కలు కాదు, Director of Economic and Statistics, rainfall during the week end అని వాళ్లు ఇచ్చిన లెక్కలు, నా లెక్కలు కాదు. నేను ఈరోజు ఏం చెప్పినా కూడా పాపం మా మెంబర్ ఏం కామెంట్ చేశారని ఆయన్ని సస్పెండ్ చేశారు రన్నింగ్ కామెంటరీ అని ఆ రోజు. ఇవాళ అతి సీరియస్ ఇష్యూ పైన ఈ మాదిరిగా మాట్లాడడం అంటే మీరు సభను డైవర్ట్ చేయాలనుకుంటున్నారా? లేక మీకు సభ పైన ఇంట్రస్ట్ లేదా? నేను మాట్లాడేది మీకేమైనా అబ్జెక్షనబుల్‌గా వుంటే చెప్పండి పోనీ?

MR. SPEAKER : Chandra Babu Naidu garu, please leave it there.

శ్రీ యన్. చంద్రబాబు నాయుడు : నేను వదిలిపెడతాను. I will leave it there. నేను దాని గురించి మాట్లాడను, No, No, I will leave. అందుకనే ఈ రోజు చాలా జిల్లాలలో చూస్తే ఇప్పటికీ కూడా ఇంకా తక్కువ వర్షపాతం పడింది. 53 శాతం తక్కువ వుంది. ఈ రోజు, రేపు వాతావరణంలో మళ్లీ వర్షాలు పడతాయని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. దాని వలన ఇంకా కొంచెం వర్షం పడినా కొంచెం బ్యాలెన్స్ అవుతుంది. అయినప్పటికీ ఈ రోజు వరకూ చూస్తే వర్షాలు పడిన తరువాత కూడా 53 శాతం వర్షపాతం తక్కువగా నమోదు అయింది. ఇప్పటికీ కూడా సమస్య చాలా తీవ్రంగా వుంది, జటిలంగా వుంది, పరిస్థితులు ఇంకా పూర్తిగా అనుకూలించలేదని ఈ సభ ద్వారా మీ దృష్టికి తీసుకువస్తున్నాను. ఇక్కడ ముఖ్యమంత్రి గారిని నేను కోరేది ఏమంటే ఈ రోజు కరువుగా మన రాష్ట్రాన్ని డిక్లేర్ చెయ్యాలి. ముఖ్యమంత్రి గారు ఏవో టెక్నికల్ రీజన్స్ చెప్పారు. ఆ టెక్నికల్ రీజన్స్ వల్ల ఒకవేళ కరువుగా ఈ రాష్ట్రాన్ని డిక్లేర్ చేస్తే రుణాలు రావు, రుణాలు రాకపోతే రైతులు కష్టపడతారని వారు చెప్పడం జరిగింది. అయితే ఇక్కడ అందరమూ ఆలోచించుకోవలసింది ముఖ్య మంత్రి గారికి నేను విజ్ఞప్తి చేస్తున్నాను. ముందుగా రుణాలు తీసుకున్న వాళ్లని కూడా రీషెడ్యూలు జరగవలసిన అవసరం వుంది. ఈ రోజు పంటలు వేశారు, పంటలు పూర్తిగా ఎండిపోయాయి. కొన్ని పంటలు అయితే వున్నాయి గానీ ఆ పంటలు కూడా గ్రోత్ పూర్తిగా ఆగిపోయింది, పెరుగుదల ఆగిపోయింది. దాని వల్ల దిగుబడి వచ్చే అవకాశాలు లేవు. ఇలాంటి సందర్భాలలో రాష్ట్ర ప్రభుత్వం గాని, కేంద్ర ప్రభుత్వం గానీ ఈ రెండు ప్రభుత్వాలు పూర్తిగా ఇంట్రస్ట్ తీసుకొని, చొరవ తీసుకొని పెద్దయెత్తున కరువు పనులు చేపడితే తప్ప, కొన్ని కన్‌సెషన్స్ ఇస్తే తప్ప రైతాంగం పూర్తిగా కోలుకొనే పరిస్థితిలో లేదు. నిన్న ముఖ్యమంత్రి గారు ఢిల్లీకి వెళ్లివచ్చారు, చాలా సంతోషం. వాళ్లకు రిప్రజెంట్ చేశారు. కానీ ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గారు ఒకటి గుర్తుపెట్టుకోవాలి. నాకు తెలియకపోతే వాళ్లను చెప్పమని అంటున్నాను.

9 రాష్ట్రాలు ఇప్పటికే కరువు జిల్లాలు ప్రకటించాయి. మీరు ఒకసారి చూస్తే బీహార్‌లో మైనస్ 35 శాతం పడ్డాయి. మైనస్ 35 శాతం పడితే, బీహార్ మొత్తం చూసినప్పుడు 38 జిల్లాలు వుంటే 26 జిల్లాలు కరువు జిల్లాలుగా ప్రకటించారు. మహారాష్ట్రలో మైనస్ 14 శాతం మాత్రమే వుంది. మహారాష్ట్రలో చూస్తే 33 జిల్లాలలో 22 జిల్లాలు కరువు జిల్లాలుగా ప్రకటించారు. కర్నాటకలో ప్లస్ 3 శాతం పడింది. కర్నాటకలోని 27 జిల్లాలలో 20 జిల్లాలను కరువు జిల్లాలుగా ప్రకటించారు. అస్సాంలో అయితే మైనస్ 35 వుంటే మొత్తం 27 జిల్లాలు వుంటే 27 జిల్లాలను కరువు జిల్లాలుగా ప్రకటించారు. జార్ఖండ్, హిమాచల్ ప్రదేశ్ ఇలాంటి చిన్న చిన్న రాష్ట్రాలు కూడా మొత్తం జిల్లాలన్నీ కూడా కరువు జిల్లాలుగా ప్రకటించడం జరిగింది. అయితే ఈ సందర్భంగా వారు చెప్పింది కరువు జిల్లాలుగా ప్రకటిస్తే తద్వారా రైతులకు రుణాలు రావని వారు చెప్పారు. ఖరీఫ్ పంట పూర్తిగా పోయింది. పంట వేశారు, పంట పూర్తిగా ఎండిపోయింది. రబీ వేసుకోవాలి లేకపోతే లేటు ఖరీఫ్ గానీ, రబీని కలిపి వేసుకొనే పరిస్థితి వస్తుంది. మెట్ట ప్రాంతాలలో ఇప్పటికే రైతాంగం నష్టపోయారు. అన్ని పంటలూ

పోయాయి. ఎక్కడైతే రిజర్వాయర్స్ వున్నాయో అక్కడ నీళ్లు లేవు. ఆ నీళ్లు లేని దానివల్ల అక్కడ కూడా వరి పంట వేసే పరిస్థితి లేదు. ఇలాంటి సందర్భాలలో మనం కరువుగా కానీ డిక్లేర్ చేయకపోతే ఏదైతే కెలామిటీ ఫండ్ వుందో, ఆ ఫండ్ మన దగ్గర వుండేది మీరు ఖర్చు పెట్టుకోవచ్చు. అది కూడా మీరు ఎంత ఖర్చు పెట్టారో ఇక్కడ స్పష్టంగా చెప్పే పరిస్థితి లేదు. కానీ డైవర్ట్ చేశారనే ఆలోచన కూడా వుంది. మీరు వేరే దానికి ఖర్చు పెట్టారనే ఆలోచన వుంది. ఈ రోజు మీరు ఇచ్చింది 35 కోట్ల రూపాయలు. వ్యవసాయానికి ఖర్చు పెడతామని ఇచ్చారు. 5 కోట్ల రూపాయలు .......

( అంతరాయం )

మళ్లీ ఇప్పుడే మీరు సమాధానం చెప్పాలి కాబట్టి మీరన్నీ రాసుకొని చెప్పండి, మాకేమీ బాధ లేదు.

మ.12.40

అదే మాదిరిగా అయిదు కోట్ల రూపాయలు మాత్రమే హార్టికల్చర్ డిపార్ట్‌మెంట్‌కి ఇయర్‌మార్క్ చేశారు. త్రాగునీటి సమస్య కోసం 10 కోట్ల రూపాయలు ఇచ్చారు. గ్రామాలలో త్రాగునీటికి పది కోట్ల రూపాయలు, అర్బన్ ఏరియాకు సంబంధించి పది కోట్ల రూపాయలు ఇచ్చారు. 1022 మండలాలలో సీరియస్‌గా డ్రౌట్ ఉందని మీ నోటితో మీరే ఒప్పుకున్నారు. అందుకు గాను పది కోట్ల రూపాయలిస్తే, లక్ష రూపాయలు కూడా రాలేదు. లక్ష రూపాయలు కూడా మండలానికి రాకపోతే మూడు, నాలుగు బోర్లు వేసే పరిస్థితి లేదు. ఇది చాలా భయంకరమైన పరిస్థితి. కరవుకు సంబంధించి మీరు నిధుల గురించి చెప్పారు. రెండవది, కరవును అనౌన్స్ చేయలేదు. ముఖ్యమంత్రి గారు స్టేట్‌మెంట్ ఇచ్చారు. మీ స్టేట్‌మెంట్ ప్రకారం, ఇదివరకూ చరిత్రలో ఎప్పుడూ లేనంత కరవు వచ్చింది. యాభై సంవత్సరాలలో ఇంత పెద్దఎత్తున కరవు రాలేదు. అలాంటి కరవు వచ్చింది. ఈ కరవును ఎదుర్కోడానికి ముందుకు వెళ్తున్నామని చెప్పారు. నేను ముఖ్యమంత్రి గారికి ఒక సజెషన్ ఇస్తున్నాను. మీరు కరవు మండలాలను డిక్లేర్ చేయకపోతే అక్కడ నుండి కరవు పనులు జరగవు. రెండవ విషయం, ఎవరూ సీరియస్‌గా తీసుకోరు. ప్రైమ్‌మినిస్టర్ గారు చెప్పారు. వాళ్లు ఒక కమిటీ వేశారు. క్రైస్ మేనేజ్‌మెంట్ కమిటీ అని ఒక దానిని వేసి, ఏ విధంగా కరవు నుండి తప్పించుకోవాలో ఆలోచిస్తున్నారు. మీరు కూడా కేబినెట్ సబ్ కమిటీని వేశారు. చాలా సంతోషం. పెద్ద సీరియస్ ఇష్యూ ఇది. చరిత్రలో యాభై సంవత్సరాలుగా ఎప్పుడూ రాని విపత్తుగా ఇది వచ్చింది. మీరు కరవుగా గుర్తించకపోతే, కేంద్రప్రభుత్వం ఎందుకు గుర్తిస్తుందని అడుగుతున్నాను. మీరు రాష్ట్రాన్ని కరవు రాష్ట్రంగా ఇప్పటికే ప్రకటించాలి. ఆ విధంగా ప్రకటిస్తే జాతీయ స్థాయిలో అనేక విధాలుగా చర్చలు వచ్చినప్పుడు, నేషనల్ కెలామిటీ ఫండ్ వచ్చినప్పుడు మనకు ప్రాధాన్యత వస్తుంది. మీరు రిపోర్ట్స్ పంపించవచ్చు. మీరు బ్యాంక్ నుండి రుణాలు రావని అన్నారు. రాష్ట్రాన్ని కరవు రాష్ట్రంగా డిక్లేర్ చేస్తే బ్యాంక్ లోన్లు ఇవ్వవని, అందువల్ల కరవుగా డిక్లేర్ చేయలేదని చెప్పారు. మీరు కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకురండి. ఎస్.ఎల్.బి.సి మీటింగ్స్ ఏర్పాటు చేయండి. ఎప్పుడు అయితే కరవు కింద డిక్లేర్ చేస్తామో, మళ్లీ పంటలు వేసుకోవాలంటే, ఏ విధంగా లోన్లు ఇవ్వాలో చూసి, ఆ విధంగా బ్యాంకర్స్ పై ఒత్తిడి తీసుకొచ్చి లోన్లు ఇప్పించాలని మనవి చేస్తున్నాను. మీరు కరవుగా డిక్లేర్ చేయకపోతే చాలా ప్రమాదం వస్తుంది. కేంద్రప్రభుత్వం నిర్లక్ష్యం చేసే పరిస్థితి వస్తుంది. ప్రధాన మంత్రి గాని, మంత్రులు గాని ఏదైనా ఇవ్వాలన్నా బ్యూరోక్రసీ అడ్డం పడే పరిస్థితి వస్తుంది. ఎందుకంటే, కేంద్రం ఒకటే ఆలోచిస్తుంది. ఎప్పుడు కరవు వచ్చినా, వరదలు వచ్చినా మనం నోటిఫై చేయాలి. నోటిఫై చేసిన తరువాత మనం రిపోర్ట్ పంపిస్తున్నాము. ఆ రిపోర్ట్స్‌ని బేస్ చేసుకొని కేంద్రం ఒక కమిటీని మన వద్దకు పంపిస్తుంది. ఆ కమిటీ పరిస్థితులను చూచి, అసెస్‌మెంట్ వేస్తారు. ఈ రెండింటినీ బేరీజు వేసుకొని

కేంద్రప్రభుత్వం మనకు నిధులిస్తుంది. ప్రొసీజర్ లేకుండా ఈజీగా నిధులు వచ్చే అవకాశం తక్కువ. ఈ ప్రభుత్వం, ముఖ్యమంత్రి గారు ఒక్క విషయం ఆలోచించాలి. ఇప్పటికే కరవు ప్రాంతాలను ప్రకటించాలి. దాని వల్ల కేంద్రం పైన ఒత్తిడి పెరుగుతుంది. వేరే రాష్ట్రాలలో మన కంటే తక్కువ వర్షపాతం పడింది. ఆ తక్కువ వర్షపాతంతోనే అక్కడ కరవు మండలాలుగా డిక్లేర్ చేసి, కేంద్రప్రభుత్వం పైన ఒత్తిడి తీసుకొస్తున్నారు. అది కూడా గుర్తుపెట్టుకోవలసిన అవసరం ఉంది. రుణాల రీషెడ్యూల్ విషయంలో, కొత్త రుణాల విషయంలో మనం బ్యాంకర్ల పై ఒత్తిడి తీసుకురావాలని తెలియజేస్తున్నాను. రాష్ట్రంలో చాలా భయంకరమైన పరిస్థితులున్నాయి. మానవత్వం ఉన్న ప్రతి ఒక్కరూ చెలించవలసిన అవసరం ఉంది. ఎంత భయంకరమంటే అంత భయంకరం.

అధ్యక్షా, రైతు ప్రతి రోజూ ఉదయం నిద్ర లేచి వెంటనే పొలానికి బయలుదేరుతాడు. పొలం చుట్టూ తిరిగి అక్కడి నుండి ఇంటికి వచ్చి ఏ పనైనా చేస్తాడు. ఈరోజు అక్కడున్న పరిస్థితులను చూస్తే, వ్యవసాయం చేసి, పొలంలో పంట పెట్టినతరువాత, ఆ పంట ఎండిపోతే ఏమి చెయ్యాలో అతనికి తెలియక పొలంలోనే ఉరివేసుకుని చనిపోయిన సందర్భాలు చాలా ఉన్నాయి. ఈరోజు 8 మంది చనిపోయారు. మనం 63వ రిపబ్లిక్ డే జరుపుకున్నాము. రిపబ్లిక్ డే రోజున ..

(ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సభ్యులు 63వ ఇండిపెండెన్స్ డే అంటూ వ్యాఖ్యానాలు చేశారు)

సరే, 63వ ఇండిపెండెన్స్ డే జరుపుకున్నాము. అదే రోజున 7 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. మనందరం ఆలోచించవలసింది, బాధపడవలసింది ఎమిటంటే , స్వాతంత్ర్యం వచ్చిందని ఆనంద పడడం కంటే, ఏ విలువల కోసం, స్వాతంత్ర్యం కోసం పోరాడారో, ఏ విలువల కోసం స్వాతంత్ర్యాన్ని సాధించారో ఆ విలువలను కాపాడవలసిన బాధ్యత మన పైన ఉంది. మెదక్ జిల్లా సిద్ధిపేట మండలం చిన్నగుండవ ల్లి గ్రామానికి చెందిన భూమయ్య, వెంకట్‌రెడ్డిలు పొలం చూచిన తరువాత అక్కడే చెట్టుకు ఉరివేసుకొని చనిపోయారు. నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలం, గట్కోల్ గ్రామవాసి అయిన లింగంపల్లి నర్సయ్య కూడా అదే మాదిరిగా ఉరివేసుకొని చనిపోయాడు. మహబూబ్‌నగర్ జిల్లా నవాబ్‌పేట మండలం, దాతాపూర్‌లో ఎండిన పంటను చూచి, చేసిన అప్పులను తలచుకొని దళిత రైతు అయిన హరిజన అనంతయ్య వేప చెట్టుకు ఉరివేసుకొని చనిపోయాడు. ఇవన్నీ చూస్తుంటే ఎంత బాధ వేస్తుందో. మానవత్వం ఉన్న ప్రతి ఒక్కరి మనసు కరక్క మానదు. ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయి. వీటిని దృష్టిలో పెట్టుకొని ఏమి చెయ్యాలో పాజిటీవ్‌గా ఆలోచించాలని ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను. ఉదారంగా ముందుకు రండి. అవసరమైతే బడ్జెట్‌లో ప్రయారిటీస్ మార్చుకుందాం. కరవు బాధితులను ఆదుకున్న తరువాతే మిగతా కార్యక్రమాల గురించి ఆలోచిస్తే బాగుంటుంది.

అధ్యక్షా, ఇంకొక పక్క పురుగుమందులు. మనం పురుగు మందులను ఎందుకు కొంటాము? మన పొలంలో తెగులు వస్తే, దానిని నివారించడానికి పురుగుమందులను కొంటాము. ఆ పురుగు మందు తాగి నిజామాబాద్ జిల్లాలోని నవాబ్‌పేట్ మండలం నాగేపూర్ రైతు నీలం పోశెట్టి చనిపోయాడు. కడప జిల్లా రైల్వే కోడూరు మండలానికి చెందిన వి.వి.కంటి నివాసి పల్లె సుబ్బారెడ్డి పురుగు మంది తాగి చనిపోయాడు. ఈ ఇద్దరే కాదు. అనంతపురం జిల్లాకి చెందిన రైతు, వేరుశెనగ విత్తనాలను అమ్మి ఆ డబ్బుతో పురుగుమందు కొనుక్కొని తాగి చనిపోయాడంటే ఎంత దారుణమైన పరిస్థితో ఆలోచించండి. కొంతమంది రైతులైతే పంటలన్నీ కూడా .....

మిస్టర్ స్పీకర్: కంప్లీట్ చేయండి.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: అరగంటలో కంప్లీట్ చేస్తాను.

మిస్టర్ స్పీకర్: ఇంకా అరగంటా!

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: పదిహేను నిమిషాల్లో పూర్తి చేస్తాను. వీలైనంత త్వరగా కంప్లీట్ చేస్తాను. నేను పొలిటికల్ స్పీచ్ చెప్పడం లేదు. ఓన్లీ ఫ్యాక్ట్స్ చెప్పి కంక్లూడ్ చేస్తాను.

మిస్టర్ స్పీకర్: ఇప్పటికే ఇరవై అయిదు నిమిషాలు అయ్యింది.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:అధ్యక్షా, నేను 15 నిమిషాల్లో పూర్తి చేస్తాను.
మిస్టర్ స్పీకర్: పది నిమిషాల్లో పూర్తి చేయండి.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, నేనేమీ రాజకీయాలు మాట్లాడడం లేదు. మీ ద్వారా ముఖ్యమంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ రోజు మ. 1.30 కాదు మ. 2.30, 3.00 గంటల దాకా సభను నడిపించినా నష్టం లేదు. చాలా మంది రైతులు చనిపోతున్నారు. మనం హౌస్‌లో కూర్చొని కంఫర్ట్‌గా ఉండొచ్చు. బయట చాలా భయంకరమైన పరిస్థితి ఉంది. నేను చెప్పేది విన్న తరువాత మీ మనసు కరిగి, కొన్ని పాజిటీవ్ డెసిషెన్స్ తీసుకుంటే చాలా సంతోషిస్తాను. అందుకని, నేను వీలైనంతవరకూ కాంగ్రెస్ పార్టీ అధికార పక్షాన్ని, ప్రజా సమస్యల పై దృష్టి కేంద్రీకరించి, సమస్యల పరిష్కారానికి కృషి చేయడం కోసం ప్రయత్నం చేయమని చెబుతున్నాను తప్ప ఇంకొకటి కాదు. కొన్ని చోట్ల పంట ఎండిపోతే ఏమీ చెయాలో దిక్కు తోచక ఆ పంటకు నిప్పు పెట్టి దాంట్లో దూకి చనిపోవాలని రైతులు ప్రయత్నం చేశారంటే సమస్య ఎంత జటిలంగా ఉందో అర్థం చేసుకోవాలి. ఇంకొక పక్క, అప్పులు తీసుకున్న రైతులు, వారి పంట పూర్తిగా ఎండిపోయిన తరువాత ఏమి చెయ్యాలో తెలియక దానిని చూచి గుండె ఆగిపోయి చనిపోయిన పరిస్థితులున్నాయి. మెదక్ జిల్లా జిన్నారం మండలానికి చెందిన అనంతారం గ్రామంలో పెరుగు రామయ్య ఈ విధంగా చనిపోయాడు. ఇంకొక పక్క, పశువులు. అవి మూగజీవులు. అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం మండలం బోయిలపల్లి గ్రామంలో తిప్పన్న నలభై ఎకరాల భూస్వామి. ఆయన పశువులను కొన్నాడు. ఇంతవరకూ జీవితంలో ఎప్పుడూ గడ్డికొరత రాలేదు. ఫస్ట్ టైం గడ్డి కొరత వచ్చి లేగ దూడలను స్లాటర్ హౌస్‌కి అమ్మేశాడు. నేను మహబూబ్‌నగర్ జిల్లాకి వెళ్లినప్పుడు అక్కడ చెప్పారు. ఈ పశువులను స్లాటర్‌హౌస్‌కి పంపిస్తే, వాటికి కండలేదు, మేము కొనుక్కోమని తిరిగి పంపించిన సంఘటన ఉంది. ఎంత భయంకరంగా ఉందో మనం అర్థం చేసుకోవాలి. అదే మాదిరిగా పాలమూరు జిల్లా సాలార్‌పూర్‌లో బచ్చానాయక్ ఇద్దరి పిల్లలని చూపించి, ఈ ఇద్దరి పిల్లలన్ని తీసుకెళ్లండి అని రెండు వందల రూపాయలిచ్చి మీరే పెంచుకోండని ప్రెస్ వాళ్లకి చెప్పారంటే పరిస్థితి ఏ విధంగా ఉందో మనం అర్థం చేసుకోవలసిన అవసరం ఉంది. నిన్నటివరకూ రైతు వీలైనంతవరకూ ఆయన గంభీరంగా బతికేవాడు. అదే ఊరిలో రైతు ఈరోజు కూలీగా మారిపోయి, కూలి పని చేసుకుంటూ ఉన్నాడు. ఈ విధంగా భయంకరమైన పరిస్థితి ఉంది. ఉపాధి హామీ పథకం గురించి చెప్పారు. నేను మహబూబ్‌నగర్ జిల్లాకి వెళ్లినప్పుడు చాలా మంది చెప్పారు.
మ.12.50

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద నిధులు అందుబాటులో లేవు. దానితో గ్రామాలలో పనులు ఇవ్వడంలేదు. ఉపాధి దొరక్క గ్రామాల నుంచి పట్టణాలకు, నగరాలకు వలసలు పెరిగాయి. సమస్యలెన్నో ఉన్నా నిధులు అందుబాటులో లేకపోవడంతో సమస్యలన్నీ అలాగే ఉంటున్నాయి.

కరవుకు తాళలేక, వేసిన పంటలు ఎండిపోవడంతో రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారు. యాభై రోజుల్లో 141 మంది ఆత్మహత్యలు చేసుకున్నారు. వారిలో ఇరవై నుంచి ముప్పై సంవత్సరాల వయస్సు వారు 12 మంది, ముప్పై నుంచి నలభై సంవత్సరాల వయస్సువారు 41 మంది, నలభై నుంచి యాభై సంవత్సరాల వయస్సువారు 55 మంది, యాభై నుంచి అరవై సంవత్సరాల వయస్సువారు 24 మంది, అరవై సంవత్సరాల వయసు పైబడినవారు 8 మంది ఉన్నారు. ఒక వ్యక్తి ఆత్మహత్య చేసుకుంటూ కుటుంబ సభ్యులకు కూడా విషమిచ్చి బలవన్మరణానికి గురిచేస్తున్నారు. ఆ విధంగా బలవన్మరణానికి గురైన వారిలో ఎనిమిది, తొమ్మిది సంవత్సరాల వయసు పిల్లలు కూడా ఉన్నారు. ముఖ్యమంత్రిగారిని మీద్వారా నేనొకటే కోరుతున్నాను. ఆత్మహత్య చేసుకున్న 141 మంది మరణాలకు దారితీసిన కారణాలగురించి మేం మా పార్టీ తరపున కూడా వెరిఫై చేశాం. వీరే కాదు, మీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 5800 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. అలా చనిపోయినవారిలో చాలా మందిని ఎన్యుమరేట్ చేయకుండా వదలివేశారు. లెక్కల్లోకి వస్తాయనే ఉద్దేశంతో మీరు వారిని అవాయిడ్ చేస్తున్నారు. నేను వారి మరణాలకు గల కారణాల గురించి మా పార్టీ తరపున కూడా వెరిఫై చేశాం. ఆత్మహత్యలు చేసుకున్నవారిలో నూటికి నూరు శాతం రైతులే. చేసిన అప్పులు తీర్చలేక, పొలాలు పూర్తిగా ఎండిపోయి వారు వేరే దిక్కులేక ఆత్మహత్యలు చేసుకున్నారు. ఆత్మహత్యలు చేసుకున్నవారికి రాష్ట్ర ప్రభుత్వంనుంచి లక్ష రూపాయలు, కేంద్ర ప్రభుత్వంనుంచి యాభై వేల రూపాయలు కలిపి లక్షా యాభై వేల రూపాయలు ఇస్తామన్నారు. ఆ మొత్తాన్ని ఆ బాధిత కుటుంబాలకు అందజేయాలని ముఖ్యమంత్రిగారిని మరొకసారి కోరుతున్నాను. ఆత్మహత్యలు చేసుకున్నవారి పేర్లు ఇపుడు మీకు పంపిస్తున్నాను.

వర్షాలు సరిపడినంతగా కురవకపోవడంతో రిజర్వాయర్లు కూడా ఎండిపోయాయి. ఎగువ రాష్ట్రాలు అక్రమంగా ప్రాజెక్టులు నిర్మించి నీటిని నిల్వ చేయడంతో మన రాష్ట్రంలోని రిజర్వాయర్లు ఖాళీగా ఉన్నాయి. నిన్న ముఖ్యమంత్రిగారు సభలో ఉంటే ఈ అంశంపై మాట్లాడదామనుకున్నాను. రేపో, ఎల్లుండో ఆ అంశం చర్చకు వస్తుంది కాబట్టి అప్పుడు మాట్లాడుదాం. కర్ణాటక రాష్ట్రంలోని ఆల్మట్టి జలాశయ పూర్తి సామర్థ్యం 129 టీఎంసీలు కాగా ప్రస్తుతం 118 టీఎంసీల నీరు నిల్వ ఉంది. నారాయణపూర్ జలాశయం సామర్థ్యం 37 టీఎంసీలు కూడా ప్రస్తుతం 35 టీఎంసీలు, తుంగభద్ర జలాశయంలో 104 టీఎంసీల నీరు పూర్థి సామర్థ్యంతో ఉంది. కానీ మన రాష్ట్రంలోని రిజర్వాయర్లు మాత్రం ఖాళీగా ఉన్నాయి. శ్రీశైలం జలాశయంలో 149 టీఎంసీలు, నాగార్జునసాగర్ జలాశయంలో 306 టీఎంసీలు, సింగూరు జలాశయంలో 21 టీఎంసీలు, నిజాంసాగర్ జలాశయంలో 17 టీఎంసీల నీరు తక్కువగా ఉంది. శ్రీరాంసాగర్ జలాశయం పూర్థి సామర్థ్యం 90 టీఎంసీలు కాగా ప్రస్తుతం కేవలం నాలుగు టీఎంసీలు మాత్రమే ఉంది. అంటే 84 టీఎంసీల నీరు లేదు. సోమశిలలో 60 టీఎంసీలు, కండలేరులో 47 టీఎంసీలు, ఏలేరులో 18 టీఎంసీలు, వెలుగోడులో 15 టీఎంసీలు మొత్తం కలిసి 618 టీఎంసీల నీరు లేక రిజర్వాయర్లన్నీ ఖాళీగా ఉన్నాయి. దీని పర్యవసానంగా వ్యవసాయం పూర్తిగా కుంటుపడింది. పంటలు వేసే పరిస్థితి లేదు. రాష్ట్రమంతా చాలా భయంకరమైన పరిస్థితి ఉంది.

ఈ సభలో ఉన్న ముఖ్యమంత్రిగారు, ఆర్థిక మంత్రి రోశయ్యగారు, నీటిపారుదల శాఖమంత్రిగారు, ఇతర మంత్రులందరూ కూడా ఆలోచించాలి. మంత్రులు మాట్లాడుతూ పదే పదే జలయజ్ఞం గురించి చెబుతున్నారు. ఇంతకు ముందు మాట్లాడిన కాంగ్రెస్ పార్టీ సభ్యులు కూడా చెప్పారు. ఇపుడు నేను చెబుతున్న లెక్కలు నేను సృష్టించినవి కావు. ఎకానమిక్ సర్వే రైతుల దుస్థితి గురించి, ఖాళీ రిజర్వాయర్ల గురించి స్పష్టంగా తెలియజేసింది. 2000-01లో మొత్తం ఇరిగేషన్ ఏరియా 16,49,000 హెక్టార్లు ఉంటే 2007-08 సంవత్సరానికి వచ్చేసరికి 16,10,000 హెక్టార్లకు వచ్చింది. అంటే 39,000 హెక్టార్ల విస్తీర్ణంలో కెనాల్ ఇరిగేషన్‌లో ఆయకట్టు తగ్గింది. జలయజ్ఞం పేరుతో నిధులు భారీగా వెచ్చించారు కానీ ఆయకట్టు ఎందుకు తగ్గింది? మైనర్ ఇరిగేషన్ గురించి మీరు పట్టించుకొన్న పాపాన పోలేదు. మైనర్ ఇరిగేషన్ కింద గ్రామాలలో ఊట చెరువులను మన పూర్వీకులు తవ్వించారు. అవి పెర్కులేషన్ ట్యాంకులుగా బాగా ఉపయోగపడ్డాయి. వాటివలన ఊరిలో భూగర్భ జల మట్టం ఎపుడూ అందుబాటులో ఉండేది. మైనర్ ఇరిగేషన్ ట్యాంకుల ద్వారా 2000-02లో 7,27,000 హెక్టార్లు సాగులో ఉంటే అది ప్రస్తుతం 5,85,000 హెక్టార్లకు పడిపోయింది. ఈ విషయాన్ని మీరు చాలా జాగ్రత్తగా గమనించాలి. మీరు నీటిపారుదల మీద ఎక్కువ శ్రద్ధ పెట్టలేకపోయారు. మైనర్ ఇరిగేషన్‌ను పూర్తిగా నిర్లక్ష్యంచేశారు. దానితో భూగర్భ జలాలు పూర్తిగా పడిపోయాయి. 2000-01లో బావులు, బోరు బావుల ద్వారా సాగు అయ్యే భూమి 19,54,000 హెక్టార్లు ఉండగా అది ప్రస్తుతం 22,87,000 హెక్టార్లకు పెరిగింది. ఇందులో మీ గొప్పతనం ఏమీ లేదు. ఎక్కడికక్కడ బావులు, బోరుబావులు తవ్వుకొనడంతో సాగు విస్తీర్ణం పెరిగింది తప్ప మరొకటి కాదు. దీనిని బట్టి స్పష్టంగా తెలుస్తున్నదేమంటే మీరు చేపట్టిన జలయజ్ఞం వలన ఫలితాలు రాలేదు. మీరు మైనర్ ఇరిగేషన్‌ను పూర్తిగా విస్మరించారు. దానివలననే ప్రస్తుతం సమస్యలు వస్తున్నాయి. భూగర్భ జలం మట్టం దారుణంగా పడిపోయిన పరిస్థితి ప్రస్తుతమున్నది. గత సంవత్సరం జూన్ నెలలో, ప్రస్తుత సంవత్సరం జూన్ నెలలో భూగర్భ జల మట్టం పరిస్థితి చూస్తుంటే ఒక్క సంవత్సరంలోనే ఒక మీటరు లోతుకు పడిపోయింది. విశాఖపట్నం జిల్లాలో గత సంవత్సరం జూన్ నెలలో 6.35 మీటర్ల లోతులో ఉంటే ప్రస్తుత సంవత్సరం 10 మీటర్ల లోతుకు పడిపోయింది. అసలు భూగర్భ జల మట్టం పెంపు గురించి మీరేమైనా ఆలోచించారా? వాటర్ కన్జర్వేషన్ గురించి ఆలోచించారా? డ్రౌట్ ప్రూఫింగ్ గురించి ఆలోచించారా? కరవువలన తాగునీటి సమస్య తీవ్రంగా తలెత్తింది. దానితో మరింత లోతుకు బోరుబావులు తవ్వి తాగునీటిని వెలికితీసినా ఆ నీటివలన ఫ్లోరైడ్ సమస్య పెరిగిపోతుంది. దానితో ఎన్విరాన్‌మెంట్‌కు చాలా సమస్యలు వచ్చాయి.

(బెల్)

అధ్యక్షా, నేను 12.30 గంటలకు ప్రసంగం ప్రారంభించాను. ఇంకొక అయిదు, పది నిమిషాలలో ముగిస్తాను. I want to place some demands. Then I will complete. ఇలాంటి సందర్భాలలో ఏ విధంగా వ్యవహరించాలో డా.అమర్త్యసేన్ చెబుతూ, ఆయన కొన్ని మాటలు చెప్పారు. ఎందుకంటే ప్రభుత్వంలో ఉన్నవారు ఆ విషయాలు చెప్పలేకపోతారు. ఇటీవల కాలంలో కరవు సమస్యను ప్రతిపక్ష పార్టీగా మేం చాలా బాగా హైలైట్ చేశాం. అదే విధంగా వార్తాపత్రికలు కూడా బాగా హైలైట్ చేశాయి. దీనివలన ప్రభుత్వంలో కొంత మార్పు వచ్చి తద్వారా మీరు కొన్ని కార్యక్రమాలు చేయగలిగితే చాలా ఉపయోగంగా ఉంటుంది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రిని నేనొకటి కోరుతున్నాను. నేను మొన్న మహబూబ్‌నగర్ జిల్లాలో కరవు పరిస్థితిని పరిశీలించడానికి వెళ్లాను. ఆ సమయంలో ముఖ్యమంత్రిగారు ఢిల్లీ పర్యటనలో ఉండి వరుణదేవుడి గురించి మాట్లాడారు. ముఖ్యమంత్రిగారూ, వరుణదేవుడు ఏ పార్టీలోనూ ఉండరు. వరుణుడిని మనుషులెవరూ శాసించలేరు. ఈ విషయం మీరు గుర్తు పెట్టుకోవాలి. ఏదైనా మంచి జరిగితే అది నా గొప్ప అనుకొని, మంచి

జరగకపోతే ఏదో జరిగిపోయిందని ఎక్స్క్యూజ్ చెప్పుకోవడం కరెక్ట్ కాదు. ఆ విధంగా మీరెపుడూ ఆ విధమైన మాట చెప్పడంలేదు. మీరు ఎన్నోసార్లు వరుణుడు మా పార్టీలో ఉన్నారని సభ వెలుపలా, ఈ సభలో చెప్పినా, సమయం వచ్చిందని చెబుతున్నాను తప్ప ఎక్స్ప్లాయిట్ చేయడంలేదు. ఇది మంచిది కాదు. హుందాగా ఉండాలి. వరుణదేవుడిని, వర్షాలను రాజకీయం చేయడం కరెక్ట్ కాదు. ఆయనే కాదు, ఈరోజు రోశయ్యగారూ సభలో ఉన్నారు. నేను మహబూబ్నగర్ జిల్లా కరవు ప్రాంతంలోని బాధితులను పరామర్శించి, వాస్తవాలు తెలుసుకోవడానికి వెళ్లాను. పెద్దలు రోశయ్యగారు మీడియాతో మాట్లాడుతూ నేను మతి స్థిమితం లేక అక్కడికి వెళ్లానట. నాకు మతి స్థిమితం బాగాలేదని ఆయన సర్టిఫికెట్ ఇస్తారా? ఎందుకు వారు ఈ విధంగా మాట్లాడడం? ఆ విధంగా మాట్లాడి మిమ్మల్ని మీరు ఎందుకు కించపరచుకుంటున్నారో నాకు అర్థం కావడంలేదు. మనమందరం కలిసి ఇటువంటి సందర్భాలు వచ్చినపుడు ప్రజలలోకి వెళ్లి వారి ఇబ్బందులను తెలుసుకోవాలి. యాభై రోజుల్లో 141 మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. రైతులకు అధైర్యపడవద్దని, ధైర్యంగా ఉండాలని మనం చెప్పాలి. ఇటువంటి సంఘటనలు జరిగినపుడు మనమందరం అనలైజ్డ్గా డిస్కస్ చేసుకొని ఏమి చేస్తే బాగుంటుందో, వాటిని చేయడానికి ముందుకు వెళ్లాలి కానీ ఈవిధంగా ప్రవర్తించడం ఎంతవరకు సబబు? వారే కాదు, కొంత మంది మంత్రులు జిల్లాల పర్యటనలకు వెళ్లినపుడు నన్ను విమర్శించడానికే వారి శక్తిని, సమయాన్ని ఉపయోగించారు తప్ప కరవు ప్రాంతాలను ఎక్కడా సందర్శించలేదు. ఒక సైకిల్లో కొన్ని కొన్ని వాతావరణ మార్పులవలన కరవు వస్తుంది. కరవు వచ్చినపుడు ప్రభుత్వం ఏవిధంగా స్పందిస్తున్నదన్నదీ చాలా ముఖ్యం . మా మిత్రులు జనార్ధనరెడ్డిగారు ఒక మాట అన్నారు. కరవు రావడంతో మొన్నటివరకు ప్రజలు వర్షం కోసం చూశారు. వర్షాలు రాకపోయేసరికి ప్రభుత్వంకోసం చూశారు. ఇప్పుడు మీరు కూడా స్పందించకపోతే మమ్మల్ని కూడా చూస్తున్నారు. మేం మిమ్మల్ని నిలదీస్తామా, లేదా అని, మీమీద వత్తిడి తీసుకొస్తామా, లేదా అని చూస్తున్నారు. మీ డ్యూటీ మేం చేయాల్సిన అవసరం వచ్చింది. తప్పకుండా రైతాంగంకోసం గట్టిగా పోరాడతాం. ఇక్కడ కూడా పోరాడతాం, సభ వెలుపల కూడా పోరాడతాం. ప్రభుత్వంపైన వత్తిడి తీసుకొస్తాం. ఈ సమస్యలు పరిష్కారమయ్యేవరకు మా నుంచి ఈ ఒత్తిడి ఉంటుందని నేను ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. కరవుపైన సైంటిఫిక్ అనాలసిస్ చేయండని నేను ముఖ్యమంత్రిని కోరుతున్నాను. ప్రతిపక్షాలతో సంప్రదించి కరవు నివారణ చర్యలు చేపట్టండి. అవసరమైతే ఈ సభలో అదనంగా నాలుగైదు గంటలు కూర్చోడానికి వెనుకాడవద్దు. గతంలో అవసరమైనపుడు అనేకసార్లు ఆ విధంగా కూర్చున్నాం. దీనికంటె ప్రాముఖ్యత కల అంశం, భయంకరమైన అంశం మరొకటి లేదు. అందరినీ కన్సల్ట్ చేయండి. మా అభిప్రాయాలను కూడా పరిగణనలోకి తీసుకోండి. రిలీఫ్ మెజర్స్ చేపట్టడం, కేంద్ర ప్రభుత్వంనుంచి సహాయం పొందడంలాంటి విషయాలను త్వరితంగా చేపట్టడంకోసం ప్రభుత్వం ముందుకు రావాలి.

మ.1.00

కేంద్రం నుంచి మనకు డబ్బులు రావలసిన అవసరం ఉంది. అవన్నీ తెప్పించుకొనే ప్రయత్నం చేయండి. రాజకీయాలు చేయవద్దు. మేమందరం వీలున్నంత వరకు కరువు గురించే మాట్లాడితే ట్రెజరీ బెంచెస్ మాత్రం కరువును తప్పించి ముఖ్యంగా నన్ను విమర్శించడానికే ఉపయోగించుకున్నారు. నాకు బాధ లేదు. మీకు చాలా అవకాశాలు ఉంటాయి. అప్పుడు మీరు ఉపయోగించుకోవచ్చు కానీ కరువును కూడా రాజకీయం చేయవద్దని రైతుల తరపున, కరువు బాధితుల తరపున ప్రభుత్వాన్ని కోరుతున్నాను. నేను నిర్దుష్టమైన కొన్ని డిమాండ్లు ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకు వస్తున్నాను. అవన్నీ కూడా యాక్సెప్ట్ చేస్తారని నేను ఆశిస్తున్నాను. వెంటనే ఏయే మండలాల్లో కరువు ఉందో భేషజాలకు పోకుండా అన్ని రాష్ట్రాల్లో చేసారు

మనం కూడా చేయవలసిన అవసరం ఉంది కాబట్టి మనం కూడా కరువు మండలాలుగా ప్రకటించి కేంద్రం పైన వత్తిడి తీసుకు రావలసిన అవసరం ఉంది. తక్షణమే రాష్ట్రంలో ఎక్కడైతే నార్మ్స్ ప్రకారం వర్షాభావం ఉందో అన్ని మండలాలను కరువు మండలాలుగా డిక్లేర్ చేయమని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను.

(ఆ దశలో తెలుగుదేశం పార్టీకి చెందిన గౌరవ సభ్యులు బల్లలు చరిచారు)

త్రాగునీటి కోసం మీరు ఇచ్చింది అర్బన్ ఏరియాకి రు.10 కోట్లు, రూరల్ ఏరియాకి రు.10 కోట్లు ఇచ్చారు. ఒక్క మునిసిపాలిటీకి, ఒక్క కార్పోరేషన్‌కే సరిపోదు ఈ రు.10 కోట్లు. అందుకే నేను మిమ్మల్ని కోరేదేమంటే ప్రతి ఒక్క మండలానికి రు.50 లక్షలు చొప్పున డబ్బులు ఇచ్చి.....ఎందుకంటే ఈరోజు సేఫ్ డ్రింకింగ్ వాటరు లేకుండా ప్రజలు బాధ పడుతున్నారు. 30, 40 శాతానికి కూడా మంచి నీరు దొరికే పరిస్థితి లేకుండా అనేక రకమైన జబ్బులు వచ్చే పరిస్థితి ఉంది.

మిస్టర్ స్పీకర్ : కన్‌క్లూడ్ చేయండి.

శ్రీ నారా చంద్రబాబునాయుడు : అధ్యక్షా, అందుకనే ప్రతి మండలానికి రు.50 లక్షలు చొప్పున మంచి నీళ్లకు ఇవ్వండి. మునిసిపాలిటీకి కోటి రూపాయలు చొప్పున ఇచ్చి పూర్తిగా ఆదుకోవలసిందిగా నేను మిమ్మల్ని కోరుతున్నాను.

మీరనవచ్చు, మీరేమి చేసారని. మీరు ఒకసారి చూస్తే 2003వ సంవత్సరంలో కరువు వస్తే రు.625 కోట్లు పనుల కోసం గానీ, త్రాగు నీటి కోసం అనౌన్స్ చేశాము. మొత్తం రు.2275 కోట్లు వివిధ డిపార్టుమెంట్ల నుంచి పూల్ చేసి పనుల కోసం కేటాయించాం. కరువు పెన్షన్లు 20 లక్షలు ఇచ్చాం. త్రాగు నీటికి రు.267 కోట్లు ఇచ్చాం. పశువుల గడ్డికి రు.45 కోట్లు ఇచ్చాం. పనికి ఆహార పథకానికి 52 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని తీసుకు వచ్చి తద్వారా కరువు పనులు చేపట్టాం. ఎక్కడా ధరలు పెరగకుండా చూశాం. నేను ఆ వివరాల్లోకి పోవడం లేదు. వేరే సమయాలు వస్తాయి అప్పుడు ఎవరెవరు ఎక్కడెక్కడ మెక్కుతున్నారో అవన్నీ మాట్లాడటానికి నాకేమీ అభ్యంతరం లేదు. ఈరోజు మీరు ఎంత టెంప్ట్ చేసినా నేను కరువును డీవియేట్ చేసి ఒక్క అంగుళం కూడా జరగడం లేదు. ఎందుకంటే ప్రజలు బాధల్లో ఉంటే మీరూ, మేమూ అకౌంట్ సెటిల్ చేసుకోవాలంటే చాలా సందర్భాలున్నాయి. నేను దానికి సిద్ధంగా ఉన్నాను తప్ప ఈ సమయంలో మాత్రం రాజకీయం చేయను. మీరు ఎన్ని అన్నా సరే నేను పడతాను. ఎందుకు పడతానంటే ప్రజల కోసం పడతాను తప్ప ఈ ముఖ్యమంత్రి కోసం కాదూ, ఈ మంత్రుల కోసం కాదూ, ఈ ఎంఎల్ఏల కోసం కాదు. కాబట్టి నాకు బాధ లేదు. మీరు ఎగతాళి చేయండి, అవహేళన చేయండి. మీ ఇష్ట ప్రకారం మాట్లాడండి. నేను మాత్రం ఈ ఇస్యూలో స్పందించే పరిస్థితి లేదు. మీరు ఏమి చేసినా నేను మాత్రం కరువు కోసమే మాట్లాడతాను. ఒక్క అంగుళం కూడా డీవియేట్ కాను. రైతులెవరూ కూడా రుణాలు కట్టే పరిస్థితిలో లేరు. నేను ముఖ్యమంత్రి గారిని కోరేది పంట పూర్తిగా పెట్టారు, పంట పూర్తిగా పోయింది. చాలా ఇబ్బందుల్లో ఉన్నారు కాబట్టి రైతుల రుణాలు పూర్తిగా మాఫీ చేయండి.

మిస్టర్ స్పీకర్ : చంద్రబాబునాయుడు గారూ, కన్‌క్లూడ్ చేయండి ప్లీజ్.

శ్రీ నారా చంద్రబాబునాయుడు : మొన్న కూడా మీరు రుణాలు మాఫీ చేశారు కానీ ఎవరైతే రుణాలు కట్టారో వాళ్ల రుణాలు మాఫీ చేయకుండా ఎవరైతే రుణాలు కట్టలేదో వాళ్ల రుణాలు మాఫీ చేశారు. నేను కోరేది రుణాలు పూర్తిగా మాఫీ చేసి రైతులను రుణ విముక్తి చేయమని కోరుతున్నాను. ఇన్సూరెన్సు కూడా ఎక్కడెక్కడ వస్తుందో ఆ ఇన్సూరెన్సుని తీసుకొని రావాలంటే డ్రౌట్ మండలాలుగా ప్రకటించాలి. అది కూడా చేయమని కోరుతున్నాను. పావలా వడ్డీ కింద రుణాలిస్తామని డ్వాక్రా మహిళలకు చెప్పారు. వాళ్లు కూడా అదే మాదిరిగా తీసుకుని మొత్తం ఆ డబ్బులన్నీ వ్యవసాయ రంగంలో ఖర్చు పెట్టారు. ఈరోజు వ్యవసాయం పూర్తిగా పోయింది. కరువు వచ్చింది. వాళ్లు అప్పుల పాలయ్యారు. చాలా ఇబ్బందుల్లో ఉన్నారు. డ్వాక్రా మహిళలు ఎవరైతే వ్యవసాయం కోసం రుణం తీసుకొన్నారో ఆ రుణాలు పూర్తిగా మాఫీ చేయమని ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను. మీరు 9 గంటలు కరెంటు ఇస్తామన్నారు. మూడు సార్లు మార్చారు. 7 గంటలు అన్నారు. 5, 6 గంటలు కూడా కరెంటు రావడం లేదు. కరెంటు తీగలు తగిలి రాత్రి కూడా ఇద్దరు చనిపోయారు. కరెంట్ షాక్ కొట్టి మనుషులు చనిపోతున్నారు. పొలాల్లో వ్యవసాయం చేసుకోకుండా తీగల క్రింద ఉండే పరిస్థితి వస్తున్నది. రాత్రిళ్లు కరెంటు ఇస్తున్నారు. చాలా ఇబ్బందులు వస్తున్నాయి. పగటి పూట నాణ్యమైన కరెంటు 9 గంటలు ఇవ్వండి. లోవోల్టేజీ లేకుండా చూడండి. మీరు చెప్పిన మాట మీద నిలబడమని మిమ్మల్ని కోరుతున్నాను.

కంటింజెన్సీ ప్లాన్ తయారు చేయండి. అప్పుడే మనం ఆగస్టు, 15 కి వచ్చాము. ఇంకొక నెలపోతే చాలా సమస్యలు వస్తాయి. ఇప్పుడు ఉండే పంటలు కూడా పూర్తిగా పోయాయి. వాళ్లు సీజన్‌ను బట్టి వేరే పంటలను వేసుకోవలసిన అవసరం ఉంది. మీరు ఇచ్చిన దాంట్లో 1.25 లక్షల క్వింటాళ్లని మరలా ప్రొక్యూర్ చేస్తున్నారు. అది విత్తనాలు అవుతాయి. అది ఎక్కడా జరిగే పరిస్థితి లేదు.

మిస్టర్ స్పీకర్ : బాబు గారూ కన్‌క్లూడ్ చేయండి. You have taken enough time.

శ్రీ నారా చంద్రబాబునాయుడు : ఇంకొక 5 నిమిషాలు అధ్యక్షా. ఇంపార్టెంట్ ఇస్యూ కాబట్టి మిమ్మల్ని రిక్వెస్ట్ చేస్తున్నాను. విత్తనాలను 90 శాతం సబ్సిడీతో ఇవ్వండి. ఫెర్టిలైజర్స్ కావాలి. గ్రోత్ ఆగిపోయింది. అలాంటప్పుడు ఫెర్టిలైజర్స్ కూడా ఇవ్వవలసిన అవసరం ఉంది. దాని వల్ల కొంతైనా పంట వస్తుంది. అకాల వర్షాల వల్ల గానీ, లేటు క్రాప్ వల్ల గానీ తెగులు ఎక్కువ వచ్చే అవకాశం ఉంటుంది. పురుగు మందులకు కూడా మనం సహాయం చేయవలసిన అవసరం ఉంది. అది కూడా చేయవలసిందిగా నేను మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. వాటరు ఉపయోగించుకునే పరిస్థితి లేదు. సాగు నీటి మీద ఏదైతే వాటర్ సెస్ ఉందో ఇది పూర్తిగా రద్దు చేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. విద్యార్థుల ఫీజు వేవర్ చేయడం, సోషల్ వెల్ఫేర్ హాస్టళ్లన్నీ....ఉదయం కూడా చూశాను. చాలా తక్కువ డబ్బులు వస్తున్నాయి. అక్కడ సరైన తిండి పెట్టలేకపోతున్నారు. నిత్యావసర వస్తువులన్నీ పెరిగి పోయాయి. కాబట్టి హాస్టళ్ల మెస్ ఛార్జీలు పెంచమని, స్కాలర్‌షిప్పులన్నీ బకాయిలు ఉన్నాయి. ఆ బకాయిలన్నీ మీరు క్లియర్ చేయవలసిన అవసరం ఉంది. కాలేజీ మేనేజిమెంట్ వెళ్లిపొమ్మని పంపిస్తున్నారు. అవన్నీ ఇమ్మిడియెట్‌గా రీఇంబర్స్ చేయమని కోరుతున్నాను. మిడ్‌డే మీల్స్ స్కీము అయితే చాలా వరకు ప్రొవిజన్స్ అన్నీ పెరిగి పోయి అది కూడా దెబ్బతినే పరిస్థితి వచ్చింది. కాబట్టి అది కూడా పెంచమని కోరుతున్నాను. చిన్న పిల్లలైతే న్యూట్రిషన్ ఫుడ్ కూడా లేకుండా అవస్థ పడుతున్నారు. మాల్ న్యూట్రిషన్ వల్ల ICDS లో మీరు పెట్టే ఫుడ్ వల్ల అనేక సమస్యలు వస్తున్నాయి. అది కూడా క్వాంటిటీ పెంచాలి, క్వాలిటీ పెంచాలి. లేకపోతే చాలా మంది పిల్లలు మాల్ న్యూట్రిషన్‌తో దెబ్బ తింటున్నారు కాబట్టి అది

కూడా చేయమని కోరుతున్నాను. అన్నింటి కంటే మూగ జీవులకు క్యాటిల్... ఫొడర్ ఇవ్వండి. కాన్సన్ట్రేట్ ఫీడ్ ఇవ్వండి. అవసరమైతే ఆరోజు తొట్లు కూడా పెట్టి నీళ్లు ఇప్పించడానికి బోర్లు వేశాం. అవన్నీ రిపేర్లు చేయించండి. గ్రీన్ ఫొడర్ డెవలప్ చేయండి. మరలా సమ్మర్ వస్తున్నది. సమ్మర్ వచ్చినప్పుడు కొన్ని సమస్యలు కూడా వస్తాయి. కాబట్టి ఇప్పటి నుండే ఫొడర్ ప్రొక్యూర్ చేయడానికి ఒక ప్రణాళికను తయారు చేసుకోండి. దయచేసి అది కూడా చేయవలసిందిగా నేను మిమ్మల్ని కోరుకుంటున్నాను.

చేతి వృత్తులు, కుల వృత్తుల వాళ్లకు చాలా సమస్యలు ఉన్నాయి. రుణాలు పూర్తిగా మాఫీ చేస్తామని మీరే హామీ ఇచ్చారు. దీనికి తోడుగా కరువు వచ్చింది. రేట్లు పెరిగాయి. ఎవరికైతే చేతి వృత్తులు, కుల వృత్తుల రుణాలు ఉన్నాయో దయచేసి వాటిని పూర్తిగా మాఫీ చేయండి. కరువు కోసం నిధులివ్వండి. కరువు పెన్షన్లు ఇవ్వండి. ఇప్పుడిచ్చే పెన్షన్ కూడా పెంచండి. వీటన్నింటికి రు.500 ఇవ్వకపోతే వాళ్లు బతికే పరిస్థితి లేదు. ఆ విధంగా పెన్షన్లు రు.500 కి పెంచడం, కరువు పెన్షన్లు అదనంగా ఇచ్చి ఈ కరువు బాధిత రైతులను గానీ, రైతు కూలీలను గానీ, చేతి వృత్తులను ఆదుకోవలసిందిగా నేను కోరుకుంటున్నాను. ఎంప్లాయ్‌మెంట్ గ్యారెంటీ స్కీము విషయానికొస్తే నేను ముఖ్యమంత్రి గారిని శ్రద్ధ వహించమంటున్నాను. ఈ స్కీమును మీరు అమలు చేస్తున్నారు. ఇంకా ఎక్కువ నిధులు తెస్తామని మీరు మాట్లాడారు. పకడ్బందీగా దాన్ని చేసే ఆలోచన చేయండి. అదే సమయంలో వ్యవసాయ పనులు కూడా ఎంప్లాయ్‌మెంట్ గ్యారెంటీ స్కీములో ఇన్‌క్లూడ్ చేయండి. అవసరమైతే రైతు సగం భరిస్తాడు. రైతు ఒక రు.75 భరిస్తే, మీరు రు.75 ఇవ్వండి. రెండూ కలిపితే కూలీలకు ఎక్కువ రేటు వస్తుంది. తద్వారా రైతు కూడా బాగుపడే పరిస్థితి వస్తుంది. దయచేసి 50, 55 శాతం సబ్సిడీతో దీన్ని వ్యవసాయ పనులకు కూడా విస్తరించమని, ఆ విధంగా విస్తరిస్తారని ముఖ్యమంత్రి గారిని కోరుకుంటున్నాను. ఇది చాలా ముఖ్యమైన సమస్య. రాష్ట్ర రైతాంగం ఎదురు చూస్తున్నారు. దయచేసి వ్యవసాయాన్ని అభివృద్ధి చేయటం కోసం గానీ రైతుల సమస్యలను పరిష్కారం చేయడానికి ఈ చర్యలు చేపట్టాలని నేను కోరుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ : కన్‌క్లూడ్ చేయండి. మనం టైము పాటించాలండి ప్లీజ్. Leader of the Opposition, I should not say so many times. Please conclude.

శ్రీ నారా చంద్రబాబునాయుడు : కరువు కాబట్టి నేనేమీ మాట్లాడలేకపోతున్నాను. ఎందుకంటే....

మిస్టర్ స్పీకర్ : మేము పార్టీకి టైము ఎలాట్ చేసినప్పుడు within the time, 5 minutes, 10 minutes ok. ఇప్పటికి దాదాపు 45 నిమిషాల సమయం అయింది. Please conclude.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : మీరు అన్నారు కాబట్టి నేను చెప్పాలి. మీ దృష్టికి నేను తీసుకు రావాలి. పార్లమెంటరీ డెమోక్రసీ ప్రకారం మీరు గానీ వంద శాతం టైము మేనేజ్‌మెంట్ ఎలకేట్ చేస్తే మేము కూడా ఒప్పుకుంటాం. అది కానప్పుడు మీరు మా పట్ల కూడా కొంచెం ఉదారంగా ఉండమని నేను మిమ్మల్ని కోరుతున్నాను.

MR.SPEAKER : It is hundred percent time management. I have given according to that. Please conclude.

మ.1.10

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, అదేమాదిరిగా డ్రౌట్ ప్రూఫింగ్ క్రింద వాటర్ కన్జర్వేషన్ పైన కాన్‌సెన్‌ట్రేట్ చేయండి. మీరు ఈ రోజు క్రింద ప్రాజెక్టులు కడుతున్నారు. అక్కడి నుంచి నీళ్లు లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా తీసుకువస్తున్నారు. పైన వర్షాలు పడితే ఎక్కడికక్కడ ఆ వాటర్‌ను కన్జర్వ్ చేయకుండా, క్రిందికి తీసుకుపోయి, మళ్లా ప్రాజెక్టులు కట్టి దానికి పవర్ గాని, ఇవన్నీ ఎక్కువ అవుతుంది. First of all, ఆ ప్రాజెక్టులు కావాలి, అవి కూడా కట్టండి. అదేమాదిరిగా మీరు చేయాల్సింది వాటర్ కన్జర్వేషన్‌పైన ఎక్కువ కాన్‌సెన్‌ట్రేట్ చేయండి. తెలుగుదేశం పార్టీ హయాములో డ్రిప్ ఇరిగేషన్ కోసం, స్ప్రింకిల్ ఇరిగేషన్ కోసం రు. 2 వేల కోట్లతో నాబార్డు రుణం తీసుకువచ్చాం. అది ఆ రోజు వస్తే మీరు క్యాన్సిల్ చేసుకున్నారు. ఈ రోజు మళ్లీ మేమందరం కూడా ఈ డ్రిప్ ఇరిగేషన్‌కో, స్ప్రింకిల్ ఇరిగేషన్‌కో పోతామనే పరిస్థితి వస్తూ వుంది. రెండవది, చెక్‌డ్యాంల మీద కాన్‌సెన్‌ట్రేట్ చేయండి. ఎప్పుడు కూడా మీరు ఇంకుడుగుంతలను ఎగతాళి చేస్తున్నారు. ముఖ్యమంత్రి గారూ.. మీరు ఒక్కటి గుర్తు పెట్టుకోండి. ప్రపంచం మొత్తం వాటర్ కన్జర్వేషన్ అంటే ఊటచెరువులు, చెక్‌డ్యాంలు, కాంటూర్ బ్రిడ్జెస్ ఇవి యూనిఫార్మ్‌గా స్టాండ్‌గా వున్నాయి. మీకు జాతీయ ఉపాధి హామీలో కూడా చాలా స్పష్టంగా గైడ్‌లైన్స్ పెట్టారు. వాటర్ కన్జర్వేషన్‌కు ఫస్ట్ ప్రయారిటీ ఇచ్చారు. మీరు అది మర్చిపోయారు. మర్చిపోయి, ఈ రోజు ఈ సమస్యలు వస్తున్నాయి. దయచేసి వాటర్ కన్జర్వేషన్‌కు ప్రాధాన్యత ఇవ్వండి, వాతావరణాన్ని కాపాడండి, త్రాగునీటి సమస్య పరిష్కారం చేయండి, భూగర్భ జలాలను పెంచండి. భూగర్భ జలాలను పెంచితే అన్ని సమస్యలకు పరిష్కారం వస్తుంది. అది చేయమని మిమ్మల్ని కోరుతున్నాను.

MR. SPEAKER : Right.. Minister for Revenue..

SRI. N. CHANDRA BABU NAIDU : Only one minute అండీ.. అదేమాదిరిగా..

('సార్, పది నిమిషాలే మాట్లాడారు' అంటూ తెలంగాణ రాష్ట్ర సమితి గౌ. సభ్యులు శ్రీ ఈటెల రాజేందర్ గారి నుంచి అంతరాయం)

మిస్టర్ స్పీకర్ : ఇంక చాలు. ఇంకా ఎక్కువే అయ్యింది..

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: అదేమాదిరిగా అధ్యక్షా, ధరలు బాగా పెరిగిపోయాయి. ముఖ్యమంత్రి గారూ.. మళ్లా మిమ్మల్ని కోరుతున్నాను. బియ్యం కేజీ నలభై రూపాయలయ్యింది. అదేమాదిరిగా షుగర్ ముప్పై ఐదు రూపాయలయ్యింది. ఇంకొకపక్క మీరు చూస్తే కందిపప్పు వంద రూపాయలయ్యింది. అన్నీ పెరిగిపోయాయి. ఒక క్వార్టర్ కేజీ కూరగాయలు 5 రూపాయలైపోయాయి. ఇప్పటి నుంచే ఒక ముందుచూపుతో ప్రణాళిక తయారుచేయండి. మార్కెట్ ఇంటర్వెన్షన్‌కు ఒక వెయ్యి కోట్లు పెట్టండి. ప్రపంచం మొత్తం అధ్యయనం చేయండి, ఇండియాలో కూడా అధ్యయనం చేయండి...

MR. SPEAKER : Right thank you Babu garu.. Minister for Revenue…

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు : ధరలు పెరగకుండా మీరేం చేయాల్నో అవన్నీ కూడా ముందుగానే మీరు ప్రొక్యూర్ చేసి, యాక్షన్ తీసుకోవాల్సిందిగా నేను కోరుతున్నాను. అదేమాదిరిగా అధ్యక్షా, గిరిజన ఏరియాలో...

(ఈ దశలో మైకు కట్ చేయబడింది)

MR. SPEAKER : Leader of the Opposition…

SRI. N. CHANDRABABU NAIDU : Sir, I am completing… కాదు అధ్యక్షా.. నేను ఎంత బాధపడుతున్నానంటే.. నేను రాజకీయం మాట్లాడుతుంటే మీరు 5 నిమిషాలకు ఒక్కసారి చెప్పినా నేను బాధపడే వాడిని కాను. నేను సజెషన్స్ ఇస్తూ వుంటే కూడా మీరు..

MR. SPEAKER : One minute Chandra Babu Naidu garu.. మీ పార్టీ వాళ్లు వచ్చి 20 మినిట్స్ రిక్వెస్ట్ చేసారు. ఆల్‌రెడీ 23 మినిట్స్ ఎక్సెస్ అప్పటికే అయ్యింది. In spite of that, because you are the Leader of the Opposition, you have nearly taken 45 minutes..

(ఈ దశలో తెలంగాణ రాష్ట్ర సమితి గౌ. సభ్యులు శ్రీ ఈటెల రాజేందర్ గారు 'సార్, మా పార్టీకి కేటాయించిన టైం ఇవ్వడం లేదు, ఒక్కరు మాట్లాడితేనే పది నిమిషాలు అయ్యింది, ఇంకా పదిహేను నిమిషాలు టైం వుంది' అని అన్నారు)

మిస్టర్ స్పీకర్ : మీరు పార్టీకంటే ఇంకా ఎక్కువే టైం అయ్యింది. I will give you clarification. Minister for Revenue..

(INTERRUPTION FROM SRI E. RAJENDAR)

మిస్టర్ స్పీకర్ : ఒక్క నిమిషంలో త్వరగా చెప్పేయండి. అందరికీ టైం రిస్ట్రిక్షన్ వుంటేనే, లేకుంటే కంక్లూషన్ రాదు.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు : మీరు టైం రిస్ట్రిక్షన్ పెట్టండి అధ్యక్షా, నాకేం బాధలేదు గాని, మీ ద్వారా.. ఎందుకంటే రాష్ట్ర ప్రజలు కూడా వాచ్ చేస్తున్నారు కాబట్టి, ఒక్క విషయం మాత్రం మీకు విజ్ఞప్తి చేస్తున్నాను. మీరు పార్లమెంటరీ..

MR. SPEAKER : Let's not go into that. Actually, your party had asked for 20 minutes of times, but you were speaking for the last 43 minutes. You have taken more than the required time. You have exceeded it by 23 minutes.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, మాకు చెప్పుకునే హక్కు కూడా లేదా? మాకు చెప్పుకునే హక్కుంది కాబట్టి మేము చెబుతున్నాం. డెఫినెట్‌గా మేము చెప్పుకోవాల్సిన హక్కు వుంది కాబట్టి చెబుతున్నాను. మీకు విజ్ఞప్తి చేస్తున్నాను. లీడర్ ఆఫ్ ది అపోజిషన్‌గా మీకు ఒక అప్పీల్ చేస్తున్నాను. ఆ అప్పీల్ ఏమంటే, పార్లమెంటరీ డెమోక్రసీ ప్రకారం, టోటల్ టైంని డివైడ్ చేసి, including Chief Minister and Ministers తో కలిపి, వాళ్ల మెంబర్స్ ప్రకారం వాళ్లకు ఇస్తున్నారు. అందరి మెంబర్స్ ప్రకారం వాళ్లకిస్తున్నారు, మీరు దాన్ని అమలుచేయండి, మేము పాటించకపోతే అప్పుడు అడగండి. అట్లా కాకుండా ఇప్పుడు మీరు.. సీఎం గారు మాట్లాడుతుంటే మాటల్లో నాకు చెబుతున్నారు – Leader of the House, Leader of the Opposition ….

MR. SPEAKER : Babu garu, kindly conclude.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు : మీరు ఆ మాట చెబుతున్నారు గాని, 5 నిమిషాలకు ఒకసారి నాకు అడ్డుపడుతున్నారు. ఇది కరెక్టు కాదని మీకు విజ్ఞప్తి చేస్తున్నాను అధ్యక్షా. ఈ విధంగా అయితే మేము కూడా చాలా బాధపడాల్సి వస్తుంది. ఆ విషయాన్ని కూడా మీరు గుర్తుపెట్టుకోవాల్సిన అవసరం వుంది. అధ్యక్షా, ఈ

రోజు గిరిజన ప్రాంతాల్లో చాలా సమస్యలున్నాయి. ఈ రోజు వాళ్లకు న్యూట్రిషియస్ ఫుడ్ లేకుండా, తిండి లేక ఈ కరువు వల్ల ఇంకా ఇబ్బందులు వస్తున్నాయి, అనారోగ్యం వస్తోంది. మలేరియా గాని, ఆంత్రాక్స్ గాని అన్ని జబ్బులు వస్తున్నాయి. ఎప్పుడైతే సరైన తిండి లేదో అప్పుడు అన్ని సమస్యలు వస్తున్నాయి. కాబట్టి, వారందరికీ కూడా 25 కేజీల బియ్యం, ఒక కేజీ పప్పు, అదేమాదిరిగా కావాల్సిన పౌష్టికాహారాన్ని ఉచితంగా ప్రభుత్వం ఇవ్వాల్సిందిగా మీ ద్వారా డిమాండ్ చేస్తున్నాను. ఫైనల్‌గా అధ్యక్షా, ఈ యొక్క కరువు గాని, ఇలాంటి సమస్యల్లో ముఖ్యమంత్రిగారికి ఒక్కటి విజ్ఞప్తి చేస్తున్నాను. ఆయన ఎంత సమయమైనా ఆలోచించి, సబ్జెక్ట్‌ను డీవియేట్ చేయడానికి సహకార సేద్యం తీసుకువస్తున్నాడు. సహకార సేద్యం వల్ల ఎవ్వరికీ లాభం లేదు. ఇదివరకే ప్రపంచం మొత్తం టెస్ట్ చేసారు, ఎక్కడా సరైన ఫలితాలు రాలేదు. రెండవ విషయం కూడా మీరు చూస్తే, భూమి మీద రైతు హక్కు వదులుకునే పరిస్థితిలో లేడు. మా మీద పడొద్దండీ మీరు. మీరు ఆలోచించండి. ఏ రైతైనా సరే, భూమిపైన హక్కు వదులుకునేందుకు సిద్ధంగా వుంటే, మేము ఏం మాట్లాడమని చెప్పి కూడా నేను మీకు తెలియజేస్తున్నాను. ఫైనల్‌గా కోరేది.. స్వామినాథన్ కమిటీ రిపోర్టును ఆమోదించాలి. కేంద్రం గాని, రాష్ట్రం గాని స్వామినాథన్ కమిటీ రిపోర్టు ఆమోదించి పండించిన పంటలకు గిట్టుబాటు ధర ఇస్తేనే తప్ప, ఈ సమస్య పరిష్కారం కాదు. అది కూడా ఆలోచించాలని కోరుకుంటూ, మరొక్కసారి ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఏవైతే డిమాండ్లు నేను కోరానో, ఇవన్నీ ప్రజల తరపున వచ్చిన డిమాండ్లు. దయచేసి ఆలోచించండి. రాగద్వేషాలకు అతీతంగా ఆలోచించండి. మీరూ ఇలాంటి కార్యక్రమాలు చేపట్టండి. ఇంకా మెరుగ్గా మీరు చేయండి. మీకు పూర్తిగా సహకరిస్తాం. రాజకీయాలకు అతీతంగా ఈ డ్రౌట్‌లో ప్రజలను ఏవిధంగా ఆదుకోవాల్నో, ఆదుకోవడం కోసం అన్ని విధాలా సహకరిస్తామని మరొక్కసారి తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

(ప్రధాన ప్రతిపక్ష సభ్యులు బల్లలు చరిచారు)

మిస్టర్ స్పీకర్ : రెవిన్యూ మినిస్టర్ గారూ..

శ్రీ ధర్మాన ప్రసాదరావు : అధ్యక్షా, రాష్ట్రంలో నెలకొన్నటువంటి వర్షాభావ పరిస్థితుల మీద గడచిన మూడు రోజులుగా చర్చ జరుగుతోంది. ఈ చర్చ సందర్భంగా గౌరవ సభ్యులు శ్రీ పి. కేశవ్ గారు (టిడిపి), శ్రీమతి వంగా గీత గారు (పీఆర్‌పీ), శ్రీ కొండ్రు మురళీమోహన్ గారు (కాంగ్రెస్–ఐ), శ్రీ కె. రామారావు గారు (టిఆర్‌ఎస్), శ్రీ జి. శ్రీకాంత్ రెడ్డి గారు (కాంగ్రెస్–ఐ) శ్రీ కె. సాంబశివరావు గారు (సిపిఐ), శ్రీ జి. వెంకట రమణారెడ్డి (కాంగ్రెస్–ఐ), శ్రీ జి. కిషన్‌రెడ్డి గారు (బిజెపి), శ్రీ జూలకంటి రంగారెడ్డి గారు (సిపిఎం), శ్రీ ఎన్. జయప్రకాశ్ నారాయణ్ గారు (లోక్‌సత్తా), డా. నాగం జనార్ధనరెడ్డి గారు (టిడిపి), డా.ఎస్. శైలజానాథ్ (కాంగ్రెస్–ఐ), ప్రతిపక్ష నాయకులు ఎన్. చంద్రబాబు నాయుడు గారు ఈ చర్చలో పాల్గొనడం జరిగింది. ఇది రాష్ట్రంలో చాలా ముఖ్యమైనటువంటి విషయం అనే దాంట్లో ప్రభుత్వం సభ్యులందరితో ఏకీభవిస్తోంది. అయితే ఇట్లాంటి చర్చ జరిగినప్పుడు, ప్రభుత్వ పక్షం నుంచి మేము ఆశించేదేమిటంటే, నేటి పరిస్థితులను ఎదుర్కోవడానికి, కొన్ని మంచి సూచనలు వస్తాయి. ప్రాక్టికల్‌గా సాధ్యమైనవి వచ్చినప్పుడు, అవి తీసుకుని మరింత మెరుగైనటువంటి పరిస్థితుల్లో ఆదుకోవడానికి అవకాశం వుంటుందని ప్రభుత్వం తరపున నేను భావించాను. ఇందులో కొంతమంది సభ్యులు అంటే గడిచిన కాలంలో అధికారంలో లేనటువంటి వాళ్లు, ఎన్నడూ కూడా అధికారంలోకి రానటువంటి వాళ్లకు కొంత ఉత్సాహం వుండవచ్చు. ఈ పరిస్థితులను ఎదుర్కోవడానికి, ఈ పరిస్థితులను తట్టుకోవడానికి ఇంకా మెరుగ్గా చేస్తే బాగుండును అనే ఒకరకమైన ఆతృత, ఉత్సాహం వాళ్లలో కనిపించవచ్చు. కానీ, ఇప్పటికే అధికారంలో కొన్ని సంవత్సరాలు ఉన్నటువంటి వ్యక్తులు వారు కొన్ని

మాట్లాడినప్పుడు నాకు కలిగిన అభిప్రాయమేమిటంటే, నిజంగా ఈ చర్చ మరింత మెరుగైనటువంటి చర్యలు తీసుకోవడానికి సజెస్ట్ చేస్తున్నారా? లేక ఏదన్నా ఒక ఫ్లాట్‌ఫామ్ క్రింద రాజకీయాలకు ఉపయోగించుకుంటున్నారా! అన్న ఒక అనుమానం నాకు కలిగిందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ముఖ్యంగా ఈ రాష్ట్రంలో పరిస్థితులు మీరు చూస్తే, ఇలాంటి పరిస్థితులు నెలకొన్నాయని మనం భావించడం కంటే ముందు, రాష్ట్రంలో వర్షపాతం ఎలా వుంటుందనేది చూస్తే అధ్యక్షా.. సాధారణ వర్షపాతం 940 మి.మి. అయితే, మనకు మూడు విడతలుగా, మూడు రకాలుగా, మూడు సీజన్లలో వర్షపాతాన్ని మనం కాలిక్యులేట్ చేస్తాం. దీంట్లో నైరుతి రుతుపవనాలు అంటే South West Monsoon అంటాం. దీంట్లో 624 మి.మి. ఇది జూన్ నుంచి సెప్టెంబర్ వరకు కురుస్తుంది. ఇది normal rainfall కి కంట్రిబ్యూషన్.

ను.1.20

224 మిల్లీ మీటర్లు నార్త్ఈస్ట్ అక్టోబర్ నుండి డిసెంబర్ వరకు దాని కంట్రిబ్యూషన్ ఉంటుంది. మిగిలిన 10 శాతం వర్షపాతం అప్పుడప్పుడు సంవత్సర కాలంలో వచ్చిన వర్షపాతంతో కలిపి కాలిక్యులేట్ చేస్తే, వార్షిక సాధారణ వర్షపాతం క్రింద మనం 940 మిల్లీ మీటర్లు వస్తుంది, ప్రతి సంవత్సరం ఇది ఇలాగే మనం క్యాలిక్యులేట్ చేస్తాం. అయితే, నేడు రాష్ట్రంలో ఇలాంటి పరిస్థితి లేదు. ఇంత నార్మల్ వర్షపాతం నమోదైన పరిస్థితి లేదు. సభ్యులకు నోట్‌లోనే వివరాలన్నీ ఇచ్చాం. తప్ప, మిగతా అంతా కూడా శ్రీకాకుళం తీసుకుంటే మైనస్ 12 పర్సెంట్, విజయనగరం మైనస్ 1 పర్సెంట్, మిగతా జిల్లాలన్నీ కూడా లోటు వర్షపాతమే మనకు కనిపిస్తుంది. అందుకే మనం ఈ సీజనే కొంత ఆందోళనకరంగానూ.. మనందరికీ ఆవేదన కలిగించేదిగాను ఉంది. అయితే, సౌత్‌వెస్ట్ మాన్సూన్ అనేది అక్టోబర్ చివరన, ఇంకా పూర్తికావలసి ఉంది. ఇప్పుడు మనం ఆగస్టు 17 దాటి 18కి వచ్చాము. ఇంకొక నెల పది రోజులు ఈ మాన్సూన్‌కి అవకాశముంది. మిగతాది నార్త్ఈస్ట్‌లో మీకు చిత్తురు, నెల్లూరు ఇతర ప్రాంతాలు కొద్దోగొప్పో ప్రాంతాలు కలుస్తాయి. ఏదేమైనప్పటికీ దేశవ్యాప్తంగా గాని, రాష్ట్ర వ్యాప్తంగా గాని, ట్రెండ్స్ అయితే సగటు వర్షపాతం నమోదు కాదు అన్నటువంటి ఆవేదన సభ్యులకుంది, మాకు కూడా ఉంది. ఇది సహజం, వర్షపాతం లేకుండా రాష్ట్రం సంతోషంగా ఉంటుందంటే ఎవరు భావించగలరు? ప్రభుత్వం నడిపేవాళ్లే కాదు, మామూలు సాధారణ వ్యక్తులు కూడా చెప్పగలరు. మన దేశంగాని, మన రాష్ట్రంగాని, వ్యవసాయంతో, వ్యవసాయ కంట్రిబ్యూషన్‌తో అన్ని రకాలుగా ఆధారపడినటువంటిది గనుక ఇది చాలా ఆవేదన కలిగించినటువంటిది దీనితో అంగీకరిస్తున్నాం.

మొట్టమొదటగా కరువు గురించి, ప్రభుత్వ అభిప్రాయం గురించి చాలామంది సభ్యులు మాట్లాడారు. ఇది క్లారిఫై చేయాల్సిన అవసరముంది. కరువు పరిస్థితులు రాష్ట్ర ప్రభుత్వం లేవనుకుంటుందని, మేమందరం (ప్రతిపక్షాలు) ఉన్నాయంటున్నామనీ.. ఇదెవరు చెప్పారు అంటున్నాను, మీకు మీరుగానే మాట్లాడి, రాష్ట్రంలో కొన్ని ప్రత్యేకమైన పరిస్థితులున్నాయి, వర్షాభావ పరిస్థితి ఉందని ప్రభుత్వం చెప్పందే మీరెందుకు అంటారు? ప్రభుత్వం ఎక్కడన్నది అసలు? కరువు లేదని ప్రభుత్వం భావించినట్లు మీరు మాట్లాడినప్పుడల్లా.. మాకు ఆపాదించే పని చేస్తున్నారే.. ఎవరు చెప్పారు? ఎప్పుడు చెప్పారు? ముఖ్యమంత్రిగారు చెప్పారా? మంత్రిగా నేను చెప్పానా? అధికారులెప్పుడైనా డిక్లేర్ చేశారా?

(ప్రతిపక్ష సభ్యుల నుండి అంతరాయం)

దయచేసి ప్రభుత్వంలో ఉన్నటువంటి వ్యక్తులు ఎవ్వరుగాని, ప్రభుత్వాన్ని నడుపుతున్న కాంగ్రెస్ పార్టీగాని, రాష్ట్రంలో కరువు పరిస్థితులు నెలకొనిఉన్న పరిస్థితి ఉందీ.. అనేటువంటి ఆవేదనతోనే ఉన్నాయి. ఇది

పూర్తిగా శాసనసభలో చర్చించిన సభ్యులందరికీ మరొకసారి క్లారిఫైచేస్తున్నాను. దీనిని ఆధారంగా చేసుకొని కొంతమంది బయట కూడా మాట్లాడేస్తున్నారు, ప్రభుత్వం కరువు పరిస్థితులు లేవని అంటుందనీ.. అది కరెక్ట్ కాదని మనవి చేస్తున్నాను. శాసనసభ ద్వారా బయటి ప్రజలకు కూడా చెబుతున్నాను. ప్రభుత్వం ఆందోళన కరంగా ఉంది, రాష్ట్రంలో గడిచిన 5 సంవత్సరాలలో లేనటువంటి పరిస్థితి క్రొత్తగా ఉత్పన్నమయ్యింది. దీనిని ఎదుర్కొనడానికి అన్ని విధాలా.. ప్రయత్నం చేయాలనే ఉద్దేశంతో సర్వసన్నద్ధంగా ప్రభుత్వం ఒక యుద్ధానికి వెళ్లే మాదిరిగా ప్రిపేరవుతుందన్నటువంటి విషయాన్ని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. ఇంకెప్పుడు అట్లాంటి అభిప్రాయంతో ప్రభుత్వం లేదన్న విషయాన్ని ఈ సందర్భంగా మీకు క్లారిఫైచేయదలచుకున్నాను.

అధ్యక్షా, రాష్ట్రంలో వర్షపాతం ఈవేళ అతి తక్కువ.. తక్కువ, అతితక్కువ తీసుకుంటే, అతి తక్కువ ఉన్నటువంటివి 583 మండలాలున్నాయి, తక్కువ.. ఒక సాధారణమైతే ఒక 114, మిగతా మండలాలు తక్కువ వర్షపాతంతో ఉన్నాయి. ఇది రేపో మాపో ఇంకొక వారం రోజుల్నాడో కరువు ప్రకటించే కార్యక్రమం, ఈ నెలకొన్నటువంటి పరిస్థితుల్ని ప్రభుత్వం ప్రకటిస్తుంది. దీని కోసం మీకు ఆందోళన అవసరం లేదూ.. అని మనవిచేస్తున్నాను. మీరెవ్వరూ.. దీని కోసం మీరు కరువు ప్రకటించొద్దని మాకు పట్టుపట్టినా.. మేం ఊరుకునే పరిస్థితి లేదు. ఇది సాధారణంగా జరిగేటువంటి ప్రక్రియ. దీనికోసం మీరు పోరాటం చేయక్కరలేదు, ఇలాగా మాకు చెయ్యి చూపించి బెదిరించక్కరలేదు, ఎవరూ ధాటిగా మాట్లాడాల్సిన అవసరంలేదు, ఇది రొటీన్‌గా జరుగుతున్నటువంటి ప్రక్రియ. కరువు ప్రకటించే కార్యక్రమం జరుగుతుంది. అది తడవతడవలుగా చేయడమా, లేకపోతే ఒకేసారి చేయడమా అన్నది వర్షాభావం, ఇతర వివరాలు తీసుకొని చేసే కార్యక్రమం. నేను సభ్యులనడిగేది, ఒకటి క్లారిఫై కావాలి. కరువు ప్రకటించని రాష్ట్రాలు కొన్ని వచ్చినై, కరువు ప్రకటించని రాష్ట్రాలుక్రింద ఇంకా ఉన్నాయి, ప్రకటించబోతున్నటువంటి రాష్ట్రాలుగా ఇంకా కొన్ని ఉన్నాయి.

(గౌరవ సభ్యులు శ్రీ నాగం జనార్ధన్ రెడ్డిగారి నుండి సభకు అంతరాయం)

నేను మాట్లాడిన పెద్దలను అడుగుతున్నాను. కరువు ప్రకటించనందువలన, ఆగష్టు ఫస్ట్‌న ప్రకటించకపోతే, లేదు మరొక వారం రోజుల తరువాత ప్రకటిస్తే, ప్రకటించిన రాష్ట్రాలు పొందిన ప్రయోజనం ఏమిటో, ప్రకటించని రాష్ట్రం ఇప్పటివరకు నష్టపోయింది ఏమిటో, ఒక్కసారి చెప్పమని నేను కోరుతున్నాను. చెప్పండి పోనీ.. ఈ విషయంలో మీరు నష్టపోయారని ఒక్క విషయం చెప్పండి.

(ఈ సందర్భంలో గౌరవ సభ్యులు శ్రీ నాగం జనార్ధన్ రెడ్డి గారి నుండి సభకు అంతరాయం)

ఎంత కేర్ఫుల్‌గా మేం ఉన్నామంటే.. ప్రతి రోజునీ.. ప్రతి క్షణాన్ని, రైతాంగంతో.. ఈ కరువు వలన బాధితులుగా ఉన్నటువంటి పౌరులతో.. ఏ ఒక్క నష్టం జరగకపోగా , మేలు జరిగే పద్దతులు ఏవి అని అన్వేషించే పద్దతిలో మేం ఉన్నామని..

(ఈ సందర్భంలో "పశువులు మొత్తం చనిపోతున్నాయి సార్ అంటు గౌరవ సభ్యులు శ్రీ నాగం జనార్ధన్ రెడ్డి నుండి సభకు అంతరాయం)

MR.SPEAKER: That is where seriousness is lacking. You please don't disturb the House.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : అధ్యక్షా, తెలుగుదేశం సభ్యులు చాలా సీరియస్‌గా దీని మీద ఉన్నామన్నారు. వినండి రిప్లై వినండి, మీరు మాట్లాడే అవకాశం ఉంది, నేను కూడా తమకు విజ్ఞప్తిచేసుకుంటున్నాను. మరిన్ని వివరాలు శాసనసభలో ఉండే సభ్యులకి, పార్టీలకే కాకుండా బయటున్నటువంటి ప్రజానీకానికి కూడా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు, వివిధ కార్యక్రమాల క్రింద ప్రయోజనం పొందాల్సినటువంటి వర్గాలు, ఏవిధంగా ప్రయోజనం పొందొచ్చన్నది, ఈ శాసనసభ ద్వారా బయటకెళ్లాల్సిన అవసరమున్నది. నా తరువాత పెద్ద పోర్ట్‌ఫోలియో, ఎక్కువ మందిని కవర్ చేసేటువంటి పోర్ట్‌ఫోలియో అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్ ఉంది. డిజాస్టర్ మేనేజ్‌మెంటు కొంత మనీ ఇస్తుంది. మనీ యుటిలైజ్ చేసేది అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్ గనుక డిటేయిల్డ్ రిప్లై అగ్రికల్చర్ మినిస్టర్‌గారు చెబుతారు. అలాగే పెద్ద ప్రోగ్రాం, దేశంలో ఎన్నడూ.. రాష్ట్రంలో ఎన్నడూ.. చేపట్టనటువంటి ఉపాధి హామీ కార్యక్రమం ఉంది. నేడు ఇలాంటి పరిస్థితుల్లో పెద్ద ప్రయోజనం పొందినటువంటి సెగ్మెంటు కూలీలు గనుక, దానికి సంబంధించి, సంబంధిత మంత్రి చెప్పవలసి ఉంది. అలాగే ఒకటి రెండు ప్రస్తావనలు వచ్చాయి గనుక, మరి డ్రింకింగ్ వాటర్ గాని ఫాడర్‌కి సంబంధించి ఆ మంత్రులు కూడా అయిదు పది నిమిషాలు, వారు చేస్తున్న ప్రోగ్రాం వివరాలన్నీ చెబుతారు. ఈ రిప్లైకి కూడా ఇప్పుడున్నటువంటి సమయం మాకు సరిపోదు అధ్యక్షా, చాలా డీటేల్డ్‌గా ప్రతి సభ్యులు అడిగిన దానికి మనల్ని, మనకు మనంగా ఎడ్యుకేట్ కావడమే కాదు బయట ప్రజలను కూడా ఎడ్యుకేట్ చేయాల్సిన అవసరముంది. ఇంకా అవసరమైతే ముఖ్యమంత్రిగారున్నప్పుడు సభలో చర్చ జరిగితే సాధారణంగా మరిన్ని నిర్ణయాలు జరుగుతాయనే ఆతృత అందరికీ ఉండవచ్చు. మరి వారుండాలంటే ఇవాళ టైం మీరు.. ఈ టైంకి అయ్యుంటే బాగుండేది, మరి రేపు ముఖ్యమంత్రిగారు ఉండటంలేదు గనుక ఎల్లుండికి మీరు అవకాశమిస్తే, మా తరువాత ముఖ్యమంత్రిగారు కూడా డీటేయిల్డ్‌గా మొన్న ఢిల్లీలో జరిగినటువంటి విశేషాల వివరాలన్ని చెప్పడానికి అవకాశం ఉంటుంది గనుక మీరు నాకు టైం ఇచ్చినంత ఇవ్వండి, నా తరువాత ఈ చర్చను రిప్లై కోసం మీరు ఎల్లుండికి పోస్ట్ చేస్తే, మరిన్ని వివరాలు ఇవ్వడానికి అవకాశముంటుందని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను.

వర్షపాతంలో తరుగుదల ఉండటం వలన, రాష్ట్రంలో వ్యవసాయ విస్తీర్ణం బాగా తగ్గింది. ఈరోజు ఈ పరిస్థితి కొంత ఆందోళనకరంగా మాకుందని మనవిచేస్తున్నాను. వ్యవసాయం యొక్క విస్తీర్ణం సుమారు 80 లక్షల హెక్టార్లు ఈ రాష్ట్రంలో ఉంటే, కేవలం ఈరోజుకి కూడా 40.35 లక్షల హెక్టార్లు సాగుచేయడం జరిగింది. వేసినటువంటి పంటలు కూడా పోయినటువంటి పరిస్థితులున్నాయి. ఇది కూడా ఇబ్బందికరమైనదే, ఇంకా వేయాల్సింది కూడా దగ్గరదగ్గర 40 లక్షల హెక్టార్లు ఉంది. దీని కోసం ఆందోళన చెందుతున్నాం, దాని కోసమని, డీటేయిల్డ్‌గా ఉన్నటువంటి పరిస్థితి ఆగ్రికల్చర్ మంత్రిగారు చెబుతారు.

ప్రత్యామ్నాయ ప్రణాళిక గురించి చెప్పారు. రాష్ట్రంలో మీరు మా తాలూకు విధాననిర్ణయాలు మీరు చూసుకుంటే.. కరువు ప్రకటించనంత మాత్రాన రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించి కొన్ని కార్యక్రమాలు చెయ్యనటువంటి చేతులు ముడుచుకొని కూర్చున్నటువంటి ప్రభుత్వం ఇది కాదు. ఇలాంటి పరిస్థితులు నెలకొన్నప్పుడు రాష్ట్రంలో ఇమీయట్‌గా దెబ్బతిన్న వర్గాలు ఏవి అనేటువంటిది ఐడెంటిఫై చేస్తాం. ఒకటి కూలీలు, రెండు వ్యవసాయదారులు, మూడు పశువులు అలాగే త్రాగునీటి సమస్య, ఇట్లాంటి సెగ్మెంట్స్ ఏవైతే ఉన్నాయో, దీనికి సంబంధించిన ప్రోగ్రాంని, ఇప్పటికే కేరప్‌చేసి, అవసరమైన నిధులుగాని, కార్యక్రమంగాని ఇవ్వడం జరిగింది. ఇప్పుడు కేవలం మీరు ప్రకటించలేదు ఏదో కార్యక్రమం మీరు చేయలేదన్న impression బయటకు ఇవ్వాలని ప్రయత్నం చేస్తున్నారు. కేవలం అది మీరు రాజకీయాల కోసం చేస్తున్నట్లు తప్ప, ఇంకొకటి కాదని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. వ్యవసాయానికి సంబంధించి మీరు కంటిన్‌జెంట్ ప్లాన్ రెడిచేసుకున్నారా అని

అడిగారు. మినిస్టర్‌గారు చెబుతారు, దాని డీటెయిల్డ్ ఉన్నాయి. నాకంటే, వారే డీటెయిల్‌గా చెబుతారు, ఎలాగు వారికి అవకాశమిస్తారు గనుక. అసలు.. రైతాంగానికి ఈ సంవత్సరం దురదృష్టం అధ్యక్షా, ఒక్క విషయం మాత్రం మీరు అప్రీషియేట్ చేయాల్సిన అవసరముంది. 2004-05 సంవత్సరంలో ఈ ప్రభుత్వం ఏర్పడిన తరువాత 5 సంవత్సరాల కృషి మీరు చూస్తే, రైతాంగానికి సంబంధించి ప్రైవేటు వడ్డీ వ్యాపారస్తుల దగ్గర నుంచి పెద్దఎత్తున వడ్డీలు చెల్లిస్తున్న రైతాంగాన్ని బ్యాంకు ఫోల్డ్‌లోకి, ఇన్‌స్టిట్యూషన్ ఫైనాన్స్ చేయించడానికి చేసినటువంటి కృషి మీకు ఇది మామూలుగా మేం చెప్పేది కాదు కదా !

మ. 1.30

దేశంలోనే ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం బ్యాంకుల నుంచి ఎక్కువ ఋణాలు పొందే రాష్ట్రం కింద మొదటి స్థానంలో నిలబెట్టడం జరిగింది. లోన్సు తీసుకోవడం వల్ల ప్రయోజనం వుందన్న ఆలోచన వుండటం వల్లే ఖరీఫ్ గురించి లోన్సు విషయంలో మేము అంత కన్సర్న్డ్‌గా వున్నాము. దానివల్ల రైతులకు బాగా ప్రయోజనం వుంది.

మీరు ఆలోచించని విషయాలు చాలా వున్నాయి. రాష్ట్రంలో డెట్ రిలీఫ్ వచ్చింది. మీకు అర్థం కానిది ఒకటి వుంది. ఈ దేశంలో డెట్ రిలీఫ్‌లో అత్యంత ఎక్కువ మొత్తం ప్రయోజనం పొందిన రాష్ట్రం ఏదో మీకు తెలుసా? ఆంధ్ర ప్రదేశ్ అని మీకు మనవి చేస్తున్నాను. డైరెక్టుగా కేంద్ర ప్రభుత్వం యిచ్చిన మొత్తం రూ. 11 వేల కోట్లు వుంది. ఉత్తర ప్రదేశ్ మన స్థాయికి రాలేదు. మహరాష్ట్ర రాలేదు. ఆంధ్ర ప్రదేశ్ ముందు నిలబడింది. రైతాంగానికి ప్రయోజనం జరిగిందని మీరు భావించడం లేదా? మీకు రాజకీయాలు ముఖ్యం గనుక మీరు అంగీకరించకపోవచ్చు. అందువల్ల యిలాంటి ప్రయోజనాలు మీరు ఆశించవచ్చు. కాని మేం, మా ప్రభుత్వం మాత్రం ఏదో ఒక రకంగా వచ్చిన ప్రతి ఆపార్చ్యునిటీని రైతుకు ప్రయోజనం పొందేలా ఉపయోగించుకోవాలనే విధంగా వుంటాం తప్ప ( తెలుగు దేశం పక్ష సభ్యులను ఉద్దేశించి) మీ సలహాలను మేం పూర్తిగా వింటే, అవి మమ్మల్ని తప్పుతోవ పట్టించే ప్రమాదం కూడా వుంది. అందుచేత మీరు తెలిసీ తెలియని మీరు చెప్పినప్పుడు మేం వాటిని సరిదిద్దే ప్రయత్నం చేస్తాము. మిమ్మల్ని ఎడ్యుకేట్ చేస్తాము. అవి ప్రయోజనమో కాదో మాకు చెప్పండి. మేం కన్విన్స్ అయితే తప్పకుండా మీరు చెప్పినట్లు ఆ ప్రయత్నం చేస్తాం.

అధ్యక్షా, ఆత్మహత్యల గురించి చెప్పారు. నేను పెద్దలు చంద్రబాబు నాయుడు గారు, ఎందుకు వారు అంత యాక్షన్ చేయవలసి వస్తోందో నాకు అర్థం కావడం లేదు. ఇలాంటి పరిస్థితుల్లో వర్షం పడితే మేం సంతోషిస్తున్నామని చెబుతున్నారు. ఎవరైనా బాధపడతారాండీ?( ప్రతిపక్ష నాయకులు చంద్రబాబు నాయుడి గారిని ఉద్దేశించి) సంతోషిస్తున్నామనే మాట.... నువ్వామాట చెప్పాలా శాసన సభలో. (తెలుగు దేశం పక్షం నుండి అంతరాయం ) వర్షం పడితే వేసవి కాలంలో సంతోషిస్తున్నామనే మాట చెప్పాలా? ఎందుకో తెలుసా అది. నేను ఆయన బలహీనతలను చెప్పగలను.

ఈ వేళ్టికే రాష్ట్రంలో ఒక రకమైన పరిస్థితి వుంది. ఈ రాష్ట్రం గడ్డు పరిస్థితులను ఎదుర్కోవాలని, తద్వారా రాజకీయ సంక్షోభం రావాలని, ప్రజలలో అసంతృప్తి రావాలని కొన్ని రాజకీయ పార్టీలు ప్రయత్నం చేస్తున్నాయనే భావన ప్రజలలో వుండటం వల్ల, మనకీ భావనగాని, అసలు వర్షం పడితే సంతోషిస్తున్నామని ఎవరైనా చెప్పాలా? కాంగ్రెసు పార్టీ వారు ఎవరైనా చెబుతున్నారా? ఇతర పార్టీలున్నాయి ఎవరైనా చెబుతున్నారా? మీరే ఎందుకు చెబుతున్నారు? గిల్టీ కాన్షియస్‌కి చెబుతున్నారు.

ఈ రోజు మీరు పత్రికలు చూడండి. దురదృష్టవశాత్తూ రాష్ట్రంలో ఈ రోజు ఒక ప్రత్యేకమైన పరిస్థితి వుంది. ( అంతరాయం ) ఎవరైనా అయ్యో, రాష్ట్రం ఇలాంటి పరిస్థితిలో వుందేఅని ధైర్యం నింపేట్లు, ఆత్మ విశ్వాసం కలిగేట్లు చేస్తారు తప్ప, వారిని మరింత నిస్సహాయ స్థితిలో వున్నట్లుగా పరిస్థితులను క్రియేట్ చేసి వారిని చనిపోయేట్లో, ఇంకొక అఘాయిత్యం చేసేట్లు చేసే దానికో ప్రోత్సహించే విధంగా ఎవరైనా బాధ్యత కలిగిన వారు చేస్తారాండీ?

(అంతరాయం )

దురదృష్టం ఏమిటంటే ఈ రాష్ట్రంలో 2004-05 ఆర్థిక సంవత్సరంలో ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. ( సిపిఐ (ఎమ్) సభ్యులు జె. రంగా రెడ్డి నుంచి అంతరాయం ) .......... నేను అపోజిషన్‌లో కూడా పని చేశాను. అక్కడున్నప్పుడు, అప్పుడున్న కొన్ని పరిస్థితుల గురించి మేం ప్రభుత్వానికి చెప్పాము. అపోజిషన్ పార్టీ నాయకులుగా అక్కడున్నప్పుడు మేం కూడా చాలా డిబేట్స్‌లో పార్టిసిపేట్ చేయడం జరిగింది. ఏనాడూ చంద్రబాబు నాయుడు గారు వినలేదు. మరి పరిస్థితులు సహకరించలేదో, లేక యిది ప్రియారటీ కాదని ఆయన అనుకున్నారో గాని, ఆయన చాలా కరకుగా, మొండిగా తిరస్కరించిన సందర్భాలున్నాయి. మేం వచ్చే నాటికి రాష్ట్రంలో రైతుల గురించి చెప్పాము. దురదృష్టవశాత్తూ రైతులు చనిపోయారు, చనిపోయిన రైతుకు కొద్దోగొప్పో అయినా సహాయాన్ని అందించి ఆ కుటుంబాన్ని నిలబెట్టండని చెప్పడం జరిగింది.

ఇంటి యజమాని చనిపోయినప్పుడు ఇల్లంతా మొత్తం గుల్లయిపోయి వుంటుంది. యజమాని చనిపోతే దిక్కు తోచని పరిస్థితులుంటాయి. భార్యొకచోటు, పిల్లలు ఒక చోటు, అప్పుల వారు పీకేస్తూ వుంటే అయోమయంలో, కనీసం దిక్కుతోచని పరిస్థితిలో వారుంటారు. మీరు ఒక నయా పైస అయినా సహాయం చేసి వారిని ఆదుకోండి అని, ప్రభుత్వం వుందని కాన్ఫిడెన్సు యివ్వండని మొత్తుకున్నాము, మేం ప్రతిపక్షం వైపు వున్నప్పుడు. మేం ఎందుకు తీసుకు రావలసి వచ్చింది మీరు చెప్పండి? మన కేశవులు మాట్లాడినా గాని, చంద్రబాబు గారు మాట్లాడినా గాని , లేదా రామారావు గారు మాట్లాడినా గానీ చెబుతారు. ఏంచేశారు మీరని? నిజమే, రాష్ట్రంలో , ప్రపంచంలో వ్యవసాయంలో వచ్చిన సంక్షోభం గాని, ఈ పర్టిక్యులర్ రంగంలో వున్నటువంటి ప్రమాదకర పరిస్థితులు గాని, దేశంలోనూ, రాష్ట్రంలోనూ వ్యవసాయంలో చాలా యిబ్బందికరమైన పరిస్థితులున్నాయి.

ఈ రోజు మేం చేసిన కార్యక్రమాలతో రైతులు దివ్యంగా అయిపోయారని మేం అనడం లేదు. ఆవేళ మీరు చేసిన పని చాలా తప్పు కదా? ఇవ్వాళ మీరు మాట్లాడటానికి హక్కు లేకపోవడానికి కారణం అదే. మీరు ఏదో భయపడుతూ, భయపడుతూ ఈ విషయాలు చెప్పడానికి ప్రయత్నం చేయలేకపోవడం , మీ మనసు అంగీకరించక పోవడానికి కారణం ఏమిటంటే, అప్పుడు మీరంత నిర్లక్ష్యంగా వున్నారు. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్రం అంతా తిరిగి, ఆ కుటుంబాలను వెదుక్కుంటూ పోయి అటువంటి ప్రతి కుటుంబానికీ రూ. 1 లక్షా 50 వేలు యివ్వడమే కాకుండా ,ఐఏపై ఇళ్లు యిచ్చి, రకరకాల పద్ధతులలో మళ్లీ ఆ కుటుంబాల వారిని వ్యవసాయంలో నిలబెట్టే విధంగా ప్రయత్నం చేయడం జరిగింది. ఈ రోజు ఆత్మహత్యలు లేవని నేను అనడం లేదు. అవి వున్నాయి. అప్పటి కంటే ఎక్కువ మంది చనిపోయిన పరిస్థితి వుంది. 9 సంవత్సరాల పరిపాలన దెబ్బ ఈ వేళ్టికి కూడా తేరుకోలేని పరిస్థితి వుంది.

ఇప్పుడు ఎందుకంటున్నానంటే, ఉచితంగా విద్యుత్ యివ్వడం మూలంగా చనిపోరు కదా? మీరు చెప్పండి లేదూ డొక్క వడ్డీకి ఋణం యిచ్చినందు వల్ల చనిపోరు కదా? 50 శాతం యితరత్రా సబ్సిడీ యిచ్చినందు వల్ల చనిపోరు కదా? చెప్పండి ఎందుకు చచ్చిపోతాడు రైతు? రైతు చచ్చిపోవడానికి కారణాలు ఏమిటో చెప్పండి? ఈ రాష్ట్రంలో ఎవరూ మనకు పలకడం లేదు, బంధువులు, స్నేహితులు పలకడం లేదు. ఊరిలో వడ్డీ వ్యాపారస్తులు పలకడం లేదు. ప్రభుత్వం కూడా పలకడం లేదు, పలకరించడం లేదని అనుకున్న ప్పుడు ఎవరైనా సరే ఆశ వదిలేస్తారు. మేం ఆ పరిస్థితుల నుంచి గట్టెక్కించాం. ఆ దుర్భరమైన పరిస్థితుల నుంచి కొంత కాన్ఫిడెన్సు బిల్డప్ చేయగలిగాము. ఈ రాష్ట్రంలో అందరికంటే ప్రియారిటీ రైతు అన్నటువంటి విషయాన్ని చాటి చెప్పాము. అది సరిపోవడం లేదని వాదన చేసేటువంటి సభ్యులతో నేను కూడా అంగీకరి స్తాను. మీరూ నేనూ అంగీకరించడం కాదు, దానికి అందరికంటే ముందున్నతను ఈ సభా నాయకుడు డా. రాజశేఖర్ రెడ్డి గారని మీరు అంగీకరించినా, అంగీకరించకపోయినా సరే, మొత్తం రాష్ట్రంలోని, దేశంలోని రైతాంగం అందరికీ తెలుసు. ఇంకా చేయవలసి వుంది. చేయడానికి అవకాశం వచ్చిన ప్రతి సందర్భంలోనూ అందరికంటే ముందుగా ముఖ్యమంత్రి గారు వున్నారు. ఇతర రాష్ట్రాల కంటే ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి వున్నా రనే విషయం మనం అనేక సందర్భాలలో మాట్లాడుకున్నాము.

జయ ప్రకాష్ నారాయణ గారు, యితరులూ చెప్పారు. ' లాంగ్ టెర్మ్ స్ట్రాటజీస్ మీకు వుండాలి ' అని. డెఫినెట్‌గా. అందుకే అత్యంత ప్రాధాన్యత కలిగిన జలయజ్ఞం మేం చేస్తున్నాము. మీరు అనేక సార్లు దాని గురించి అపహాస్యంగా మాట్లాడి, ప్రజలలో దానిని నీరుగార్చడానికి ప్రయత్నం చేశారు. ఇది లాంగ్ టైం స్ట్రేటజీ. ఒక సంవత్సరం వర్షం లేకపోతే అల్లాడిపోయిన పరిస్థితులు వున్నాయి అంటున్నారు, నిజమే నేను కూడా దాని గురించి ఆలోచన చేస్తున్నాను. ఒక సంవత్సరం వర్షాలు రానంత మాత్రాన రాష్ట్రంలో అల్లకల్లోలాలు ఎదురు అవుతాయి. అలా కాకుండా వుండేందుకు, వాటిని ఎదుర్కొనేటువంటి పరిస్థితి రాష్ట్ర ప్రభుత్వాలకి రావాలి. అలా రావాలంటే , ఇప్పుడు డా. రాజశేఖర రెడ్డి గారు అనుసరించిన స్ట్రేటజీ , పద్ధతే పరిష్కార మార్గం అనేటువంటి స్థితిని ఎవరూ కాదనలేరని నేను తమరి ద్వారా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

ఈ విషయంలో అక్కడక్కడ, ఒకటీ అరా సాంకేతికంగా లోపాలుంటే వుండవచ్చు , వాటిని ఎత్తి చూపండి, పరిష్కారం చేద్దాం, అమలు చేయడానికి ప్రభుత్వంలో అనేక వ్యవస్థలుంటాయి. ఆ విధమైన నిర్ణ యం తీసుకుందాం. ఎక్కడైనా పొరపాట్లుంటే అవి రెక్టిఫై చేసుకుందాం. లాంగ్ టెర్మ్ స్ట్రేటజీలో ఈ ప్రభు త్వంలో ఎక్కడా పొరపాటుగా లేదని ఈ సందర్భంగా నేను మనవి చేస్తున్నాను.

రామారావు గారు కొత్త వారు, యువకుడు, టిఆర్ఎస్ సభ్యులు, వారికి చాలా మంచి భవిష్యత్తు వుంది. వారు వచ్చిన వెంటనే యిక్కడ ఒక మంచి సూచన చేశారు. కాని కొన్ని విషయాలలో హేళనగా చెప్పారు. ' రాజశేఖర్ రెడ్డి గారు నడచి వెళ్లిపోతూ వుంటే , వెనుక నుంచి పొలాలు పచ్చగా అయిపోతున్నాయి ' అనే యిలాంటి ప్రచారాలు మీరు చేస్తున్నారు, యిలాంటి పరిస్థితులు నిజం అయితే మేం కూడా ఆయన వెనుక నడవడానికి అభ్యంతరం లేదు ' అంటూ హేళనగా చెప్పారు.

ప్రకటనకు సంబంధించి, వారికి, మీ అందరికీ కూడా నేను మనని చేస్తున్నాను. ప్రజాస్వామ్యంలో ఎన్నికైన ఏ పార్టీ ప్రభుత్వాలకు అయినా సరే కొన్ని ప్రాధాన్యతలు వుంటాయి. ఆ ప్రభుత్వాలు కూడా తమ కున్న ఆ ప్రాధాన్యతలను నిరంకుశంగా, నిర్దాక్షిణ్యంగా అమలు చేయలేవు. మెజారిటీ ప్రజలను, పౌరులను

కన్విన్స్ చేస్తూ వుండాలి. ఈ ప్రభుత్వానికి గడచిన 5 సంవత్సరాలలో, రాబోయే 5 సంవత్సరాలలో జల యజ్ఞమే ప్రధానమైన కార్యక్రమం అని మేము చెబుతున్నాము. అంతేకాదు, ఆ ప్రాజెక్టులు పూర్తి చేయడమే మా ప్రధాన కార్యక్రమం. అక్కడ మా తరఫున వచ్చిన ప్రకటనలలోని సారాంశం మా ప్రాధాన్యతలను ప్రజలకు ఎప్పటికప్పుడు గుర్తు చేస్తూ వుండటం. అలాంటి ఒక ఎన్విరాన్‌మెంట్‌ను క్రియేట్ చేయడం.

ఈ రోజు రాష్ట్రంలో వున్న యిన్ని ప్రాజెక్టులకోసమూ, కాల్వల కోసం, ప్రాజెక్టుల కోసం, రీహెబిలిటేషన్ కోసం భూమిని ఎక్వైర్ చేయడం. ఈ ఒక్క 5 సంవత్సరాలలోనే వీటన్నింటికీ అవసరమైనంత భూమిని ఎక్వైర్ చేయడం జరిగింది. ఇక్కడ ఎక్వైర్ చేయడమే కాదు, దేశం మొత్తంలో ఏ రాష్ట్రంలో కూడా యింత భూమిని ఎక్వైర్ చేసిన రాష్ట్రం యింకోటి లేదు. ఇందుకు గాను మేం ఎక్కడా కూడా ఒక ఉద్యమం చేయడం గాని, లాఠీ చార్జ్ జరపడం గాని, ఒక తుపాకీ పేల్చడం గాని, ఎవరికీ యిబ్బంది కలిగించడం గానీ చేయలేదు. అంతే గాకుండా, భూమిని ఎక్వైర్ చేసేందుకుగాను మెజారిటీ ప్రజలను , పౌరులను అందరినీ ఒప్పించడం కోసం, ఒక కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. అందువల్లనే ఈ విధంగా మేము భూమిని ఎక్వైర్ చేయగలగడం సాధ్యమైంది.

మ. 1.40

ఎక్కడా ఒక ఉద్యమం లేకుండా, ఎక్కడా ఒక లాఠీచార్జి లేకుండా, ఎక్కడా ఒక తుపాకి గుండు పేల్చ కుండా, ఎటువంటి ఇబ్బందులు లేకుండా, ఇన్ని ప్రాజెక్టులకు భూమిని ఎలా సేకరించడం జరిగింది. మేము ఒక మెజారిటీ పౌరులను, ఒక కార్యక్రమం ద్వారా వారిని ఒప్పించడం. ఇది డెమొక్రటిక్ సిస్టమ్‌లో వున్న ఒకరకమైన పద్ధతి. రాజశేఖరరెడ్డి గారి నాయకత్వంలోని ఈ ప్రభుత్వానికి వున్నటువంటి ప్రధానమైన ప్రాధాన్యతా కార్యక్రమమేమిటంటే, అగ్రికల్చర్. ఇది రిలేటెడ్‌కానటువంటి ప్రకటనైతే మీరు విమర్శించవచ్చు. ఇది ఎంత రిలేటెడ్ అంటే, గడచిన ఐదు సంవత్సరాల్లో, ఐదు సంవత్సరాల అలకేషన్‌ను మీరు తీసినట్లైతే, మెజారిటీ అలకేషన్, ఎక్స్‌పెండిచర్, అగ్రికల్చర్‌కు సంబంధించి, ఈ సంవత్సరానిది తీసినట్లైతే దానిమీద కూడా వుంటుంది. అలాంటి ప్రకటనను మీరు అపహాస్యంగా, చిన్నగా చేసి మాట్లాడారు మీరు. మీరు మాట్లాడవచ్చు. మీరు పెద్దలు కనుక, అపోజిషన్‌లో వున్నారు కనుక ప్రతి ప్రకటనను హేళన చేసే విధంగా మీరు అలా మాట్లాడవచ్చు. కానీ, మేము చేసే ప్రతి ప్రకటన వెనుక, ప్రతి మాట వెనుక, ప్రతి చర్య వెనుక స్ట్రాటజీ వుంది. అది ఉమ్మడి రాష్ట్ర లక్ష్యం. శుభం కోసం జరిగేటటువంటి కార్యక్రమం తప్ప, ఇంకొకటి కాదని మీకు నేను మనవి చేస్తున్నాను.

అలాంటివే చిన్న, చిన్న మాటలను సభ్యులు చాలా చెప్పారు. వాటినన్నింటికి వివరంగా చెప్పాలంటే, నాకు చాలా సమయం కావాలి. సభ్యులు చెప్పినటువంటి అలాంటి మాటాల్లో నా దృష్టికి వచ్చినటువంటి ప్రత్యేక విషయాలల్లో ప్రధానమైనవాటిని నేను ఇప్పుడు ప్రస్తావిస్తాను. ఒక సభ్యుడు, యజ్ఞం గురించి, యాగాల గురించి హేళనగా మాట్లాడాడు.

అధ్యక్షా, పెద్దలు, రోశయ్య గారు వెంటనే క్లారిఫై చేశారు. ఇప్పుడు, ఈ రాష్ట్రంలో గానీ, దేశంలోగానీ అధికారంలో వున్నటువంటి ప్రభుత్వాలు రాజ్యాంగ స్ఫూర్తితో అన్ని విశ్వాసాలు నమ్ముతూ పనిచేయాలి. ఈ ప్రభుత్వంలోని వ్యక్తికి, వ్యక్తిగా ఒక మతం మీద నమ్మకం నాకు లేకపోవచ్చు. ఒక మత విశ్వాసం మీద నాకు నమ్మకం లేకపోవచ్చు. కానీ, as a whole, ప్రభుత్వానికి మాత్రం ఈ దేశంలో వుండే అన్ని మతాలు, ధార్మిక సంస్థలు, వారి విశ్వాసాల పట్ల విశ్వాసం వుండి తీరాలి. అది వ్యక్తులతో సంబంధంలేనటువంటి అంశం.

(అధికార పార్టీ సభ్యులచే సభలో చప్పట్లు)

రంగారెడ్డి గారికి ఇష్టం లేకపోవచ్చు, అలాగే సాంబశివరావు గారికి ఇష్టం లేకపోవచ్చు. కానీ, ప్రభుత్వం మాత్రం ఆ విశ్వాసాలను గౌరవిస్తూ ముందుకు వెళ్లుతూ వుండాలి. అయితే దాని వల్ల వర్షం వచ్చిందా? రాకపో వచ్చు. ఇంకో ప్రభుత్వ ప్రయత్నంలో రాష్ట్రంలో వర్షం వచ్చిందా? రాకపోవచ్చు. కానీ, ఆ విశ్వాసాలను గౌరవించే ప్రభుత్వాలకు ఈ ప్రజాస్వామ్యంలో, మన కాన్సెప్ట్‌లో, మన రాజ్యాంగ స్ఫూర్తిలో అవకాశం వుంటుంది. ఆ బాధ్య తను మన్నించి ప్రభుత్వం ఇలాంటివన్నీ నిర్వహించడంలో తప్పు లేదనేటటువంటి అభిప్రాయంతో వుందని, అటువంటి ఒక కార్యక్రమాన్ని తిరుమల తిరుపతి దేవస్థానంవారు, ఒక ధార్మిక సంస్థ వారు నిర్వహించినటు వంటి ఒక కార్యక్రమంపై మీరు అట్లాంటి wrong messageలు ఇవ్వొద్దు. మనం బయట వున్నటువంటి మత విశ్వాసాలను అగౌరపరచవద్దు. వాళ్లను చిన్నవాళ్లుగా చూపించడమనేటటువంటిది తప్పని నేను ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఇంకోసారి ఇలాంటి ప్రస్తావన చేసి బయట వున్నటువంటి వాళ్ల మనసును నొప్పించే ప్రయత్నం చేయొద్దు. కాంగ్రెస్ పార్టీ ఇవన్నీ రాజ్యాంగ స్ఫూర్తితో, ఈ కాన్సెప్ట్‌ను అర్థం చేసుకుని పని చేసే ప్రభుత్వంగా కాంగ్రెస్ పార్టీ వుంటుందని ఈ సందర్భంగా నేను మీకు మనవి చేస్తున్నాను.

పశ్చిమ గోదావరి జిల్లాలో పర్యటన సందర్భంగా నేను చేసిన ఒక ప్రకటనను పెద్దగా చేసి సభ్యులు ప్రస్తావించారు. ఇది నాకు వ్యక్తిగతమైనది. మంత్రి హోదాలో నేను ఏదైనా ఒక ప్రాంతానికి పర్యటన నిమిత్తం వెళ్లి నప్పుడు, అక్కడ ఎవరైనా ఏదైనా అడిగితే మేము సమాధానం చెబుతాం. అయితే నేను ఏమి తప్పు చెప్పాను. అందుకు సంబంధించిన పేపర్ కటింగ్‌లన్నీ సభకు నేను తీసుకుని వచ్చాను. ఇప్పుడు నేను పేపర్ కటింగ్‌లో చెప్పినట్టుగా నేను చేసిన తప్పు ఏమిటో మీరు చెప్పండి. నేను, సి.యస్. చెప్పినటువంటి మాటల్లో ఎక్కడ కాంట్రడిక్షన్ వుంది. ఈ మాటల్లో నాకు ఎక్కడ కాంట్రడిక్షన్ వున్నట్టు కనబడడం లేదు. ఊరికె, ''కరువు జిల్లా లను ప్రకటిస్తాం- సి.యస్. గారు'' ''ఇప్పట్లో అవకాశం లేదు - ధర్మాన ప్రసాదరావు''. క్రింద కంటెంట్స్ చూడండి. మీరు వ్రాయించుకున్న పేపరు, ఒక రకమైన కొంత మందిని అపఖ్యాతిపాలు చేయడానికి పేపర్లో వార్త వ్రాయడం, ఆ వార్త పేపర్‌లో వచ్చినటువంటి వార్త క్లిప్పింగ్‌ను పట్టుకుని మీరు శాసన సభలోకి రావడం, వచ్చి ఆ వార్తను ప్రస్తావించడం జరిగింది. ఏమి చెప్పాడు, ధర్మాన ప్రసాదరావు ఆ పేపర్లో. ''ఏలూరులో ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ, కరువు ప్రాంతంగా ప్రకటిస్తే, కేంద్రం నుంచి అదనపు నిధులు వస్తాయని, రైతు కూలీ లకు, ప్రజలకు ఉపాధి చూపించవచ్చనే అభిప్రాయం వుందన్నారు. కానీ, ఇప్పటికే ఉపాధి హామీ ద్వారా ప్రతి వ్యక్తికి ఏడాదిలో వంద రోజులు పనిదినాలను కల్పిస్తున్నామని చెప్పారు.'' నిజంకాదా? ''ఆరుతడి పంటలను వేయడానికి వీలుగా రైతుకు 50% సబ్సిడిపై విత్తనాలను సరఫరా చేస్తున్నామని అన్నారు'' నిజంకాదా? ''త్రాగు నీటి పంపిణికి మాత్రం ప్రాధాన్యత ఇవ్వనట్టు చెప్పారు, అవసరమైతే ప్రైవేట్ బోర్‌వెల్స్‌ను లీజ్‌కు తీసుకుంటా మని చెప్పారు''. ''పశువులకు త్రాగడానికి త్రాగు నీరు, పశుగ్రాసం ఇవన్నీ ఇస్తామని చెప్పారు.'' ఇందులో ఏమి చెప్పారు. ''కొంత సమయం వుంటుంది, ఈ సమయం అయిన తరువాత, అప్రాప్రియేట్ సమయంలో రైతు ఒక నయాపైస కూడా నష్టపోకుండా చర్యలు తీసుకుంటామని చెప్పాం''. మంత్రిది ఒక ప్రకటన, సి.యస్.ది ఒక ప్రకటన. ఈ ప్రకటనల్లో ఎక్కడ తప్పు వుందండి నాకు అర్థం కాదు. మీరు ఊరికె ఈ రకమైనటువంటి ప్రకట నలను చెప్పి, బయట ప్రజలను మోసగించే ప్రయత్నమే తప్ప, నాకు ఇందులో తప్పు వున్నట్టుగా కనిపించడం లేదు. ఒకవేళ ఏదైనా తప్పు వుంటే చెప్పండి నేను దాన్ని సరిదిద్దుకోవడానికి కూడా నాకెలాంటి అభ్యంతరం లే

దు. అలాంటి ప్రకటనలకు విరుద్దంగా వ్రాస్తే అందుకు నేను బాధ్యుడిని కాదని నేను ఈ సందర్భంగా మీకు మనవి చేస్తున్నాను.

(అంతరాయం)

తరువాత బోర్‌వెల్స్‌కు సంబంధించి, కొంత మంది సభ్యులు వెలిబుచ్చిన అభిప్రాయాలు నిజమే. ఈ రాష్ట్రంలో కొంతమంది రైతులు కొన్ని ప్రాంతాల్లో పంటలు పండించుకోవడానికి బోర్‌వెల్స్ వేసుకున్నారు. అనేక సందర్భాల్లో మనం చర్చించాం కూడా. 2002 సంవత్సరంలో తెలుగు దేశం పార్టీ ప్రభుత్వం అధికారంలో వున్న ప్పుడు కూడా, ఒక చట్టం ''వొల్టా చట్టాన్ని'' తీసుకొచ్చారు. ఈ చట్టం ప్రకారం, బోర్‌వెల్ వేయడానికి ఒక పద్ధతిని అనుసరించాలి. వారు రిజిస్టర్ చేసుకోవాలి, బోర్‌వెల్ వేస్తున్నటువంటి వారు వారికి అవసరమైనటువంటి ప్రాంతంలో ఒక జియాలజిస్ట్‌తో సర్వే చేయించి ఒక సర్టిఫికేట్ తీసుకోవాలి, తరువాత పర్మిషన్ ఇవ్వాలి, అప్పుడు మాత్రమే బోర్ వేసుకునే పరిస్థితి వుండేది. పాపం రైతులు దయనీయంగా, కొంత అమాయకంగా ఇవన్నీ చే సుకోవాల్సినటువంటి పరిస్థితులు వున్నందు వలన వారు బాగా నష్టపోవాల్సి వస్తుండేది. అది తెలిసిన తరువాత, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఏమి చేసిందంటే, రైతులు బోర్‌వెల్ వేసుకునే సంద ర్భంలో, కనీసం కొన్ని రూల్స్ ఫ్రేమ్ చేసినప్పుడు, ఒకటి, ఇన్సూరెన్స్ తీసుకొచ్చే పని చేశాం. ఎక్కడైనా బోర్ ఇన్సూర్ చేసుకోవడానికి అవకాశం వుంది. బోర్ ఇన్సూర్ చేసుకుంటే నష్టపోయే వారికి పరిహారాన్ని ఇచ్చే ఏర్పాటు చేశాం. అందులో కూడా పెద్ద ప్రయోజనం లేదు, రైతులు ఎక్కువగా ఇన్సూర్ చేసుకోలేకపోతున్నారంటే, మన దగ్గరి నిధుల నుంచే వారికి నేరుగా ఇద్దామనే ఉద్దేశంతో ప్రభుత్వం వుంది. అయితే, ఆ బోర్‌వెల్‌ను ఇనిషియల్‌గా రిజిష్టర్‌చేసుకునేటటువంటి పని చేయాలి. క్రింది స్థాయిలో మనమందరం రైతులను ఎడ్యుకేట్ చేయాల్సినటు వంటి అవసరం వుంది. మరి కొంత మంది రైతులు ఆ విషయంలో బలైపోకుండా చూడాల్సిన అవసరం మనకు వుంది. ఈ విషయంలో నేను మీ అందరికి ఈ సందర్భంగా విజ్ఞప్తి చేసేదేమిటంటే, బోర్‌వెల్స్‌ను ఊరికె వేయ వద్దు. అన్ని రకాల టెక్నికల్ ఎక్స్‌ఫర్ట్స్ అభిప్రాయాలను తీసుకున్న తరువాత బోర్‌వెల్ వేస్తే బాగుంటుంది. పెద్దలు, జయప్రకాష్ నారాయణ్ గారు కూడా చెప్పారు. అది కరెక్టే. ఒక బోర్ వెల్ 400 మీటర్ల లోతుకు ఒక వైపు వేసిన తరువాత ప్రక్కనే వంద మీటర్ల లోతుకు ఇంకో బోర్ వేస్తే నీరు వస్తుందా? కేవలం బోర్ వేశాం, నిధులు ఖర్చుపెట్టామనే కార్యక్రమం తప్ప, దాని వల్ల ఎటువంటి ప్రయోజనం లేదు. ఇదంతా చర్చించిన తరువాతే, హై లెవెల్ మీటింగ్‌లో గౌరవ ముఖ్యమంత్రి గారు ఒక నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఈ రాష్ట్రంలో ఇలాంటి పరిస్థి తుల్లో తక్షణమే ప్రజల త్రాగునీటి అవసరాలకు బోర్ వెల్ వేయడం కాదు, ఆ సమస్యకు పరిష్కారం. ట్రాన్స్‌ఫోర్టే షన్‌కు ఎంత డబ్బు ఖర్చు అయినా సరే, ప్రభుత్వం ఖర్చు పెడుతుంది. ట్రాన్స్‌ఫోర్టేషన్‌తో త్రాగునీరు అందించి, ఆ సమస్యనుంచి, ఈ పరిస్థితులనుంచి ప్రజలను ఒడ్డెక్కించాలి అని చెప్పడం జరిగింది. ఇమ్మిడియేట్‌గా బోర్ వెల్ వేయడం, ఆ బోర్‌వెల్ పనిచేయకపోతే మరొక మూడు మాసాల టైమ్ తీసుకోవడం, ఇదంతా వేస్ట్ అవు తుంది. మీరే చెప్పండి. మీరు గానీ, మీకు సంబంధించినటువంటి ప్రాంతాల్లో వున్నటువంటి వారు గానీ, ఇటు వైపు గానీ, అటు వైపు గానీ, ఏ పార్టీ వారైనా సరే, ఎక్కడైనా నిజంగా త్రాగునీరు లేని పరిస్థితులు వుంటే, ట్రాన్స్ ఫోర్టేషన్‌తో ఆ ప్రాంతాల్లో త్రాగునీటిని ప్రజలకు అందిద్దాం. ఈ విషయంలో డబ్బుకు ఏ మాత్రం డోకా లేదు. డబ్బు కోసం ఎదురు చూడాల్సిన పని లేదు. ఏ ప్రోగ్రామ్ ఆపివేసైనా సరే, త్రాగునీటిని ప్రజలకు అందించాలనేది ఈ ప్రభుత్వానికి వున్న అత్యంత ప్రాధాన్యతకల్గిన అంశమని నేను ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. సి.ఆ ర్.ఎఫ్.లో ఎంత వస్తుందండి. సి.ఆర్.ఎఫ్‌లో ఎంత ఖర్చు పెట్టారని నన్ను అపోజిషన్ నాయకులు అడుగుతు న్నారు. సి.ఆర్.ఎఫ్.డబ్బులతో ఈరాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులను మనం ఎదుర్కొనగలమా? ఈసారి ఎన్నో హెడ్స్ క్రింద మా వద్ద డబ్బులు అందుబాటులో వున్నాయి. ఎటువంటి పరిస్థితిని ఎదుర్కొనడానికైనా డబ్బును

ఖర్చుపెట్టడానికి వెనుకా ముందు చూసే ప్రశ్నే లేదు. ఏ పరిస్థితులనైనా ఎదుర్కొనడానికి ప్రభుత్వం సిద్ధంగా వుంది. ట్రాన్స్‌పోర్టేషన్‌తో నీరు అందించడానికి ప్రయత్నం చేస్తాం. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రకటించినటువంటి ఒక పథకం కూడా మనకు అందుబాటులో వుంది. బి.ఆర్.జి.యస్. బ్యాక్‌వర్డ్ ఏరియాస్‌ను అభివృద్ధి చేయడానికి ఇటీవల కేంద్ర ప్రభుత్వం ఒక ఫండ్‌ను రాష్ట్రానికి ఇచ్చింది. ఆ గైడ్ లైన్స్‌లో కూడా ఆలోచించి, మనకు ఆ విధంగా అభివృద్ధి చేయడానికి పదమూడు జిల్లాలు వున్నాయి. మొత్తం పదమూడు జిల్లాలకు కలిపి మూడు వందల కోట్ల రూపాయల చొప్పున ప్రతి సంవత్సరం దానికి కూడా ఇండికేషన్ వుంది. అందులో కూడా టాప్ ప్రియారిటి త్రాగు నీటి అవసరాలు. అందుకని నిధుల గురించి ప్రతిపక్షాలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. మీరు ఏమి అనుకుంటున్నారంటే, ప్రజలకు దాహార్తిని తీర్చడమనే సమస్య పెద్దదైపోయి, వాళ్లకు దాహం తీరకపోయినా పర్వాలేదు, మనకు అనుకూలంగా ప్రజలు మారిపోతే చాలు అనే అభిప్రాయంతో వున్నారు. ఆ అవకాశం మీకు ఇవ్వమని నేను మీకు మనవి చేస్తున్నాను. ఇంకో విధంగా పి.ఆర్.పి. సభ్యులు చెప్పారు. మీ సత్తా చూపించండి అని. శ్రీమతి వంగా గీత గారు చెప్పారు. నిజంగానే మేము సత్తా చూపుతాం. ఐదు సంవత్సరాలు వర్షం వస్తే ఎలా ట్యాకిల్ చేయాలో? ఈ రాష్ట్ర జి.డి.పి.ని ఎలాగ పెంచి, రాష్ట్రం దేశంలోనే మొదటి స్థానంలో వుండాలో, ఇలాంటి కరువు పరిస్థితులు వస్తే దేశంలోని ఇతర రాష్ట్రాల కంటే బెటర్‌గా ఎలా పరిపాలన చేయవచ్చనేది, చేసి చూపుతామని, దీంట్లో సత్తా చూపడంలో ఈ ప్రభుత్వం వెనుకా ముందు ఏమి చూడదని ఈ సందర్భంగా మీకు మనవి చేస్తున్నాను. చంద్రబాబునాయుడు గారు గానీ, ఇతరులు గానీ, కేవలం నా నోట్‌లో ఇచ్చినటువంటి రూ.35.00 కోట్ల అంకెను చూపించి అపహాస్యం చేస్తున్నారు. మీరు చెప్పండి. ఒక సీజన్‌లో కరువు పరిస్థితి నెలకొంటే, ఇప్పటి నుంచి మళ్లీ వచ్చే సంవత్సరం జూన్ మాసం వచ్చేంతవరకు ఈ పరిస్థితిని ప్రభుత్వం ట్యాకిల్ చేయాలి. ఈ ముప్పై ఐదు కోట్లు, ఈ యాభై కోట్ల రూపాయలతో లేదా సి.ఆర్.ఎఫ్.లో వుండేటటువంటి నాలుగు వందల కోట్ల రూపాయలతో కరువు పరిస్థితిని చక్కదిద్దడం సాధ్యం కాదండి. ఒక సారి ముఖ్యమంత్రి గారి స్థాయిలో కూర్చుంటే, డిఫెరెంట్ డిపార్టుమెంట్స్ వచ్చినప్పుడు, ఆ డిపార్టుమెంట్స్‌కు అవసరమైనటువంటి అలకేషన్స్‌ను ఆ క్షణంలో సాంక్షన్ ఇవ్వడం జరుగుతుంది. మొన్న ఒకటవ తారీకున కూర్చున్నప్పుడు ఆ మేరకు అవసరాలకు ఇమీడియేట్‌గా సాంక్షన్స్ ఇచ్చి నిధులను రిలీజ్ చేయడం జరిగింది. మళ్లీ రేపు 19వ తేదీన ముఖ్యమంత్రిగారి సమక్షంలో కూర్చోవడం జరుగుతుంది. అప్పుడు ముఖ్యమంత్రిగారు మళ్లీ అవసరాలకు సాంక్షన్స్ ఇస్తారు. ఈ విధంగా వచ్చే సంవత్సరం జూన్ మాసం వరకు ఈ విధంగా పరిస్థితులను ట్యాకిల్ చేయాల్సి వుంటుంది. ప్రతిపక్షాలు కేవలం ముప్పై ఐదు కోట్ల రూపాయలు అని పదే పదే అంటున్నారు. కొంత మందికి ఆ విషయంలో అవగాహన లేక. కొంత మందికి అవగాహన వుండి తెలియనట్టు యాక్షన్ చేయడం. ఆ విధంగా చేయడం చాలా తప్పు. ముప్పై ఐదు కోట్ల రూపాయలతో ఈ పరిస్థితిని ప్రభుత్వం చక్కదిద్దుతుందా? లేదా నాలుగు వందల కోట్ల రూపాయలతో ఈ పరిస్థితిని ప్రభుత్వం చక్కదిద్దుతుందా? చెప్పండి. కాబట్టి ఈ రాష్ట్రంలో ప్రభుత్వానికి ఈ రోజున నిధుల కొరత లేదు. అన్నింటికంటే, మీరు మాట్లాడిన ఒక విషయాన్ని నేను ఒప్పుకుంటున్నాను. ఎన్.ఆర్.ఇ.జి. గురించి మీరు ఎవరూ ఎందుకు మాట్లాడ లేదంటే, నాకు తెలుసు. ఎన్.ఆర్.ఇ.జి. గురించి మీరు చెబుతూ అన్నింటికి పరిష్కారం అదే అని మీరు చెబుతున్నారు. ఒకటి మీరు చెప్పకనే ఒకటి అంగీకరించినారు. ఈరాష్ట్రంలో ఇటువంటి పరిస్థితులు వచ్చినప్పుడు సంఖ్యాపరంగా తీసుకుంటే పెద్దయెత్తున దెబ్బతినేది కూలీలు. కూలీలకు సంబంధించి ఈరోజున ప్రభుత్వం చాలా ఎఫెక్టివ్‌గా, ట్రాన్స్‌ఫరెంట్‌గా దేశంలోనే అన్ని రాష్ట్రాలకంటే ప్రథమంగా ఎన్.ఆర్.ఇ.జి.ని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో అమలు జరుపుతుంది. ఒకేరోజు అరవై లక్షల మంది కూలీలకు పనిని కల్పించేటటువంటి పరిస్థితి సిస్టమెటిక్‌గా జరుగుతున్నదంటే, ఎవరైనా ఆరోపణలు చేయవచ్చు. ఈ ఆరోపణలను కొంత వరకు నేను అంగీకరిస్తాను. ఒక కూలీ తాను సాయంత్రానికి తీసుకుంది వంద రూపాయలు, వంద రూపాయలకు షెడ్యూల్

ప్రకారం త్రవ్వవలసినటువంటి మట్టిని తాను త్రవ్విపోయకపోయినా వంద రూపాయలు అతని ఖాతాలో జమ అయ్యిందంటే దాన్ని నేను అంగీకరించగలను. కానీ, ఇతరులు ఎవరూ, ఆ డబ్బంతా కూలీలకు వేరు వేరు ఖాతాలకు వెళుతుంది తప్ప ఒక్క మధ్యవర్తి తినేటటువంటి పద్ధతి లేకుండా...................
ము.1.50

ఇతరులు ఎవ్వరు, ఆ డబ్బు అంతా కూలీలకు వేర్వేరు ఖాతాలలో వెళుతుంది తప్ప ఏ ఒక్క మధ్యవర్తి తినేటటువంటి పద్దతి లేకుండా సిష్టమేటిక్‌గా ఈ రాష్ట్రంలో అమలు చేయదల్చింది ఈ ప్రభుత్వం .

(తెలుగు దేశం పార్టీ శాసన సభ్యుల నుంచి అంతరాయం)

మీరు ఆ అనండి, ఓహో అనండి, మీ అంతరాత్మలకు తెలుసు. ఇదే పరిస్థితిల్లో నాడు వున్న కేంద్ర ప్రభుత్వం మీకు బియ్యం గింజలు ఇస్తే, మీరు బియ్యం గింజలు తెచ్చామని చంద్రబాబు అంటున్నారు. మీరు ఆత్మసాక్షిగా ఒకసారి జ్ఞాపకం తెచ్చుకోండి , ఆ వేళ పత్రికలు ఘోషించినాయి, ప్రతిరోజు హెడ్‌లైన్సులో ఉండేది. లారీల మీద బియ్యం, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు జండాలు పెట్టుకొని మోసుకొని వెళ్లిపోతుంటే రాష్ట్రంలో వుండే బీదలు కళ్లు అప్పగించి మా బియ్యం పట్టుకొని వెళిపోతున్నారని బాధలు పడుతున్న అటువంటి పరిస్థితులు వుండి వార్తలు వచ్చినప్పుడు మీరు స్పందించారా? ప్రజాసంఘాలు పెద్ద ఎత్తున ఉద్యమాలు చేశాయి. ఇక్కడ వున్నటువంటి సిపిఐ, సిపిఐ (ఎం) నాయకులు ఆ నాడు మాతో కలసి పనిచేశారు. చెప్పారు విన్నారా? ప్రజలు పెద్దఎత్తున గోల పెట్టారు విన్నారా? వాళ్ల కన్నీళ్లు తుడిచే ప్రయత్నం చేశారా? మీ కార్యకర్తలు తింటే చాలు ఎలక్షన్సు వచ్చినప్పుడు గట్టిగా బలిసి గుద్దేస్తారని అనుకున్నారు. కాని ఎక్కడ గుద్దేరో మీరు చూశారు. మీ అంచనాలు అన్ని తారుమారు అయినాయి. ఈ రాష్ట్రంలో ఎన్‌ఆర్‌ఇజిపి అనేది అమలు చేస్తున్నాము. ఒక్క ప్రాంతంలో ఒక్క పొరపాటు చూపించమనండి, కూలికి ఖచ్చితంగా ఏకౌంట్‌కి చేరవేసే పద్ధతి సమర్ధవంతమైన ప్రభుత్వానికి ఇది నిదర్శనం కాదా అని నేను అడుగుతున్నాను. ఈ ప్రభుత్వానికి ఎన్‌ఆర్‌ఇజిపి అన్నిటికి పరిష్కారం అని మా ట్లాడుతున్నారు. మీరు ఎవ్వరు మాట్లాడలేకపోయారు. మీ బలహీనతగా నాకు అర్థం అయినది. ఎందుకంటే ఈ పథకం బ్రహ్మాండంగా ఈ రాష్ట్రంలో కొనసాగుతుంది .ఒక సమర్ధవంతంగా ప్రభుత్వం అమలు చేస్తున్ననటువంటి తీరు ప్రజలకు స్పష్టమైంది. నాడు మీరు అమలు చేసిన కార్యక్రమాలు లోపం మీ తాలుకా లోపభూయిష్టమైన ప్రయోజనాలను వాస్తవమైనటువంటి ఆలోచనలు అర్థం అయినాయి. అందుకోసం మీరు మాట్లాడలేని పరిస్థితిలో వున్నారు. ఎటోలీస్టు దానికి సంబంధించిన వివరాలు ఫ్యూచర్ సంవత్సరం పొడుగున ఈ కార్యక్రమానికి లక్షలాదిమంది కార్యకర్తలతో కూలీలతో పని ఇప్పించడానికి సంబంధించిన వివరాలు సంబంధిత మంత్రికి మీరు ఎలాగు అవకాశం ఇస్తారు. అవకాశం ఇచ్చినప్పుడు వివరాలు వారు చెబుతారని నేను ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను.

(అంతరాయం)

అధ్యక్షా, వారిని కూర్చొమనండి, లేదంటే మళ్లీ ఎల్లుండి మళ్లీ నాకు అవకాశం ఇవ్వండి వారు తెలుసుకోడానికి అవకాశాన్ని విషయాలు కంటే ఒక సమర్ధవంతమైన ప్రభుత్వం, అసమర్ధమైన పరిపాలన గురించి నేను వివరించడానికి తెలియని వాళ్లకి ఎన్ని తప్పులు చేశారో వాళ్లకి అర్ధం కావాలని ఈ సందర్భంగా వారికి మనవిచేస్తున్నాను.

సిఆర్ఎఫ్ అనేటటువంటి ఫండ్ ఎట్లా వస్తుంది అంటే ప్లానింగ్ కమీషన్ దేశంలో ఇలాంటి విపత్తులు కల్గి రాష్ట్ర ప్రభుత్వాలు సమాయత్తం కావడానికి ఎప్పటికప్పుడు విపత్తులు వచ్చినప్పుడు గ్రాంటో, నిధులో ఇచ్చే సందర్భం వుండదు. ఆ రాష్ట్ర పరిస్థితులను పాపులేషన్ అధ్యయనం చేసిన ప్లానింగ్ కమీషన్ ప్రతి రాష్ట్రానికి ఈ నిధి క్రింద మూడు వంతులు కేంద్ర ప్రభుత్వం పెట్టుకొనేటట్లుగా ఒకవంతు రాష్ట్ర ప్రభుత్వం పెట్టుకొనే విధంగా వుంటుంది. సిఆర్ఎఫ్ క్రింద ఇచ్చిన నిధికి కొన్ని గైడ్లైన్సు వుంటాయి, దీని సందర్భంలో నేను మనవిచేసేది, ఈ సిఆర్ఎఫ్ నిధులు ఒక పర్టిక్యులర్ మొత్తం ప్రతి రాష్ట్రానికి ఆ సంవత్సరానికి వస్తుంది. అది గాక దేశంలో రాష్ట్రంలో ఎక్కడైనా జాతీయ విపత్తులు క్రింద ఏదైనా గుర్తిస్తే ప్రత్యేకమైన సహాయం కేంద్ర ప్రభుత్వం నుంచి అందుతాయి. మీరు గట్టిగా ఆంధోళన చేసినంత మాత్రాన సిఆర్ఎఫ్ క్రింద ఇన్క్రీజ్ చేసేటటువంటిది వుండదు. సంవత్సరానికి ఒకసారి యాలకేషన్ వచ్చేస్తుంది. తరువాత వచ్చినటువంటి విపత్తు ఏదైనా అది నేషనల్ కెలామిటి క్రింద అది ఎష్టాబ్లిష్ చేయగల్గితే తప్ప ఇతరత్రా నిధి క్రింద డబ్బు వచ్చే అవకాశం లేదు. అదృష్టవశాత్తు దేశంలో కాంగ్రెస్ పాలన వచ్చిన తరువాత ఎన్ఆర్ఇజిపి మనకు చాలా బాగాఆదుకొంది. ఇవాళ రాష్ట్రంలో 4,500 కోట్ల రూపాయల ప్రోగ్రాము ఇప్పుడు మన దగ్గర వుంది. మళ్లీ నిన్న ముఖ్యమంత్రిగారు ఢిల్లీకి పోయినప్పుడు ప్రత్యేకంగా ఉత్పన్నమైన పరిస్థితులు ఎదుర్కోడానికి అవసరమైన సహాయాన్ని కూడా అక్కడ ప్రధానమంత్రిగారికి, మేడమ్ సోనియాగాంధీగారికి విజ్ఞప్తి చేయడం పరిస్థితులను అధ్యయనం చేయమని కోరడం కూడా జరిగింది. అందుచేత కూలీలకు సంబంధించి ఈ సంవత్సరం పొడుగు పరిస్థితులు పొరపాట్లు ఇలాగే వుంటే కూడా ఏ ఒక్క కూలీ బయట రాష్ట్రాలకు వెళ్లవలసిన అవసరం లేకుండా చేస్తాము. వెళ్లడం లేదా కొంతమందని మీరు అంటున్నారు. వెళుతున్నారు నేను కూడా అంగీకరిస్తాను. శ్రీకాకుళం జిల్లా వాళ్లు రంగారెడ్డి జిల్లాకు పనికి వస్తున్నారు. ఈ రాష్ట్రంలో గడచిన 5 సంవత్సరాలలో వర్షపాతం సరిగా నమోదు అయినది ఫార్మ్ యాక్టివిటి బ్రహ్మాండంగా సాగింది. మహబూబ్నగర్ జిల్లా నుంచి ఇతర ప్రాంతాలకు కూలీలు వెళ్లలేదని అనుకుంటున్నారు. శ్రీకాకుళం నుంచి రంగారెడ్డి జిల్లాకు ఒక సంఖ్య వచ్చారు. వ్యవసాయ కూలీలుగా పనిచేస్తే కేవలం 80 రూపాయలు 100 రూపాయలు సంపాదించుకొనే కూలి కాని ఇంకొక స్కిల్ యాక్టివిటి అతనికి వుంటే రంగారెడ్డి జిల్లాకు వస్తే 200, 250 రూపాయలు ప్రతిరోజు సంపాధించుకొనే శక్తి స్కిల్ వున్నటువంటి వ్యక్తి కేవలం ఫార్మ్ యాక్టివిటికి లేబర్గా వెళ్లడానికి సిద్దపడరు. రంగారెడ్డి జిల్లాకు వచ్చి పని చేసుకుంటారు. మహబూబ్నగర్ జిల్లా వాళ్లు వెళ్లి మహారాష్ట్రలో పనిచేస్తున్నారు. దానిని మీరు చూపించే ప్రయత్నం చేయవద్దని మనవిచేస్తున్నాను. ఏ గ్రామంలో ఉపాధి యాక్టివిటి లేదో చెప్పండి, మీకు రేపు లోగా ఆ గ్రామంలో పనులు ఇప్పించే కార్యక్రమం చేయడానికి ప్రభుత్వ యంత్రాంగం సిద్దంగా వుందని మనవిచేస్తున్నాను. ఊరకనే ఇక్కడ చెప్పడంవల్ల ప్రయోజనం లేదు. ఇక్కడ మీరు చెబుతున్నటువంటి ఏది జరగలేదు అది వాస్తవం కాదు. ఈ రోజు ప్రభుత్వం దగ్గర నిధులు వున్నాయి ప్రోగ్రాము వుంది స్పష్టంగా అందరిని ఆదుకొనే కార్యక్రమం చేస్తాము. మొన్న రెవ్యూచేసినప్పుడు ముఖ్యమంత్రిగారు చెప్పారు. ఈ పరిస్థితులు మారినాయి కనుక కొన్ని ప్రాంతాల్లో వ్యవసాయ సీజన్ ఉన్నప్పుడు కొన్ని పనులు తగ్గించవచ్చునని అనుకున్నాము. మేము పరిస్థితులు మారిన నేపధ్యంలో అది గేట్లు తెర్చి పెద్దఎత్తున ఒక శాంక్షన్ ఇవ్వాలని అదనంగా మరొక 20 లక్షల మందిని కల్పుకొని పనిచేయాలని యాక్టివిటికి గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం జరిగింది. ఇప్పటికే తీసుకోవడం జరిగిందని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను.

మీ ద్వారా మిత్రులు అందరికి విజ్ఞప్తి చేసేది ఏమంటే ఇలాంటి పరిస్థితులు వున్నప్పుడు భయపెట్టే పని చేయవద్దు అని మనవిచేస్తున్నాను. మన లక్ష్యం ఏమంటే ఒక రకంగా భయంకరమైన పరిస్థితులు సృష్టించడం ద్వారా ఏదైనా రాజకీయంగా ప్రయోజనం జరుగుతుందని మీరు అనుకుంటున్నారేమో అది కరెక్టు

కాదు. ప్రజాప్రతినిధులుగా ప్రజల భవిషత్తుకు సంబంధించి ఇలాంటి పద్ధతి చేయకూడదు. ఈ మధ్యకాలంలో కొన్ని పత్రికలు చూస్తే నాకు ఆశ్చర్యం వేసింది, ఇంత బాధ్యత లేకుండా ఎలాంటి ప్రయోజనాల కోసం ఇలాంటి ప్రకటనలు చేయడం కరక్టా? కరువు ప్రకటలకు సంబంధించి,మనం ఎవరైనా ఒక బంధువు ఇంటికి పోయినామని అనుకోండి ఆ బందువు ఇంటిలో కష్టం వుంది అనుకోండి ఏమి చెబుతాము? మీరు ఏమి బాధ పడకండి మేము అంతా వున్నాము, ఆదుకుంటాము అవసరం అయితే సాయం చేస్తాము. ధైర్యంగా నిలబడండి సహజంగా జరిగేటటువంటింది. మీరు ఇలా డీలాపడిపోవద్దు అని ఈ విషయాలు బాధపడతారని చెబుతాము. మామూలుగా, సహజంగా, ఒక పౌరుడుగా చెబుతాము. ఈ రాష్ట్రంలో వుండే రెండు పత్రికలు ఎంతో సంతోషంగా ఉన్నారు. అంటే కరువు పరిస్థితి వస్తే అది ఎవరి తాలుగా అభిప్రాయాలో కాని అందులో రిఫ్లెక్టు అవుతన్నాయో నాకు అర్థం కాదది. ఆ ప్రకటన సారాంశం చూడండి.

మ.2.00

అధ్యక్షా, వరుణ వివక్ష, 10 సంవత్సరాల కంటే పడిపోయిన నీటి నిల్వలు, రైతన్న కోలుకోలేడు, కౌలు సేద్యం, బ్రతుకు నైవేద్యం, మండల విపత్తు, మల మల, పుడమి విల విల, రైతు గుండె మంట, ఒక పత్రిక అంటే ఎవరైనా......

**(తెలుగు దేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)**

అక్టోబరులో వర్షం వస్తాది, పంట వేసుకుందామనే ధైర్యంగా వున్న ఏ రైతుకైనా ఈ వార్తా చూసిన తర్వాత మరి లాభం లేదు ఈ రోజు మరల చెప్పినాడు, మనం చచ్చిపోవడం బెటర్ అనేటట్లుగా వార్త. ఈ పేపర్స్ అన్నీ చూడండి అలాగే వున్నాయి. కటింగ్స్ అన్ని తెప్పించాము. కూడుకి కూలీకి, అమ్మాయి ఆక్షన్‌కు, ఆగని ఆత్మహత్యలు, కరువు తరుముతుంది. ప్రమాద ఘంటికలు, ఇదేనా మనం చెప్పవలసింది? ఇదేనా మనం గైడ్ చేయాల్సింది? ఇలాగేనా పరిస్థితులను ఎదుర్కోవాల్సింది? ఇవి అన్నీ చూడండి, రాలుతున్న రైతులు ఒక రోజు కాదు. కన్నీటి కురుపు, ఆశలు ఆవిరే, ఈనాడు, జ్యోతి.........

**(తెలుగు దేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)**

నీళ్లు లేవు, వారానికి ఒకసారి స్నానం, ఇంత దుర్భిక్షమా? నూతన క్రాంతులు, నిధుల అరుపులు, మొక్కవోని ధైర్యం, కరువు కఠోరం, కరెంటు ఉచితం, కనెక్షన్ ఇవ్వం .......

**(తెలుగు దేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)**

మొత్తం రాష్ట్రములో వుండే ప్రజల మనోధైర్యాన్ని నాశనం చేసే పని చేస్తున్నారు. చాలా తప్పు అని మనవి చేస్తున్నాను. ఈ పద్ధతి మానుకోవాలని మీకు మనవి చేస్తున్నాను. ఇలాంటి పరిస్థితులు వచ్చినప్పుడు ధైర్యం చెప్పాలి. ఇన్ని ప్రోగ్రాములు వున్నాయి, ఆదోకోలేని పరిస్థితి రాష్ట్రంలో వుందా? ఎస్, మా ముత్యం రెడ్డి చెప్పాడంటే 100 శాతం కరెక్టే చెప్పాడు. ఆ మాట కొంత కఠోరంగా వుండవచ్చు. కన్నీరు ఎక్కడ వుందని అనవచ్చు? కన్నీరు లేదో, కష్టం లేదో అని అనను. రైతుకు 60 సంవత్సరాలలో తీసుకున్న చర్యల వల్లనో లేక ఈ అయిదు సంవత్సరాలలో తీసుకున్న రైతు అనుకూల చర్యల వల్లనో మొత్తం రైతు బ్రతుకు బాగుపడి పోయిందని నేను అనను. ఏ ఒక్కరూ అనరు. అలాంటి వ్యవసాయం ఆంధ్రప్రదేశ్‌లోనే కాదు, ప్రపంచంలోనే లేదని నేను మనవి చేస్తున్నాను. నాకు తెలుసు, ప్రతీ ఇబ్బందిపడుతున్నటువంటి వ్యక్తికి ఒక ప్రోగ్రామ్‌ను సూటప్ చేస్తున్నటువంటి ప్రభుత్వం ఇది. చెప్పమనండి ఏ ఒక సెక్షన్‌ను విడిచిపెట్టాం. కరువు పింఛన్లను ఇచ్చామని చంద్రబాబు నాయుడు గారు చెబుతున్నారు. ఎవరికి ఇచ్చారు మీరు కరువు పింఛన్లను? కార్యకర్తలను

ఐడెంటిఫై చేసుకొని 20 లక్షల మందికి 51 రూపాయలు చేతిలో పెట్టి మొఖాన పడేసేటటువంటి పరిస్థితి చేశారు. మీకు మాకు తేడా మీరు గమనించారా? ఈవాళ పింఛన్లను ఇస్తున్నటువంటి సంఖ్యను చూశారా? మీలాగ మేము ఎవరినైనా విడిచిపెట్టే కార్యక్రమము చేశామా? పెన్షన్‌ల గురించి మాట్లాడుతున్నారు. ఈవాళ మీకు మాట్లాడే అవకాశం లేదని ఈ సందర్భంగా నేను మనవి చేస్తున్నాను. అన్ని విధాల మీ కంటే మెరుగుగా వున్నాము.

**(తెలుగు దేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)**

MR. SPEAKER: Now, the House is adjourned to meet again tomorrow at 8.30. a.m.

(**The House then adjourned at 2.** 03 **p.m. to meet again at 8.30 a.m. on Wednesday,** t**he 19th August, 2009**).